# మార్క్సిస్టు తత్వశాస్త్రం

(కామ్రేడ్ మహేష్ చెప్పిన పాఠం)

# ఒక్కమాట

అమరుడు కామ్రేడ్ మహేష్ తక్కువ మాట్లాడుతాడు. సూటిగా చూస్తూ లోతుగా మాట్లాడడం అతడి ప్రత్యేకత. ఒకసారి కలిసి మాట్లాడితే మరిచిపోలేని జ్ఞాపకంగా, జ్ఞానంగా నిలుస్తాడు. విలువల కోసం కొట్లాడుతూ విలువైన ప్రాణాల్ని త్యాగం చేసాడు.

మనిషి ఆలోచనాపరుడు. కామ్రేడ్ మహేష్ మంచి ఆలోచనాపరుడు. కాలాన్ని కొలమానంగా పెట్టుకుని కొద్దిమందే జీవిస్తారు. ఆ కొద్దిమందిలో కామ్రేడ్ మహేష్ ప్రథముడు. చరిత్ర క్రమంలో వ్యక్తులకున్న పాత్ర తాత్కాలికమూ సాపేక్షికమూ అని గ్రహించి ఆచరించినవాడు. స్థలకాలాలకనుగుణంగా, వాస్తవికతను గుణంగా ప్రతిస్పందించాడు. ఏనాడూ తనను పరిస్థితుల నుండి విడగొట్టుకొని ఆలోచించలేదు. తన స్థితిని ఉద్యమ స్థాయికనుగుణంగా మెరుగు పరచుకోవడంలో తీవ్రమైన కృషి చేసి విజయం సాధించాడు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విప్లవోద్యమానికి ప్రత్యక్ష నాయకత్వాన్ని అందిస్తూ విప్లవ వర్గాల ప్రేమాభిమానాలను చూరగొన్న గొప్ప నాయకుడు కామ్రేడ్ మహేష్. సమావేశాల్లో అంతస్సారాన్ని అంటి పెట్టుకొని విషయాన్ని వివరిస్తూ ఎన్నో కీలక నిర్ణయాల్లో ప్రధాన పాత్ర వహిస్తూ ఉద్యమ ఎదుగుదలకు తోడ్పడ్డాడు. కామ్రేడ్స్ మధ్య రాజకీయ సంబంధాల్ని నెలకొల్పడంలో విశేషంగా కృషి చేసాడు.

1997లో స్కోప్ రూపొందించిన సిలబస్ క్లాసులను చెప్పడంలో భాగంగా కామ్రేడ్ మహేష్ తత్వశాస్త్రం క్లాసు చెప్పాడు. అప్పుడు చెప్పిన ప్రతి విషయాన్ని ఇక్కడ అక్షర రూపంలో పెడుతున్నాం. ఇందులో ఎక్కడా అనవసరమైన మాటలు లేవు. విషయ ప్రాధాన్యతను గుర్తిస్తూ తన పద్ధతిలో సాగిన, సమగ్రతనిచ్చిన మంచి క్లాసుకు నమూనాగా ఇది నిలుస్తుంది.

భవిష్యత్తును ఆవిష్కరించడంలో భాగంగా అభివృద్ధి నిరోధక ఫాసిస్టు రాజ్యం కోరలకు బలైన కామ్రేడ్ మహేష్ అందించిన ఈ జ్ఞాన దీపికను మనం అధ్యయనం చేద్దాం. ఆవశ్యకతను అర్థం చేసుకుని ప్రకృతి నియమాలను మానవ సమాజ పురోగమనానికి అణువుగా మలచుకుని, స్వేచ్ఛా ప్రపంచంలోకి అడుగిడుదాం.

**కామ్రేడ్ మహేష్ ఆశయసాధనకు పునరంకితమవుదాం!**

తేది : జూలై 28, 2003

ఎగ్జిస్టెన్షియలిజం, ప్రాగ్మాటిజం, నియో - పాజిటివిజం ఇవన్నీ పెట్టుబడిదారీ ప్రపంచం వచ్చాక విజ్ఞాన శాస్త్రాలు బాగా అభివృద్ధి చెందాక వచ్చిన ధోరణులే. వీటిని ప్రబోధించే వారంతా స్వీయాత్మక భావవాదులే.

ఇలా భావవాదంలో రెండు కోవలున్నప్పటికీ ప్రధానమైన కోవ వస్తుగత భావవాదమే.

**భౌతిక వాదం :**

చైతన్యమనేది విడిగా లేదనీ, చైతన్యానికి మూలం పదార్థమేననీ, చైతన్యానికీ, మానవులకీ అవల పదార్థం స్వతంత్రంగా వుందనీ, ఆలోచిస్తున్నందువల్ల పదార్థం వుండదనీ, పదార్థాన్ని అర్థం చేసుకోవడం ద్వారానే ఆలోచన వస్తుందనీ భౌతిక వాదం చెప్తుంది.

సర్వ సాధారణంగా ఇది మత విశ్వాసాలకు వ్యతిరేకం. దీని పునాది శాస్త్రం మీద ఆధారపడింది.

భౌతిక వాదం 2,3 వేల సంవత్సరాలుగా మూడు దశలగుండా మనకు కనబడ్తుంది. అవి 1. యాదృచ్ఛిక భౌతికవాదం 2. జడాత్మక భౌతికవాదం, 3. గతితార్కిక భౌతిక వాదం,

యాదృచ్ఛిక భౌతికవాదం క్రీ.పూ. 7 నుండి 1వ శతాబ్దం వరకూ ఉంది. తర్వాత మధ్యయుగాలు దాటాక క్రీ.శ. 17,18 శతాబ్దాలలో జడాత్మక భౌతికవాదం కనబడ్తుంది. 19వ శతాబ్దం నుండే నేటి వరకూ గతితార్కిక భౌతికవాదం కనబడుతుంది. ఇవి భౌతిక వాదంలోని ఎగుడు దిగుళ్లు.

**యాదృచ్ఛిక భౌతికవాదం :**

దీన్ని యాదృచ్ఛిక గతితర్కమని కూడా అంటాం. ప్రకృతీ, సమాజాల గురించి వీరు చెప్తున్న దానిని శాస్త్రీయ పునాదుల మీద రుజువు పర్చేంతగా అప్పటికి విజ్ఞాన శాస్త్రాలు ఎదుగలేదు. అందుకే వీరిని యాదృచ్ఛిక భౌతికవాదులంటున్నాం. అంటే వారు చెప్తున్న దానిని వారే రుజువు చేయలేని పరిస్థితి. అదివారి దోషం కాదు. అయితే విజ్ఞాన శాస్త్రాలు అభివృద్ధి చెందకుండానే వాళ్లు ఎలా చెప్పగలిగారు? అప్పటికి అభివృద్ధి అయిన ప్రకృతి శాస్త్రజ్ఞానం నుండీ, వారి కార్యాచరణ నుండీ చెప్పగలిగారు. వారి కార్యాచరణకు ఊహను కూడా జోడించి చెప్పగలిగారు.

గ్రీకు తత్వవేత్త డెమొక్రటస్ యాదృచ్ఛిక భౌతికవాదాన్ని మరింత నిర్దిష్టంగా రూపొందించాడు. ఇతను శాశ్వతమయినవీ, మార్పులేనివీ, అవిభాజ్యమైనవీ అయిన అణువులే సృష్టికి మూలం అని చెప్పాడు. దీన్నే అణు సిద్ధాంతం అంటాము.

మన దేశంలో కణాదుడు కూడా ఇదే చెప్పాడు. దీన్నే కణ సిద్ధాంతం, అణు సిద్ధాంతం అంటారు.

'నిర్దిష్ట రూపంలో జరిగే అణువుల సంయోగం వల్ల వస్తువులు ఏర్పడతాయనీ అణువుల నిరంతర చలనం వల్లే ప్రతిదీ పుడుతుందనీ, ప్రతిదీ నశిస్తుందనీ, ఈ చలనానికి బాహ్యశక్తి అవసరం లేదనీ డెమొక్రటస్ చెప్పాడు. ఈ మేరకు ఆ కాలంలో చెప్పగల్గడం గొప్ప విషయం. ఆనాడు అందుబాటులోనున్న విజ్ఞానానికన్నా ఒకడుగు ముందుకు వేసినట్టు. అందుకే వీటిని మహామేధావుల ఊహలు అంటాడు ఏంగెల్స్.

సృష్టిలో వున్న వాటన్నింటిలో ఒకటే (అణువు) వుంటే ప్రకృతిలో ఇంత వైవిధ్యం ఎలా ఉంది? అనే ప్రశ్న వస్తుంది మనకు. అణువులు వివిధ రకాలుగా సంయోగం, వియోగం చెందటం వల్ల అంటే కలవడం విడిపోవడం వల్ల ఈ వైవిధ్యం ఏర్పడింది. అంటే అణువులు ఒక రకంగా కలుస్తే చెట్లూ, ఇంకో రకంగా కలుస్తే జంతువులూ, మరో రకంగా కలుస్తే మనుషులూ.. ఏర్పడ్డారు. మౌళిక ప్రశ్నల్లో మొదటి అంశం అస్తిత్వం-ఆలోచనల్లో ఏది ప్రధానం అనేది. అస్తిత్వం ప్రధానమనే వారు భౌతికవాదులు.



# మార్క్సిస్టు తత్వశాస్త్రం - కార్మిక వర్గ సిద్ధాంతం

మార్క్సిస్టు తత్వశాస్త్రం కార్మిక వర్గ సిద్ధాంతంలో ముఖ్య భాగం. ఆ సిద్ధాంతాన్ని రూపొందించడంలో కార్మికవర్గానికి ఒక ప్రాపంచిక దృక్పథాన్ని అందిస్తుంది. ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంలో అవలంభించాల్సిన వైఖరినీ, పరిశీలించాల్సిన పద్ధతినీ - ఈ రెంటినీ తత్వశాస్త్రం కార్మికవర్గానికి అందిస్తుంది. ఎలా సాధ్యమన్నప్పుడు మానవ సమాజం గత మూడు వేల సంవత్సరాలుగా పొందిన అనుభవం నుండే ఇది సాధ్యమయింది. అంటే ప్రకృతినీ, సమాజాన్నీ, మానవుల ఆలోచనాక్రమాన్నీ అర్థం చేసుకోవడంలో సాధించిన ప్రగతి నుండే ఈ ప్రాపంచిక దృక్పథాన్ని పద్ధతినీ కార్మిక వర్గానికి తత్వశాస్త్రం అందిస్తుంది.

ఇకపోతే ఒక శాస్త్రం గురించి మాట్లాడుతున్నామంటే అది ఏ విషయాన్ని పరిశీలిస్తుంది అనే ప్రశ్న వస్తుంది. జంతుశాస్త్రం జంతువుల గురించీ, వృక్షశాస్త్రం వృక్షాల గురించీ మాట్లాడుతాయి, పరిశీలిస్తాయి. మరి తత్వశాస్త్రం ఏ విషయాన్ని పరిశీలిస్తుంది? అనుకున్నప్పుడు ఇది తీసుకున్న విషయం ఆయాకాలాల్లో మారుతూ వచ్చింది. బానిస సమాజంలో ఇది పరిశీలించే విషయం ఒక తరహాగా ఉంది. భూస్వామ్య సమాజంలో ఒక తరహాగా ఉంది. ఆ తరువాత బూర్జువా సమాజంలో ముఖ్యంగా 15వ శతాబ్దం తరువాత బూర్జువా వర్గం బలం పుంజుకుంటున్న సమయంలో మరో తరహాగా దీని అధ్యయనాంశం మారుతూ వచ్చింది.

బానిస సమాజంలో తత్వశాస్త్రం అన్ని శాస్త్రాలనూ తన పరిశీలనాంశంగా తీసుకుంది. ప్రకృతినీ, విజ్ఞాన శాస్త్రాలనూ, సామాజిక శాస్త్రాలనూ, ఆలోచనా క్రమాన్నీ.... ఇలా అన్నింటినీ తన విషయంగా తీసుకుంది. అందుకే క్రీ.శ. 1వ శతాబ్దం వరకూ మనం చర్చించే తత్వవేత్తలంతా కేవలం ఆధునిక అర్థంలో చెప్పుకునే తత్వశాస్త్రం గురించే కాకుండా ఏదో ఒక ప్రకృతి శాస్త్రంలో ఆరితేరినవారుగా ఉన్నారు. ఒక ప్రకృతి శాస్త్రంలోనే కాకుండా అనేక శాస్త్రాలలో ప్రవేశం వున్నవారే. బానిస సమాజం వరకూ ఈ పరిస్థితి వుంది. ఇదెట్లా సాధ్యమయింది అనుకుంటే ఆనాటి ఆదిమ, బానిస సమాజాలు తక్కువ అభివృద్ధి దశలో ఉండేవి. ఈనాటిలా విజ్ఞాన శాస్త్రం ప్రత్యేక విభాగాలుగా అభివృద్ధి చెందలేదు. అందుకే వారు అన్ని అంశాలనూ ఒకే మొత్తంగా తీసుకోగలిగారు. అయితే అట్లా తీసుకోవడం వల్ల ఒక మంచీ జరిగింది, ఒక చెడూ జరిగింది. మంచి ఏంటంటే అన్ని శాస్త్రాలలో ప్రవేశం వున్నందువల్ల అన్ని శాస్త్రాలలోని సాధారణ నియమాలను తేలికగా రూపొందించగలిగారు. అన్ని శాస్త్రాలతో పరిచయం వుంది కాబట్టి వివిధ శాస్త్రాల లింకు వారికర్థమయ్యింది. దీనివల్ల వారు ప్రకృతి నియమాలను తత్వశాస్త్రంలో చర్చించగలిగారు, రూపొందించగలిగారు. ఇక చెడు ఏంటంటే - ఇలా చేయడం వల్ల ఆనాటి తత్వవేత్తలంతా తత్వశాస్త్రం శాస్త్రాలకు శాస్త్రం వంటిదనీ, అన్నింటికంటే ఉన్నతమైనదనీ, రాణిలాంటిదనీ భావించారు. 15వ శతాబ్దం వరకూ ఈ పరిస్థితి కనిపిస్తుంది. ఈ భావాన్ని మార్క్స్, ఏంగెల్స్ ఖండించారు. అన్ని సామాజిక శాస్త్రాల మాదిరిగానే తత్వశాస్త్రం ఒక శాస్త్రమనీ, దానికి అంతకంటే ప్రత్యేకత ఏమీలేదనీ మిగతా శాస్త్రాలకంటే తత్వశాస్త్రం ఉన్నతమైనది కాదనీ వారు స్పష్టం చేసారు.

**మరి తత్వశాస్త్రం ఏ విషయాన్ని చర్చిస్తుంది?**

''తత్వశాస్త్రం ప్రకృతినీ, మానవ సమాజాన్నీ, మానవుల ఆలోచనా క్రమాన్నీ, వీటికి సంబంధించిన అభివృద్ధినీ, వాటిలోని అత్యంత సాధారణ సూత్రాలనూ వివరించే శాస్త్రమని'' మార్క్స్ ఏంగెల్స్ చెప్పారు.

కానీ బానిస సమాజంలో తత్వశాస్త్ర విషయం ఈ నిర్వచనానికి భిన్నమైంది. మధ్యయుగాల్లో కూడా.. 15వ శతాబ్దం వరకూ కూడా.. దాదాపుగా ఇలాంటి పరిస్థితే కొనసాగింది.

మరి మార్క్స్, ఏంగెల్స్ ఈ నిర్వచనాన్ని ఎలా ఇవ్వగలిగారు? అని ఆలోచిస్తే 15వ శతాబ్దం తరువాత యూరప్‌లో అనేక శాస్త్రాలూ, అవి పరిశీలించే విషయాలూ కుప్పలు తెప్పలుగా పెరిగాయి. మరి ఒక తత్వవేత్త అవన్నీ చదివితే తప్ప, అన్నిట్లో ప్రావీణ్యత సంపాదిస్తే తప్ప తత్వవేత్త కాదు అనలేం. అట్లా అన్నింట్లో ప్రావీణ్యత సంపాదించడం సాధ్యం కూడా కాదు. ప్రకృతి శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు ఎక్కడికక్కడ వేరుపడిపోయినయి. అట్లే తత్వశాస్త్రం కూడా మిగతా శాస్త్రాల నుంచి వేరుపడిపోయింది. ఈనాడు మనం చెప్పుకుంటున్న విషయానికి అది ఫిక్స్ అయిపోయింది. అందుకే మార్క్స్ ఏంగెల్స్ ఈ నిర్వచనాన్ని ఇవ్వగలిగారు.

## తత్వశాస్త్రానికీ మిగతా శాస్త్రాలకూ మధ్య గతితార్కిక సంబంధం

మరిట్లా ఏ శాస్త్రానికి ఆ శాస్త్రం విడివడి పోయినప్పుడు వీటి మధ్య ఉన్న సంబంధం ఏంటి? ఈ సమస్యను ఎలా పరిష్కరించాలి?

వివిధ ప్రకృతి, సామాజిక శాస్త్రాలను అధ్యయనం చేసేవారికి తత్వశాస్త్రం ఒక ప్రాపంచిక దృక్పథాన్నీ, పద్ధతినీ అందజేస్తుంది. వేరు వేరు ప్రకృతి, సామాజిక శాస్త్రాల అభివృద్ధి నుండి సాధారణ నియమాలను తీసుకొని ఒక విడి శాస్త్రానికి అందజేస్తుంది. ఆ విడి శాస్త్రం తన ఒంటరి ప్రపంచంలోకి పోకుండా దానికి మిగతా అన్ని శాస్త్రాల సాధారణ నియమాలనూ అంద జేస్తుంది. అందుకే వీటి మధ్య ఒక గతి తార్కిక సంబంధం వుందని చెప్తున్నాం. ఒక విడి శాస్త్రానికీ, తత్వశాస్త్రానికీ తక్కిన ప్రకృతి సామాజిక శాస్త్రాలకూ మధ్య గతితార్కిక ఐక్యత వుంది. అంటే ఒక దాని నుండి ఒకటి బలాన్ని పొందుతాయి. తత్వశాస్త్రం వాటన్నింటికీ సరైన ప్రాపంచిక దృక్పథాన్ని అందజేస్తుంది. ఆ విడి శాస్త్రాలు వాటి సరైన నియమాలను ఒక ఎరువుగా, ముడి సరుకుగా తత్వశాస్త్రానికి అందజేస్తాయి.

ఉదాహరణకు జిల్లా కమిటీలోకి వివిధ రంగాలనుంచి వ్యక్తులు వస్తారు. ఆయా రంగాల్లో వారు నిష్ణాతులే. కానీ ఒక కమిటీ చేసేపని ఒక వ్యక్తి చేయలేరు. ఒక్కో వ్యక్తే లేకపోతే కమిటీ లేదు. అంటే వ్యక్తులు విడి శాస్త్రాలయితే కమిటీ తత్వశాస్త్రం అనుకోవచ్చు.

మొత్తంగా మన పార్టీలో చూసుకుంటే కూడా కొద్ది మంది కామ్రేడ్స్ మిలటరీ రంగంలో కేంద్రీకరిస్తారు, కొద్దిమంది రాజకీయ విషయాల మీద కేంద్రీకరిస్తారు, మరికొద్దిమంది నిర్మాణ పర విషయాల మీద కేంద్రీకరిస్తారు. ఈ అన్ని రంగాల్లోని కృషిని మన 'వ్యూహం-ఎత్తుగడ'లు వ్యక్తీకరిస్తుంది. అన్ని విషయాల కేంద్రీకరణగా ఇది ఉంటుంది. వివిధ రంగాలనుండి వచ్చిన అనుభవాల నుంచే దీన్ని మనం రూపొందించుకుంటాం. ఆ రంగాల కృషి లేకుండా వ్యూహం-ఎత్తుగడలకు పుష్టిరాదు. అందుకనే మన 70ల వ్యూహం ఎత్తుగడలనూ, 94-95ల వ్యూహం ఎత్తుగడలనూ చూసుకుంటే మార్పు అర్థమవుతుంది. ఆ మార్పు ఎలా జరిగింది? ఆ మార్పు వివిధ రంగాల్లో వచ్చిన మన అనుభవాలను క్రోడీకరించడం వల్ల జరిగింది. తిరిగి అన్ని రంగాలకు కావాల్సిన దృక్పథాన్ని ఇది అందజేస్తుంది. అంటే విడివిడి రంగాల నుంచి పుష్టిని పొంది, మళ్ళీ విడి విడి రంగాలకు పుష్టినిస్తుంది. విడి విడి రంగాలకూ వ్యూహం - ఎత్తుగడలకూ మధ్యనున్న గతితార్కిక సంబంధమిది.

తత్వశాస్త్రానికీ, మిగిలిన శాస్త్రాలకూ మధ్య కూడా ఇలాంటి గతితార్కిక ఐక్యత వుంటుంది. చెట్టు లేకుండా అడవి లేనట్టే మిగతా శాస్త్రాలు లేకుండా తత్వశాస్త్రం లేదు. అలాగే ఇతర శాస్త్రాలు



పరిశోధించిన వాటిని తత్వశాస్త్రం తీసుకుంటుంది. అంతేగానీ అది పరిశోధనలోకి వెళ్లదు.

## తత్వశాస్త్రంలో మౌలిక ప్రశ్న : రెండు ప్రాపంచిక దృక్పథాలు

ప్రకృతీ, సమాజమూ, ఆలోచనా క్రమాలను తత్వశాస్త్రం అధ్యయనం చేస్తుందని చెప్పుకున్నాం. దేనిపైన, ఏ విషయంపైన ఇది ప్రధానంగా దృష్టిపెడుతుందో దాన్నే మౌళిక ప్రశ్న అంటున్నాం. పదార్థమూ, చైతన్యాలలో ఏది ప్రాథమికమైనది అనేది మౌళిక ప్రశ్న. **ఈ మౌళిక ప్రశ్నలో రెండు అంశాలున్నాయి.** ఒకటి 'అస్తిత్వం - ఆలోచన' ఇంకో రకంగా చెప్పుకోవాలంటే 'పదార్థం - చైతన్యం' మరో రకంగా చెప్పుకోవాలంటే 'ప్రకృతి - భావం' వీటిలో ఏది ప్రాథమికమైనది? రెండోది ఆలోచనకూ, అస్తిత్వానికి మధ్య ఏకత్వం ఉందా? మామూలు భాషలో చెప్పాలంటే ప్రపంచాన్ని తెలుసుకోగలమా? ఈ అంశాలన్నీ తత్వశాస్త్ర పరిధిలో వుంటాయి. ఈ విషయాలపై కలిగి ఉన్న వైఖరిని బట్టి ఒక తత్వవేత్త ఏ వర్గానికి చెందిన తత్వవేత్త అనేది మనం అంచనా వేయగలం. ఈ ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాన్ని బట్టి తత్వవేత్తలంతా రెండు గ్రూపులుగా విడిపోయారు. పదార్థం, అస్తిత్వం ప్రధానమైనది అనేవారు **భౌతికవాదులయ్యారు.** ఆలోచన, చైతన్యం, ప్రధానం అన్నవారు **భావవాదులయ్యారు.** భావవాదులను ఇంకా అర్థం చేసుకోవాలంటే ఈ ప్రకృతీ, ప్రపంచాల సృష్టికి మూలకారణం ఏదో వుందనీ, ప్రపంచానికావల ఏదో కారణం (శక్తి) ప్రపంచాన్ని సృష్టించిందనీ, నడిపిస్తుందనీ చెప్తారు వీళ్లు. ఆ కారణానికి అఖండ భావమనీ, మన దేశంలోనయితే ఆత్మనీ, పరమాత్మనీ రకరకాల పేర్లున్నాయి. వారంలోని ఏడు రోజులలో ఒక్కోటీ పుడుతూ మొత్తం ప్రపంచం పుట్టిందని బైబిల్ చెప్తుంది. ఈ భావవాదం నుంచే వివిధ మతాలకు ప్రాతిపదిక ఏర్పడింది. మతం, విశ్వాసాల పునాది మీద వుంటుంది. దానికి శాస్త్రీయత ఉండదు.

**భావవాదం రెండు రకాలు**

1. వస్తుగత భావవాదం 2. స్వీయాత్మక భావవాదం

**వస్తుగత భావవాదం :**

మనిషికీ, ప్రకృతికీ, సమాజానికీ సంబంధం లేకుండా దీని ఆవల ఒక శక్తి (అది అఖండ భావం కావచ్చు, ఆత్మ కావచ్చు, వేదాంతం ప్రకారం బ్రహ్మ కావచ్చు) వుందని ఇది చెప్తుంది. అంటే ఈ ప్రపంచాన్ని ప్రపంచానికి బయట ఉన్న ఏదో శక్తి సృష్టించిందని వస్తుగత భావవాదం చెప్తుంది.

సోక్రటీస్ (గ్రీసు), ఆ తర్వాత ప్లేటో దీనికి ప్రాతిపదిక ఏర్పరిచారు. ప్లేటో నుంచి హెగెల్ వరకూ మెజారిటీగా వస్తుగత భావవాదులే.

**స్వీయాత్మక భావవాదం :**

స్వీయాత్మక భావవాదం ప్రకారం మనిషి చైతన్యానికి బయట ప్రపంచమనేది లేదు. మనిషి చైతన్యానికి బయట ప్రపంచపు అస్తిత్వాన్ని ఇది నిరాకరిస్తుంది. నీకేదన్నా ప్రపంచం కన్పిస్తే అది మానవ చైతన్యమే అని చెప్తుందిది. అంటే మనిషి స్వీయ చైతన్యంలోనే ప్రపంచం కన్పిస్తుంది. చైతన్యం బయట ఏమీ లేదని దీని సారాంశం.

స్వీయాత్మక భావవాదాన్ని ప్రబోధించే వారంతా హేమాహేమీలు. విజ్ఞాన శాస్త్రాలతో చాలా పరిచయం వున్నవారు. అయితే చివరి వరకూ వీళ్లు ఆ మాట మీద నిలబడలేకపోయారు. చివరికి వీరు వస్తుగత భావవాదులుగా మారిపోయారు. వీరిని వస్తుగత భావవాదులే ఎదుర్కొన్నారు. వీరిలో జార్జ్ బిషప్ బర్కిలీ, డేవిడ్ హ్యూమ్, ఎర్నెస్ట్ మాక్ (ఇతన్ని లెనిన్ ఎదుర్కొన్నాడు) తదితరులున్నారు.

ప్రధానంగా గ్రీకు తత్వవేత్తల్లో భౌతిక వాదులు గతితర్కాన్ని అంటి పెట్టుకున్నారు. ఆ తర్వాత జర్మనీలో 18వ శతాబ్దంలో ముఖ్యంగా హెగెల్ దీన్ని అభివృద్ధి చేసాడు. యాదృచ్ఛిక గతితర్కం అని ఎందుకంటున్నాం? ఆనాటి భౌతికవాదాన్ని యాదృచ్ఛిక భౌతికవాదమని ఎందుకు చెప్తున్నామో అవే కారణాలు గతితర్కానికి కూడా వర్తిస్తాయి. ప్రతిదీ ఘర్షణ ద్వారానే మార్పుకు లోనవుతుందనే విషయాన్ని గానీ, విశ్వాంతరాళం నిరంతరమైన జ్వాలనీ క్రమపద్ధతిలోనే జ్వలిస్తుందనేదాన్ని గానీ, ప్రతిదీ ఆవశ్యకత వల్లనే ముందుకొస్తుందనే విషయాన్ని గానీ ఎలా నిరూపించాలి? రుజువు చేయగలిగేంతగా విజ్ఞాన శాస్త్రాలు ఎదుగలేదు. ఊహాత్మకత, కార్యాచరణల నుండే ఈ నిర్ధారణలకు వచ్చారు.

యాదృచ్ఛికతను మరింతగా అర్థం చేసుకోవాలంటే - ప్రకృతిలో, సమాజంలో కొన్ని నియమాలు పని చేస్తున్నాయి. దాని వ్యక్తీకరణలు యాదృచ్ఛికత రూపంలో కనిపిస్తున్నాయి. ఉదాహరణకు మన పోరాట రూపాల్ని తీసుకుందాం. కొన్ని పోరాట రూపాలు పుట్టి అభివృద్ధి చెంది ఆ తర్వాత కాలం చెల్లిపోతాయి. కరీంనగర్, జగిత్యాల ప్రాంతంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు చేసినపుడు అక్కడ భూస్వాముల్ని సాంఘిక బహిష్కరణ చేయడమనే పోరాట రూపాన్ని తీసుకున్నాం. మరి ఈ పోరాట రూపాన్ని పైకమిటీలు రూపొందించి కిందికి కార్యక్రమంగా ఇచ్చినయా? ఇవ్వలేదు! ఏవో కొన్ని గ్రామాల్లో మన ఆర్గనైజర్ల వల్ల కావచ్చు, సంఘాల వల్ల కావచ్చు, ప్రజలవల్ల కావచ్చు, అలా బహిష్కరించిన సంఘటనలు జరిగాయి. ఆ తర్వాత దానిని తీసుకొని దానికి మెరుగులు దిద్ది తిరిగి కిందికి తీసికెళ్లాం. కిడ్నాపులనేవి కూడా యాదృచ్ఛికంగా ముందుకు వచ్చాయి. ఆ తర్వాత ప్రజల చేతిలో ఆ పోరాట రూపం ఒక ఆయుధమైంది. ఇవి సామాజిక నియమాలు. వీటిని ప్రకృతికి సంబంధించిన నియమాల్లోకూడా చూడవచ్చు. నియమాలన్నీ కూడా యాదృచ్ఛికంగనే మనముందుకు వస్తయి. వాటినుండి వాటితో సన్నిహిత సంబంధం ఉన్న వాళ్ళు వాటిని రుజువు పర్చక పోయినాగానీ కొన్ని నిర్ణయాలు చేస్తారు. వీటిని రుజువుపర్చే సాధనాలు కొన్నాళ్ళకు వస్తాయి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఊహాత్మక విషయాలు చాలా ఉంటాయి. చంద్రమండలానికి పోగలమనేది వంద రెండొందల సం.రాల ముందటి ఊహ ఆ తర్వాత అది సాధ్యమయింది. మరి ఏ పునాది లేకుండానే ఆ ఊహ వచ్చిందా? ఊహకు కావల్సిన భౌతిక ప్రాతిపదిక ఉంది. యాదృచ్ఛికంగా ముందుకు వచ్చిన కొన్ని నియమాల ఆధారంగా ఆ నిర్ధారణకు వచ్చారు.

ఒక ఊహను యాదృచ్ఛికమని ఎందుకంటున్నామంటే, సోషలిజం ఊహాజనితమూ, శాస్త్రీయమూ అంటున్నాం. ఊహాజనితంలో కొన్ని మంచివీ, కొన్ని ఆచరణ సాధ్యం కానివీ వుంటాయి. ఎందుకు చేసారీ ఊహ. పెట్టుబడిదారీ విధానం యొక్క వికృత రూపం నుండి సోషలిజంను ఊహించారు. శాస్త్రీయంగా విశ్లేషించలేక పోయారు. అది మార్క్స్ - ఏంగెల్స్‌లు తర్వాత చేసారు. మేం కాకపోతే మరొకరైనా ఈ పని చేసి వుండేవారని వారన్నారు.

## ప్రాపంచిక దృక్పథమూ, పద్ధతీ – రెంటి మధ్యా ఐక్యత :

మార్క్సిస్టు తత్వశాస్త్రం మౌళిక ప్రశ్నను శాస్త్రీయ పునాదుల మీద వివరిస్తుంది. దీని ప్రకారం ఆలోచనకావల పదార్థం స్వతంత్రంగా ఉంది. చైతన్యం పదార్థం మీద ఆధారపడి వుంటుంది. పదార్థం నిరంతరం చలనంలో వుంటుంది. పదార్థపు వస్తుగతత్వాన్ని గుర్తించడమే కాక మార్క్సిస్టు తత్వశాస్త్రం దాన్ని శాస్త్రీయంగా వివరిస్తుంది. అలా వివరించగలిగే సైన్స్ మార్క్సిజం నాటికి అభివృద్ధి చెందింది. ఇందులో యాదృచ్ఛిక భౌతికవాదమనేది లేదు. ఒకటి భౌతికవాదం రెండు గతితర్కం ఇందులో విడదీయరానివిగా ఉంటాయి. వీటి మధ్య ఐక్యత ఉంది. ఈ ఐక్యత విరుద్ధాంశాల మధ్య నుండే ఐక్యత



ఆలోచన ప్రధానమనేవారు భావవాదులుగా విడిపొయ్యారని చెప్పుకున్నాం. మౌళిక ప్రశ్నలోని రెండవ అంశం ప్రపంచాన్ని తెలుసుకోగలమా? దీనికి కూడా తత్వవేత్తలు రెండు రకాల సమాధానాలు చెప్తారు. తెలుసుకోగలమని భౌతిక వాదులు చెప్తారు. తెలుసుకోలేము అనేవారిని అజ్ఞేయవాదులు అంటాం.

జర్మనీకి చెందిన ఇమాన్యుయేల్ కాంట్ అజ్ఞేయవాదానికి ఆద్యుడు. ప్రాచీన గ్రీకు తత్వశాస్త్రంలో సంశయవాదం (స్కెప్టిసిజం) అనే శాఖ కూడా ఒకటుంది. అంటే ప్రపంచాన్ని తెలుసుకోలేమనే వీళ్లు చెప్తారు. దీన్ని మరింత స్పష్టంగా ముందుకు తీసుకుపోయింది కాంట్. ఇలా చెప్పిన వారంతా కూడా స్వీయాత్మక భావవాదులే. ఈ కాంట్ వాదాన్ని హెగెల్ తిప్పికొట్టాడు. మనం కూడా సులభంగానే ఓడించవచ్చు. ప్రకృతికి నియమాలు లేవనీ లేదా ఆ నియమాల్ని మనం అర్థం చేసుకోలేమనీ వీళ్ళు చెప్పారు. కానీ ఆ నియమాల్ని అర్థం చేసుకోవచ్చనే విషయం మనం రుజువు చేసాం. ఉదాహరణకు: మొదట్లో రబ్బరు మొక్కల నుండి వచ్చిన పాలతో రబ్బరును తయారు చేసేవాళ్లు. ఆ తరువాత మానవుల అవసరాలకు సరిపడా రబ్బరును మొక్కలు ఇవ్వలేదు కాబట్టి ఆ రబ్బరుకు సంబంధించిన లక్షణాల్ని అంటే ఆ పదార్థపు నియమాలని అర్థం చేసుకొని రబ్బరును తయారు చేయగలిగినం. అలాగే మనిషి నుండి సేకరించిన రక్తాన్ని నిలువ చేసి ఆరు సంవత్సరాల తర్వాత కూడా దాన్ని మరో మనిషికి ఇవ్వగలుగుతున్నాం. అలా ఇవ్వగలుగుతున్నామంటే రక్తానికి సంబంధించిన పాదార్థిక స్వభావాన్ని దాని నియమాల్ని మనం అర్థం చేసుకున్నట్టే. అంటే ప్రకృతిలో ఎంత చిన్న భాగాన్నయినా మనం అర్థం చేసుకోబట్టే దానికి ప్రతిగా మరొకటి సృష్టించగలుగుతున్నాం. మనం ఒకటి తయారు చేయగలుగుతున్నామంటే ఆ పదార్థాన్ని మనం అర్థం చేసుకున్నట్టే. అందుకే ''ప్రకృతిలో అర్థం చేసుకోలేనిది ఏదీ లేదు ఇప్పటి వరకూ అర్థం చేసుకోనిది (అర్థం కానిది) ఉంది గానీ'' అంటాడు ఏంగెల్స్. అంటే ఇప్పటిదాకా అర్థం కానిది ఉంది కానీ దాన్ని భవిష్యత్తులో అర్థం చేసుకోగలమని దీనర్థం.

ఇప్పటి వరకూ మనం చెప్పుకున్నది ప్రాపంచిక దృక్పథానికి సంబంధించినది. దీన్ని బట్టి చూస్తే స్థూలంగా భావవాదులందరూ దోపిడీ వర్గానికి అండగా నిలబడ్డారు. భౌతిక వాదులు అభ్యుదయ భావాలవైపు నిలబడ్డారు. ఆనాటి సమాజంలోని అభ్యుదయ శక్తుల వైపు నిలబడ్డారు. ఆ అభ్యుదయ శక్తులు బానిస సమాజం నుంచి భూస్వామ్య సమాజానికి పోతున్నప్పుడు భూస్వాములే కావచ్చు భూస్వామ్య సమాజం నుంచి బూర్జువా సమాజానికి పోతున్నపుడు బూర్జువాలే కావచ్చు.

## ద్వంద్వవాదం : (డ్యుయలిజం)

తత్వశాస్త్రపు మౌళిక ప్రశ్నలోని ఆలోచన - అస్తిత్వాలలో ఏదీ ప్రాథమికమైనది కాదనీ రెండూ కూడా సర్వ స్వతంత్రమైనవేననీ, ఏదీ మరొకదానిమీద ఆధారపడదని చెప్పే ధోరణిని ద్వంద్వవాదం (ద్వైతవాదం) అంటారు. రెండూ సర్వస్వతంత్రమైనవని చెప్తూ రెంటినీ నడిపేది దేవుడే అని చెప్తారు. అంటే అంతిమంగా ఇది భావవాదానికి దారి తీస్తుంది.

ఈ శాఖ అభివృద్ధి చెందలేదు, తత్వశాస్త్ర అభివృద్ధిలోనూ దీని పాత్రేమీ లేదు. దీన్ని డెకార్తె చెప్పాడు.

## ప్రపంచాన్ని అర్థం చేసుకొనే పద్ధతులు రెండు

తత్వశాస్త్రంలో మొదటి అంశం ప్రాపంచిక దృక్పథానికి సంబంధించిన సమస్య అయితే రెండవ అంశం పద్ధతికి సంబంధించినది. ఏ శాస్త్రంలోనయినా అది పరిశీలించే విషయం ఏంటనేదీ ఉంటుంది, పరిశీలించే పద్ధతి ఏంటనేదీ ఉంటుంది.

ఉదా: రసాయన శాస్త్రాన్ని తీసుకుంటే అది పదార్థ ధర్మాల్ని పరిశీలిస్తుంది. రక్తాన్ని పరిశీలించి రక్తంలో నీళ్లెన్ని ఉన్నాయి? తెల్ల రక్త కణాలెన్ని ఉన్నాయి? ఎర్ర రక్త కణాలెన్ని ఉన్నాయి? అనేది చెప్తుంది.

ఇట్లా చెప్పడానికి దానికో పద్ధతుంది. ఆ పద్ధతి రక్తంలోని ఆయా భాగాల్ని విడగొట్టి పరిశీలిస్తుంది. అట్లే లోహాల్ని కరిగించడానికి ఒక పద్ధతి ఉంటుంది. బొగ్గును, ఇంధనాన్ని ఎట్లా ఉపయోగించాలి, ఫర్నేస్‌ను ఎట్లా రూపొందించుకోవాలి అనేది ఒక పద్ధతి.

అట్లా ఏ శాస్త్రానికైనా పరిశీలించే విషయముంటుందీ, ఆ లక్ష్యానికి చేరుకునే పద్ధతీ వుంటుంది.

తత్వశాస్త్రం ప్రపంచాన్ని విశ్లేషించడమే కాకుండా, ప్రపంచాన్ని విశ్లేషించడానికి ఒక పద్ధతిని కూడా రూపొందించుకుంది. ఈ పద్ధతులు రెండున్నాయి.

1. జడాత్మక పద్ధతి, 2. గతితార్కిక పద్ధతి.

**జడాత్మక పద్ధతి :**

ఇది ప్రధానంగా భౌతిక ప్రపంచంలోని ఐక్యతను గుర్తించదు. ఈ జడాత్మక వాదం కొన్ని సామాజిక పరిస్థితుల్లోనే వుణికిలోకి వచ్చింది. క్రీ.శ. 15వ శతాబ్దం తర్వాత బూర్జువా వర్గం అభివృద్ధిలోకి వచ్చిన కాలంలో విజ్ఞాన శాస్త్రాలూ, ప్రకృతి శాస్త్రాలు అభివృద్ధి చెందుతున్న కాలంలో వాటిని వేరు వేరు రంగాలుగా విడగొట్టవలసి వచ్చింది. అట్లా విడగొట్టడం ద్వారానే వాటిని మరింతగా అర్థం చేసుకోవడం సాధ్యమయింది. వృక్షాలను అర్థం చేసుకోవాలంటే మిగతా ప్రపంచాన్ని వదిలేయాలి. ఒక ఆట ఆడాలంటే దాని మీదే కేంద్రీకరించాలి. ఆనాడు బూర్జువా వర్గానికి సరుకుల ఉత్పత్తి అవసరమైంది. కాబట్టి ప్రకృతిలోని ఈ సంపదను ఎలా పొందాలి అని ఆలోచించారు. కాబట్టి శాస్త్రజ్ఞులకు ఆ కర్తవ్యాన్ని అందజేసారు. ఫలితంగా అనేక శాస్త్రాలు ఆవిర్భవించాయి. ముక్కలు ముక్కలుగా ఈ ప్రకృతిని లోతుల్లోకి వెళ్లి పరిశీలించారు. అయితే దేనికయినా ఒక హద్దు ఉంటుంది. ఆ హద్దును దాటి పోయారు. అలా దాటి పోవడం వల్ల తన శాస్త్రం తప్ప, తన విడి భాగం తప్ప తక్కిన ప్రపంచంతో వారు వేరుబడి పోయారు. దానివల్ల భౌతిక ప్రపంచంలోని అన్ని విభాగాలకున్న సంబంధాన్ని అర్థం చేసుకోవడం కష్టమయింది. అంటే అన్ని విభాగాలకున్న ఐక్యతను గుర్తించలేకపోయారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఆనాడు సరుకుల ఉత్పత్తి అవసరాలరీత్యా యాంత్రిక శాస్త్రమే బాగా వెలుగులోకి వచ్చింది కాబట్టి, దాని నియమాల్నే అన్నింటికీ వర్తింపజేశారు. గుండెను కూడా ఇంజన్ చలనంతో పోల్చారు. గుండెలో యాంత్రిక చలనం మాత్రమే ఉండదు. అనేక ఇతర చలనాలుంటాయి.

మొత్తంగా చూసుకుంటే ఒక సామాజిక పరిస్థితిలోనే జడాత్మకవాదం ముందుకొచ్చింది. ఇలా విడగొట్టడం వల్ల అది భౌతిక ప్రపంచాన్ని ఏక మొత్తంగా అంటే అన్ని విషయాల్ని కలిపి సమగ్రంగా చూడదు. చలనమూ మార్పూ లేనిదిగా చూస్తుంది. అభివృద్ధి అనేది తిరిగి తిరిగి అదే స్థాయికి చేరుతుంది గానీ ఉన్నత స్థాయికి చేరదు అని చెప్తుంది. పరిమాణాత్మక మార్పును చూస్తుంది గానీ గుణాత్మక మార్పును చూడదు. కాలాలు - ఎండాకాలం, వర్షాకాలం, చలికాలం తిరిగి తిరిగి అవే వచ్చినట్టుగా అభివృద్ధి తిరిగి తిరిగి అదే స్థాయికి చేరుతుందని జడాత్మక వాదం పరిగణిస్తుంది. నిజానికి వాతావరణ పరిస్థితులు లక్షల సంవత్సరాలుగా ఒక్కలాగానే లేవు. అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇట్లా అన్నింటిని కలిపి చూడకుండా పదార్థ చలనాలన్నింటికీ యాంత్రిక చలనాలను రుద్దుతుందిది. జీవకణాల చలనం యాంత్రిక చలనం కాదు.

మరి ఈ పద్ధతినెంచుకుంటే ప్రపంచాన్ని సరిగా అర్థం చేసుకోలేం. కాబట్టి ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి దీనికి భిన్నమయిన పద్ధతి మరొకటుంది. అది గతి తార్కిక భౌతికవాదం.



**గతి తార్కిక భౌతిక వాదం:**

ప్రపంచంలో, ప్రకృతిలో ఏ విషయమూ ఒంటరిగా లేదనీ, ఒకటి తక్కిన విషయాల్తో సంబంధంలో ఉంది కాబట్టి అన్ని విషయాల్లో భాగంగా దాన్ని అర్థం చేసుకోవాలనీ గతి తర్కం చెప్తుంది. ఉదాహరణకు పార్టీలో రకరకాల చెడు ధోరణులు పొడసూపుతాయి. ఉదారవాదం, పెత్తందారీతనం. ఇలా పెత్తందారీతనానికి గురైన వ్యక్తిని శిక్షించడంతోనే సమస్య పరిష్కారమవుతుందనుకోవడం జడాత్మకవాదమవుతుంది. పార్టీలో పెత్తందారీతనాన్ని రూపుమాపడానికి అనుసరించాల్సిన పద్ధతిని గతితార్కికవాదం బోధిస్తుంది.

మన పార్టీలో ఒకప్పుడు సి.ఓ. పద్ధతి ఉంది. ఆ పద్ధతి పార్టీకి చాలా మేలు చేసింది. ఆర్గనైజర్లందరూ గ్రామాల్లోకి, కాలేజీల్లోకి, ఫ్యాక్టరీల్లోకి పోయి ఆంధ్ర రాష్ట్రమంతా పార్టీని విస్తరింపజేసారు. అంటే ఒక ప్రయోజనం ఉంది. ఒక పాజిటివ్ అంశముంది, కానీ కాలక్రమేణా ఒంటరి పని నుండి వ్యక్తి గత పని విధానం, పెత్తందారీతనం తలెత్తాయి. వాటిలోని మంచినీ, చెడునీ అన్నింటినీ పరిశీలించి ఏ పరిస్థితుల్లో ఇలాంటి చెడు ధోరణులు తలెత్తుతున్నాయనేది గతితర్కం బోధిస్తుంది.

గతితర్కం సమాజంలోని విడి విడి దృగ్విషయాలను వాటి పరస్పర సంబంధంలోనే చూస్తుంది. అంతేకాక ప్రకృతీ, సమాజం, మానవుల ఆలోచన నిరంతరం అభివృద్ధి చెందుతాయని చెపుతుంది. ఈ అభివృద్ధి కూడా - ఏ విషయాన్ని తీసుకున్నా - వాటిలోని విరుద్ధాంశాల ఘర్షణ వల్లే జరుగుతుందని చెపుతుంది. ఆ ఘర్షణలో పాతది నశిస్తూ, కొత్తది అభివృద్ధి చెందుతూ, కింద స్థాయి నుండి పై స్థాయికి, నిమ్న స్థితి నుండి ఉన్నత స్థితికీ మార్పు కొనసాగుతుంది. అంటే మార్పు జరగడమే కాదు అది ముందుకు పోతుంది. గతి తర్కం చూసే పద్ధతి ఇది.

స్థూలంగా చెప్పాలంటే విషయాన్ని విడిగా చూడ్డం జడాత్మకం. విషయాన్ని అన్నింటి సంబంధంలో చూడ్డం గతి తర్కం.

## గతితర్కపు దశలు

తత్వశాస్త్ర చరిత్రలో గతితర్కం కూడా మూడు దశలుగా ముందుకు పోయింది.

1. ప్రాచీన గ్రీకు తత్వశాస్త్రంలో యాదృచ్ఛిక గతి తర్కంగా తలెత్తింది.
2. జర్మన్ సాంప్రదాయ భావవాదంలో, భావవాద గతితర్కం తలెత్తింది.
3. భౌతికవాద గతితర్కంగా ఇప్పుడు మనముందుంది.

**యాదృచ్ఛిక గతితర్కం :**

గ్రీకు తత్వవేత్త అయిన హెరాక్లిటస్ దీన్ని ముందుకు తెచ్చాడు. ''ఈ విశ్వాంతరాళాను ఏ దేవుడూ సృష్టించలేదు. మానవులు సృష్టించలేదు. అనాదిగా ఇది ఉంది. ఇప్పుడూ ఉంది. ఇకముందూ ఉంటుంది. ఇది నిరంతరమైన జ్వాల. ఒక క్రమ పద్ధతిలో జ్వలిస్తూ ఉంటుంది. క్రమ పద్ధతిలో తగ్గిపోతూ వుంటుంది''. అని చెప్పాడితను. గతి తర్కానికి ఇది చక్కని వివరణ అంటాడు లెనిన్. ''ఇందులో భౌతిక వాదం ఉందీ, గతితర్కమూ ఉంది. ప్రతిదీ ఘర్షణవల్ల ఆవశ్యకత వల్ల కొనసాగుతుంది'' అని చెప్పాడు హెరాక్లిటస్.

గతితర్కాన్ని మొదట ప్రవేశపెట్టింది గ్రీకు తత్వవేత్తలే.

ఆ తరువాత భావవాదులూ, భౌతికవాదులూ ఇరువురూ గతి తర్కాన్ని అభివృద్ధి చేసారు.

భౌతిక, భావ వాదాలు బానిస సమాజంలో సమగ్ర రూపాన్ని తీసుకున్నయి. సామాజిక ఉత్పత్తిలో మిగులు ఏర్పడ్డాకనే కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగాలు పుట్టాయని చెప్తున్నాం. వీటిలో భాగంగా వర్గ సమాజం ఏర్పడింది. మొదటి వర్గ సమాజం బానిస సమాజమే. మిగులు ఏర్పడిందంటేనే దాన్ని అనుభవించే వర్గం తయారయినట్టు. మానసిక శ్రమలూ శారీరక శ్రమలూ వేరుపడి పోయినయి. మానసిక శ్రమలకు ప్రాతినిధ్యం వహించే సెక్షన్ నుంచి భావవాదమూ, శారీరక శ్రమకు ప్రాతినిధ్యం వహించే సెక్షన్ నుంచి భౌతిక వాదమూ సమగ్ర రూపాన్ని తీసుకున్నాయి. ఎవరికి తోడ్పడే తాత్విక భావనలకు వాళ్లు మెరుగులు దిద్దుకున్నారు.

భావ, భౌతిక వాదాల మధ్య ఘర్షణ, బానిస సమాజంలో ఎలా ఉంది? భూస్వామ్య సమాజంలో ఎలా వుంది? బూర్జువా సమాజంలో ఎలా వుంది? అనేది తెలుసుకుందాం.

బానిస సమాజంలో (అంటే క్రీ.పూ.7వ శతాబ్దం నుండి 1వ శతాబ్దం వరకూ) చైనాలో, గ్రీస్‌లో భారతదేశంలో భావ, భౌతిక వాదానికి సంబంధించిన అభివృద్ధి కనబడుతుంది.

## ప్రాచీన భారతదేశంలో తత్వశాస్త్రం

భారతదేశంలో తాత్విక భావనలు ఋగ్వేద కాలం నుండే (క్రీ.పూ.1500 సం॥) ఉన్నాయి. వేదాల్లో కంటే ఉపనిషత్తుల్లో మరింత స్పష్టంగా కనబడుతాయి. కాబట్టి భారతీయ తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేయాలంటే ఉపనిషత్తులనుండి ప్రారంభిస్తే సరిపోతుంది. ఉపనిషత్తులు వేదాల సారాంశం, వాటి అభివృద్ధి. మనదేశంలో క్రీ.పూ.7వ శతాబ్దం నుండి 1వ శతాబ్దం వరకూ రెండు రకాల ధోరణులు కనబడుతున్నాయి. 1.భావవాదానికి సంబంధించి వేదాంత దర్శనం 2.భౌతిక వాదానికి సంబంధించి లోకాయత కనబడుతుంది. లోకాయతతో పాటు బౌద్ధ, జైన మతాలలో కొంత భౌతికవాదం పొడసూపింది. న్యాయ, సాంఖ్యదర్శనాలనేవి కూడా భౌతికవాదం మీదే ఏర్పడ్డాయి. భగవంతుడ్ని నమ్మేటటువంటి వైశేషిక దర్శనంలో కూడా భౌతికవాద ఛాయలు కనబడుతాయి.

### వేదాంత దర్శనం :

ఇది వస్తుగత భావవాదాన్ని బోధిస్తుంది. అంటే భౌతిక ప్రపంచం ఏదో ఒక శక్తి వల్ల పుట్టింది అంటారు. ఇది ఒక నిర్ధిష్ట రూపం తీసుకున్నది క్రీ.పూ. 5-3 శతాబ్దాల్లో. ఇతర కొన్ని దర్శనాలు కూడా దీన్నుండే రూపొందినాయి. భూస్వామ్యవిధానం ఏర్పడ్డాక వేదాంతం మరింత బలాన్ని సంతరించుకుంది. భారతదేశంలో తత్వశాస్త్రంలో భావవాదం గురించి చెప్పుకోవాలంటే వేదాంత దర్శనం గురించి చెప్పుకుంటే సరిపోతుంది. శంకరాచార్యుడు దీన్నే దేశవ్యాప్తంగా ప్రచారం చేసాడు. ఇప్పటికీ ప్రజల్లో నరనరాన ఉన్నది వేదాంత దర్శనమే.

వేదాంతం భౌతిక ప్రపంచపు అస్తిత్వాన్ని గురించి నిరాకరించింది. బ్రహ్మ, ఆత్మలను సత్యమని చెప్పింది. ప్లేటో, సోక్రటీసూ చెప్పిందీ ఇదే. ప్రాపంచిక జ్ఞానాన్ని అవిద్య అనీ, బ్రహ్మ విద్యను మాత్రమే జ్ఞానమనీ చెప్పింది. క్రీ.పూ. 7-1 శతాబ్దాల్లో, క్రీ.శ. 10వ శతాబ్దంలో వేదాంతం విశ్వరూపం ధరించింది. వేదాంతాన్ని అద్వైతం అని కూడా అంటారు.

### న్యాయదర్శనం :

న్యాయదర్శనం ఊహాత్మకమైన భౌతికవాదం గురించి చెప్పింది. పరిణామ క్రమంలో కొత్తది ఆవిర్భవించడమంటే కొత్తగా పదార్థం సృష్టించినట్టు కాదనీ, అది పదార్థం యొక్క భిన్న రూపం కావచ్చనీ చెప్పింది.



వంటిది కాదు. వివిధ దృగ్విషయాల మధ్య పరస్పర సంబంధాన్ని కూడా ఐక్యత అంటాం. ఇటువంటి ఐక్యతే భౌతికవాదానికీ గతి తర్కానికీ మధ్య వుంటుంది. ఈ రెండు ఒకదానినొకటి పెంపొందించుకుంటాయి. బలోపేతం చేసుకుంటాయి. భౌతికవాదం ప్రకారం ఈ భౌతిక ప్రపంచంలోని సమస్త విషయాలలో ఒక ఐక్యత ఉంది. వీటిని ఐక్యం చేసే ఒక మూల పదార్థం వుంది. విశ్వమంతా పదార్థమే అదే వీటన్నింటినీ బంధిస్తుంది. మరి అంతా పదార్థమే అయినప్పుడు ఇన్ని రూపాలలో ఎందుకు వుంది? అంటే పదార్థం నిరంతరమూ చలనంలో ఉంటుంది. కాబట్టి నిరంతరమూ మార్పుకు లోనవుతుంది. కాబట్టి చెట్లూ... మనుషులూ.. ఈ వైవిధ్యమంతా కనిపిస్తుంది. మనుషులు పుట్టక ముందే ప్రకృతి వుంది. పదార్థపు చలనం ద్వారా వివిధ చలన రూపాల ద్వారా ఈ భూమి మీదకు ఒక క్రమంలో ప్రాణులు వచ్చాయి. కంటికి కనిపించని ఏక కణజీవి నుండి నేటి ఈ స్థితికి అభివృద్ధి చెందాం. పదార్థంలో ఏకత్వం వుంది. అది చలనంలోనే వుండడం వల్ల అది అభివృద్ధి చెందుతుండడం వల్ల ఈ వైవిధ్యం కూడా వుంది. ఇదంతా భౌతిక వాదానికి సంబంధించినది. ఈ భౌతిక వాదం మన ప్రాపంచిక దృక్పథానికి సంబంధించినది.

ఇక గతితర్కమనేది పద్ధతికి సంబంధించినది. ప్రపంచాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఈ ఏకత్వాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? వైవిధ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? అనే విషయాల్నీ మొతత్తీంగా పదార్థపు అభివృద్ధి నియమాలను గతితర్కం బోధిస్తుంది. గతితర్కంలో రెండు నియమాలున్నాయి. మొదటిది ప్రపంచపు ఐక్యతా సూత్రం, రెండోది ప్రపంచపు అభివృద్ధి సూత్రం. పదార్థం స్వతంత్రంగా వుందనీ పదార్థం నుండి చైతన్యం వస్తుందనీ మొదటి సూత్రం చెపుతుంది. రెండో సూత్రం పదార్థం నిరంతరం చలనంలో ఉంటుందనీ, ఈ చలనం నుండి పదార్థం అభివృద్ధి చెందుతుందనీ మార్పుకు గురవుతుందనీ చెప్తుంది. ఈ రెండింటికీ మధ్యన ఐక్యత ఉంది. భౌతికవాదం, గతి తర్కం విరుద్ధ అంశాలు కావు. భౌతికవాద పునాది మీద నిలబడడం ద్వారానే గతితర్కాన్ని అభివృద్ధి చేయగల్గుతాము. గతితర్కాన్ని అవలంభించడం ద్వారా భౌతికవాదాన్ని మరింత సమగ్రంగా అర్థం చేసుకుంటాం. దీనినే ప్రాపంచిక దృక్పథానికీ పద్ధతికీ మధ్య ఐక్యత అంటున్నాం. ఉదాహరణకు ఎందుకు మార్క్సిజం మాత్రమే, గతితార్కిక భౌతికవాదం మాత్రమే ఈ ప్రాపంచిక దృక్పథాన్ని సర్వ సమగ్రమని చెబుతుంది? ఎందుకంటే భౌతికవాదం మాత్రమే పదార్థాన్ని ఉన్నదున్నట్లుగా పరిశీలిస్తుంది. అర్థం చేసుకుంటుంది. ఈ విషయం ప్రకృతికి అన్వయిస్తే సరిగా అర్థం కాదు గానీ సమాజానికి పోతే సరిగా అర్థం చేసుకోవచ్చు. సమాజంలో కొందరు శ్రమ చేస్తున్నారు. కొందరు కూర్చొని తింటున్నారు. ఈ విషయాన్ని భావవాద ప్రాపంచిక దృక్పథం చెప్పదు. చెప్పలేదు. భౌతికవాదం మాత్రమే చెప్తుంది. అంటే ప్రపంచాన్ని ఉన్నదున్నట్లుగా చెప్పడం భౌతిక వాదానికి సాధ్యం. భావవాదం కొన్నింటిని దాస్తుంది. కప్పి పుచ్చుతుంది. అట్లాగే ప్రకృతి విషయాల్లో కూడా అది డొంకతిరుగుడుగానే ఉంటుంది. అందుకే ఇన్ని సైన్స్ ఆవిష్కరణలు చేసి చివరికి దేవుడికే ముడి పెడుతుంటారు. వాళ్లు దోపిడీ వర్గ ప్రతినిధులుగా వున్నారు కాబట్టి వాళ్లు పదార్థాన్ని ఉన్నదున్నట్లుగా గుర్తించి చెప్ప నిరాకరిస్తున్నారు. కాబట్టి వాళ్లు గతితర్క పద్ధతిని చేపట్టడం సాధ్యంకాదు. గతితర్క పద్ధతిని చేపడితే వాళ్లు భౌతిక వాదులయ్యే అవకాశముంటుంది. అందుకే ఈ రెండింటికీ సంబంధం వుంది. దీన్ని మార్క్సిస్టు తత్వశాస్త్రం మాత్రమే చెప్తుంది. ఈ భౌతిక ప్రపంచపు వాస్తవికతను లోతుగా అర్థం చేసుకోవాలంటే భౌతికవాద దృక్పథం ఒక్కటే చాలదు. గతితార్కిక పద్దతి ద్వారా పరిశీలించగలగాలి. వర్గాలున్నాయని మనముందు వాళ్లు చెప్పారు. ఇక్కడి నిర్దిష్ట పరిస్థితులలో ఈ వర్గాల స్వభావం ఏంటనేది అర్థం చేసుకోవాలంటే భౌతికవాదమొక్కటే చాలదు గతితార్కిక పద్ధతి ద్వారానే అర్థం చేసుకోగలం. ఈ పద్ధతిని స్వీకరించడం

ద్వారానే ప్రపంచాన్ని అర్థం చేసుకోగలం. సత్యానికి చేరువకాగలం. భావవాదులకు గతి తర్కమున్నా, భౌతిక వాదులకు జడాత్మకతవున్నా పదార్థాన్ని అర్థం చేసుకోలేరు. ఈ రెండింటి మధ్య ఐక్యతను ఈ రీతిలో అర్థం చేసుకోవాలి.

**పదార్థంలో ఐక్యత ఉందని ఎలా చెప్పగలం?**

ప్రపంచంలోనున్న వైవిధ్యాన్ని అర్థం చేసుకున్న శాస్త్రజ్ఞులు ప్రస్తుతం కనబడుతున్న వస్తువుల పూర్వ రూపాల గురించి ఆలోచించారు. అలా ఆలోచించినపుడు ఈ వైవిధ్యమంతా ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక్క పదార్థమే అయ్యుంటది అనుకున్నారు. అలాంటి అవగాహనకు వాళ్లెలా రాగలిగారంటే వాళ్ల కంటి ముందు కూడా కొన్ని కొత్తయి పుడుతున్నాయి. ఉన్న మూలకాలతోనే, ప్రపంచంలో వాళ్లకర్థమయినటువంటి మూలపదార్థాలతోనే కొత్తయి తయారవుతున్నాయి. ఉదాహరణకు మనమే తయారు చేస్తున్నాం మనకున్నటువంటి పదార్థాలతోనే వంట చేసి రకరకాల రుచులు తెప్పిస్తున్నాం ఉన్న పదార్థాల్లోనే కొన్ని పదార్థాలను కలపడం ద్వారా కొత్త పదార్థాల్ని తయారు చేస్తున్నాం. మహా అయితే మనం చేస్తున్నది భౌతిక చర్యలే! రసాయన చర్యలు కాదు అంతకంటే తీవ్రమయిన చర్యలు కాదు. అవన్నీ చేస్తే మరిన్ని కొత్తయి పుడతాయి. అంటే ఈ ప్రపంచానికి వెనుకటికి మరింత వెనుకటికి ఇంకా వెనుకటికి పోతే దీనిముందేముండి వుంటది? ఎక్కడి నుండి మొదలయి వుంటది? అన్నిట్లో ఏదన్నా ఉమ్మడి అంశముందా అని శోధించే క్రమంలో ఈ ప్రపంచాన్ని ఐక్యంగా నిలబెట్టే ఒక అంశం వుంది. అదే పదార్థం. మన కంటికి కనిపించే ప్రతి వస్తువు గూడా పదార్థమే, పదార్థం యొక్క వివిధ రూపాలే. ఈ మొదటి విషయాన్ని అర్థం చేసుకోవడమే భౌతిక ప్రపంచం యొక్క ఐక్యతను గుర్తించడం. మరి ఈ వివిధ రూపాలెందుకు వచ్చినయి? నీరు ఇన్ని రూపాలెందుకు తీసుకున్నది? వాయువు ఇన్ని రూపాలెందుకు తీసుకున్నది? అంటే పదార్థం నిద్రపోవడం లేదు. పదార్థం చలనంలో ఉంది. ఈ చలనం ఒక్క తీరుగా లేదు. అనేక రూపాలలో ఉంది. వేరు వేరు చలనాలు వేరు వేరు కలయికల నుంచి పదార్థం వేరు వేరు రూపాలను ధరిస్తుంది. అనేది రెండో సూత్రం. ఎంత వైవిధ్యమున్నప్పటికీ పదార్థంలో ఏకత్వమున్నది. పదార్థం మనిషిగా ఎట్లా రూపాంతరం చెందింది అనేది ఆలోచిస్తే పదార్థానికీ చలనానికీ మధ్య వున్న సంబంధం అర్థమవుతుంది. రెండు పరమాణువులు కలిస్తే ఆక్సిజన్ అవుతుంది. మూడు కలిస్తే ఓజోన్ అవుతుంది. చెరుకు నుంచే బెల్లం, చక్కెర, సారాయి తయారవుతాయి. ఒకే పదార్థాన్ని వేరు వేరు ప్రక్రియలకు గురిచేయడం వల్ల అది వేరు వేరు రూపాలుగా కనబడుతుంది.

## మార్క్సిస్టు తత్వశాస్త్రం కార్మికవర్గ పక్షపాత సిద్ధాంతం

అప్పటి వరకూ ఉన్న తత్వశాస్త్రాలు ప్రపంచం ఇట్లా ఉందని వ్యాఖ్యానించడం వరకే పరిమితమైనాయి. ప్రపంచంలో పనిచేస్తున్న నియమాల్ని వివరించడం వరకే పరిమితమైనాయి. వాటి శాస్త్రీయతను కూడా అవి రుజువు చేయలేదు. కానీ మార్క్సిస్టు తత్వశాస్త్రం మాత్రం తాను ప్రపంచం గురించి గానీ ప్రకృతిని గురించి గానీ ఏదైతే చెప్తుందో దాన్ని రుజువు పర్చడానికి ఆచరణ అనే ఆయుధాన్ని స్వీకరిస్తుంది. ప్రపంచం ఇలా ఉంది అని చెప్పడమే కాకుండా దాన్ని మార్చడానికి ఒక ఆచరణను చేపడ్తుంది. మార్క్సిస్టు తత్వశాస్త్రంలో ఉన్న విప్లవకర లక్షణమే ఇది. మార్క్సిస్టు తత్వశాస్త్రం కార్మికవర్గం పట్ల పక్షపాత వైఖరిని అవలంభిస్తుంది. కార్మికవర్గానికి ఒక సిద్ధాంత ఆయుధాన్నిస్తుంది. పక్షపాత వైఖరి ఉన్నప్పటికీ దీని శాస్త్రీయతకేమాత్రం భంగం కలగదు. పక్షపాత వైఖరి తీసుకున్నందువల్లనే దానికి శాస్త్రీయత చేకూరింది. సమాజాన్ని ఉన్నదున్నట్లుగా అర్థం చేసుకోవడం



కార్మికవర్గానికే సాధ్యం కాబట్టి తత్వశాస్త్రం ఆ వర్గానికి మేలు చేయాలనుకుంటుంది. అలా మేలు చేయడం ద్వారా తన శాస్త్రీయతను కార్మిక వర్గమనే భౌతిక శక్తి ద్వారా నిరూపించుకుంటుంది. కాబట్టి దాని శాస్త్రీయతకు భంగం రాకపోగా మరింత వేగంగా ఋజువవుతుంది. మార్క్సిస్టు తత్వశాస్త్రానికే కాదు ఏ తత్వశాస్త్రానికయినా పక్షపాత వైఖరి ఉంటుంది. ఏ తత్వశాస్త్రమయినా ఏదో ఒక వర్గానికి సేవ చేసేదిగానే ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీవాదముంది, దళితవాదముంది, పోస్ట్‌మాడర్నిజం ఉంది. ఇవన్నీ ఆయా సెక్షన్ల పట్ల పక్షపాత వైఖరినే తీసుకుంటాయి. కానీ ఇవన్నీ కార్మిక వర్గ దృక్పథానికి పోటీగా నిలబడలేవు. వాటికి ఆ శాస్త్రీయత లేదు. ఎందుకు లేదంటే అవి పరస్పర సంబంధాన్ని గుర్తించడంలేదు. మనం ఏ సమస్యను తీసుకున్నా గూడా సామ్రాజ్యవాదంతో లింకు పెడ్తాం. కార్మిక వర్గం అన్ని వర్గాలనూ విముక్తి చేస్తూ అంతిమంగా తాను విముక్తి చెందుతుంది. కాబట్టి ఈ వర్గాల బాధలన్నీ కూడా తన ప్రాపంచిక దృక్పథంలో ఇప్పటికే ఉంటాయి. ఆ బాధలను నిర్దిష్టంగా అర్థం చేసుకొని పట్టించుకోవడంలో లోపం జరుగుతే రకరకాల దృక్పథాలు ముందుకొస్తాయి. కానీ అంతిమ పరిష్కారం మాత్రం కార్మికవర్గ ప్రాపంచిక దృక్పథమే. తక్కినవి పాక్షికమైనవీ, జడాత్మకమైనవి. వివిధ వాదాలు వాళ్ల బాధల్నుంచి వ్యక్తీకరించబడుతున్నవే కానీ వాటికి పరిమితులున్నాయి; సమగ్రత లేదు ప్రపంచాన్ని స్త్రీవాద దృక్పథంతో, దళిత వాద దృక్పథంతో చూడాలనే వాదనలు ముందుకు వస్తున్నాయి. ఇన్ని దృక్పథాలుండవు. కార్మికవర్గ దృక్పథంలో స్త్రీల బాధలు కూడా ఉంటాయి. ఉండాలి! ఉండకపోతే అది ఆచరణకు సంబంధించిన లోపమవుతుంది. వేరు వేరు శాస్త్రాల నుంచి తత్వశాస్త్రం పరిపుష్టమవుతుందని చెప్పుకున్నాం కదా. వేరువేరు ఉద్యమాలూ, చైతన్యాలూ పెరుగుతున్నప్పుడు మన మార్క్సిజం, ఎత్తుగడల పంథా మరింత పరిపుష్టమవుతుంది. ఆ మేరకు ఈ ఉద్యమాలు తోడ్పడుతాయి.

## భావ, భౌతిక వాదాల ఘర్షణ చరిత్రే తత్వశాస్త్ర చరిత్ర

తత్వశాస్త్ర చరిత్రను చూసినపుడు భావవాదం భౌతికవాదమనే భిన్నవాదాల ఘర్షణ చరిత్రే అని తెలుస్తోంది. భావవాదం దోపిడీ శక్తులకూ భౌతికవాదం అభ్యుదయ శక్తులకూ ప్రాతినిధ్యం వహించింది. ఈ చరిత్రను అర్థం చేసుకోవాలంటే వివిధ కాలాల్లో వివిధ తత్వవేత్తలు ఏం మాట్లాడారు అనేది అర్థం చేసుకోవాలి. ఇలా మాట్లాడిన వాటిలో మంచి విషయాలను తీసుకునే నేడు మార్క్సిస్టు తత్వశాస్త్రం రూపొందింది. భావవాదానికి భౌతికవాదానికి కావల్సిన పునాదులు ఆదిమ కాలంలోనే పడ్డాయి. ఆదిమ మానవులకున్న అజ్ఞానం ప్రకృతి శక్తులపట్ల ఉన్న భయాందోళనలూ ఈ రెండూ కూడా భావవాదానికి పునాదులు.మతానికి కూడా ఇవే పునాదులు.

అలాగే భౌతికవాదానికి సంబంధించిన పునాదులు కూడా ఆదిమ సమాజంలో ఉన్నాయి. ఆదిమ మానవులు క్రమంగా అభివృద్ధి చెందారు. వాళ్ల చేతుల్లోకి కొన్ని ఉత్పత్తి సాధనాలొచ్చాయి. కొన్ని ప్రకృతి శక్తుల్ని లోబరుచుకోగలిగారు. లేదా అదుపు సాధించగలిగారు. నిప్పును సృష్టించగలిగారు. ఏదైనా పదార్థాన్ని సృష్టించగలిగారంటే దాని మీద అదుపును సాధించగలిగినట్టే. ఆహార అవసరాల్ని తీర్చుకోవడానికీ, వాతావరణంలోని మార్పుల్ని తట్టుకొని బతకడానికీ వారు ప్రకృతిని శోధించారు. ఆహార సేకరణకు కొన్ని సాధనాలను తయారు చేసుకున్నారు. అలా ప్రకృతి మీద అదుపు సాధించ గలగడమంటే ఆ మేరకు ప్రకృతిని అర్థం చేసుకున్నట్టే. అంటే ప్రకృతి అర్థం కానంతమేరకు భావవాద పునాదులుంటాయి. అర్థమైనంత మేరకు భౌతిక వాద పునాదులుంటాయి.

ప్రకృతీ, సమాజం, మానవుల ఆలోచనాక్రమం.... వీటిని చెప్పలేదు. మానవులనైతిక ప్రవర్తన గురించి నొక్కి చెప్పాడు. ఆత్మజ్ఞానంపై శ్రద్ధ వహించాలనీ 'నిన్ను నీవు తెలుసుకో' అనీ చెప్పాడు.

ఇది ప్రధానంగా తత్వశాస్త్రంలో పదేపదే వస్తున్నదే. మొత్తం సమాజం నుండి మనిషిని వేరు చేసి చర్చించడమిది. ఫ్యూర్‌భా ఎంత భౌతికవాదో మతం విషయంలోగానీ నీతి విషయంలో గానీ అంతగా భావవాదంలో కొట్టుకుపోతాడు. మనుష్యుల్ని పూర్తిగా సమాజం నుండి వేరు పరిచి వారి నైతికత గురించీ, ప్రేమ గురించీ, సమాజంలో వారి స్థానం గురించీ చర్చించడం భౌతికవాదంలోనూ ఉంది, భావవాదంలో ఇది ఎక్కువ మోతాదులో ఉంది. దీన్నుంచి కొన్ని తప్పుడు భావనలు సమాజంలో తలెత్తాయి. నైతిక ప్రవర్తన గురించీ, రుజువర్తనం గురించీ భావవాదం బోధిస్తుందనే తప్పుడు అవగాహన సమాజంలో వుంది. కోరికలు, వ్యసనాలు, విచ్చలవిడిగా తిరగడం, దుబారా ఇవన్నీ భౌతిక వాదంతో సమానమనీ వీటన్నింటికి విడిగా గాలిని మాత్రమే పీల్చుకొని బతకడం భావవాదం అనే తప్పుడు అర్థం సమాజంలో ఉంది. నిజానికి సమాజం నుండి వేరు పరిచి ఆత్మజ్ఞానం గురించీ, నైతిక ప్రవర్తన గురించీ చెప్పడం సరైందికాదు. బాలగోపాల్ మానవ ప్రవృత్తి కూడా ఈ కోవలోదే. మానవ స్వభావం సామాజిక పరిస్థితులకతీతంగా ఉండదు. వాస్తవాన్ని విస్మరించి భావ, భౌతిక వాదాలు ఈ ధోరణికి గురవడం ఉంది.

సోక్రటీస్ చెప్పిన దాంట్లో (డైలెక్టిక్స్ అనే పదం సోక్రటీస్ నుండే వచ్చి ఉంటుంది బహుశా) వాదం, ప్రతివాదం, సంవాదం ప్రధానంగా వుంటాయి. సోక్రటీస్ భావవాది అయినప్పటికీ ఎందుకు చంపివేసారు అనే ప్రశ్న వస్తుంది. సోక్రటీస్ నగర ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించాడు. దీన్ని వ్యతిరేకిస్తూ గ్రామాల్లో యువతను కూడగట్టాడు. నగర ప్రయోజనాలకు అంటే నగరాల్లో కొనసాగే వాణిజ్య, వ్యాపార చేతివృత్తుల ప్రయోజనాలకు భిన్నంగా మాట్లాడాడు. ఆనాటి కొందరి బానిస యజమానుల ప్రజాస్వామిక ఆకాంక్షలను సోక్రటీస్ సమర్ధించలేదు. సోక్రటీస్ రాజ్యాన్ని అంటే ఆనాటి బానిస సమాజాన్ని వ్యతిరేకించాడు అని అర్థం చేసుకోకూడదు. రెండు రకాల రిపబ్లిక్కులుండేవి. ఒకవైపు భావవాదులు మరొకవైపు భౌతికవాదులుండేవారు. భావవాది అయిన సోక్రటీస్ నిరంకుశ బానిస యజమానుల వైపే ఉన్నాడు. సోక్రటీస్ అందరు భావవాదుల్లా కాకుండా ప్రజల్లోకి వెళ్లి తన తాత్విక భావనల్ని ప్రచారం చేసాడు. బహుశా అలా బహిరంగంగా ప్రకటించకపోతే నగర ప్రజాస్వామ్యానికి కోపం వచ్చేది కాదు, అతను హత్యకు గురయ్యేవాడు కాదు. హత్యకు గురయ్యాడు కాబట్టి సోక్రటీస్‌ను అభివృద్ధికరమైనవాడు అని అనుకోకూడదు. సోక్రటీస్ తన భావనల్ని గ్రంథస్తం చేయలేదు. వాటిని ప్లేటో గ్రంథస్తం చేసాడు.

**ప్లేటో :**

ప్లేటో సోక్రటీస్ శిష్యుడు. సోక్రటీస్, పైథాగరస్ చెప్పినవాటికి అంటే వస్తుగత భావవాదానికి నిర్దిష్ట రూపమిచ్చినవాడు ప్లేటో. ప్లేటో డెమొక్రటస్‌కు ప్రత్యర్థి. వీళ్లిద్దరూ సమకాలికులు. డెమొక్రటీస్ కూడా తన పూర్వీకుల భౌతికవాదానికి నిర్దిష్ట రూపమిచ్చాడు. ''భావాలు ప్రాథమికమైనవి, భౌతిక ప్రపంచం కాదు. వస్తువులు అశాశ్వతమైనవి కాబట్టి అవాస్తవమయినవి'' అని చెప్పాడు ప్లేటో. కాని వస్తువులు అశాశ్వతమైనవని చెప్పడం సరైంది కాదు. వస్తువులు చలనం ద్వారా రూపాన్ని మార్చుకోడాన్ని అశాశ్వతత్వంగా చెప్పాడీయన. ఏక కణ జీవుల నుండి పరిణామం చెంది జంతుజాలం, మానవులు పుట్టారు. మన కళ్లముందే కొన్ని అదృశ్యమైతున్నాయి. కొన్ని పుడుతున్నాయి. నిన్న లేని కొన్ని వృక్షాలు నేడు పుడుతున్నాయి. కొన్ని అంతరిస్తున్నాయి. దీన్ని చూసి వస్తువులు అవాస్తవమైనవనీ భావాలు



పదార్థం వేరువేరు రూపాలుగా దర్శనమిస్తుంది అనుకుంటున్నాం. ఈ రూపాల్లో శక్తి అనేది కూడా ఒక రూపం. పదార్థం శక్తిగా, శక్తి పదార్థంగా పరస్పరం మారుతాయి. 18వ శతాబ్దపు విజ్ఞానశాస్త్రం దీన్ని ఋజువు చేసింది. పదార్థమనే తాత్విక భావనను సూత్రీకరించడానికి కృషిచేసిన ఏకైక తాత్విక ధోరణి న్యాయదర్శనం. లోకాయత కన్నా ఇది అభివృద్ధికరమైనది.

**సాంఖ్యదర్శనం :**

సాంఖ్యదర్శనం కూడా ప్రకృతి ప్రధానమని చెప్పింది. సాంఖ్య కంటే ప్రకృతి గురించి న్యాయ ఎక్కువగా చెప్పింది. సాంఖ్యలోకి తరువాత కాలంలో భావవాదులు ప్రవేశించి ఆత్మను ప్రవేశపెట్టారు.

**వైశేషిక దర్శనం :**

వైశేషిక దర్శనానికి చెందిన కణాదుడు పదార్థం, అణువులతో కూడి వుందని చెప్పాడు. కానీ ఇది గ్రీసు అణు సిద్ధాంతమంత సమగ్రమయినది కాదు. అందులో వివరణ ఉంది. అయినప్పటికీ వైశేషిక దర్శనం భౌతికవాద ప్రాధాన్యతను గుర్తించిందనేది ముఖ్యం.

**లోకాయత :**

(క్రీ.పూ.7వ శతాబ్దం నుంచి మొదలైంది) దీన్ని బృహస్పతి చెప్పాడంటారు. దీన్ని చార్వాకులు కూడా చెప్పారు.

భౌతికవాదానికి లోకాయత ప్రధానమైనది. లోకాయత ప్రకారం ఈ ప్రపంచం భౌతికమైనది. మూల పదార్థాలు నాలుగు - భూమి, నీరు, గాలి, నిప్పు, (ఆకాశాన్ని వదిలేసారు) ఇవే సకల ప్రపంచానికి మూలం. ఈ నాలుగూ స్వతస్సిద్ధంగానే చలనంలో ఉంటాయి. ఇహలోకం మాత్రమే అస్తిత్వంలో వుంది. పరలోకం లేదు. అంటే ప్రపంచానికి బయట మరేదీ లేదు. మరణాంతరం జీవితం లేదు. వీళ్లు వర్గ దృక్పథాన్ని కనబరిచారు. మతం గానీ వేదాంత దర్శనం గానీ ప్రజల్ని మోసం చేయడానికే అని వీళ్లు గుర్తించారు. వర్గ వ్యవస్థలో దోపిడి చేస్తున్న వర్గం గురించీ దోపిడికి గురవుతున్న వర్గం గురించీ లోకాయత మాట్లాడుతుంది. జ్ఞానం పంచేంద్రియాల ద్వారానే వస్తుందని చెప్పింది. అయితే వీళ్లు అనుభూతి తర్క బద్ధ జ్ఞానాల మధ్య సంబంధాన్ని గుర్తించలేదు. ఆనాటి పరిస్థితులు వాళ్ళకా పరిమితిని విధించినాయి.

గ్రీసులో డెమొక్రటిస్ అణు సిద్ధాంతం గురించి మాట్లాడాడు. లోకాయతులు చెప్పేదీ, గ్రీసు భౌతికవాదులు చెప్పేదీ పూర్తిగా ఒకటి కాదు. గ్రీసు భౌతికవాదులు మరింతగా ముందుకు పోయారు. గ్రీసులోనే తత్వశాస్త్రం ఎందుకు అభివృద్ధి చెందింది? అని ప్రశ్నించుకుంటే గ్రీసులో నగర నాగరికత మిగతా వాటి కంటే ముందుగా అభివృద్ధి చెందింది. వాటితో పాటు వర్తకం మొదలైంది. దీనితో ఆఫ్రికా ఆసియాలతో నిత్య సంబంధాలు ఏర్పడ్డాయి. నావికాశాస్త్రం, గణిత శాస్త్రం, ఖగోళశాస్త్రాలు మొదలైన విజ్ఞానశాస్త్రాలను అభివృద్ధి చేయవలసి వచ్చింది. ఇక్కడ మలేషియస్ తత్వవేత్తలుండేవారు. వీరు భౌతికవాదాన్ని అభివృద్ధి చేసారు.

లోకాయత పాలకవర్గాల దాడికి గురైంది. ఈ సిద్ధాంతం ఏం చెప్పిందనేది దాని వ్యతిరేకులు మాట్లాడిన దాన్ని బట్టే తెలుస్తుంది. దీన్ని బట్టే వీళ్లు ఏ వర్గానికి ప్రాతినిధ్యం వహించారో అర్థమవుతుంది. వైదిక మతానికీ, కర్మకాండలకూ, బలులకూ వీటికి వ్యతిరేకంగా నిలబడ్డారు కాబట్టే వీళ్లమీద దాడులు జరిగాయి.

క్రీ.పూ.6వ శతాబ్దంలో బౌద్ధ, జైనమతాలు వచ్చాయి. ఇవి ఎలా వచ్చాయి? అనుకుంటే ఏ తాత్విక

భావనలైనా ఆయా నిర్దిష్ట సామాజిక పరిస్థితులలోనే వస్తాయి. క్రీ.పూ.6వ శతాబ్దానికి పూర్వం భారత సమాజంలో గణరాజ్యాలు ఉన్నాయి. ఆ తర్వాత విస్తారమైన రాజ్యాలుగా ఏర్పడ్డాయి. క్రీ.పూ.6వ శతాబ్దంలోనే బింబిసారుడు మగధ సామ్రాజ్యాన్ని ఏర్పరిచాడు. ప్రజలు గణ సమాజం నుండి బయట పడి స్థిరనివాసాలు ఏర్పర్చుకోవాల్సి వచ్చింది. వ్యవసాయ సమాజాలు ఆవిర్భవించాల్సిన అవసరం వచ్చింది. కానీ మారుతున్న సమాజానికి వైదిక మతం అడ్డంకిగా ఉండడం వల్ల అది కూడా మారాల్సి వచ్చింది. వైదిక మతం ప్రధానంగా కర్మకాండలు, పశుబలుల మీద ఆధారపడి వుంది. వ్యవసాయ సమాజాల ఆవిర్భావానికి పశుబలులు అనేవి ఆటంకం కాబట్టి పశుబలుల్ని ఆపాలనే అహింసా సిద్దాంతపు అవసరం వచ్చింది. ఆ అహింసా సిద్ధాంతాన్ని బోధిస్తూ కర్మ సిద్ధాంతం వచ్చింది. బౌద్ధమే కర్మ సిద్ధాంతాన్ని కూడా బోధించింది. కర్మ సిద్ధాంతం ఎందుకు అవసరమైంది? ఆనాటి గణ సమాజం రాచరిక వ్యవస్థగా ఏర్పడాలంటే ఆ పరివర్తన శాంతియుతంగా జరగాలి. దీనికి కర్మ సిద్ధాంతం తోడ్పడింది. పూర్వజన్మలో చేసుకున్న పాపపుణ్యాల ఫలితమే ఈ జన్మ అనీ, ఈ జన్మలో మౌనంగా కష్టాల్ని భరిస్తే వచ్చే జన్మలో సుఖాల్ని పొందవచ్చనీ ప్రజల్ని భ్రమింప జేయడం ద్వారా శాంతియుత పరివర్తన సాధ్యమైంది. అట్లా రాచరిక వ్యవస్థను స్థాపించడానికి బౌద్ధ, జైనలు దోహదపడ్డాయి. వర్తక బృందాలు బౌద్ధ, జైనలు అభివృద్ధి చెందడానికి దోహదపడ్డాయి. ఎందుకంటే రాజ్యాలేర్పడితే నగరాలు ఏర్పడుతాయి. చేతి వృత్తులూ, వర్తకమూ అభివృద్ధి చెందుతాయి. కనుక వర్తకానికీ, చేతివృత్తులకీ కూడా ఈ మతాలు తోడ్పడ్డాయి. అందువల్ల క్రీ.పూ. 6వ శతాబ్దం నుండి 3వ శతాబ్దం వరకూ తాత్కాలికంగా వైదికమతం అణిగిమణిగి వుంది.

అదే సమయంలో రాజ్యాలేర్పడటానికి లోకాయత వాదం కూడా తోడ్పడింది. బౌద్ధంలోనూ లోకాయతలోనూ ఉన్న ఉమ్మడి అంశం బలుల్ని ఆపడం. అయితే బౌద్ధం అహింసపేరుతో చెప్పింది. లోకాయత బలులను నిరర్థకమని చెప్పింది. అంతే గానీ అహింసను లోకాయత చెప్పలేదు. అంతేకాదు అది కర్మ సిద్ధాంతాన్ని కూడా చెప్పలేదు. అలా ఆనాడు వేదాంతం వెనుక పట్టు పట్టింది. రాజ్యాలు క్షీణించాక బౌద్ధం వెనుక పట్టు పట్టింది. మళ్ళీ అప్పుడు వేదాంతం ముందుకు వచ్చింది. అంటే ఆనాటి వర్గాలకూ తాత్విక భావనలకూ దగ్గరి సంబంధం వుంది.

## గ్రీకులో తత్వశాస్త్ర అభివృద్ధి

గ్రీకు బానిస సామాజిక వ్యవస్థలో రెండు రకాల రిపబ్లిక్‌లు ఉండేవి.

1. నిరంకుశత్వాన్ని బలపరిచే, కొద్దిమంది బానిస యజమానుల ప్రయోజనాలను నెరవేర్చే రిపబ్లిక్‌లు. 2. ప్రజాస్వామిక స్వభావం కల్గిన రిపబ్లిక్‌లు.

బానిస సమాజాలు గణ సమాజాల నుండి వచ్చాయి కాబట్టి ఆ గణ సమాజాలలోని ప్రజాస్వామిక లక్షణాలను అంటిపెట్టుకున్న రిపబ్లిక్‌లు వుండేవి.

ఈ రెండు వర్గాలకు అనుగుణంగా భౌతిక భావవాదాలు వచ్చాయి. ముఖ్యంగా బానిస యజమానులలోని ప్రజాస్వామిక సెక్షన్ ప్రయోజనాలకూ, వ్యాపార, చేతివృత్తుల సెక్షన్ ప్రయోజనాలకూ అనుగుణంగా భౌతికవాదం ముందుకొచ్చింది. గ్రీకు భావవాదం నిరంకుశ బానిస యజమానుల ప్రయోజనాలకనుగుణంగా వచ్చింది.

## గ్రీకు భౌతికవాదం

మలేషియస్ తత్వవేత్తలు దీన్ని ముందుకు తెచ్చారు. (మలేషియస్ అనేది నగరం పేరు అక్కడి



తత్వవేత్తలను మలేషియస్ తత్వవేత్తలని పిలిచారు). వీళ్లు ప్రధానంగా ఈ విశ్వానికి ఏదో ఒక మూల పదార్థం ఉంటుందని చెప్పారు. క్రీ.పూ.6వ శతాబ్దంలో థేల్స్ అనే అతను నీరు ఈ విశ్వానికి మూల పదార్థం అని చెప్పాడు. అనాక్జిమస్ గాలి మూల పదార్థమని చెప్పాడు. ఆ రోజు వీరు ప్రకృతి గురించి ఆలోచించిన విధానాన్ని ప్రయత్నరహిత భౌతికవాదమని ఏంగెల్స్ అన్నాడు. అంటే యాదృచ్ఛిక భౌతికవాదం. ప్రకృతిలో ఉన్న వైవిధ్యాన్ని, ఆ వైవిధ్యంలోని సంబంధాన్నీ వీళ్లు శోధించారు. ప్రకృతి అంతా అణువులతో కూడుకొని ఉందని డెమొక్రటస్ చెప్పాడు. గ్రీకు భౌతికవాదంలో యాదృచ్ఛిక భౌతికవాదమూ, యాదృచ్ఛిక గతితర్కమూ రెండు ఉన్నాయి. హెరాక్లిటస్ యాదృచ్ఛిక గతితర్కాన్ని చెప్తే డెమొక్రటస్ యాదృచ్ఛిక భౌతికవాదాన్ని చెప్పాడు.

మొత్తంగా చూసుకుంటే గ్రీకు భౌతికవాదంలో 3 ప్రధానలక్షణాలు కనబడుతాయి.

1. ప్రాచీన కాలంలో వృద్ధి చెందిన యాదృచ్ఛిక భౌతికవాదం. దీన్ని కార్యాచరణ, ఊహల ద్వారా చెప్పగలిగారు.
2. వాస్తవ స్థితికి సంబంధించిన గతితర్కం ఇందులో ప్రాథమిక రూపంలో ఇమిడి వుంది.
3. వీరి అభిప్రాయాలు తాత్విక పునాదులపై ఆధారపడినవి కావు. వీటిని రుజువుపర్చే పరిస్థితి లేదు. అందుకే యాదృచ్ఛిక గతితర్కం, యాదృచ్ఛిక భౌతికవాదం అని చెప్తున్నాం.

## గ్రీకు భావవాదం

**పైథాగరస్ :**

గ్రీకు భావవాదుల్లో పైథాగరస్ ఆద్యుడు. ఇతను గతితర్కం గురించి కూడా చెప్పాడు. విశ్వమనేది అగ్నిని విరజిమ్మే గోళాకార వస్తువనీ, అగ్ని విరజిమ్మిన తరువాత ఏర్పడిన ఖాళీలో పరిసరాలు ఏర్పడ్డాయనీ విరజిమ్మిన శకలాలు వైవిధ్యపూరిత పదార్థంగా ఏర్పడ్డాయనీ ఇతను ఊహించాడు. ఇతడు గణిత శాస్త్రజ్ఞుడు. దీని ప్రభావంతో అంకెలు స్వతంత్రమైనవనే వాదనను ముందుకు తీసుకు వచ్చాడు. నిజానికి అంకెలు వస్తువులనూ పదార్థాన్నీ కొలిచే కొలమానాలూ, సంకేతాలూ. పదార్థం లేకుండా సంఖ్య మనగలగదు. మన చైతన్యం అభివృద్ధి అయిన క్రమంలో ఒక అవసరం నుంచి సంఖ్యను తీసుకొచ్చాం. ఏ పదార్థమూ లేకుండా ఒకటి, రెండు, మూడు అనే అంకెలు అవసరం లేదు. పదార్థంతో చేరితేనే అంకెలు అర్థవంతమవుతాయి. పదార్థాన్ని అర్థం చేసుకోవడానికి పదార్థం లక్షణాన్ని వివరించడానికి సంఖ్య వచ్చింది. ఉదా:- వైశాల్యాన్ని కొలవాలన్నా, దూరాన్ని కొలవాలన్నా, కాలాన్ని కొలవాలన్నా, ఘణ పరిమాణాన్ని కొలవాలన్నా సంఖ్య అవసరమవుతుంది. అలా వచ్చిన సంఖ్యను అంకెలను పదార్థం నుంచి విడగొట్టి అవి సర్వ స్వతంత్రమైనవనే వాదనను తెచ్చాడితను. ఇది ఒక రకమైన భావవాదం. ఇప్పటికీ దానికి గురైనవాళ్లు ఉన్నారు. పైథాగరస్ రాజకీయంగా గ్రీకు ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించాడు. భావవాదులు సహజంగా చేసే పనే అది.

విశ్వం ఎట్లా ఏర్పడ్డదనే విషయంలో ప్రాథమికంగా గతితర్క ఛాయలు కనబడుతాయి పైథాగరస్‌లో. ఇక మొత్తంగా ఇతను భావవాది.

**సోక్రటీస్ :**

గ్రీకు తత్వవేత్తల్లో చెప్పుకో తగిన వారిలో సోక్రటీస్ ఒకరు. ఈయన వస్తుగత భావవాదాన్ని చెప్పాడు. ఇతను చెప్పిన వాటిలో ప్రధాన విషయాలేంటంటే - మనుషులు ప్రకృతి రహస్యాలు తెలుసుకోలేరు అనేది. సత్ప్రవర్తనతో కూడిన జీవన విధానమే తత్వశాస్త్రం అని చెప్పాడు. అంటే విశ్వం,

భావాలకున్న భౌతిక ప్రాతిపదికనే ఎగురగొట్టారు. (వాస్తవవాదులు పదార్థం లేకముందే భావనలుంటాయన్నారు. నామమాత్రవాదులు పదార్థంతో సంబంధం లేకుండా భావనలుంటాయన్నారు. సారాంశంలో ఇద్దరు చెప్పిందీ ఒక్కటే.) అంటే పదార్థానికీ చైతన్యానికీ మధ్య వున్న సంబంధాన్ని వీళ్లు గుర్తించలేదు. ఇలా భౌతిక వాదానికి ప్రాతినిధ్యం వహించేవాళ్లలో ఉన్న పరిమితుల దృష్ట్యా ఈ కాలంలో తత్వశాస్త్రం అభివృద్ధి చెందలేదు. తత్వశాస్త్రం ప్రకృతీ, సమాజం, మానవుల ఆలోచనా క్రమం ఈ మూడు విషయాల్ని పరిశీలిస్తుందని చెప్పుకున్నాం. వాస్తవికతను మెదడు స్వీకరించదని చెప్పారు కాబట్టి మానవుల ఆలోచన క్రమానికి సంబంధించి వీళ్ల కృషి ఏమీలేదు. అంటే జ్ఞాన సిద్ధాంతానికి వీళ్ల కృషి ఏమీ లేనట్టే.

## భారతదేశంలో

ఇదే కాలంలో అంటే 10,11 శతాబ్దంలో మన దేశంలో చూస్తే - అప్పటికే బౌద్ధ, జైన మతాలు పూర్తిగా క్షీణించిపోయి హైందవమతం ముందుకొచ్చింది. (ఉపనిషత్తుల కాలం వరకూ వైదిక మతమనీ, మగధ నుండి గుప్తుల వరకూ బ్రాహ్మణ మతమనీ, గుప్తుల నుండి ఫ్యూడలిజం స్థిరపడ్డాక పూర్తిగా హిందూమతమని అంటున్నారు. వీటన్నింటికి మూలం వేదాలే అయినప్పటికీ సారాంశంలో కొంచెం తేడాలున్నాయి) యూరప్‌లో అన్నింటినీ కేథలిక్ చర్చి ఎట్లా శాసించిందో భారతదేశంలో హిందూమతం, తత్వశాస్త్రంలో వేదాంతదర్శనం ఒక ప్రబలమైన ధోరణిగా కనబడుతుంది. ఇక్కడి తత్వశాస్త్రానికి, సామాజిక శాస్త్రాల అభివృద్ధికి శంకరాచార్యుని అద్వైతం, శూన్యవాదం, మిథ్యావాదం పెద్ద అడ్డంకిగా నిలబడ్డాయి. సామాజిక ఛోదక శక్తులకు ఇతడు చెప్పింది అడ్డం పడింది. నిజానికి ఈ శూన్యవాదం బౌద్ధులు వేసిన పునాదుల్లోనే వుంది. కర్మకాండలనూ, బలులనూ ఆపడానికి బౌద్ధం అహింసావాదాన్ని తెచ్చింది. గణ సమాజాలు వ్యవసాయ సమాజాలుగా శాంతియుతంగా పరివర్తన చెందడానికి కర్మ సిద్ధాంతాన్ని తెచ్చారు. కర్మ సిద్ధాంతపు మరో రూపం శూన్యవాదం. అంటే మానవుల కార్యకలాపాలు వారి చేతుల్లో లేవు. వారి జీవితం వారి చేతుల్లో లేదు. పోయిన జన్మలో చేసుకున్న ఫలితం ఈ జన్మలో అనుభవించాలి. ఈ జన్మలో చేసుకున్న ఫలితం వచ్చే జన్మలో అనుభవించాలి.

అంటే ఈ ప్రపంచంలో జరిగే కార్యకలాపాలతో మానవులకు సంబంధం లేదు అని చెప్పడమనేది నిరాశాపూరిత స్థితికీ, శూన్యవాదానికీ దారి తీస్తుంది. దీన్నుంచే శూన్యవాదాన్ని శంకరాచార్యుడు తీసుకున్నాడు. రాజరికాలు క్షీణించే క్రమంలో బౌద్ధం ప్రారంభమయింది. ఆ తర్వాత వివిధ శాఖలుగా చీలిన తీరూ, దాన్ని ప్రచారం చేసేవారి విలాసవంతమైన జీవితమూ, ఇవన్నీ కూడా బౌద్ధం పట్ల విరక్తిని కలిగించాయి. 'కోర్కెలే దుఃఖానికి మూలం' అనేది బోధించారు. ఇది కూడా శూన్యవాదానికి కావల్సిన పునాదిని వేసింది. క్రీ.పూ.3-5 శతాబ్దాల్లో బాదరాయనుడు చెప్పిన బ్రహ్మసూత్రాలను వ్యాఖ్యానించడంగానే ఆ తర్వాత తత్వశాస్త్రం ఉంది. బ్రహ్మ సూత్రాల్ని కాకపోతే ఉపనిషత్తుల్లోని అంశాలను తీసుకొని వ్యాఖ్యానించడంగానూ ఉంది. భౌతికవాదం వైపు కాకుండా బ్రహ్మసూత్రాలు, ఉపనిషత్తులపైనే ఆధారపడింది. ఆనాటి తత్వవేత్తలు తాము చెప్పేవాటికి గుర్తింపు రావాలంటే వీటితో ఏదో ఒకటి సంబంధముందని రుజువుచేసుకోవడం జరిగింది. అంటే ఒక కొత్త విషయాన్ని సూటిగా ముందుకు తేలేని స్థితి కొనసాగింది.

సాహిత్యరంగంలో పురాణాలు, భారతం, రామాయణం, గీత ఇవన్నీ అభూత కల్పనలతో గ్రంథస్తమయ్యాయి.

ఈ కాలంలో ప్రధానంగా యోగ దర్శనంలో భౌతికవాదం మార్మికంగా ఉండింది. వేమనలోనూ



చెక్కుచెదరకుండా వున్నాయని చెప్పాడు. వస్తువు అశాశ్వతం కాదు, పదార్థం నిరంతరం చలనంలో ఉండడం వల్ల వివిధ రూపాలు తీసుకుంటుందని చెప్తాం మనం. భావాలు శాశ్వతం అని చెప్తున్నారు వీళ్లు. కానీ దానికి సంబంధించిన పదార్థం ఉణికిలోకి రాకుండా భావం కూడా లేదు. వస్తువు ఉణికిలోంచి వెళ్లిపోయిన తర్వాత ఆ భావం నిలిచుండొచ్చు. ఒకప్పుడు డైనోసార్లు (రాక్షసబల్లులు) ఉణికిలో ఉండేవి. నేడు అవి అంతరించిపోయాయి. కానీ దాని భావం వుంది. కానీ డైనోసార్ అనేది ఉణికిలోకి రాకముందు ఆ భావం లేదు. అంటే పదార్థం ఉణికిలోకి వచ్చిన తర్వాతనే దాని భావం వస్తుంది. పదార్థం ఉణికిలోకి రాకుండా భావం వచ్చే అవకాశమే లేదు. ఈ విషయాన్ని సమాజానికి సరిగా అర్థం చేయించినపుడు భావవాదం నశిస్తుంది.

ప్లేటో ప్రకారం ఆత్మకు చావులేదు. ఇది మనదేశంలోని పునర్జన్మ సిద్ధాంతం వంటిదే! ఇంద్రియాల ద్వారా సరైన జ్ఞానాన్ని పొందలేమని కూడా ఈయన చెప్పాడు. ఈ భావాలు మాత్రమే చెప్పి ఆయన ఊరుకోలేదు. ప్రతి తత్వవేత్తకూడా ఎప్పుడో ఒకప్పుడు తన రాజకీయ అభిప్రాయాల్ని కూడా చెప్పాల్సి వుంటుంది. అట్లా ప్లేటో కూడా చెప్పాడు. ప్రభుత్వాన్ని తత్వవేత్తలు పాలిస్తారనీ వీరు బానిస యజమానులకు ప్రతినిధులుగా ఉండాలనీ, యోధులు రాజ్యాన్ని రక్షిస్తారనీ, అవసరమైన వస్తువులు వృత్తిపనివాళ్లు తయారు చేస్తారనీ, ఇట్లా స్పష్టమైన శ్రమ విభజన చేసాడు. మన దేశంలోని వర్ణ వ్యవస్థను పోలి వుందిది. రాజ్యం ఖచ్చితంగా బానిస యజమానుల ప్రతినిధిగా ఉండాలనీ చెప్పాడు. ప్రజలు రాజ్యాన్ని రక్షించుకోవాలని కాకుండా యోధులు రక్షించాలని చెప్పాడు. అట్లా ప్లేటో భావవాదానికనుగుణంగానే రాజకీయాల్లో కూడా అతని వర్గ దృక్పథం స్పష్టంగా అర్థమవుతుంది.

**అరిస్టాటిల్ :**

గ్రీకు ప్రాచీన తత్వవేత్తల్లో చిట్టచివరివాడు అరిస్టాటిల్ అని చెప్పుకోవచ్చు. తత్వశాస్త్రం చర్చించాల్సిన విషయమేంటనే దానికి నిర్దిష్టరూపం ఇచ్చివ వాళ్లలో ప్రముఖుడు అరిస్టాటిల్. అది భావవాదమయినా భౌతికవాదమయినా మొత్తంగా తత్వశాస్త్రం చర్చించాల్సినదేంటి అనే దానికి రూపం ఇచ్చాడు. అయితే ఇతను మౌళిక ప్రశ్న విషయంలో స్పష్టమైన వైఖరిని తీసుకోలేదు. అనేక విషయాల్లో ప్లేటోతో విభేదించాడు. అయితే అంతిమంగా ఇతనూ భావవాదే. అయితే ప్లేటో ప్రభోదించిన భావవాదం ఇతను చెప్పిన భావవాదం ఒకటి కాదు. ఇద్దరూ భావవాదులే అయినప్పటికీ ప్లేటో చెప్పిన అనేక విషయాల్ని ఖండించాడు. భౌతిక ప్రపంచపు అస్తిత్వాన్ని గుర్తించాడు. పదార్థాన్ని చలనం లేని జడపదార్థంగా గుర్తించి పదార్థ చలనానికి బాహ్యకారణాన్ని గుర్తిస్తూ భగవంతుడి అస్తిత్వాన్ని కూడా గుర్తించాడు. అంటే పదార్థం ఉన్నది గానీ అది కదలదనీ కదిలించే శక్తి భగవంతుడికుందనీ చెప్పాడు. ఇది భావవాదం. అయితే పదార్థమున్నదని మాత్రం గుర్తించాడు. ప్లేటో పదార్థాన్నే గుర్తించలేదు. అరిస్టాటిల్ కొన్ని విషయాల్లో చాలా లోతుల్లోకి పోయాడు. వస్తువులన్నింటిలోనూ రూపం, గుణం వుంటుందనీ రెండింటి మధ్యా వైరుధ్యం ఉంటుందనీ చెప్పాడు. మనం చెప్పుకునే మౌళిక తాత్విక భావనల్ని చర్చించాడు. గుణం మారితే రూపం మారుతుందని చెప్పాడు. ఉదా:- డార్విన్ పక్షుల గురించి పరిశోధన చేసినపుడు తాను పరిశీలించిన ఒక విషయాన్ని చెప్పాడు. ఆయన ఒక రకమైన పక్షుల్ని చూసాడు. వాటి ముక్కుల్లో (నోరు) ఉన్న తేడాని గమనించాడు. అవి మూడు రకాలుగా ఉన్నాయి. అలా ఉండడానికి అవి తినే ఆహారం కారణంగా భావించాడు. ఒక రకమైనవి మాంసాహారం మాత్రమే తింటున్నాయి. మరో రకమైనవి శాఖాహారమే తింటున్నాయి. ఇంకో రకమైనవి రెండూ తింటున్నాయి. అంటే వాటి రూపం మారడానికి వాటి గుణం కారణం అంటే తీసుకునే ఆహారం కారణం. ఐస్ గుణం వేరు, నీటి ఆవిరి గుణం వేరు, నీటి గుణం వేరు. మూడింటి రూపాలు కూడా వేరు. ఈ విషయాన్ని అరిస్టాటిల్

చెప్పగలిగాడు. ప్లేటోను ఖండిస్తూ వస్తువుల్నుండి భావాల్ని వేరుపర్చడం సరైంది కాదన్నాడు. భావనలకు స్వతంత్రత వుందన్న ప్లేటో వాదనను అరిస్టాటిల్ ఖండించాడు.

భావవాదుల కేంద్రీకరణ అనుభూతి దశమీద కాకుండా రెండోదశ మీద వుంటుంది. సమాజంలో వున్న విడి విడి విషయాలనుండి వాటి ప్రత్యేక లక్షణాల నుండి వాటిని సాధారణీకరిస్తారు. అందుకనే వాళ్లు హేతుబద్ధ జ్ఞానం గురించి ఎక్కువగా చెప్పారు. అందుకనే అరిస్టాటిల్ కూడా జ్ఞానసిద్ధాంతానికి సంబంధించిన రెండవ దశను చాలా నిర్దిష్టంగా అధ్యయనం చేసాడు. భావాలు, నిర్ధారణలు, నిర్ణయాలు, ప్రకటనలు ఎప్పుడు ఏర్పడుతాయనేదాన్ని పరిశీలించాడు. మౌళిక తాత్విక భావనలయిన రూపం, సారం, గుణం, పరిమాణం.... వీటిని పరిశీలన చేసాడు. తత్వశాస్త్రంలో విజ్ఞాన శాస్త్రాల్లో, ప్రకృతి శాస్త్రాల్లో అప్పటి వరకూ వచ్చిన ఫలితాన్ని సాధారణీకరించడమనే పని అరిస్టాటిల్ చేసాడు. అతడు చేసిన గొప్ప పని అది. ఆ బానిస సమాజంలోనే అప్పటివరకూ విజ్ఞాన శాస్త్రాలనుంచి గ్రహించిన సాధారణ విషయాల్ని ఒక రూపంలోకి తెచ్చాడు. అంతిమ సారాంశంలో ఇతడు ప్లేటోలాగే వస్తుగత భావవాది. అయితే విరుద్ధ భావాలను ప్రకటించాడు. ప్రకృతి విషయాల్లో భౌతికవాదిగానూ, ఇతర విషయాల్లో భావవాదిగానూ పరిశీలించాడు. ఇది తన రాజకీయాలలో కూడా ప్రతిబింబించింది. వర్గ సమాజాన్ని బలపర్చాడు. నిరంకుశత్వాన్ని ఖండించాడు. ప్రజాతంత్ర స్వభావం కలిగిన బానిస సమాజాన్ని కోరాడు. లిబరల్ భావాలున్నాయనవచ్చు.

ఈ మొత్తం కాలం తీసుకుంటే భౌతిక భావవాదులిద్దరూ కూడా ఆనాటి బానిస సమాజాన్ని సారాంశంలో సమర్థించారు. కొద్దిమంది బానిస యజమానులకు ఆధిపత్యం ఉండాలనేదానికి భావవాదం ప్రాతినిధ్యం వహించింది. బానిస యజమానులందరికీ ప్రాతినిధ్యం ఉండాలని భౌతికవాదం చెప్పింది. ఈ తేడా తప్ప ఈ రెండు శాఖలు కూడా బానిస రాజ్యాన్ని సమర్థించాయి. అంటే ఆనాటి భౌతిక వాదానికి ఈ పరిమితులున్నాయని అర్థం చేసుకోవాలి. అయినప్పటికీ భౌతిక వాదం దాడికి గురయింది. అందరికీ అధికారంలో ప్రాతినిధ్యం వుండాలనడంవల్లే భౌతికవాదం దాడికి గురయింది.

అరిస్టాటిల్ తత్వశాస్త్రంలో ఉన్నత శిఖరాలనందుకున్నాడు అని చెప్తారు. అరిస్టాటిల్ సాహిత్యం వేయి సంవత్సరాల తర్వాత బయటకు వచ్చింది.

## చైనాలో తత్వశాస్త్రం

**టావోయిజం :**

చైనాలో కన్ఫ్యూషియస్ భావవాదం కావలసినంత వుంది. ఇక్కడ భావవాదం చాలా బలమైన ధోరణిగా వచ్చింది. చైనా కమ్యూనిస్ట్ పార్టీ భౌతికవాదపు ఛాయలు ఎక్కడెక్కడున్నాయి అని వెతుక్కోవల్సి వచ్చింది. భౌతికవాద వారసత్వం లేదని మావో అన్నాడు. టావోయిజం పదార్థం వుందని గుర్తిస్తూ అది చలనంలో ఉందని కూడా చెప్తుంది (టావో అంటే చలనం). పదార్థపు అంతర్గత లక్షణం చలనం అని ముందు చెప్పి తర్వాత శక్తి అనేది పదార్థం బయట నుండి వచ్చిందనీ ఆ శక్తి దేవుడనీ చెప్పింది.

మన దేశంలో లోకాయత వచ్చినట్టుగా గ్రీకులో భౌతికవాదం వచ్చినట్టుగా అదేకాలంలో చైనాలో కూడా భౌతికవాదపు ఛాయలు కనబడ్డాయని అర్థమవుతుంది.



## మధ్యయుగాల్లో తత్వశాస్త్రం

బానిస సమాజంలో తత్వశాస్త్రం గురించి తెలుసుకున్నాం. ఇప్పుడు మధ్యయుగాల్లో (భూస్వామ్య సమాజం) దాని అభివృద్ధి ఎలా వుందో తెలుసుకుందాం.

మధ్యయుగాల నాటి చరిత్రను చీకటి యుగం అని కూడా అంటారు. ఇందులో అభివృద్ధి ఏమీ లేదు అనే అతిశయోక్తి కూడా వుంది. కానీ మందగమనం వుంది అని చెప్పుకోవాలి. రాజరికాలు చాలా అభివృద్ధి నిరోధకంగా ఉన్నప్పటికీ విజ్ఞాన శాస్త్రాలు మెల్లమెల్లగా ముందుకు పోయినాయి. భూస్వామ్య రాజరికాలూ మతమూ పెనవేసుకొని విజ్ఞానశాస్త్రాల్నీ, సామాజిక ప్రగతినీ బలంగా అడ్డుకున్నాయి. మధ్యయుగాల్లో తత్వశాస్త్రం శుష్కచర్చగా మిగిలింది. అన్ని శాస్త్రాలనూ రాజ్యం అండతో మతం శాసించింది.

యూరప్‌లో కేథలిక్ మతం విజ్ఞాన శాస్త్రాల్ని శాసించింది. ఈ పరిమితులలోనే యూరప్ చరిత్రలో వాస్తవవాదం, నామమాత్రవాదం అనే ధోరణులు కనబడుతాయి. వాస్తవవాదం, భావవాదానికి ప్రాతినిధ్యం వహించింది. నామమాత్రవాదం భౌతికవాదానికి ప్రాతినిధ్యం వహించింది. ఈ కాలంలో తత్వశాస్త్రం ఏ సమస్యను ప్రధానంగా చర్చించింది? ప్రపంచంలోనున్న విడి వస్తువులకు సాధారణ భావనలకు మధ్య చర్చ కొనసాగింది. ఇందులో ఏది ప్రధానం వీటి మధ్యనున్న సంబంధమేంటి? అనే చర్చ జరిగింది. భావనలకు నిజమైన అస్తిత్వం వుంటుంది అంటారు వాస్తవవాదులు. అంటే భావాలు ప్రాథమికమైనవనీ, అవి పదార్థంతో సంబంధం లేకుండానే ఉనికిలో వున్నాయనీ, వ్యక్తిగత వస్తువులు అస్తిత్వంలోకి రాకముందే సాధారణం (భావం) అస్తిత్వంలో వుంటుందనీ, సాధారణం లేదా భావం భగవంతునితో ముడిపడి వుంటుందనీ చెప్పారు వీళ్లు. ఇది కేథలిక్ మతానికి కావల్సిన పునాది. అంటే దాని విశ్వాసాన్ని నిలబెట్టేందుకు ఇది తోడ్పడుతుంది.

వాస్తవానికి భావమనేది పదార్థం అభివృద్ధి చెందుతున్న క్రమంలో వస్తుంది. నిర్జీవ పదార్థం అభివృద్ధి చెందీ చెందీ అందులోంచి ప్రకృతి, అందులోనుంచి జీవ పదార్థం, అందులోంచి మనుషులు అభివృద్ధి చెందారు. మెదడు పరిణితి సంతరించుకున్న తర్వాత పదార్థాన్ని అర్థం చేసుకోవడం ద్వారా భావనలు వచ్చాయి. అప్పటిదాకా భావనల ప్రసక్తే లేదు. మనిషి లేకముందు భావనలు లేవు. 30, 40 వేల సంవత్సరాల క్రితం మానవులు వచ్చారు. అంతకంటే ముందే అనేక విడి వస్తువులు ఉన్నాయి. మెదడు అనే చైతన్యవంతమయిన పదార్థం వచ్చాక భౌతిక ప్రపంచం మెదడులో ప్రతిఫలించాక ప్రపంచానికి సంబంధించిన భావాలు రూపొందాయి. కాబట్టి పదార్థంతో సంబంధం లేకుండా భావాలే లేవు. వాస్తవవాదుల్లో ప్రముఖులు 11వ శతాబ్దానికి చెందిన కాంటెర్బరీ, 13వ శతాబ్దానికి చెందిన ఆక్వినాస్.

ఇదే సమయంలో భౌతికవాదాన్ని గురించి చెప్పిన వాళ్లు నామమాత్ర వాదులు. వీరి భౌతికవాదం కూడా గ్రీకు భౌతికవాదాన్ని మించి ముందుకు పోలేదు. ఆ మేరకు కూడా వ్యక్తం చేయలేదు. 'వ్యక్తిగతం లేదా విడి వస్తువులు మాత్రమే వాస్తవమైనవి' అని చెప్పారు వీళ్లు. మనుషులకు బయట వున్న భౌతిక ప్రపంచాన్ని గుర్తిస్తున్నారు. అయితే భావనలను వీళ్లు తప్పుడుగా వాఖ్యానించారు. సాధారణ భావనలు మానవుల మనసు సృష్టి అనీ అవి వస్తువుల నుండి స్వతంత్రమైనవనీ చెప్పారు. ఇది వాస్తవం కాదు. పదార్థం లేకుండా చైతన్యం వుండదని చెప్పుకున్నాం. ఇంకా వీళ్లు, భావాలు వస్తు ధర్మాలనూ, లక్షణాలనూ ప్రతిబింబించవు అన్నారు. ఇది కూడా వాస్తవం కాదు. ఈ మాటల సారాంశం మనమెన్నటికి కూడా ఈ భౌతిక ప్రపంచాన్ని గురించి తెలుసుకోలేమనే. ఇందులో అజ్ఞేయవాదం వేర్లు ఉన్నాయి. భౌతిక వాస్తవాన్ని, భౌతిక ప్రపంచాన్ని మన మెదడు స్వీకరించదని చెప్పి వీళ్లు సాధారణ

అంగీకరించాల్సి వస్తుంది. హాబ్స్‌కు ఒక యాంత్రిక చలనం మాత్రమే అర్థమైంది కాబట్టి యాంత్రిక చలనం ద్వారా పదార్థానికొచ్చే లక్షణాన్ని అంగీకరించాడు. ఈ చలనానికి భిన్నంగా ఇతర చలనాలు వస్తువులకు కలుగజేసే గుణాల్ని స్వీకరించలేకపోయాడు. అందువల్ల బాహ్యాత్మకతను గుర్తించలేదు. నిజానికి రంగూ, రుచీ, కాంతీ ఇవన్నీ కూడా మరో రూపంలో ఉన్న పదార్థాలే.

**జాన్‌లాక్ :**

ఇతను కూడా పై విషయాలనే చెప్పాడు. ఇతను చెప్పిన దాంట్లో ప్రత్యేకత ఏంటంటే అనుభవాల ద్వారా మాత్రమే భావాలు ఏర్పడుతాయని చెప్పాడు. కార్యాచరణ ద్వారా, అనుభవాల ద్వారా పొందిన అనుభూతులు తర్వాత జ్ఞానంగా మారతాయని చెప్పాడు. అంటే జ్ఞానానికి సంబంధించిన ఒక క్రమాన్ని ఇతడు వివరిస్తాడు. ఇతడు జ్ఞాన సిద్ధాంతం మీద ఎక్కువ కేంద్రీకరించాడు. అనుభవ జ్ఞానం, జ్ఞానానికి ఒక మూలం అని చెప్పాడు. డెకార్తె చెప్పిన హేతుబద్ధ సిద్ధాంతాన్ని ఖండించాడు. మొత్తంగా జాన సిద్ధాంతానికి సంబంధించి ఇతని కృషి వుంది. జ్ఞాన సిద్ధాంతం గురించి వీరందరూ చెప్పిన వాటి క్రోడీకరణే నేటి మన జ్ఞాన సిద్ధాంతం .

**స్పినోజా :**

ఇతను హాలెండు భౌతికవాది. హాలెండు విప్లవం ఇంగ్లాండ్ విప్లవం కంటే చాలా తీవ్రంగా జరిగింది. ఇంగ్లాండ్ విప్లవంలోని రాజీధోరణులు హాలెండ్ విప్లవంలో లేవు. ఇతను కేథలిక్ మతం మీద తీవ్రంగా దాడి చేసాడు. కాల్విన్ ప్రొటెస్టెంట్ ఉద్యమాన్ని హాలెండ్ బూర్జువా వర్గం సొంతం చేసుకుంది. తత్వశాస్త్రంలో కొత్త కొత్త భావాలు వచ్చాయి. ప్రకృతి, కాలంలో శాశ్వతమైనది, స్థలంలో అనంతమైనది - అంటే దీనర్థం దీనికి పుట్టుకలేదు, చావులేదు. పుట్టుక ఉంటే చావుకూడా ఉండాలి కాబట్టి రెండూ లేవు. అయితే ప్రకృతి వుంది. ప్రకృతికి శాశ్వతమైన చరిత్ర వుంది. భూమి చరిత్ర కంటే సూర్యుని చరిత్ర పెద్దది, సూర్యుని చరిత్రకంటే సౌరమండలం చరిత్ర మరీ పెద్దది. కాబట్టి ప్రకృతి శాశ్వతమైనది. స్థలంలో అనంతమైనది. అంటే విశ్వానికి హద్దులనేవి లేవని దీని సారాంశం. ఎంత దూరం పోయినా ఉన్నది. చైతన్యం పదార్థానికి వెలుపల వుండదు పదార్థ గుణ ధర్మం మాత్రమేనని స్పష్టంగా చెప్పాడు. ప్రకృతి బాహ్యాత్మక (వస్తుగత) భౌతిక నియమాల ప్రకారమే కొనసాగుతుందనీ చెప్పాడు. ఇది నూరు శాతం భౌతిక వాదం. ఆధునిక స్వీయాత్మక వాదులు దీని మీద దాడి చేస్తున్నారు. పోస్ట్ మాడర్నిజం కూడా సమాజానికి ఏ నియమాలూ ఉండవు ప్రకృతికి ఏ నియమాలూ ఉండవు అని చెప్తుంది.

## ఫ్రెంచి భౌతికవాదం

ఫ్రెంచి వర్గపోరాటంలో తీవ్రత ఉన్నట్టే అక్కడి భౌతికవాదంలో కూడా తీవ్రత వుంది. తత్వశాస్త్ర విషయాలనే కాకుండా ఇతర సామాజిక పరిస్థితులను కూడా పట్టించుకున్నారు. తక్కిన వాళ్ల కంటే వీళ్ళు మతాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. డిడిరో (1713-84) పాల్ హోర్‌బా ప్రముఖులు.

**డిడిరో :**

ప్రపంచం పదార్థమయం అన్నాడు డిడిరో. ఇతడు పదార్థానికీ చలనానికీ మధ్యనున్న ఐక్యతను గుర్తించాడు. ప్రకృతి నిరంతరం చలనంలో ఉంది. అభివృద్ధి చెందుతుందని కూడా అన్నాడు. జడతర్కానికి కాకుండా గతితర్కానికి దగ్గరగా ఉన్న భావాలివి. ప్రకృతి గురించి తెలుసుకోవడానికి మానవుల మెదడుకు హద్దులేవీ లేవనీ మెదడు ఎంత జ్ఞానాన్నయినా గ్రహించగలదనీ చెప్పాడు. ఇది కూడా ఒక ముఖ్యమైన విషయం. ఇతను చెప్పిన దాన్ని పాల్ హోర్‌బా మరింత ముందుకు తీసుకుపోయాడు. డిడిరో విజ్ఞాన శాస్త్ర విషయాల్లో ఇంత అభివృద్ధికరంగా ఉన్నప్పటికీ సామాజిక



భౌతికవాద ఛాయలు కనిపిస్తాయి. ఇక్కడ శంకరాచార్యునికి వ్యతిరేకంగా పోరాటం జరిగింది. అది భావవాదం రూపంలోనే జరిగింది. ఒక భావవాదం ఉణికిలో ఉండగా దానికి వ్యతిరేకంగా భావవాదం రూపంలోనే ఎందుకు పోరాటం జరిగింది? అంటే ఏదో వర్గ ప్రయోజనాలు ఆ సంఘర్షణను వ్యక్తం చేసుంటాయి. యూరప్‌లో బూర్జువావర్గం మధ్యయుగాల మతం మీద, భూస్వామ్య రాజకీయాల మీద పోరాటం చేయడానికి మతం అనే ముసుగునే ధరించాల్సి వచ్చిందని ఏంగెల్స్ ఓ చోట అంటాడు. అనివార్యంగా ఆనాడు బలంగా కేథలిక్ మతాన్ని కూలదోయడానికీ, విజ్ఞాన శాస్త్రాలను అభివృద్ధి చేయడానికీ తాను గూడ ఒక మత రూపమే తీసుకోవల్సి వచ్చింది. అందుకే అది ప్రొటెస్టెంట్ మత రూపం తీసుకుంది. భారత దేశంలో కూడా ఇదే పరిస్థితి. ఇక్కడ కూడా మధ్యయుగాల్లో వేదాంతం రాజ్యమేలింది. కనుక భౌతికవాదానికి సంబంధించిన విషయాలు గానీ అభ్యుదయ వర్గాలకు సంబంధించిన ఆకాంక్షలుగానీ భావవాదం ముసుగులోనే కనబడుతాయి. భక్తి ఉద్యమం కూడా ఆనాడు శంకరాచార్యుని వేదాంతానికి వ్యతిరేకంగా వచ్చిన ఉద్యమం. భక్తి ఉద్యమం కూడా భావవాదం ముసుగులోనే జరిగినటువంటిది. భౌతికవాదం రూపంలో రాలేదు. అయినప్పటికీ భౌతిక వాస్తవికతను నిరాకరించలేదు. కాబట్టి భౌతికవాద ఛాయల్ని భక్తి ఉద్యమాల్లోనే వెతుక్కోవాలి. అంతేకాదు ఫ్యూడలిజాన్ని వ్యతిరేకించింది. అభివృద్ధికరమైన వర్గాలైన చేతి వృత్తుల ప్రయోజనాల్ని వర్తక ప్రయోజనాల్ని ముందుకు తెచ్చాయి. అద్వైతవాదాన్ని, శూన్యవాదాన్ని వేమనలాంటివాళ్లు అక్కడక్కడ స్థానికంగా వ్యతిరేకించారు. భక్తి ఉద్యమం దాదాపు దేశవ్యాప్తంగా వచ్చింది.

వేదాంత దర్శనంలో భాగంగా వచ్చినవి మరికొన్ని ఉన్నాయి.

బౌద్ధం - జైనం చెప్పిన అహింస సిద్ధాంతం వ్యవసాయానికి ఉపయోగపడింది. అర్థం పర్థంలేని ఆచారాలను ఖండించింది. అట్లా బౌద్ధం - జైనం సమాజాన్ని ముందుకు తీసుకుపోయాయి. ఆ మేరకు భౌతికవాదానికి ఉపయోగపడినట్టే. వర్తక ప్రయోజనాల్ని కాపాడాయి. కార్యాకారణ సంబంధాన్ని బౌద్ధం అభివృద్ధి చేసింది. బౌద్ధం అంటే భౌతికవాదం కాదు. కొందరికి ఆ అభిప్రాయం వుంది. భౌతికవాదాన్ని లోకాయత, వైశేషిక, న్యాయ, సాంఖ్య చెప్పాయి. న్యాయలో గతితర్కం కూడా చెప్పారు. పదార్థం శక్తిగా మారడం అనే విషయాన్ని న్యాయ చెప్తుంది. వైశేషిక, వేదాంత దర్శనమే అయినప్పటికీ భౌతికవాదాన్ని చెప్పింది. భౌతికవాద ఛాయలు బౌద్ధం జైనల్లో కొంతమేరకు వున్నాయి. వైదిక మతంతో పోరాడ్డమే వాటిలో ఉన్న పాజిటివ్ అంశం.

ప్రపంచ వ్యాప్తంగా ఈ కాలంలో మతం ప్రాబల్యం బలంగా ఉంది. 15వ శతాబ్దం మధ్య నుండి విజ్ఞాన శాస్త్రాలు అభివృద్ధి చెందడం మొదలైంది. మతం మీద మతం రూపంలోనే  తిరుగుబాట్లు జరిగాయి. యూరప్‌లో వచ్చిన ప్రజాస్వామిక విప్లవానికి కావల్సిన ప్రాతిపదిక వివిధ రూపాల్లో ఏర్పడింది. తాత్విక రంగంలో భౌతికవాదం ముందుకు రావడం కేథలిక్ మతంపై ప్రొటెస్టెంట్ల తిరుగుబాట్లు జరగడం, విజ్ఞానశాస్త్రాలు వూపందుకోవడం ఇవన్నీ ప్రజాస్వామ్య విప్లవానికి కావాల్సిన ప్రాతిపదికను కల్పించాయి. ఫ్రాన్స్‌లో మొట్టమొదట 12వ శతాబ్దంలోనే కేథలిక్ మతంపై ప్రొటెస్టెంట్ల తిరుగుబాటు జరిగింది. కానీ 20 సంవత్సరాలలో ఓడిపోయింది. దీనికి కారణం కొద్దిమంది సంపన్నుల తిరుగుబాటుగా మిగలడం, ప్రొటెస్టంటు మత ప్రయోజనాలను అన్ని వర్గాల ప్రయోజనాలుగా మలచకపోవడం, ప్రజల్లోకి విస్తృతంగా తీసికెళ్లకపోవడం. 15వ శతాబ్దం తర్వాత జర్మనీలో ప్రొటెస్టెంట్ల తిరుగుబాటు మొదలైంది. దీనిని సాంస్కృతిక పునరుజ్జీవనం అని అంటాం. ఇందులో మతం-సైన్సు కలగలిసింది. దీనికి లూథర్ నాయకత్వం వహించాడు. ఇది దేశవ్యాప్త రూపం తీసుకుంది. ఫ్యూడల్ ప్రభువుల్ని ఓడించింది. నగరాల్నీ, రైతుల్నీ, ఈ మతంలోకి తీసుకురాగల్గింది. కానీ ఆ తర్వాత రైతుల్ని

వదిలేయడం వల్ల ఉద్యమం దెబ్బతిన్నది. మొత్తంగా ఈ తిరుగుబాటు నెగటివ్ ఫలితాలకే దారితీసింది. ఈ ఉద్యమం తర్వాత లౌకికత్వం పేరుతో రాచరిక వ్యవస్థనే ఏర్పడింది. జర్మనీ ముక్కలు చెక్కలయింది. అయితే ఈ పోరాటం ఇక్కడితో ఆగలేదు. ఇందులో బూర్జువా వర్గ ప్రయోజనాలున్నాయి. పైగా విజ్ఞాన శాస్త్రాలు కూడా పోరాడుతున్నాయి. ఈ పోరాటం ఒక స్పష్టమైన రూపాన్ని తీసుకున్నది ఫ్రాన్స్‌లో. కాల్విన్ నాయకత్వంలో వచ్చిందిది. చర్చిని ప్రజాస్వామికీకరించాలి, చర్చి ఆస్తులన్నీ రాజ్యానికి అప్పగించాలి, ఆనాడు దేశంలోని సగం భూమి చర్చి కిందనే వుంది. చర్చిలో అధికార దొంతరలు తగ్గించాలి అనేవి పోరాట నినాదాలు. రైతాంగం దీనికి అనుకూలంగా స్పందించారు. అనేక దేశాల్లో ఈ పోరాటానికి మద్దతు దొరికింది. హాలెండు, జెనీవా, స్కాట్లాండ్‌లలో జరిగిన ప్రజాస్వామిక ఉద్యమాలకు ఈ పోరాటం ఊపునిచ్చింది. 70 ఏళ్ళ తర్వాత 1680 ప్రాంతంలో ఫ్రాన్స్‌లో ఈ ఉద్యమాన్ని పాశవికంగా అణచివేసారు. చాలామంది దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. అక్కడి రాజరికం పూర్తిగా నియంతృత్వంగా మారింది. అప్పుడిక బూర్జువా వర్గం ముందున్న కర్తవ్యమేంటి? మతం ఓటమి పాలైంది కనుక మతం ముసుగులేకుండానే ఫ్రాన్స్ బూర్జువా వర్గం స్పష్టంగా రాజకీయ పోరాటానికి దిగింది. అందుకే జర్మనీ విప్లవమూ, ఇంగ్లాండ్ విప్లవంతో పోల్చుకుంటే 1789లో వచ్చిన ఫ్రాన్స్ విప్లవం చాలా తేడాగా వుంటుంది. ఫ్రాన్స్‌లో వర్గపోరాట తీవ్రత ఎక్కువ. మార్క్సిజం కూడా వర్గపోరాట అంశాన్ని ఫ్రాన్స్ నుండే తీసుకుంది. కొన్ని దేశాల్లో భూస్వామ్య వర్గంలో రాజీ కూడా పడాల్సి వచ్చింది. ఇంగ్లాండ్‌లో బూర్జువా ప్రజాస్వామిక విప్లవం 1640లో వచ్చింది. బూర్జువా విప్లవాలు ఎక్కడా స్థిరంగా లేవు. అనేక ఓటమి విజయాల తర్వాత 1689లో రాజరికంతో రాజీపడుతూ ఫైనల్ సెటిల్‌మెంట్ చేసుకుంది. తర్వాత దానికి ప్రొటెస్టెంటు మతంతో అవసరం తీరిపోయింది. రాజ్యమే చర్చిని పునరుద్ధరించింది. అయితే పాత పద్ధతిలో అంటే కేథలిక్ పద్ధతిలో అది పునరుద్ధరించ లేకపోయింది. కాల్విన్ ప్రొటెస్టెంట్ తిరుగుబాటు ప్రభావం యూరప్ వ్యాప్తంగా ఉండడంవల్ల చర్చికి పోప్ పేరు, రాజ్యానికి రాజు పేరు అనే పద్ధతి వచ్చింది. అంటే కాల్విన్ తిరుగుబాటు ఫలితంగా చర్చిలో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. మొత్తంగా చూస్తే 1689తో ప్రొటెస్టెంట్ తిరుగుబాటు అవసరం తీరిపోయింది. దీన్ని చూసి ఏంగెల్స్ 1689 తర్వాత ప్రొటెస్టెంట్ మతం కూడా తన అభ్యుదయ పాత్రను కోల్పోయింది అంటాడు.

## 17, 18 శతాబ్దాల్లో తత్వశాస్త్రం

కోపర్నికస్, గెలీలియో, బ్రూనో, ఇంగ్లాండ్‌లో బేకన్ వీళ్ల ఆధునిక భౌతిక వాదానికి పునాదులు వేసారు. అంటే విజ్ఞాన శాస్త్రాలు అభివృద్ధి చెందుతూ వచ్చినయి ఈ కాలంలో. విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధితోపాటు ఈ శతాబ్దాల్లో భౌతికవాదం ప్రబలంగా ముందుకు వచ్చింది. విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధి ఎందుకు అవసరమైంది? అంటే బూర్జువా వర్గానికి సరుకుల ఉత్పత్తి అవసరం పెరిగింది. దానితో పాటు మార్కెటు అవసరం పెరిగింది. సరుకుల ఉత్పత్తి పెరగాలంటే ప్రకృతిని పరిశోధించాలి. శాస్త్రం అనేక విభాగాలుగా విడిపోవాలి. ముఖ్యంగా వస్తూత్పత్తికి యంత్రాలు కావాలి గాబట్టి యూరప్‌లో అన్ని శాస్త్రాల కంటే ముందుగా యాంత్రిక శాస్త్రం ముందుకొచ్చింది. బూర్జువా వర్గ ప్రయోజనాలకు మతం ఆటంకంగా ఉంది కాబట్టి దానిని వ్యతిరేకిస్తూ పోరాటాలూ, శాస్త్ర అభివృద్ధీ జరిగాయి. భౌతిక వాదం మళ్లీ జీవం పోసుకుంది. జీవం పోసుకోవడంలో కొన్ని తప్పుడు ధోరణులు ప్రవేశించాయి. ముఖ్యంగా ఈ కాలంలో జడాత్మక, యాంత్రిక ధోరణులు చోటు చేసుకున్నాయి.



## ఇంగ్లీష్ తత్వశాస్త్రం

ఈ కాలపు తత్వశాస్త్రపు వర్గ ప్రయోజనం బూర్జువా వర్గ ప్రయోజనమే. బూర్జువా విప్లవం మొదట జరిగిందీ, పెట్టుబడిదారీ విధానం మొదట అభివృద్ధి చెందినదీ ఇంగ్లాండే కాబట్టి భౌతిక వాదం మళ్లీ ఇక్కడే అభివృద్ధి చెందింది.

**బేకన్ :**

ఇంగ్లాండ్‌లో ప్రధానంగా చెప్పుకోవాల్సిన వాడు బేకన్. అతను ఈ ఆధునిక యుగంలో మొదటి భౌతిక వాది.

'ఇంద్రియాల ద్వారా లభించే జ్ఞానమే మన విజ్ఞానానికి పునాది. విజ్ఞాన శాస్త్రాల లక్ష్యం ప్రకృతిపై ఆధిపత్యం సాధించడం, అని చెప్పాడితడు. ఇతడు మొత్తంగా గ్రీసు భావవాదాన్ని మధ్యయుగాల భావవాదాన్ని విమర్శించాడు. భౌతిక ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి బేకన్ ప్రతిపాదించిన పద్ధతి మాత్రం జడాత్మక / యాంత్రికమైన పద్ధతి. ఈ కాలంలో ఇలా ఎందుకు జరిగిందంటే ప్రకృతి శాస్త్రాలను పరిశీలించి వాటిని అభివృద్ధి చేసే క్రమంలో వాటిని వేరు వేరు విభాగాలుగా విడగొట్టి పరిశీలించవలసి వచ్చింది. ఉదా : భూగోళ శాస్త్రం, ఖగోళ శాస్త్రం, రసాయన శాస్త్రం మొదలైన వేరు వేరు శాస్త్రాల్ని పరిశీలించే క్రమంలో ప్రకృతిలోని అన్ని రంగాలలోని అంతస్సంబంధాన్ని గుర్తించలేకపోయారు. పదార్థాన్ని అందరూ గుర్తించారు. చలనం విషయానికి వచ్చేప్పటికి, వివిధ చలన రూపాల్లో మొదట ఏ చలన రూపం మీద పరిశీలన జరుగుతుంది? బూర్జువా వర్గానికి కావల్సిన సరుకుల ఉత్పత్తికి మొదట యాంత్రిక చలనం కావాలి. వాళ్ల యంత్రం తిరగాలి కాబట్టి మొట్టమొదట పరిశీలనకు గురైంది యాంత్రిక చలనమే. యాంత్రిక శాస్త్రం అభివృద్ధి చెందడం వల్ల ఈ ప్రకృతిలో ఉన్న సకల వస్తువుల్ని వాటిలో పనిచేస్తున్న సూత్రాల్ని యాంత్రిక చలనం వెలుగులోనే పరిశీలించారు. అట్లా యాంత్రిక వాద దృక్పథం వచ్చింది. ఈ కాలంలోని తత్వవేత్తలందరూ కూడా అనివార్యంగా ఈ పరిమితులకు గురయ్యారు.

**థామస్ హాబ్స్ :**

బేకన్ తరువాత ముఖ్యమైన యాంత్రిక భౌతికవాది ఇతడు. ఇతనికి యాంత్రిక, గణిత శాస్త్రాలపై పట్టువుండింది. కనుక వీటిపై ఆధారపడి సార్వత్రికమైన తత్వశాస్త్ర సూత్రాలను రూపొందించాడు. అన్ని రంగాలకూ యాంత్రిక సూత్రాలను అన్వయించాడు. జీవుల్లో వుండే చలనాలకూ, యాంత్రిక చలనాలకూ, రసాయనాల్లో వుండే చలనాలకూ మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ఇవన్నింటినీ యాంత్రిక చలానాల్లోకి కుదించాడు రంగు, రుచి, వాసన, కాంతి మొదలైన వస్తుగుణాలను నిరాకరించాడు. పదార్థపు వివిధ చలనాలను అర్థం చేసుకోగల్గితే, వివిధ చలనాలూ వస్తువుకు కొన్ని లక్షణాలను కలుగజేస్తాయని అర్థమవుతుంది. వాసన ఎందుకు వస్తుంది? అది వస్తుగుణం. అన్నీ వాసన రావు. సెంటు వాసన వస్తుంది. ఎందుకనేది రసాయన శాస్త్రానికి వెళ్తే అర్థమవుతుంది. కొన్ని మూలకాలు వాసనను వెదజల్లుతాయి. వీటికి తేలికగా ఆవిరయిపోయే ప్రత్యేక గుణం వుంటుంది. ఈ నిర్దిష్ట చలనమే వాసన అనే రూపం తీసుకుంటుంది.

కాంతి వుంది. కాంతి అంటే శక్తి మాత్రమే. పదార్థం నిర్దిష్ట చలనం తీసుకున్నప్పుడు కాంతి పుడుతుంది. ఏ పదార్థం నుండయినా ఎలక్ట్రాన్లో, ప్రోటాన్లో బయటకు వెళ్ళినపుడు పదార్థం కొంత నాశనమై కాంతిగా మారుతుంది. అంటే పదార్థం ఇంకొక రూపం తీసుకుంటుంది. పదార్థపు వస్తుగతత్వాన్ని గుర్తిస్తే దానితో పాటు చలనం కూడా ఉందని అంగీకరిస్తే గుణాలున్నాయని కూడా

ఉంది. అంటే వైరుధ్యాలు సమాజంలో లేవు. మన ఆలోచన లోనే ఉన్నాయనీ పైగా ఈ వైరుధ్యాలు పరిష్కారానికి అతీతమైనవనీ చెప్తాడు. అంటే వైరుధ్యాన్ని గుర్తించాడు కానీ వైరుధ్యాలు పరిష్కారం కావని చెప్పాడు. ఇట్లా చూసుకుంటే కాంట్ ఒక పార్శ్వంలో భౌతికవాది, అదే సమయంలో అజ్ఞేయవాది, భావవాది. నియమాలన్నిటినీ కూడా ఆలోచనకు ముడిపెట్టాడు. ఇవన్నీ స్వీయాత్మక భావవాద అంశాలు.

కాంట్ జర్మన్ రాచరిక వ్యవస్థను సమర్థించాడు. యూరప్ ప్రభుత్వాల కంటే జర్మన్ ప్రభుత్వం నిరంకుశమైనది. బూర్జువా వర్గం నిక్కచ్చిగా పోరాటం చేసిన చరిత్రలేదు. బూర్జువా వర్గం రాడికల్‌గా లేదు. ప్రభుత్వం మరింత నిరంకుశంగా ఉంది. కాబట్టి వాళ్ల తాత్విక వ్యవస్థ భావవాద పరిధిలోవుంది. అదే సమయంలో గతితర్కాన్ని అభివృద్ధి చేశాడు.

## హెగెల్ (1770–1834) గతితార్కిక భావవాదం :

హెగెల్‌ను వస్తుగత భావవాది అంటాం. భౌతిక ప్రపంచాన్ని సృష్టించింది అఖండ భావమన్నాడు. భావవాదిగా ఉంటూ గతితర్కాన్ని ఎలా అభివృద్ధి చేశాడన్నది తెలుసుకోవాలి. గతితర్కంపై కృషి చేశాడు కాబట్టి గతితార్కిక భావవాది అంటాం. ప్రతిదీ పరిణామశీలమైనదే అంటాడు. 17, 18 శతాబ్దాల్లో యూరప్‌లో జడాత్మకవాదం ఒక ఊపు వూపుతున్న పరిస్థితి. గతితార్కిక పద్ధతి ద్వారా జడాత్మక పద్ధతిని తీవ్రంగా వ్యతిరేకించాడు. ఇదే తత్వశాస్త్రానికి ఇతడు చేసిన ప్రధానమైన కృషి. ఎంత వ్యతిరేకించాడంటే భౌతికవాదాన్ని కూడా ఇరకాటంలో పెట్టేంతగా వ్యతిరేకించాడు. ఈయన అఖండ భావం గురించి చెప్పాడు. అఖండ భావమనేది అనాదిగా అస్తిత్వంలో ఉందనీ ఎక్కడ ఉన్నదో మాత్రం తెలియదని యావత్తు వాస్తవ ప్రపంచానికి అదే సజీవమైన, నిజమైన ఆత్మనీ అది అన్ని ప్రాథమిక దశల గుండా గతితార్కిక పద్ధతిలో అభివృద్ధి చెందుతుందనీ అన్నాడు. అఖండ భావపు స్వీయాభివృద్ధి మూడు దశలు అని చెప్పాడు. మొదటి దశలో మానవులతో సంబంధం లేని తనంతట తానుగా పరిణామం చెందే భావనల వ్యవస్థగా ఉంటుంది. అంటే అప్పటికి మనిషి పుట్టలేదు గనుక మనిషితో సంబంధంలేని భావనలుంటాయనీ, మనం మానవ చైతన్యం నుంచే భావనలు వచ్చాయంటున్నాం. ఇతడు మనిషి పుట్టకముందే భావనలున్నాయంటున్నాడు. రెండవ దశలో అఖండ భావం తన మరొక అస్తిత్వంగా అంటే ప్రకృతిగా రూపొందుతుంది. అంటే మొదట భావాలొచ్చాయి. తర్వాత ప్రకృతి ఉనికిలోకి వచ్చింది. ప్రకృతి స్వయంగా అభివృద్ధి చెందదు. దీన్ని అఖండ భావం నడిపిస్తుంది. హెగెల్ గతి తర్కాన్ని విశ్వసించినప్పటికీ గతితర్కంలోని అన్ని పార్శ్వాలనూ అభివృద్ధి చేయలేదు. స్థలంలో జరిగే ప్రకృతి పరిణామం, అభివృద్ధి, వాస్తవంగా అఖండ భావంలో జరిగేదే అని ఇతని ఉద్దేశం. ఇక్కడ ప్రకృతి పరిణామమనేది స్థలంలో ఉందికానీ కాలంలో లేదంటాడు. కాలాన్ని అంగీకరించలేదు. కానీ మనం స్థలమూ కాలమూ రెండింటినీ లెక్కలోకి తీసుకుంటాం. మూడవ దశలో ప్రకృతిగా రూపొందిన అఖండ భావం మానవుల మనస్సుకూ, సామాజిక జీవితానికీ జన్మనిచ్చింది. అంటే మొదట భావనలూ, తర్వాత ప్రకృతీ, చివరకు మానవులూ, చైతన్యం ఉనికిలోకి వచ్చాయని చెప్పాడు. ఇవన్నీ కూడా అఖండ భావపు అభివృద్ధిలోని వేరు వేరు రూపాలని చెప్పాడు. ఈ మూడు దశలు కూడా గుణాత్మకమైన మార్పులు. జడాత్మక వాదులు కేవలం పరిణామాత్మక మార్పుల్నే గుర్తిస్తారు. కానీ హెగెల్ గుణాత్మక మార్పులని చెప్పాడు. ఈ మూడు దశల తర్వాత నాలుగవ దశ ఉంటుంది. మానవ చైతన్యం అఖండ భావాన్ని చేరుకోవడమే నాల్గవ దశ. ఇది ముగింపు దశ కూడా. అయితే హెగెల్ గతితార్కికవాది కనుక మానవ చైతన్యం అంతిమ సత్యానికి చేరుకోవడానికి చాలా సుదీర్ఘ కాలం పడుతుందని చెప్పాడు. భావవాద వాఖ్యానం ఉన్నప్పటికీ ప్రకృతిలోని మార్పుల్ని పరిశీలించాడు. అనేక శాస్త్రాలతో ఉన్న సంబంధంతో



విషయాల్లో వెనుకబాటుతనానికి లోనయ్యాడు. మతాన్ని వ్యతిరేకించినప్పటికీ ఫ్రాన్స్ రాచరిక ప్రభుత్వాన్ని బలపర్చాడు. మొత్తంగా ఈ కాలానికి చెందిన భౌతిక వాదులు జడాత్మక పద్ధతికీ, యాంత్రిక పద్ధతికీ లోనయ్యారని గమనించాలి.

ఆనాటి పరిశోధన వేరు వేరు విభాగాలుగా సాగింది. గతిలో కాక స్థితిలో చూడాల్సి వచ్చింది. అలా పరిశీలించే క్రమంలో ఆ పరిశోధనకవసరమైనటువంటి దాంట్లోకి వెళ్ళి అది తక్కిన వాటితో సంబంధాలు తెంచుకుంది. వాళ్ళ ఆలోచనా ధోరణికి ఇదే భౌతిక పునాది అయిపోయింది. అంటే ఏ విషయాన్నయినా తమ స్వీయానుభవం నుండి చూడ్డమేగానీ ఇతరులకూ స్వీయానుభవాలు ఉంటాయనీ దాని నుండీ స్వీకరించవచ్చనీ గ్రహించలేకపోయారు. ఆ విధంగా మొత్తం అన్నింటి సంబంధంలో విషయాన్ని అర్థం చేసుకోవాలనేది వీళ్లలో ఎగిరిపోయింది. ఉదా :- పార్టీ ఒక్కోసమయంలో ఒక్కో కార్యక్రమంపై కేంద్రీకరిస్తుంది. ఆరు నెలలు అధ్యయనంపై కేంద్రీకరించాలని నిర్ణయించుకుంటాం. అంటే మిగతా అన్ని కార్యక్రమాలను వదిలెయ్యాలని కాదు. అధ్యయనాన్ని కేంద్ర కర్తవ్యంగా చేసుకొని ఈ సంబంధంలో మిగతా కార్యక్రమాన్ని సమన్వయం చేసుకోవాలని. అయితే విజ్ఞానశాస్త్రాల అభివృద్ధికీ జడాత్మక (అది భౌతిక) ఆలోచనా పద్ధతి అనేక రంగాలలో అవసరమూ, సమర్థనీయమూ అని అర్థం చేసుకోవాలి.

17, 18 శతాబ్దాల్లో భౌతిక వాదాన్ని అభివృద్ధి చేయడంలో జడాత్మకవాదం గణనీయ పాత్రనే నిర్వహించింది. ఆయా రంగాల్లో ప్రకృతికి సంబంధించిన అనేక విషయాలను వెలుగులోకి తెచ్చింది. ఈ ప్రకృతి అర్థం కావడమనేది భౌతిక వాదానికి అనుకూలమయిన విషయం. ఈ కోణం నుండి చూసినపుడు జడాత్మకవాదుల పాత్ర తత్వశాస్త్రంలో ముఖ్యమయిన పాత్రనే. అదే సమయంలో పద్ధతికి సంబంధించినప్పుడు గతితార్కిక పద్ధతికి బదులుగా జడాత్మక పద్ధతిని పెంపొందించారు. ఇది వీళ్ళు చేసిన దాంట్లో నెగటివ్ అంశం. చలనాల్ని అర్థం చేసుకోవడానికి వీళ్లు ఎంచుకున్న పద్ధతి యాంత్రిక పద్ధతి. ఈ పద్ధతి భూగోళ చలనాల్ని ఖగోళ చలనాల్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడింది. ఏంగెల్స్ అయితే ఒక ముగింపుకు వచ్చింది అన్నాడు. ముగింపుకు రావడం అంటే ఆ తర్వాత ఇక వుండదు అని అర్థం కాదు. కొన్ని ముఖ్య నియమాలు తెలిశాయి అని. ఇదే యాంత్రిక చలనం ఇతర శాస్త్రాల్ని అర్థం చేసుకోవడానికి ఒక ఆటంకంగా కూడా తయారయింది. ఉదా:- జీవశాస్త్రం అభివృద్ధి చెందే దశలో దానిపైన కూడా యాంత్రిక శాస్త్రం ప్రభావమే పడింది. ఇట్లా ఇతర శాస్త్రాలన్నింటినీ యాంత్రిక శాస్త్రం ప్రభావితం చేసింది. ఇతర శాస్త్రాల్లో యాంత్రిక చలనాలు పని చేస్తాయి కానీ ఇంతకంటే ముఖ్యమైన, నిర్దిష్టమైన చలనాలు కూడా అందులో వుంటాయి. ఒక జీవి జీవిస్తుందనడానికి దాంట్లో పనిచేస్తున్న చలనం ప్రత్యేకమైనటువంటిది. మనం సైన్సులో మెటబాలిజం అని చెప్తున్నాం. మెటబాలిజం అంటే... మొదట ఈ ప్రకృతి నిర్జీవమైనది. 103 మూలకాలు ఉన్నాయప్పటికీ. ఈ మూలకాల్లో కొన్ని మూలకాలు, కార్బన్, ఆక్సిజన్, నైట్రోజన్, బహుశా హైడ్రోజన్ కూడా కావచ్చు. ముఖ్యమయినది కార్బన్, ఈ కలయికలో మాంసకృత్తులు అనే పదార్థం ఏర్పడింది. ఈ పదార్థం మెటబాలిజం అనే రియాక్షన్‌ను స్వీకరించింది. ఇది కొంత పదార్థాన్ని స్వీకరిస్తుంది, కొంత పదార్థాన్ని వదిలేస్తుంది. ఈ మాంసకృత్తులు తనను తాను నిలబెట్టుకోవడానికి కొంత స్వీకరించి దాన్ని ఉపయోగించుకొని అవసరం లేనిదాన్ని బయటకు పంపిస్తాయి. అంటే ఏక కణజీవికి కావల్సిన ప్రాథమిక పరిస్థితి ఏర్పడినట్టు. దీని తర్వాత ఏక కణజీవి ఏర్పడింది. జీవానికి సంబంధించిన ఒక చలనం ఏర్పడింది. దీన్ని మనం మెటబాలిజం అంటాం. ఇది ఇక్కడే ఆగలేదు. మెటబాలిజం జరిగే క్రమంలో అనేక రకాల జీవకణాలుగా ఏర్పడ్డాయి. క్రమంగా ప్రాణులు ఏర్పడ్డాయి. ఈ అభివృద్ధి అంతా నీటిలో జరిగింది. తర్వాత

ఉభయచరాలు ఏర్పడ్డాయి. క్రమంగా పదార్థంలో వచ్చిన మార్పువలన భూమిమీద కూడా ప్రాణులు ఉనికిలోకి వచ్చాయి. ఈ మొత్తానికి మూలం మెటబాలిజం అనే ప్రక్రియ ఇదొక చలనం. ఇది యాంత్రిక చలనం కంటే సంక్లిష్టమైనది, ఉన్నతమైనది. అయితే మానవులు జీవించడంలో ఒక మెటబాలిజమే ఉంటుందా? అనేక ఇతర చలనాలు కూడా ఉంటాయి. జీర్ణాశయంలో రసాయనిక చలనాలుంటాయి. నడిచే సమయంలో యాంత్రిక చలనాలుంటాయి. అంటే ఇతర చలనాలు కూడా కలిసిపోయి ఉంటాయి. అయితే యాంత్రిక చలనం ఇతర చలనాల్ని అర్థం చేసుకోనీయకుండా ఆటంకంగా మారింది. అలాగని అది నిరుపయోగం అని అర్థం చేసుకోకూడదు. అదొక్కటే సరిపోదు అని మాత్రమే అర్థం చేసుకోవాలి. ప్రకృతిని చారిత్రక దృష్టిలో అర్థం చేసుకోలేదు. అంటే ప్రకృతి నిరంతరం చలనంలో ఉందని అంగీకరిస్తూనే ఆ చలనం ప్రకృతి నుంచి అందుతుందా బయటి నుంచి అందుతుందా అనే విషయంలో బయటి నుంచి అందుతుందనే చెప్పారు. ఇలా చెప్పడం వల్ల ప్రకృతి నిరంతరం చలనంలో ఉంటుందనీ, అలా ఉండడం వల్లే అభివృద్ధి చెందుతుందన్న విషయాన్ని అర్థం చేసుకోలేకపోయారు. గ్రహాలేర్పడడం, భూమి, నీరు, నీటిలో ప్రాణి ఇవన్నీ ఏర్పడ్డ తీరు రేపు రేపు ఇందులో మరింతగా మార్పులు రానున్నవి అనే విషయాన్ని చారిత్రకంగా అర్థం చేసుకోలేకపోయారు. అట్లాగే సమాజాన్ని కూడా ఇది భౌతికవాద దృక్పథంతో చూడలేదు. ఎందుకు చూడలేదు? అంటే ఇది ఏ వర్గ ప్రయోజనాల కోసం వచ్చింది? అనేది అర్థం కావాలి. బూర్జువా వర్గపు ప్రయోజనాల్ని నెరవేర్చడానికి వచ్చింది. నిర్దిష్టంగా ఈ వర్గ ప్రయోజనం కోసం పని చేస్తుంది కనుక సమాజం యొక్క ప్రకృతి యొక్క చారిత్రక అభివృద్ధిని చూడలేదు. మొదటి నుంచీ గ్రీకు తత్వవేత్తల కాలం నుంచీ తత్వవేత్తల్లో ప్రధానంగా ఉన్న లోపమేమంటంటే ప్రకృతిని ఎంతయితే పరిశీలించారో సమాజం మీద అంతగా దృష్టిపెట్టలేదు. ఆ బలహీనత ఇంకా కొనసాగుతోంది. పాలకవర్గాలకు తోడ్పడుతూ వచ్చినప్పటికీ మానవ సమాజాన్ని అర్థం చేసుకోవడంలో ఫిలాసఫీ వెనుకడుగులోనే ఉండింది. మానవ ఆలోచనా క్రమమూ, సమాజపు చారిత్రకాభివృద్ధీ - ఈ రెండు విషయాల్లో మొత్తంగా తత్వశాస్త్రంలోనే వెనుకడుగు ఉంది. యాంత్రిక వాదం మరింతగా వెనుకడుగు వేసింది. ఆనాటి పరిస్థితుల్లో ఇది అనివార్యమని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ప్రకృతి శాస్త్రానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన ఆవిష్కరణలు అప్పటికి జరగలేదు. (17,18 శతాబ్దం వరకూ) ఈ పరిమితి కూడా వీళ్లకు ఉంది. ఒక పదార్థం మీద బాహ్యంగా కొంత ఫోర్స్‌పడితే అది కదులుతుంది. ఏ బలమూ పనిచేయకుండా అది కదిలే సమస్యేలేదని నిర్వచనం చెప్తది. అంతేగాని అంతర్గతంగా ఏమన్నా చలనముందా అన్నది ఆలోచించదు. మరి మొత్తం ప్రపంచం ఎట్లా కదులుతుంది అన్నప్పుడు బయట నుండి ఒక ఫోర్స్ పనిచేస్తుంది, దాని వల్లే కదులుతుంది అని చెప్పాల్సి వచ్చింది. కానీ మనం పదార్థ చలనం గురించి మాట్లాడేటప్పుడు యాంత్రిక చలనాల గురించే మాట్లాడ్డం లేదు. అతి ముఖ్యమైన చలనాలు పదార్థంలో అంతర్గతంగానే ఉన్నాయని చెప్తాం. సూర్యుని తీసుకుంటే కేంద్రకంలో చలనం జరిగి రెండు హైడ్రోజన్ పరమాణువులు కలిసి హీలియంగా మారడం వలన అది మండుతుంది.

## 19వ శతాబ్దపు సాంప్రదాయ జర్మన్ తత్వశాస్త్రం

ప్రధానంగా మార్క్సిస్టు తత్వశాస్త్రం భౌతిక వాదాన్ని గానీ, గతితర్కాన్ని గానీ జర్మన్ తత్వశాస్త్రం నుండి తీసుకుంది. జర్మన్ తత్వశాస్త్రాన్ని ప్రభావితం చేసినవాళ్లు ముగ్గురు కనబడతారు. కాంట్, హెగెల్, ఫ్యూర్బా.

**కాంట్ : (1724-1804) :** ఇతడు మొదటివాడు ప్రకృతి నియమాల్ని పరిశీలించినపుడు భౌతికవాద



దృక్పథం చేపట్టాడు. లాప్లాస్ అనే మరో ప్రకృతి శాస్త్రవేత్తతో కలిసి గ్రహచలన నియమాన్ని రూపొందించాడు. ఈ నియమం ఆనాడున్న మత భావనలకు వ్యతిరేకమైనది. భూమి తదితర సౌరకుటుంబానికి చెందిన గ్రహాలు వాయు రూపంలోనున్న పదార్థం నుండి ప్రకృతి సిద్ధంగానే జనించాయి అని చెపుతుంది. అంటే ఈ భౌతిక ప్రపంచానికి భగవంతుడో మరెవరో కారణం కాదని స్పష్టం చేసింది. ఈ సూత్రీకరణ భౌతికవాదానికి బలం చేకూర్చుతుంది. దాదాపు 1770 వరకూ భౌతిక వాదం మీదనే కేంద్రీకరించాడు. ఆ తర్వాత 70 నుంచి భౌతికవాదానికి తోడ్పడే వాటిని తీసుకొచ్చాడు. కాబట్టి మొత్తంగా చూసుకున్నప్పుడు మనం కాంట్‌ను అజ్ఞేయవాది అంటున్నాం. అంటే సారాంశంలో భావవాది-ప్రపంచాన్ని అర్థం చేసుకోలేం అని చెప్పాడు కనుక. భౌతిక ప్రపంచపు అస్తిత్వాన్ని గుర్తించాడు. హెగెల్ గానీ, కాంట్ గానీ వివరణ ఇచ్చేప్పుడు తప్పుడు పద్ధతిలో ఇచ్చారు. కానీ కారణాలను మాత్రం సరైన పద్ధతిలోనే శోధించారు. ఇదొక వైరుధ్యం. అంటే ఒక విషయాన్ని పరిశీలించి వాళ్ళు తీసుకొచ్చే నిర్ధారణ సరిగానే ఉంటుంది గానీ వ్యాఖ్యానం తప్పుడు పద్ధతిలో ఉంటుంది. ఉదా:- ప్రకృతి ఎటువంటి క్రమబద్ధతలేక అరాచకంగా ఉంటుందనీ అంటే ప్రకృతి నియమాల ప్రకారం నడవదనీ చెప్పాడు. మానవులు తమ ఆలోచన ద్వారా ప్రకృతికి నియమాలను ఆపాదిస్తారు అని చెప్పాడు. ఇది సరైంది కాదు. ఇది భావవాద దృక్పథంతో కూడుకున్నది. ఇలా భౌతిక ప్రపంచ నియమాల్ని స్వీయాత్మక నియమాలుగా మార్చాడు. అంటే వస్తుగత నియమాలని స్వీయాత్మక నియమాలుగా మార్చాడు. కానీ ఈయన చేసిందేమిటి? గ్రహ చలన నియమాలను గురించి పరిశీలించాడు అంటే వస్తుగత నియమాలని పరిశీలించాడు. కానీ ఈ నియమాలను మానవులు రూపొందించారని వ్యాఖ్యానించాడు. అంటే సరైన కృషే చేసి దాంట్లోంచి నియమాలను కనుక్కొన్ని ఈ నియమాలు దాంట్లోనే వున్నాయని కాకుండా మానవులు దానిమీద ఆపాదిస్తున్నారని తప్పుడుగా వ్యాఖ్యానించాడు. జ్ఞాన సిద్ధాంతం విషయంలో ఇతడు అజ్ఞేయవాది. అంటే ప్రపంచం భౌతికంగా వాస్తవమైనదే కానీ దాన్ని గురించి మానవులు ఎన్నడూ తెలుసుకోలేరని కాంట్ కొన్ని తాత్విక భావనల్ని అభివృద్ధి చేశాడు. ముఖ్యంగా కారణం - కార్యం, ఆవశ్యకత - యాదృచ్ఛికత, అవకాశం - వాస్తవస్థితి వీటిని అభివృద్ధి చేశాడు. కానీ ఈ భావనలు వాస్తవ స్థితికి ప్రతిబింబాలు కావు. మానవుల ఆలోచనల నుండి ఉత్పన్నమైనవి మాత్రమే. ప్రకృతి అరాచకంగా ఉంటుంది, నియమాలుండవు. దానికి నియమాల్ని మానవులు రూపొందించాలి అన్నాడు కదా! భావనలు కూడా అలాంటివే అని అతని ఉద్దేశం అయితే ఈ భావనల్ని గతితార్కికంగానే వివరించాడు.

అవకాశం - వాస్తవస్థితి అనే భావనను తీసుకుందాం. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందినాయి. వ్యక్తిగత యాజమాన్యం ఉత్పత్తి శక్తులకు ఆటంకంగా మారింది. ఇంకెంత మాత్రమూ పెట్టుబడిదారీ సమాజంలో ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందవు కనుక సామాజిక విప్లవాలకు కావలసిన అవకాశాలను తెలియజేస్తున్నది. ఇది ప్రపంచవ్యాప్తంగా విప్లవాలకున్న అవకాశం. ఇది భవిష్యత్తులో వాస్తవస్థితిని తీసుకుంటుంది. విప్లవానికి అవకాశముంది అనేది ఆలోచన నుండి ఉత్పన్నమైన విషయం కాదు. సమాజాన్నీ, ప్రకృతినీ పరిశీలించి వాటిమధ్యనున్న గతితార్కిక సంబంధాన్ని సరిగ్గానే చెప్తాడు. చెప్పి ఇవి మానవుల ఆలోచన నుండి వచ్చినవని చెప్తాడు. సరిగ్గా హెగెల్‌తోని కూడా ఇదే సమస్య వస్తుంది. ఇందులో గతితర్కం ఉంది. అదే సమయంలో భావవాదం వుంది. కాంట్ తత్వశాస్త్రంలోని అతి ముఖ్యమైన అంశం అందులోని గతి తర్కమే . కాంట్ గతి తర్కాన్ని అభివృద్ధి చేశాడు. అయితే అతని దృష్టిలో భౌతిక ప్రపంచంలోని వైరుధ్యాలు సహజ సిద్ధమైనవి కావు. అంటే వస్తుగతమైనవి కావు. అవి మానవుల వివేకంతో మాత్రమే సహజంగా ఉంటాయి. మానవులు ఆలోచిస్తున్నారు కాబట్టి వైరుధ్యం

4. పశువులూ, మనుషులూ కూడా జంతుజాతికే చెందినప్పటికీ ముఖ నిర్మాణంలో తేడాలుంటాయి. గడ్డి తొందర తొందరగా తిని తర్వాత తీరిగ్గా నెమరువేసుకునే జంతువుల దవడల్లో నమిలే దంతాలు బాగా అభివృద్ధి చెంది మూతి భాగం బాగా ముందుకు ఉంటుంది. ముందు కాళ్ళు క్రమంగా నడకనుండి విడిపోయి ఇతర కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల చేతులయ్యాయి. ఈ కార్యకలాపాల మూలంగా, అంటే శ్రమ మూలంగా ఆలోచనల్లో మార్పు వచ్చి మెదడు అభివృద్ధి చెందింది. పండ్లూ, కాయలూ, దుంపలూ లాంటి వాటిని ఏరుకొనీ, తవ్వుకొనీ, ఉడికించుకొనీ తినడం వల్లా మొత్తానికి ఆహారాన్ని తయారైన రూపంలో తినడం వల్లా, నమిలే దంతాల పని కొంత తగ్గడం వల్ల ముందుకున్న ముఖభాగం కొంత తగ్గింది. మెదడు పెరగడం వల్ల తల వెనుక భాగం పెరిగింది. నడక నుండి ముందుకాళ్లు విడివడడంతో ఒక అభివృద్ధి క్రమంలో వెన్నెముక నిటారుగా తయారయింది. ఇవన్నీ మనుషుల్లో వచ్చిన పరిణామాలు.

5. ముఖ్యమైన, చాలా ప్రాధాన్యత కల్గిన మరో అంశమేంటంటే ప్రకృతిలో సజీవ వారధులుగా కొన్ని జంతువులూ, పక్షులూ ఉనికిలో ఉండడం.

ఉదా: కివి, గబ్బిలం. ఈ రెండింటికీ పక్షుల లక్షణాలూ (గుడ్లు పెట్టి పొదిగి పిల్లల్ని చేయడం) అలాగే జంతువుల లక్షణాలు (పాలిచ్చి పిల్లల్ని పెంచే లక్షణం) ఉంటాయి. పక్షుల నుండి జంతువుల అభివృద్ధి చెందాయనడానికి దీన్నొక సజీవ నిదర్శనంగా అర్థం చేసుకోవచ్చు.

ఈ మొత్తం విషయాన్ని పరిశీలించిన డార్విన్ జీవులు ఒకదాని నుండి మరొకటి అభివృద్ధి చెందాయని గ్రహించి ఆధారాలతో జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

ఈ విషయాలకు 20వ శతాబ్దంలో జరిగిన అనేక విజ్ఞాన పరిశోధనలు (జన్యు, విజ్ఞానం, బయోకెమిస్ట్రీ) బలాన్నిచ్చాయి. డార్విన్ చెప్పిన జీవ పరిణామ సిద్ధాంతాన్ని సమర్థిస్తూ కా. ఏంగెల్స్ నరులు వానరులుగా మారిన పరిణామ క్రమంలో శ్రమపాత్రను చక్కగా వివరించారు.

డార్విన్, ఏంగెల్స్‌లు చెప్పిన విషయాలకనుగుణంగా రష్యన్ శాస్త్రవేత్త డా. ఇవాన్ పావ్లావ్ మానవ శరీర ధర్మ శాస్త్రమూ, మానవ నిర్మాణ శాస్త్రాలనూ విశ్లేషించి ఆ సిద్ధాంతాలు సరైనవని నిరూపించారు.

## మార్క్సిస్టు తత్వశాస్త్రం

విజ్ఞాన శాస్త్రపరంగా జరిగిన ఈ అభివృద్ధి మార్క్సిస్టు తత్వశాస్త్రానికి దోహదం చేసింది. తత్వశాస్త్రపరంగా జరిగిన అభివృద్ధి కూడా ముఖ్యంగా జర్మన్ తత్వశాస్త్రానికి దోహదం చేసింది. జర్మన్ తత్వశాస్త్రంలో జరిగిన అభివృద్ధి కూడా మార్క్సిస్టు తత్వశాస్త్రానికి ప్రయోజనాన్ని చేకూర్చింది. ముఖ్యంగా హెగెల్ తత్వశాస్త్రం, ఫ్యూర్‌బా భౌతికవాదం, మార్క్సిస్టు తత్వశాస్త్రానికి ప్రాతిపదికలైనాయి. సామాజిక రంగంలో వర్గ పోరాటాలు పెంపొందడం అప్పటికే బూర్జువా ప్రజాస్వామ్య విప్లవాలు రావటం కూడా తత్వశాస్త్రానికి ఉపయోగపడింది. సమాజం ఎలా మారుతుంది? దానికి కావలసిన నియమాలేంటి? అనే విషయాలను పరిశీలించడానికి అవసరమైన ప్రాతిపదిక ఏర్పడింది. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెంది ఉండటం వలన, అంతకుముందటి చరిత్ర ఎంతో కొంత తెలియడం వలన చారిత్రక క్రమం అర్థం కావటం వలన, వర్గాల సంఘర్షణ ఎందుకు జరుగుతుందనేది అర్థం కావడం వలన, ఈ ప్రాతిపదిక చేకూరింది. మార్క్స్, ఏంగెల్స్ హెగెల్ గతి తర్కాన్నీ, ఫూర్‌బా భౌతికవాదాన్నీ స్వీకరించారు. ఆనాడు జరుగుతున్న వర్గ పోరాటాల్లో పీడిత ప్రజలవైపు నిలబడ్డారు. ఈ మూడు రకాల పరిస్థితుల నేపథ్యంలో మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని మార్క్స్, ఏంగెల్స్‌లు రూపొందించారు.



ఆయన పరిశీలించాడు. ఆయన రూపొందించిన భావవాదం ఆనాటి ప్రభుత్వానికీ మతానికీ ఉపయోగపడింది. ఆయన రూపొందించిన గతితర్కం మాత్రం సమాజాన్నీ, ప్రకృతినీ అర్థం చేసుకోవడానికి ఉపయోగపడింది. అప్పటి వరకూ ఉన్న గతితార్కిక భావనలను సూత్రీకరించగలిగాడు. ఉన్నత రూపంలో పెట్టగలిగాడు. అవే నియమాల్ని మనం ఇప్పుడు తీసుకుంటున్నాం.

1. విరుద్ధాంశాల ఐక్యత, 2. పరిమాణాత్మకత గుణాత్మకత, 3. అభావం అభావం చెందడం, ఈ మూడు నియమాలు హెగెల్ రూపొందించినవే.

వీటి గురించి ఏంగెల్స్ ''ఈ మూడు నియమాలను హెగెల్ కేవలం ఆలోచనకు సంబంధించిన నియమాలుగా అభివృద్ధి చేశాడు. ఈ నియమాలు ప్రకృతి నుండి చరిత్ర నుండి కనుగొన్నవి కావు. వాటిమీద రుద్దబడినవి అని చెప్పడం లోనే పొరపాటు ఉన్నది'' అన్నాడు. అంటే హెగెల్ వీటిని ప్రకృతి నుండే గ్రహించాడని ఏంగెల్స్ మాటల సారాంశం.

### ఫ్యూర్బా (1804–1872) :

ఇతను హెగెల్ తర్వాత వాడు. హెగెల్ భావవాద ప్రభంజనాన్ని పోగొట్టి, ఫ్యూర్బా భౌతికవాదాన్ని తీసుకొచ్చాడు. ఫ్యూర్బా ప్రభావం మార్క్స్, ఏంగెల్స్‌లపై బాగా ఉంది.

ఇతను దీర్ఘకాలికంగా అణగారిన 17, 18వ శతాబ్దాల భౌతికవాద సాంప్రదాయాన్ని పునరుద్ధరించాడు. పదార్థాన్ని ప్రాతిపదికగా తీసుకొని జ్ఞానేంద్రియాల ద్వారా ఆలోచన ద్వారా ప్రపంచాన్ని తెలుసుకో గలమని చెప్పి భౌతికవాద పద్ధతిలో తత్వశాస్త్ర మౌళిక సమస్యను పరిష్కరించాడు. తక్కిన తత్వవేత్తల కంటే ఇతను చేసిన కృషి ఏంటంటే, మనిషిని కేంద్రంగా చేసుకొని పరిశీలించాడు. ప్రకృతి నియమాలు మొదలైన వాటి గురించే మాట్లాడ్డం కాకుండా మానవులు ఏంచేయగలరు, ఏంచేయలేరు, ఏం అర్థం చేసుకోలేరు, వాళ్ల ఆలోచనా శక్తి ఏంటి? వాళ్ల పాత్ర ఏంటి? అని పరిశీలించాడు. దీన్ని మనుష్య శాస్త్రమంటాం. అతని భౌతిక వాదంలో మనుష్యశాస్త్రమొక విశిష్ట లక్షణం. తత్వశాస్త్ర అధ్యయనంలో, ప్రకృతిలో భాగమైన మానవులు ముఖ్య అంశంగా ఉండాలనేది ఫ్యూర్బా ఉద్దేశం. శారీరక, మానసిక కార్యకలాపాలు చైతన్యానికి దారితీస్తాయి అంటాడు. అంటే కార్యాచరణ ప్రాధాన్యతను చెప్పాడు. తన జ్ఞాన సిద్ధాంతం అక్కడి నుండే మొదలవుతుంది.

### లోపాలు :

జర్మనీలోనే హెగెల్ డెవలప్ చేసిన గతితర్కాన్ని ఉపయోగించుకోలేక పోయాడు. తిరస్కరించాడు. మానవుల్ని కేంద్రంగా తీసుకోవాలని చెప్పినప్పటికీ ఆ మానవుల్ని సమాజం నుంచి వేరుపరిచాడు. మానవుల నైతిక ప్రవర్తనను చర్చించాడు. దొంగతనం ఎక్కడి నుండి వస్తుంది? పేదరికం నుండి. అంటే మనుషుల ప్రవర్తన సామాజిక పరిస్థితికి ముడిపడినదే గానీ, గుణగణాలకు సంబంధించినది కాదు. సమాజం ఉన్నతంగా అభివృద్ధి చెందితే మనుషుల ప్రవర్తన కూడా ఉన్నతంగానే అభివృద్ధి చెందుతుంది. ఈ సామాజిక సంబంధం నుండి మానవుల్ని వేరుచేసి ల్యాబ్‌లో పెట్టి పరిశీలించడం సరైంది కాదు. ఫ్యూర్బా చేసింది ఇదే. ఇతను సమస్యను అర్థం చేసుకోవడంలో భావవాదం వుంది. (ఇది జడాత్మకత కాదు) అయినప్పటికీ భౌతికవాదానికి ఇతను చేసిన కృషి గొప్పది. మతంపై తీవ్రంగా దాడి చేసాడు. హెగెల్ ప్రభంజనాన్ని తప్పించి, వెనక్కిపోయిన భౌతిక వాదాన్ని మళ్ళీ చర్చలోకి తెచ్చాడు. ఇతను చెప్పిన దాంట్లో డొల్లతనం వున్నప్పటికీ ఇతని శైలి గొప్పదని మార్క్స్ అంటాడు. ఆకట్టుకునే శైలితో బలమైన ప్రభావాన్నే వేయగలిగాడు. ఫ్యూర్బాకున్న పరిమితులు కూడా అతను జీవించిన పరిస్థితుల నుండే వచ్చాయని ఏంగెల్స్ చెప్పాడు. అతను శాస్త్రవిజ్ఞానం అందుబాటులో ఉన్న నగరాల్లో

కాకుండా మారుమూల గ్రామాల్లో జీవించాడు. మత, నైతిక విషయాలలో సామాజిక, ఆర్థిక విషయాలను వదిలేసి భావవాద వైఖరిని చేపట్టాడు.

## మార్క్సిస్టు తత్వశాస్త్రానికి దోహదపడిన అంశాలు

ఏదైనా ఒక సిద్ధాంతం రూపొందటానికి సామాజిక పరిస్థితులే కారణం అనుకుంటే అవే పరిస్థితులు మార్క్సిస్టు తత్వశాస్త్రానికి పని చేసాయి. ఆ పరిస్థితులేంటి అనుకున్నప్పుడు -

1. విజ్ఞాన శాస్త్రాల్లో అభివృద్ధి, 2. అప్పటి వరకూ అభివృద్ధి చెందిన తత్వశాస్త్రం, 3. ఆనాటి సమాజంలో వర్గ పోరాటాల అభివృద్ధి. ఇందులో సైన్సుకు సంబంధించి మన తత్వశాస్త్రం రూపొందటానికి మూడు ముఖ్యమైన ఆవిష్కరణలు రూపొందాయి.

**1. శక్తి నిత్యత్వ నియమం :** అంటే శక్తి కొత్తగా పుట్టదు. నాశనం కాదు. అంటే పదార్థం శక్తిగానూ, శక్తి పదార్థంగానూ మారుతుందని చెపుతుందిది. ఈ శక్తి మార్పిడి అనేది పదార్థానికీ చలనానికీ మధ్యవున్న సంబంధాన్ని చెపుతుంది. యాంత్రిక వాదాన్ని కూడా దెబ్బకొట్టిందిది. ఎలాగంటే వాళ్ళు ఒక యాంత్రిక చలనాన్నే చెప్పారు, కానీ ఈ నియమం వివిధ చలనాలను అర్థం చేయిస్తుంది. ఉదా: జనరేటర్‌లో డీజిల్ అనే పదార్థాన్ని ఉపయోగించడం వల్ల అది శక్తిగా మారుతుంది. అణుబాంబులో కూడా పదార్థం శక్తిగా మారుతుంది. సూర్యమండలంలో కూడా కొంత పదార్థం శక్తిగా మారుతుంది. ఇట్లా వివిధ రూపాలుగా వున్న శక్తి వివిధ చలనాల వల్ల వచ్చిందే.

**2. జీవకణ సిద్ధాంతం :** జీవకణ నిర్మాణానికి సంబంధించిన సిద్ధాంతమిది. అల్పప్రాణులైన అమీబా మొదలుకొని ఈ నాటి మానవుల వరకూ వీటన్నింటికీ ఏకైక మూలం జీవకణమే. ఇది అభివృద్ధి చెందే క్రమంలో వేరు వేరు ప్రాణులు ఉనికిలోకి వచ్చాయి. వైవిధ్యపూరితమైన వస్తువులకు మూలమైన పదార్థం ఏంటనేది తత్వవేత్తలు ఎలా శోధించారో జీవశాస్త్రజ్ఞులు కూడా వేరు వేరు ప్రాణులకు ఐక్యం చేసే అంశమేంటనేది పరిశోధించారు. ఈ ఐక్యతాంశం జీవకణమని ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ తత్వశాస్త్రానికి చాలా దోహదం చేసింది.

**3. జీవ పరిణామం :** 19వ శతాబ్దంలోనే చార్లెస్ డార్విన్ జీవుల పరిణామ క్రమాన్ని ఆధారాలతో వివరించాడు. ఇందులో జీవం పదార్థమే. అంటే అది పదార్థం నుండే ఏర్పడింది. రసాయనికంగా చూసినపుడు పదార్థం రెండు రకాలుగా ఉంటుంది. 1. కర్బన సంబంధం కలిగినది. 2. కర్బన సంబంధం లేనిది. ఈ రెండు రకాల పదార్థాల మధ్య జరిగిన రసాయనిక చర్యల ఫలితంగా జీవనం ఏర్పడింది. అంటే నిర్జీవ పదార్థం నుండి మొదటి జీవ పదార్థం ఏర్పడింది.

జీవం మొదట ఏకకణ జీవిగానే ఉంది. నిర్ధిష్టమైన ఆకృతి లేకుండా అతి సూక్ష్మంగా చిక్కటి ద్రవరూపంలో ఉంది. దానికదే కదలడం, జీర్ణక్రియను జరుపుకోవడం, అభివృద్ధి కావడం వంటి లక్షణాలను కలిగి ఉంది. అమీబా లాంటి ఏకకణ జీవులుగా వాటిని మనం గుర్తిస్తున్నాం. ఇవి కంటికి కనబడని సూక్ష్మ జీవులు. ఇటువంటివి మన చుట్టూ వాతావరణంలో కోటానుకోట్లు ఉంటాయి. అమీబియాసిస్‌లాంటి సమస్యలు వీటివల్లనే కలుగుతాయి. బాక్టీరియా, వైరస్ లాంటి సూక్ష్మ జీవకణాలు మనకు మంచినీ చెడునూ కలిగిస్తాయి.

ఏకకణ జీవులు క్రమంగా అభివృద్ధి చెందాయి. పునరుత్పత్తి జరిగి అనేక జీవరాశులుగా అభివృద్ధి చెందడంతోపాటు గుణాత్మకమైన మార్పులకు కూడా గురయ్యాయి. అలా వచ్చిన వాటిని బహుకణ జీవులు అంటాం. హైడ్రిల్లా, ఆల్గే, ఫంగై లాటి అనేక రకాల జీవరాశులు అభివృద్ధి చెందాయి. అల్గే లాంటి



వృక్షజాతి జీవులలో ఆకుపచ్చని పత్రహరితం ఉండడం వల్ల, సూర్యరశ్మిద్వారా ఆహారాన్ని తయారు చేసుకొని స్వయంపోషకాలుగా ఎదిగాయి. యూగ్లీనా, క్లోమిడో మోనస్‌లాంటి జీవులకు ఇటువంటి స్వయంపోషక లక్షణాలుండడంతో పాటు ఫ్లాజెల్లాలాంటి నిర్మాణాలుండి, స్థాన చలనానికి తోడ్పడడం వల్ల అవి (జంతుజాతిగా) ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి సంచరిస్తూ ఉండేవి. అంటే జీవులు ఏర్పడిన ప్రారంభ కాలంలో వాటికి వృక్ష, జంతు లక్షణాలు రెండూ వచ్చాయి. ఇవి మొదటగా జలాల్లో ఆవిర్భవించి క్రమంగా భూమ్మీదకు, వచ్చుండవచ్చు. భూమ్మీదా, నీటిలో, వాతావరణంలో విస్తృతంగా ఉన్న ఈ జీవరాశులు వేలా, లక్షలా సంవత్సరాలుగా పరిమాణంలో పెరుగుతున్నాయి. క్రమంగా అనేక రకాలుగా అంతర్గతంగా రసాయనక మార్పులకు గురవుతూ గుణాత్మకంగా గెంతు రూపంలో నూతన జీవరాశులుగా మారుతున్నాయి.

ప్రకృతిలో వేలకోట్ల వృక్షాలూ, జంతువులూ ఉనికిలో ఉన్నాయి. కొన్ని ఒకే రకమయినవి, మరికొన్నింటి మధ్య పోలికలున్నాయి. ఇంకా, కొన్నింటి మధ్య తేడాలున్నాయి. డార్విన్ జీవరాశుల్ని అర్థం చేసుకోవటానికి ఒక క్రమంలో అమర్చే ప్రయత్నం చేసాడు. వర్గాలు గానూ, ఉప వర్గాలుగానూ, జాతులుగానూ, ఉపజాతులు గానూ విడదీసి చూసాడు. సాధారణ లక్షణాలనూ, ప్రత్యేక లక్షణాలనూ అధ్యయనం చేస్తున్న క్రమంలో రెండు వర్గాల మధ్య ఉన్న పోలికల్ని అర్థం చేసుకున్నాడు. అంతే కాకుండా రెండు వర్గాల లక్షణాలనూ కలిగివున్న జంతువులను కూడా గుర్తించాడు. ఈ క్రమంలో డార్విన్‌కు జీవరాశుల అభివృద్ధిలో కొన్ని ముఖ్యమైన అంశాలు అర్థమయ్యాయి.

1. పిండోత్పత్తి క్రమాన్ని పరిశీలిస్తే ఉదా: జంతు పిండంలోనూ, మానవ పిండంలోనూ జరిగే అభివృద్ధిని పరిశీలిస్తే చేపలకు మొప్పలున్న లక్షణం, జంతువులకు తోక ఉన్న లక్షణం కనబడుతాయి. ఆ పిండం పూర్తిగా అభివృద్ధి చెందాక ఆ లక్షణాలూ, రూపాలూ కనబడలేదు. పిండాభివృద్ధిని ఆ జంతువు దాటి వచ్చిన వివిధ దశల అభివృద్ధిని తెలియజేసే విధానంగా అర్థం చేసుకుంటే, పరిణామ క్రమానికి ఒక ఆధారం దొరికినట్లే.

2. సరీసృపాలూ, పక్షులూ, జంతువులూ వీటన్నింటిలోనూ ఎముక నిర్మాణం గుండె నిర్మాణం ఒకే రకంగా ఉంటుంది. మిగిలిన అవయవ నిర్మాణాలు కూడా పరిమాణంలో తేడాలున్నా నిర్మాణ పద్ధతి ఒకే రకంగా ఉంటుంది. ఉదా: మూడు, నాలుగు గదులుగా ఉండే గుండే, ఊపిరితిత్తులూ, కాలెయమూ, జీర్ణవ్యవస్థ ఒకే రకంగా ఉంటాయి. అలాగే పక్షుల ఎముక నిర్మాణానికీ కొన్ని అంశాలలో పోలికలున్నాయి. పక్షి రెక్క ఎముకలూ, జంతువు ముందు కాళ్ల ఎముకలూ ఒకే రకంగా ఉంటాయి. జంతువు వెనుక కాళ్లకూ, పక్షి కాళ్లకూ పోలికలుంటాయి. వాటి జీవనానికి అనుగుణంగా వాటి అభివృద్ధిలో తేడాలున్నాయి. ఈ సంక్షిప్తతలను అర్థం చేసుకుంటే ఏది ముందు ఏది వెనుక అనేది అర్థం చేసుకోవచ్చు.

3. కొన్ని అవశేషాలను చూస్తే కూడా మరికొన్ని పోలికలు కనబడుతాయి. జంతువుల (మనుషుల) కంటి నిర్మాణంలో మూలకు ఉన్న మెత్తటి కండర భాగంతో ప్రస్తుతం ఉపయోగం లేదు. కానీ పక్షులకిది రక్షణ పొరగా ఉపయోగపడవచ్చు. జంతువులకు ఆ అవసరం లేదు కనుక క్రమంగా క్షీణిస్తున్నట్లు కనబడుతుంది. అలాగే మనుషుల జీర్ణావయవంలోనున్న క్రిమిక (అపెండిక్స్) భాగం ప్రస్తుతం నిరుపయోగమైనది. ఇది అవశేష భాగంగా ఉన్నది. ప్రస్తుతం క్షీణించే క్రమంలో కూడా ఉంది. కానీ ఆకులు, గడ్డి తినే జంతువుల జీర్ణక్రియలో ఈ భాగం ముఖ్యమైన భాగం. ఆహారాన్ని నిలువ వుంచుకొని తీరికగా నెమరు వేసుకునే జంతువులలో ఈ భాగం బాగా అభివృద్ధి చెంది ఉంది.

# గతి తార్కిక భౌతిక వాదం

మనం రూపొందించుకున్న గతితార్కిక భౌతికవాదంలో రెండు అంశాలున్నాయి. 1.గతితార్కిక 2.భౌతికవాదం. గతంలో అనేకమంది చెప్పినదానిని క్రోడీకరించి వాటిని శాస్త్రీయ పునాదులమీద వివరిస్తున్నాం.

## భౌతికవాదం

భౌతిక ప్రపంచం వాస్తవికమైనది. వస్తుగతమైనది. మానవుల చైతన్యంతో సంబంధంలేనిది. అట్లాగే భౌతిక ప్రపంచంలో ఏకత్వం వుంది. అంటే ఈ వైవిధ్యాన్ని బంధించే ఐక్యత ఉంది. పదార్థమే వీటన్నింటిని బంధించే ఐక్యత. పదార్థం అభివృద్ధి చెందీ చెందీ మానవ మెదడుగా పరిణామం చెందింది. అది చైతన్యానికి దారితీసింది. ప్రకృతిని తెలుసుకోగలం అని చెప్తాం. తెలుసుకోవడం అనే ప్రక్రియలో భాగంగానే మానవుల ఆలోచననూ అభివృద్ధినీ పరిశీలిస్తాం. ఇవే ప్రాథమికమైనవి. వీటిని రుజువు చేయడానికి తాత్విక పునాదుల్లోకి వెళ్తాం. వీటిని ఎస్టాబ్లిష్ చేయడానికి మనం కొన్ని విషయాలను అర్థం చేసుకోవడం అవసరం. ముందుగా పదార్థం అనే తాత్విక భావనతో తత్వశాస్త్రం మొదలవుతుంది. ఈ తాత్విక భావనను ఎట్లా అర్థం చేసుకోవాలి?

### పదార్థం అంటే ఏమిటి?

యాదృచ్ఛిక భౌతికవాదులు, కొందరు నీరునూ, కొందరు గాలినీ మూలపదార్థంగా చెప్పారు. లోకాయతులు ఇతరత్రా కూడా చెప్పారు. ఆ తర్వాత 17, 18 శతాబ్దాల నాటికి పదార్థమంటే పరమాణువులతో కూడుకున్నది అనే నిర్వచనాన్ని ఇవ్వగలిగారు. ఈ నిర్వచనాన్నిచ్చింది తత్వవేత్తలు కాదు. ప్రకృతి శాస్త్రాన్ని అధ్యయనం చేసే భౌతికవాదులు. 20వ శతాబ్దంలో పరమాణువును 30 సూక్ష్మ భాగాలుగా విడగొట్ట గలిగారు. ఇదంతా భౌతికశాస్త్రం సాధించిన అభివృద్ధి. భౌతిక శాస్త్రం పదార్థపు లోతుపాతుల్నీ, గుణగణాల్నీ, ధర్మాల్నీ, రూపాల్నీ తీసుకుంటూ తెలుసుకుంటుంది. పరిశీలన చేస్తుంది. పదార్థమంటే ఏంటి అనే దానికి తత్వశాస్త్రమిచ్చే నిర్వచనం ఇది కాదు. ఈ రెండు వేర్వేరు అంశాలు.

### భౌతికవాదం పదార్థానికిచ్చే నిర్వచనం:

పదార్థం మనిషి చైతన్యానికి ఆవల ఉన్నటువంటి వస్తుగతమైనది. మానవుల ఆలోచనకు సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉణికిలో ఉంటుంది. రెండవది ఈ పదార్థం నుండి చైతన్యం ఆవిర్భవిస్తుంది. ఇదే పదార్థం చైతన్యం ద్వారా మనలో ప్రతిఫలిస్తుంది. చైతన్యానికి మూలమైన పదార్థం జ్ఞానేంద్రియాల ద్వారా మనలో ప్రతిఫలిస్తుంది. అంటే మనకు అర్థమవుతుంది. అంటే మొదటిది ఉణికికి సంబంధించినటువంటి సమస్య రెండవది అర్థమవడానికి సంబంధించిన సమస్య. అంటే మన చైతన్యానికి ఆవల పదార్థం వస్తుగతమైనది. చైతన్యం ద్వారా పదార్థం బోధపడుతుంది. ఇవే పదార్థానికి సంబంధించిన సాధారణ నియమాలు. అంతేగానీ పదార్థంలో ఎన్ని సూక్ష్మకణాలున్నాయి? అది ఏ రూపంలో ఉంటుంది? శక్తిగా మారుతుందా? కాంతిగా మారుతుందా? ద్రవపదార్థంగా ఉంటుందా? ఘణ పదార్థంగా ఉంటుందా? అనే వాటితో సంబంధం లేదు. ఇప్పటికి 30 సూక్ష్మకణాలున్నాయి. రేపు వాటిని 60 కణాలుగా విడగొట్టొచ్చేమో కాని పదార్థపు నిర్వచనం మారదు. పదార్థం-విజ్ఞాన శాస్త్రం - ఎలక్ట్రాన్లను కూడా దూసుకొని ముందుకు పోతుందని లెనిన్ చెప్పాడు. ఆయన చెప్పాక ఎంతో అభివృద్ధి సాధించింది. రేపు మరింతగా సాధిస్తుంది. లెనిన్ పదార్థానికి ఇచ్చిన నిర్వచనం ప్రకారం మూడు విషయాలు అర్థమవుతాయి.



కార్మిక రంగానికి తాత్విక రంగంలో ఒక సైద్ధాంతిక ఆయుధాన్ని ఇచ్చే పరిస్థితి ఆనాటి సమాజానికి వచ్చింది. సమాజం సాధించిన అభివృద్ధే ఈ పరిస్థితికి దారి తీసింది. ఈ నేపథ్యం మూలంగానే మార్క్స్, ఏంగెల్స్‌లు తత్వశాస్త్రాన్ని రూపొందించారు. కానీ వాళ్ళు మేధావులు కాబట్టి కాదు. ఆ పని వాళ్లు చేయకపోతే మరొకరు చేసి ఉండేవాళ్లు. ఈ విషయాన్ని స్వయంగా వాళ్లే చెప్పుకున్నారు.

మార్క్సిస్టు తత్వశాస్త్రం ఈ ప్రపంచాన్ని వాస్తవమైనదిగా చెపుతుంది. ప్రకృతి ఆది, అంతాలు లేనిదిగా శాశ్వతమైనదిగా చెపుతుంది. ప్రకృతిలో ఉన్న వైవిధ్యానికీ, వైవిధ్యంలో నున్న ఏకత్వానికీ పదార్థమే మూలమంటుంది. ప్రకృతీ, ఆలోచనా, సమాజం ఈ మూడింటినీ పరిగణలోకి తీసుకుంటుంది. మానవులు ప్రపంచాన్ని తెలుసుకోగలరని చెప్తూ కాంట్ అజ్ఞేయవాదాన్ని ఖండిస్తుంది. ఈ తెలుసుకోవడం అనేది కార్యాచరణ వల్లనే సాధ్యమవుతుందనీ సమాజాన్ని తెలుసుకోవాలంటే సమాజంతో సంబంధం వుండాలనీ ప్రకృతిని తెలుసుకోవాలంటే ప్రకృతితో సంబంధం వుండాలనీ వీటి నుండే మన ఆలోచనా క్రమం అభివృద్ధి చెందుతుందనీ చెప్తుంది.

ప్రధానంగా పదార్థం, చలనం అనే రెండు భావనలను వాటిమధ్య ఉండే సంబంధాన్ని అంటే పదార్థపు తాత్విక భావన ఏంటి? చలనం అంటే కూడా, దానర్థం ఏంటి? అనే విషయాలను శాస్త్రీయ పునాదుల మీద మార్క్సిస్టు తత్వశాస్త్రం వివరిస్తుంది. ఈ నియమాల్ని సమాజానికి అన్వయించి చారిత్రక, భౌతిక వాదాన్ని వివరిస్తుంది. గతితార్కిక భౌతికవాదాన్ని అర్థం చేసుకోవాలంటే - ప్రధానంగా భావవాదుల దాడి ఎక్కడి నుండి జరుగుతుంది? పదార్థం ప్రధానమని భౌతికవాదం అంటుంది. కనుక భౌతికవాదుల్ని ఓడించాలంటే భావవాదులు పదార్థం మీద దాడి చేస్తారు. అసలు పదార్థమే లేదంటారు. విజ్ఞాన శాస్త్రం ఇంతగా అభివృద్ధి చెందినప్పటికీ ఒకవైపు విజ్ఞాన శాస్త్రాన్ని ఉపయోగించుకుంటూ పదార్థం లేదని చెపుతుంది. అట్లా మన భౌతికవాదాన్ని ఓడించాలని ఎత్తుగడ. వాస్తవానికి మనం భావ, భౌతిక వాదాల్ని శాస్త్రీయంగా అర్థం చేసుకుంటే రోజు రోజుకూ ప్రపంచం మరింత స్పష్టంగా అర్థమవుతున్న పరిస్థితుల్లో భావవాదమనేది క్రమంగా రూపుమాసిపోవాలి. కానీ భావవాదం భౌతికవాదంతోటి హోరాహోరీగా పోరాడుతోంది. కొన్ని సందర్భాల్లో పై చేయిగానే ఉంది. ఇప్పటివరకూ భౌతికవాదం, భావవాదాన్ని ఎందుకు నిర్మూలించలేదు? భావవాదం దోపిడీ వర్గాల చేతుల్లో ఆయుధంగా ఉంది భౌతికవాదమేమో దోపిడికి గురవుతున్న వాళ్ల చేతుల్లో ఆయుధంగా వుంది. వర్గప్రయోజనాలను కాపాడటం కోసం, భావవాదం అభివృద్ధి చెందినటువంటి సైన్సునూ, ప్రకృతి నియమాలనూ, వీటన్నింటినీ కూడా ఇంకా తన వాదనను బలపర్చుకోవడం కోసమే. అంటే భావవాదాన్ని వ్యాప్తి చేయడం కోసమే ఉపయోగించుకుంటోంది. దోపిడీ వర్గం అధికారంలో కూడా ఉంది కాబట్టి భావవాదాన్ని ప్రచారం చేయడానికి అది అండగా వుంటుంది. అందుకే భావవాదం బలంగా వుంటుంది. దీనికి తోడు మతం భావవాదాన్ని బలపరుస్తూంటుంది. మతాన్ని భావవాదం పోషిస్తూంటుంది. అందుకే భౌతికవాదం వాస్తవమే అయినప్పటికీ భావవాదాన్ని నిర్మూలించలేకపోతోంది. ఇంకా ఈ పోరాటం సుదీర్ఘకాలమే జరగాల్సివుంది. ఈ పోరాటాన్ని కమ్యూనిస్టు పార్టీ రెండు రూపాల్లో  చేయాల్సి వుంటుంది. బహిరంగంగా భావవాదంపై పోరాడాల్సి వుంటుంది. రెండోది, భావవాదపు ఛాయలు వేరు వేరు రూపాల్లో కమ్యూనిస్టు పార్టీలో, కార్మికవర్గంలో వుంటాయి. పాలకుల భావజాలపు ప్రభావం ప్రజల మీద వుంటుంది. కాబట్టి కార్మిక వర్గానికి తెలియకుండానే తన భావవాదపు ప్రభావం వుంటుంది. అయితే ఈ భావవాదం సంఘటిత రూపంలో ఉండకపోవచ్చు కానీ ఒక శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథాన్ని కలిగిన కమ్యూనిస్టు పార్టీని తీసుకున్నప్పుడు రెండు రకాలుగా వుంటుంది. పార్టీ విప్లవకరంగా వున్నంతవరకూ భావవాదాన్ని పార్టీలోగానీ బయటగానీ నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తుంది. వర్గ

సమాజం తాలూకు భావాలు పార్టీలో ప్రతిఫలించినపుడు వివిధ రూపాల్లో భావవాదం పార్టీలో పొడచూపుతుంది. ఉదా:- స్వీయాత్మక వాదం వుంది. మన ఫిలాసఫీ మనకు భౌతిక వాస్తవికతను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి అని చెప్తుంది. పద్ధతిని చెప్పింది, దృక్పథాన్ని చెప్పింది. ఈ రెండిటినీ మనం (ప్రధానంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం) సరిగా తీసుకోనపుడు స్వీయాత్మక అంచనాల మీద పార్టీ కొన్ని నిర్ణయాలను తీసుకుంటుంది. ఉదా:- చైనాలో 1927 తరువాత 1935 మధ్యకాలంలో విప్లవం ఏ పద్ధతిలో జరగాలి? సార్వత్రిక సాయుధ తిరుగుబాటు పద్ధతిలోనా? దీర్ఘకాలిక సాయుధ పోరాట పద్ధతిలోనా అనే విషయాలు తేలక పోవడంవల్ల ఎన్ని నాయకత్వాలు మారినప్పటికీ ఫలితం లేకపోయింది. మారే క్రమంలో ఎన్నోనష్టాలు జరిగినయ్, సైన్యాన్ని కోల్పోయింది. అది స్వీయాత్మకతకు సంబంధించిన సమస్య. మన పార్టీ అనుభవంలో కూడా........ ఎక్కడైతే సరైన నిర్ణయాలు తీసుకోమో అక్కడ స్వీయాత్మక అంచనాలకే వస్తాము. చైనా కమ్యునిస్టు పార్టీ స్వభావమేంటి? అక్కడ ప్రభుత్వం సోషలిస్ట్ ప్రభుత్వమా పెట్టుబడిదారీ ప్రభుత్వమా అనే విషయాలపై 83 లో మన పార్టీ తీర్మానం చేసింది. మావో మరణానంతరం 77 నుంచి జరిగిన మార్పుల్ని అర్థం చేసుకోవడానికి మనకు 6,7 సం॥రాలు పట్టింది. ఇన్ని సం॥రాలు మనల్ని అడ్డుకున్నదేంటి? విషయాల పట్ల సీరియస్‌నెస్ లేకపోవడం ఒక అంశం కావచ్చు, కానీ స్వీయాత్మకత కూడా ఒక మేరకు పని చేసింది. వివిధ పార్టీలు ఇస్తున్న సమాచారం, అక్కడి నుంచి అందుతున్న సమాచారం వీటన్నింటినీ జాగ్రత్తగా విశ్లేషించుకుంటే ఇంకా ముందుగా ఆ నిర్ధారణకు రాగలిగే వాళ్లం. మూడు ప్రపంచాల సిద్ధాంతం విషయంలో 94లో సమీక్ష చేసుకున్నాం. ఈ సమీక్షను ఇంకా ముందే చేసుకొని వుండే వాళ్లం. 83లో చైనా కమ్యూనిస్టు పార్టీ రివిజనిస్టు అయిపోయిందని సమీక్ష చేసినపుడు దానితో పాటే మూడు ప్రపంచాల సిద్ధాంతాన్ని కూడా సమీక్షించగలిగి వుండేవాళ్లం. మనలో వుండే స్వీయాత్మకత ఇట్లాంటి కారణాలకు దారితీస్తుంది.

ఉత్తర తెలంగాణాలో మన పార్టీ మీద తీవ్రమైన నిర్బంధం కొనసాగుతున్న సందర్భంలో మనం ఒక డాక్యుమెంట్ రాసుకున్నాం. యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయనీ అంతర్జాతీయ పరిస్థితులు త్వరత్వరగా మారిపోతున్నాయనీ, అందులో భాగంగానే దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ఉద్దేశంలో ప్రభుత్వాలు మనమీద నిర్బంధాన్ని పెంచుతున్నాయని రాసుకున్నాం. అంటే అంతర్జాతీయ పరిస్థితులనీ, జాతీయ పరిస్థితులనీ ఉత్తర తెలంగాణా పరిస్థితినీ లింక్ చేస్తూ మనం చెప్పుకున్నాం. కానీ ఇక్కడ నిర్బంధం పెరగడానికి మనం బలపడడమనేదే ప్రాథమిక కారణం. అంతర్జాతీయ పరిస్థితి అనేది చెప్పుకోదగిన అంశం కాదు. కారణాలు సరిగ్గా చెప్పుకోవడం భౌతికవాదానికి సంబంధించినదిగా వుంటుంది. లేకుంటే స్వీయాత్మకత అవుతుంది. మన తత్వశాస్త్రం స్పష్టంగా భౌతిక వాస్తవికతను అర్థం చేసుకోవాలని చెప్తుంది. భౌతిక వాస్తవికతను అర్థం చేసుకోకుంటే స్వీయాత్మకతకు దారి తీస్తుంది. పెటీ బూర్జువా వర్గ నేపథ్యం నుండీ, మన ఆలోచన పద్ధతి నుండి స్వీయాత్మకత చోటు చేసుకుంటుంది.

పిడివాదం, వ్యక్తివాదం, దుస్సాహసికవాదం వంటి రూపాలు, భౌతిక వాదాన్ని అంటిపెట్టుకోకపోవడం వల్ల చోటు చేసుకుంటాయి.

**దుస్సాహసిక వాదం:**

ఈ దుస్సాహసిక వాదం యుద్ధంలో మనం తీసుకునే ఎత్తుగడల్లో వ్యక్తీకరించబడుతుంది. మన బలమేంటీ శత్రుబలమేంటీ అనే రెండు అంశాల్ని జాగ్రత్తగా విశ్లేషించకపోతే అప్పుడు మనం తీసుకునే తప్పుడు ఎత్తుగడల్లో మనం శక్తుల్ని అపారంగా నష్టపోవాల్సి వస్తుంది. అలాంటి ఎత్తుగడల్ని తీసుకోవడాన్నే దుస్సాహసిక వాదం అంటున్నాం. నక్సల్బరీ చరిత్ర దుస్సాహసిక వాదానికి మంచి



ఉదాహరణగా చెప్పుకోవచ్చు. నక్సల్బరీ చరిత్రలో మనం సరైన రాజకీయాలను ఎంత స్పష్టంగా చెప్పుకున్నప్పటికీ వాటిని ఆచరణలోకి తీసికెళ్లాల్సిన క్రమంలో ఏదో ఒక మేరకు దుస్సాహసికవాద ఛాయలు చోటు చేసుకున్నాయి. అయితే ఇది చోటు చేసుకోవడానికి దారితీసిన కారణాలను కూడా చెప్పుకుంటున్నాం. అనుభవరాహిత్యాన్ని చెప్పుకుంటున్నాం. భౌతిక వాస్తవికతను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయాం. మనం తీసుకుంటున్న ఎత్తుగడలు భౌతిక పరిస్థితిని అందుకోగల్గుతాయా లేదా అని అంచనా వెయ్యలేకపోయాం. భౌతికవాదమనే ప్రాతిపదిక నుంచి గత తార్కిక పద్ధతి నుంచి డీవియేట్ అయినట్టయితే దుస్సాహసికవాదం చోటు చేసుకుంటుంది. అందుకే మన తత్వశాస్త్రం శత్రువుతో బయట పోరాడుతుంది. అంతర్గతంగా భౌతికవాద ప్రాతిపదిక మీద నిలబడి నిర్ణయాలు తీసుకోవాలనేదాన్ని నిర్దేశిస్తుంది. ఆ అవసరాన్ని నొక్కి చెప్తుంది. వీటికి భిన్నమైన ధోరణులు వస్తే పోరాడమని చెప్తుంది.

**పిడివాదం :**

పదార్థం చలనంలోనూ కాలంలోనూ ఉంటుందని చెప్తాం. ఒకనాటి పరిస్థితుల్లో రూపొందిన నియమాలు అదే విధంగా వుండవు. అవి సమాజానికి సంబంధించినవి కావచ్చు, ప్రకృతికి సంబంధించినవీ కావచ్చు. పరిస్థితులు మారినపుడు నియమాలు కూడా మారుతాయి. స్థలకాలాలు మారినపుడు పాత నియమాన్ని మార్చుకోవాల్సి వుంటుంది. మార్చుకోలేనపుడు పిడివాదం అంటాం. మార్క్సిజం అభివృద్ధిని మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానంగా చెప్పుతున్నాం దాంట్లో ఉన్న సూత్రాలేవీ మారవు - ఎందుకంటే దానికి ప్రాతిపదిక భౌతికవాదమూ, గతితర్కమే. ఆ ప్రాథమిక సూత్రం యొక్క డెవలప్‌మెంట్ అంటే పదార్థం మారుతుంది కాబట్టి సూత్రం గూడా మార్పులు చేర్పులకు లోనవుతుంది. మార్పులకూ చేర్పులకూ, లోనవుతదని మార్క్సిజమే చెప్తుంది కాబట్టి మారిన పరిస్థితుల్లో మార్క్సిస్టు ప్రాథమిక సూత్రాలకును దానికి తగ్గట్టుగా మార్చుకోవాల్సి ఉంది. ఆయా దేశకాల పరిస్థితులకనుగుణంగా అలా మార్చుకోవడం ద్వారానే పిడివాదం నుంచి బయటపడుతాం. భౌతిక వాదం అనే పునాది మీదనే వుంటూ ఆ పదార్థంలో వచ్చిన మార్పును దృష్టిలో పెట్టుకోవాలి, అప్పటికే చెప్పిన విషయాలమీద ఆధారపడి మారిన పరిస్థితుల్లో దాన్ని మార్చుకోవడానికి సిద్ధం కాకపోవడం సిద్ధాంతాన్ని సిద్ధాంతంగానే చెప్పుకోవడం. ముక్కికి ముక్కీగా యాంత్రికంగా అమలు జరగాలనుకోవడం ఇదంతా పిడివాదమే. మేధావులు అధ్యయనం చేస్తారు కానీ సామాజిక కార్యాచరణలోకి వెళ్లరు. వెళ్లక పోవడం వల్ల వాళ్ల జ్ఞానం పిడివాదంగా మారుతుంది. ఇక మరికొందరు ఆచరణలో ఉంటారు కానీ గత సిద్ధాంత జ్ఞానాన్ని గానీ, గత అనుభవాన్ని గానీ క్రోడీకరించడానికి సిద్ధపడరు. వీళ్లు కూడా స్వీయాత్మకతకు గురౌతారు.

**వ్యక్తివాదం:**

ఇది వ్యక్తుల ప్రాధాన్యతను నొక్కి చెప్తుంది. సమిష్టి ప్రాధాన్యతను గుర్తించకుండా వ్యక్తులదే నిర్ణయాత్మక పాత్ర అని చెప్తుంది. భావవాదం వ్యక్తివాదాన్ని ఆశ్రయిస్తుంది. హఠాత్తుగా బూర్జువా నాయకులు అభివృద్ధి చెందుతారు? 83 లో ఇక్కడ బూర్జువా వర్గం అవసరాలరీత్యా ఎన్.టి.ఆర్. ఎనిమిది నెలల్లో రాజకీయ నాయకుడుగా అవతారమెత్తాడు. చంద్రబాబు కూడా అలాగే నాయకుడైపోయాడు. బూర్జువా పాలక వర్గాలు వాళ్ల నాయకుల్ని వ్యక్తివాదం అనే పునాది మీదనే హైలెట్ చేస్తాయి. బూర్జువా వర్గం వ్యక్తివాదాన్ని అభివృద్ధి చేస్తుంది. వ్యక్తివాదం అనేది దోపిడీ వర్గానికి సంబంధించినది, భావవాదానికి సంబంధించినది వాళ్లకిది అవసరం. సమిష్టి అనేది కార్మికవర్గ తత్వం.

అంటే సాధారణీకరించడం, విశ్లేషించడం, సంశ్లేషించడం, ఉద్వేగాలు, సహజాతాలు ఇవన్నీ చైతన్యంలో భాగమే.

చైతన్యానికి మూలం పదార్థం అని చెప్పుకుంటున్నాం. అంటే చైతన్యం అనేది పదార్థపు ధర్మం. కొంతమంది తత్వవేత్తలు చైతన్యాన్ని పదార్థపు రూపంగా చెప్పారు. మార్క్సిస్టు తత్వశాస్త్రం దీన్ని ఖండిస్తుంది. పదార్థపు రూపం కాదు ధర్మం మాత్రమే అని చెప్తుంది. అలాగని మొత్తం పదార్థపు ధర్మం కాదిది నిర్జీవ పదార్థాలకు చైతన్యం ఉండదు. సజీవ పదార్థాల్లో కూడా మానవుల్లోనే చైతన్యం వుంటుంది. మానవుల్లో కూడా మెదడనే పదార్థపు ధర్మం మాత్రమే చైతన్యం. ఆలోచన ప్రక్రియ ద్వారానే చైతన్యం రూపొందుతుందని తెలుసుకున్నాం. దీనికి తోడ్పడే మరొక భావనను తెలుసుకుందాం. ఈ చైతన్యం అనేది ప్రతిఫలనం యొక్క అత్యున్నత రూపం. ప్రకృతిలో ఉన్న వస్తువులు ఏదో రూపంలో ప్రతిఫలిస్తాయి. ఈ వస్తువు ఆ వస్తువు మీద, ఆ వస్తువు ఈ వస్తువు మీద ప్రతిఫలిస్తాయి. మనం ఒక వస్తువునే ప్రామాణికంగా తీసుకుంటే పరిసరాలన్నీ దానిమీద ప్రతిఫలిస్తాయి. నిర్జీవ వస్తువుల్లో ప్రతిఫలనాలు చాలా ప్రాథమికంగా ఉంటాయి. భూమ్మీద నడుస్తుంటే మన పాదముద్రలు పడుతాయి. వాతావరణం ఇనుము మీద తుప్పు రూపంలో ప్రతిఫలిస్తుంది. నీళ్ళల్లో చుట్టు ఉన్న పరిసరాలు ప్రతిఫలిస్తాయి. ఈ ప్రతిఫలనాలు ఇంతటితోనే ఆగవు. జీవుల్లో ప్రతిఫలనం సంక్లిష్ట రూపాల్లో వుంటుంది. జీవప్రక్రియకు తోడ్పడేదిగా కూడా వుంటుంది. ఉదా:- చెట్టు ఆకులు సూర్యరశ్మిని కోరుకుంటాయి. సూర్యరశ్మి ద్వారా కొన్ని పోషకపదార్థాలు అందుతాయి కాబట్టి. నీళ్లవైపు వేర్లు వ్యాపిస్తాయి, ఇది వాటి ప్రతిఫలనం. ఒక వస్తువు తన పరిసరాలతో సంబంధంలో ఉండడమిది. ఈ సంబంధాలు నిర్జీవ వస్తువుల్లో ఒకరకంగా, జీవుల్లో మరో రకంగానూ ఉంటాయి. జీవుల పరిసరాల్లో తమ కనుగుణమైన వాటిలోకి అడ్వాన్స్ అవుతాయి. పరిసరాల్లో ప్రతికూలమైనవి ఉంటే వాటికి దూరం జరుగుతాయి. దూరం జరిగినప్పటికీ అననుకూలత వుంటే అవి నశించడమో రూపం మార్చుకోవడమో జరుగుతుంది. వృక్షాలకొచ్చినప్పుడు ఇదీ పరిస్థితయితే జంతువుల్లో ప్రతిఫలనాలు మరింత సంక్లిష్టంగా ఉంటాయి. వర్షం వచ్చినప్పుడు కీటకాలు రక్షణను వెతుక్కుంటాయి. పరిసరాల్లో సరిగా ప్రతిఫలిస్తేనే అవి జీవించగల్గుతాయి. లేకపోతే నశిస్తాయి. ఒకే లాంటి పరిసరాల్లో ప్రతిఫలనం ఆటోమెటిగ్గా జరిగే పరిస్థితి వుంటుంది. జంతువుల్లో కీటకాల్లో అనేకసార్లు జరగడంలో సహజ ప్రక్రియగా, చర్యగా మారుతుంది. ఇవి మరింత అభివృద్ధి చెంది సహజాతాలుగా మారుతాయి. ఆ సందర్భమూ, ఆ పరిసరమూ సహజాతం రూపంలో ఆ జంతువులో ప్రతిఫలిస్తాయి. ఈ ప్రతిఫలనం ఇంతటితో కూడా ఆగలేదు. నాడీమండలం, మెదడూ ఉన్న జంతువుల్లో ఈ ప్రతిఫలనం మరింత మెరుగ్గా ఉంటుంది. చింపాంజిలో ఈ ప్రతిఫలనం ప్రాథమికంగా ఆలోచన స్థాయికి చేరుకుంది. అంటే పరిసరాల్ని అర్థం చేసుకోవడం. ఇక మానవుల మెదడులో ఈ ప్రతిఫలనం అనేది అత్యున్నత రూపాన్ని చేరుకుంది. నాడీమండలం, జ్ఞానేంద్రియాల ద్వారా పరిసరాలు మానవుల మెదడులో ప్రతిఫలిస్తాయి - అదే చైతన్యం అంటే ఎక్కడో మొరటగా నిర్జీవ పదార్థాల్లో మొదలైన ప్రతిఫలనం జీవుల్లోనూ, జంతువుల్లోనూ, నాడీ మండలం, మెదడు వున్న జంతువుల్లోనూ క్రమంగా అభివృద్ధి చెందుతూ మానవుల దగ్గరికి వచ్చేప్పటికి చైతన్యం రూపం తీసుకుంది. ఇక మానవులు పరిసరాలను అర్థం చేసుకోగలుగుతారు అడ్జస్ట్ కాగలుగుతారు, దాన్ని మార్చగలుగుతారు కూడా. ఆ స్థాయికి ప్రతిఫలనం అభివృద్ధి అయినట్టు, ప్రతిఫలనం అనేది మానవుల మెదడులో చైతన్యం స్థాయికి చేరుతుంది. నాడీ మండలం, మెదడూ వున్న జంతువులూ ఉన్నాయి, మానవులూ ఉన్నారు. అయితే పరిసరాలు జంతువుల్లోనూ, మనుషుల్లోనూ ఒకే రకంగా ప్రతిఫలించవు. మానవుల మెదడులో పరిసరాలు ఎక్కువగా



1. పదార్థం యొక్క ధర్మాలూ దాని స్థితీ, దాని వివిధ రూపాలూ, దానిమీద జరిగే ప్రయోగాలూ, ఇవేవీ కూడా పదార్థం యొక్క నిర్వచనాన్ని మార్చలేవు.

2. పదార్థం ప్రాథమికం అని చెప్పడం ద్వారా మత భావనల్నీ, భావవాదాన్నీ తిరస్కరించగలం.

3. ప్రపంచాన్ని తెలుసుకోలేమనే కాంట్ లాంటి అజ్ఞేయవాదుల వాదనను ఈ నిర్వచనం తిప్పికొడుతుంది. తెలుసుకోగలమనే ఆత్మవిశ్వాసాన్ని మనకిస్తుంది. తెలుసుకోగలగడం ద్వారా మార్చగలమనే ఆత్మవిశ్వాసాన్నీ ఇస్తుంది.

పదార్థాన్ని తెలుసుకోవడం ద్వారా పదార్థాన్ని మార్చగలం. ప్రకృతిని తెలుసుకోవడం వల్ల ప్రకృతిని మార్చగలం, సమాజాన్ని తెలుసుకోవడం ద్వారా సమాజాన్నీ మార్చగలం. దానిమీద అదుపు సాధించగలం.

## పదార్థం – చలనం

పదార్థం ఎలా వుంటుంది? నిరంతరం చలనంలోనే వుంటుంది దాని అస్తిత్వ విధానం చలనమే యాంత్రిక చలనమొక్కటే కాదు. మనకంటికి కనిపించే, చలనం మాత్రమే కాదు దానికి విస్తృతార్థం వుంది. వస్తువు కదలక పోవచ్చు కానీ అంతర్గతంగా చలనంలోనే వుంటుంది. ఆ చలనమే దానికి వుణికినిస్తుంది. అంతర్గత చలనాన్నే ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలి. చలనంలో మార్పు వస్తే పదార్థం రూపం మారవచ్చు. చెక్కకు చెదలు పట్టినప్పుడు ఆ చెక్క చెదలకు ఆహారంగా మారిపోతుంది. చలనమే లేకపోతే ప్రకృతి మార్పుకు గురికాదు. ప్రకృతిలో మార్పులు జరగకపోతే మనం పుట్టేవాళ్లం కాదు.

## చలనం పరమైనది – నిశ్చలస్థితి సాపేక్షికమైనది

చలనం పరమమయినది అంటే ఎల్లవేళలా ఉండేది. అయితే పదార్థం నిశ్చల స్థితిలో వుంటుందా? బానిస సమాజాన్ని, మధ్యయుగాల్నీ, బూర్జువా సమాజాన్నీ చర్చించుకున్నాం. ప్రకృతిలో సమాజంలో కొన్ని పరిణామాలు నిశ్చలంగా నెమ్మదిగా వున్నట్టు కన్పిస్తాయి. యూరప్‌లో విప్లవాల పరిస్థితి మందకొడిగా ఉన్నట్లు కనబడుతోంది. మధ్యయుగాల్లో తత్వశాస్త్రం నెమ్మదిగా అభివృద్ధి అయింది. జీవపదార్థాల్లో చలనం కనబడుతుంది గానీ రాళ్లవంటి నిర్జీవ పదార్థాలు నిశ్చలంగా కన్పిస్తాయి. కొన్ని ప్రత్యేక కాలాల్లో సమాజం కూడా ఎదుగూ బొదుగూ లేకుండా కన్పిస్తుంది. కానీ వాస్తవానికి చలనం ఆగిపోదు. ప్రకృతిలో సమాజంలో ఎందులోనూ చలనం ఆగదు. అసలు నిశ్చలం అనే భావం ఎక్కడి నుండి వచ్చింది? దేనికో పోలిక పెట్టి చెప్తున్నాం. మధ్యయుగాలు అంధయుగాలని ఎప్పుడు చెప్పగలిగినం? సాంస్కృతిక పునరుజ్జీవనం యూరప్‌లో వచ్చిన తర్వాత పెట్టుబడిదారీ సమాజం ఉరుకులు పరుగులతోని ముందుకు పోతున్నపుడు, చరిత్రకారులు ఆ సమాజాన్ని చూస్తూ అంతకంటే ముందు సమాజం ఎదుగూ బొదుగూ లేకుండా ఉందని చెప్పగలిగారు. ప్రకృతిలో ఉన్న ఏదో క్రమానికో, ఏదో ఒక వస్తువుకో పోలిక పెట్టినపుడు అవతలి వస్తువు నిశ్చలంగా వుంటుంది. ఇంకా లోతుల్లోకి పోతే అంతర్గత చలనాలు ఆగిపోయాయా..? భూమే కదులుతున్నప్పుడు భూమిపైనున్న ప్రతి వస్తువు కదులుతుంది కదా. భూమి మీద నుండి చూసినపుడు కొన్ని వస్తువులు నిశ్చలంగా అన్పిస్తాయి. కానీ సౌరమండలానికి సంబంధించి చూసుకున్నప్పుడు భూమి పరిభ్రమిస్తూ వుంటుంది. మొత్తంగా చూసుకుంటే సాపేక్షికంగా చూసుకుంటే నిశ్చల స్థితి ఉంటుంది. అది ప్రకృతిలో ఉంటుందీ, సమాజంలో ఉంటుందీ, ఆలోచనలోనూ ఉంటుంది.

పదార్థం కొత్తగా పుట్టదూ నాశనమూ కాదు. అలాగే చలనాన్ని సృష్టించలేమూ నాశనమూ

చేయలేము. చలనం వేర్వేరు రూపాల్లోకి పోతుంది. ఒక్కో రూపం నుండి మరో రూపంలోకి పోతుంది. సామాజిక పరిణామం - అభివృద్ధీ, ప్రకృతి పరిణామమూ - అభివృద్ధీ ఇవన్నీ చలనంలో భాగాలే. ఇదే ముఖ్యమయినది కూడా. సమాజంలోని నిశ్చల స్థితిని అర్థం చేసుకోవడం ఒక విప్లవపార్టీకీ, కార్మిక వర్గానికీ అవసరం. దాన్ని అర్థం చేసుకోవడం వల్ల మన కార్యాచరణను ఎట్లా రూపొందించుకోవాలి అనేది అర్థమవుతుంది.

సామ్రాజ్యవాదం రెండు రకాలైన పరిస్థితుల్ని కలుగజేస్తుంది పెట్టుబడిదారి దేశాల్లో ఒక రకమైన పరిస్థితుల్ని కలుగజేస్తుంది. మూడవ ప్రపంచ దేశాల్లో మరో రకమైన పరిస్థితిని కలుగజేస్తుంది. ఈ పరిస్థితులు విప్లవానికి దారితీసే పరిస్థితులు. మూడవ ప్రపంచ దేశాల్లో దోచుకున్న సొత్తులో ఎంతో కొంత తమ దేశాల్లోని చోదక శక్తులకు పెడుతున్నాయి. కార్మికులకు వేతనాలు పెంచుతున్నాయి. వాళ్లను అవినీతిపరులుగా తయారు చేస్తున్నాయి. రెండు దేశాల్లో పరిస్థితులు వేరు వేరుగా ఉన్నప్పుడు కార్మికవర్గ పార్టీ కార్యచరణ దాన్ని బట్టి మారుతుంది. మూడవ ప్రపంచ దేశాలు తుఫాన్ కేంద్రాలుగా వుంటాయి. వీటితో పోల్చుకుంటే పెట్టుబడిదారి దేశాల్లో విప్లవ పరిస్థితి నిశ్చలంగా ఉంటుంది. ఆయా దేశాల కనుగుణంగానే విప్లవ పంథా రూపొందుతుంది. మన దేశాన్ని తీసుకుంటే మనపార్టీని తీసుకుంటే బీహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోనూ కేరళ, పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లోనూ ఒకే రకమైన ఎత్తుగడలను అమలు చేయగలమా? ఆంధ్రప్రదేశ్‌లోనే ఫ్యూడలిజం బలంగా ఉన్న తెలంగాణా, రాయలసీమలో అమలు పరిచే ఎత్తుగడల్ని కోస్తా ప్రాంతంలో అమలు చేయగలమా? కోస్తాలో సాపేక్షికంగా నిశ్చల స్థితి ఉంటుంది. ఈ నిశ్చల స్థితిని అర్థం చేసుకోగలిగితే సరైన పంథాను రూపొందించుకోగలం. దీన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోతే నిరాశావాదంలోకి కొట్టుకుపోతాం. ప్రపంచం మొత్తాన్ని తీసుకుంటే తుఫాన్ కేంద్రాల్లో విప్లవ పరిస్థితి దావానలంలా ఒక రూపం తీసుకున్నప్పుడు పెట్టుబడిదారీ దేశాల్లో వీటికంటే త్వరగా మార్పులు వస్తాయి. నిశ్చలస్థితి ఉన్న ప్రాంతానికీ, వేగంగా మారుతున్న పరిస్థితి ఉన్న ప్రాంతానికీ వేరు వేరు ఎత్తుగడలు రూపొందించుకోకపోవడం అనేది జడాత్మకతకూ, పిడివాదానికీ దారితీస్తుంది.

**స్థలం – కాలం : పదార్థపు అస్తిత్వానికి సంబంధించిన ప్రాథమిక రూపాలు:**

పదార్థం స్థల కాల సంబంధాల్లోనే వుంటుంది. దీనికి సంబంధం లేకుండా పదార్థం గురించి మాట్లాడుకోలేం. మామిడి పండ్లు ఒక కాలంలోనే ఉంటాయి. ఆరుద్ర పురుగులు ఒక కాలంలోనే కనబడుతాయి. కప్పల అరుపులకి వానాకాలానికి సంబంధం ఉంటుంది. కొన్ని పుడుతున్నాయి, వృద్ధి చెందుతున్నాయి. మాయం అవుతున్నాయి. ఒక నిర్దిష్ట స్థల కాలాల్లోనే పదార్థం వుంటుంది. ఆ స్థలమెంత విస్తారమైనదైనా కావచ్చు. ఆ కాలమెంత సుదీర్ఘమైనదైనా కావచ్చు. ఆ స్థలం ఎంత సూక్ష్మమైనదైనా కావచ్చు. ఆ కాలం మరెంత సూక్ష్మమైనదైనా కావొచ్చు.

**స్థలం:**

ఏ వస్తువైనా కొంత స్థలాన్ని ఆక్రమిస్తుంది. కొంత స్థలంలో వుంటుంది. ఆ వస్తువు ఇతర వస్తువులతో నిర్దిష్ట సంబంధంలో వుంటుంది. రెండు చెట్ల గురించి చెప్పినపుడు అది అక్కడుందనీ, ఇది ఇక్కడుందనీ ఒకదానికి మరొకటి ఇంతదూరంలో ఉందని ఇలా చెప్పుకుంటాం.

**కాలం:**

మామిడి చెట్టుకి జీవిత కాలం వుంటుంది. 100 ఏండ్లో 1000 ఏండ్లో. అది వున్నదా లేదా అని అడిగినపుడు ఆ సంవత్సరాల్లోనే చెప్పగలం.



ఎల్లయ్య పుట్టిన నుండి చచ్చిపోయేదాకా.... ఆ కాలంలోనే అతను దొరుకుతాడు. డైనోసార్లు, మంచుయుగాలు ఇవన్నీ ఒక కాలంలోనే ఉన్నాయి. ఎడారి, అడవి ఏదైనా స్థల కాలాల్లోనే వుంటాయి. భూమి 400 కోట్ల సం౹౹రాల క్రితం లేదు. తర్వాత కొంత స్థలం కొంత కాలంలో వుంది. స్థలానికి మూడు దిశలుగా విస్తృతి ఉంటుంది. అవి 1. పొడవు 2. వెడల్పు 3. ఎత్తు

ప్రకృతి పరిణామాలు చూసినపుడు కొన్ని పుడుతున్నాయి, వృద్ధి చెందుతున్నాయి, అంతరించిపోతున్నాయి. అంటే పదార్థం నిర్దిష్ట దశలగుండా ప్రయాణిస్తుంది. ఒక కాలంలో ఉణికిలోకి రాలేదు. ఒక కాలంలో వస్తుంది. మరొక కాలంలో అంతరించిపోతుంది. లేదంటే రూపం మార్చుకుంటుంది. అలాగే కాలం ముందుకు పోతుంది వెనక్కిరాదు. గతించిన కాలాన్ని మాట్లాడుకోవచ్చు కానీ చూడలేం. ప్రకృతీ, సమాజం ముందుకు ప్రయాణిస్తాయి కానీ వెనక్కు పోవు, నడిపించలేం. స్థలానికి మూడుదిశలు వుంటే కాలానికి ఒకేదిశ ఉంటుంది. కాలం ఎల్లప్పుడూ ముందుకే పోతుంది. భవిష్యత్తులోకి పోతుంది. ఇది కాలానికి సంబంధించిన తాత్విక భావన. ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకొని పదార్థం స్థలకాలాల్లో వుంటుందని అర్థం చేసుకోవాలి.

స్థల కాల వస్తుగతమైనవి. స్థలం అంటే కూడా పదార్థమే. కానీ కాలం పదార్థం కాదు. మన మనసుకు సంబంధం లేకుండా ఉన్న ప్రతిదీ వస్తుగతమైనదే కాబట్టి కాలమూ, స్థలమూ కూడా మన మనసుకు ఆవల ఉండేవే కనుక వస్తుగతమైనవి స్థల కాల సంబంధంలో మాత్రమే పదార్థాన్ని చెప్పగలం. స్థల కాలాలు శాశ్వతమైనవి, అనంతమైనవి. విప్లవ పార్టీకి స్థల కాలాల ప్రాధాన్యత ముఖ్యమైనది.

**ఆలోచన – చైతన్యం**

ఈ రెండూ వేర్వేరు. తత్వశాస్త్రాన్ని చదువుకుంటున్నాం కనుక వీటి అర్థాలేంటో తెల్సుకోవాలి. మెదడు యొక్క కార్యకలాపం ఆలోచన. మెదడు అనేది అభివృద్ధి చెందిన పదార్థం. అంటే మెదడు అనే బాగా అభివృద్ధి చెందిన పదార్థం మాత్రమే ఆలోచనను చేస్తుంది. అయితే ఈ ఆలోచన తనకు తానే చేయదు. బాహ్యప్రపంచం అనుభూతుల మూలంగా ఈ ఆలోచనను చేస్తుంది. బాహ్యప్రపంచానికి సంబంధం లేని ఆలోచన లేదు. ఇదెలా జరుగుతుందంటే - భౌతిక ప్రపంచం పంచేంద్రియాల ద్వారా మనలో ప్రతిఫలిస్తుంది. అంటే మెదడులో ప్రతిఫలిస్తుంది. ప్రతిఫలించి ఆలోచనగా మారుతుంది. ఆలోచన, చైతన్యం రూపం తీసుకుంటుంది. మన జ్ఞానేంద్రియాల ద్వారా భౌతిక ప్రపంచం మన అనుభూతిలోకి వచ్చి, అంటే మెదడుకి అంది అక్కడ కొనసాగుతున్న ఆలోచన ద్వారా చైతన్యంగా మారుతుంది. చైతన్యంగా ఎట్లా మారుతుందంటే ఆలోచనకు కొన్ని ప్రక్రియలున్నాయి. అది కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు చేస్తుంది. అంటే జ్ఞానేంద్రియాల ద్వారా వస్తోన్న సంకేతాలను ఆలోచనా ప్రక్రియ విశ్లేషిస్తుంది. ఉదా:- చల్లటి గాలి వస్తోందని ఒక ఇంద్రియం ద్వారా మెదడు గ్రహిస్తుంది. మరింత చల్లని గాలి వస్తే ఆలోచించి విశ్లేషిస్తుంది. బైటనే వుంటవా? ఇంట్లోకి పోతవా అనడుగుతుంది. ఉదయం చల్లగా ఉంటుంది, మధ్యాహ్నం మండుతుంది, సాయంత్రం మళ్లీ చల్లగా ఉంటుంది. వరుసగా ఇదే పరిస్థితి వుంటుంటే ఆలోచన వీటిని సాధారణీకరిస్తుంది. ఉదయాలూ, సాయంకాలాలూ చల్లగా ఉంటాయని, మధాహ్నం వేడిగా ఉంటుందని సాధారణీకరిస్తుంది. అంటే వస్తున్న సమాచారాన్ని విశ్లేషణ చేస్తుంది. విశ్లేషించి దాని సారం చెప్తుంది. అదే సంశ్లేషణ. ఇట్లా పదార్థాన్ని గ్రహించి విశ్లేషించి, సంశ్లేషించి అందించే అవుట్‌పుట్‌ను చైతన్యం అంటాం. చైతన్యం అనేది ఆలోచనా ఆలోచన కల్పించే అవుట్‌పుట్. ఈ రెండూ కలిస్తే చైతన్యం. ఈ చైతన్యం అభిప్రాయాలు, భావాలు, నియమాలు, సిద్ధాంతాల రూపంలో వుంటుంది. ఆలోచనా క్రమం, ఆలోచనా ప్రక్రియలు -

బలంగానే వుంది. ప్రకృతి రహస్యాలు రోజు రోజుకూ బహిర్గత మవుతున్న క్రమంలో భావవాదం బలహీనపడాల్సింది. కానీ దోపిడీ పాలక వర్గాలు దాన్నెట్లా రోజు రోజుకూ బలోపేతం చేస్తున్నాయో జడాత్మకతను కూడా బలోపేతం చేస్తున్నాయి. దోపిడీ వర్గాలకు జడాత్మక పద్ధతనేది ఒక అవసరం. ఎందుకవసరమంటే గతి తర్కాన్ని అంగీకరిస్తే పరిణామశీలతను అంగీకరించాలి. గతి తర్కం ఈ రోజు ఉన్న దాన్ని అంగీకరిస్తుంది. నేడున్నది బూర్జువా సమాజమని అంగీకరిస్తూనే ఇది ఏ పరిస్థితుల్లో ముందుకొచ్చిందో చెప్తుంది. ఏ అభివృద్ధి నిరోధకతను వెనక్కు నెట్టేస్తూ బూర్జువా సమాజం ముందు కొచ్చిందో చెప్తుంది. అంతటితోనే ఆగదు గతి తర్కం. బూర్జువా సమాజంలో కూడా వృద్ధి చెందాల్సిన అంశమేంటీ, వెనక్కిపోవాల్సినా, కనుమరుగు కావాల్సినా అంశమేంటీ అనేది చెప్తుంది. దేన్నయినా చారిత్రకంగా అర్థం చేసుకుంటుంది. గతితర్కం ఏ విషయమైనా ఎందుకు ఉనికిలో ఉన్నది? ఎలా పుట్టింది? ఎలా పోతుంది? అంటే పోయే విషయాన్ని కూడా మాట్లాడుతుంది. అందుకే బూర్జువా వర్గం ససేమిరా గతి తర్కాన్ని అంగీకరించదు. అంగీకరిస్తే రేపు బూర్జువా సమాజం నాశనం అవుతుందనే విషయాన్ని అంగీకరించాలి. అందుకే అంగీకరించదు. అంగీకరించక పోవడమే కాదు. బూర్జువా చదువులు, సినిమాలు, పత్రికల ద్వారా ప్రజల భావాల్ని ప్రభావితం చేసే పద్ధతిలో జడాత్మకతను ప్రచారం చేస్తున్నారు. దీనికోసం కోట్లు ఖర్చు పెడుతున్నారు. ప్రజల, మేధావుల ఆలోచనలను తనకనుకూలంగా మలచుకుంటున్నారు. జడాత్మక పద్ధతిలో ఆలోచించడమే నేర్పుతున్నారు. ఇలా చారిత్రకంగా కాలం చెల్లినప్పటికీ దోపిడి పాలక వర్గాలు జడాత్మకతను నిలబెడుతున్నాయి.

పదార్థం గురించి ఆనాటికి అందిన జ్ఞానం మేరకు కొన్ని నిర్ధారణలు చేసారు. ఈ నిర్ధారణలు మారవచ్చుకూడా. ఎందుకంటే పదార్థం కూడా మారుతుంది. దీన్ని బట్టి పాత సిద్ధాంతాలు మారుతాయి. మొదట సాపేక్షిక జ్ఞానమే రావచ్చు క్రమంగా ఆ పదార్థంపై సంపూర్ణ జ్ఞానానికి దారితీస్తుంది. కొన్ని కొన్ని సిద్ధాంతాలు తప్పు కూడా కావచ్చు. దాని స్థానంలో కొత్త సిద్ధాంతం రావచ్చు అయినప్పటికీ అది (కొత్త సిద్ధాంతం) పదార్థానికి సంబంధించిన ప్రాథమిక అవగాహనను మార్చదు.

విజ్ఞాన శాస్త్రాలు మనకందించే సిద్ధాంతాలు సాపేక్షిక స్వభావాన్ని కల్గి వుంటాయి. వాటిని పరమ సత్యాలుగా తీసుకోకూడదు. పదార్థం చలనంలో ఉంది కాబట్టి పాతవాటి అవసరం తీరిపోతుంది. కొత్త వాటి అవసరం తలెత్తుతుంది.

గతితర్కం పరస్పర సంబంధాల శాస్త్రం అనుకుంటున్నాం. పరస్పర సంబంధంలో పరస్పర ఆధీనత పరస్పర సంసర్గం ఉంటాయి. పరస్పర ఆధీనత అంటే రెండు వస్తువులు ఒకదానిపై మరొకటి ఆధారపడటం. పరస్పర సంసర్గం అంటే రెండు వస్తువులు ఒకదానిపై మరొకటి చర్యాప్రతిచర్యా జరుపుకొనడం దీన్ని మార్చడానికి అది ప్రయత్నించడం దాన్ని మార్చడానికి ఇది ప్రయత్నించడం.

## గతితర్కం భౌతిక ప్రపంచపు అభివృద్ధి నియమాల శాస్త్రం

గతితర్కం భౌతిక ప్రపంచపు అభివృద్ధి నియమాలకు సంబంధించిన శాస్త్రం ఈ అభివృద్ధి నియమాల్ని జడతర్కం ఒకరకంగా చెపుతుంది. గతితర్కం మరొక రకంగా చెపుతుంది. జడాత్మక వాదం మార్పును పరిమాణంలోనే చూస్తుంది కానీ గుణంలో చూడదు. ఒక వస్తువు పరిమాణాత్మక మార్పు చెందిన తర్వాత అది గుణాత్మక మార్పుకే దారి తీస్తుందనీ, అంటే ఆ వస్తువు ఇంకొక రూపం తీసుకుంటుందనీ జడాత్మకవాదం గుర్తించదు. అభివృద్ధి సూటిగా సరళంగా జరుగుతుందని అది భావిస్తుంది.

కానీ గతితర్కం ప్రకారం పదార్థం (ప్రకృతి, సమాజం, మానవుల ఆలోచన) నిరంతరం చలనంలో



ప్రతిఫలిస్తాయి. జంతువుల్లోనూ ఇంద్రియాలూ, అనుభూతులూ ఉంటాయి. అయితే జంతువుల్లో అనుభూతి దశలోనే ఆగిపోతాయి. విశ్లేషణ, సంశ్లేషణ ఉండవు. మనుషుల్లో ఇవన్నీ జరుగుతాయి. మొత్తంగా చూసుకుంటే చైతన్యం ప్రతిఫలనం యొక్క అత్యున్నత రూపం.

### శ్రమకూ చైతన్యానికీ గల సంబంధం :

అభిప్రాయాలూ, భావాలూ, నియమాలూ, సిద్ధాంతాలూ అనే రూపంలో చైతన్యం ఉంటుందని తెలుసుకున్నాం. ఇక్కడ మరోవిషయం గుర్తు పెట్టుకోవాలి. మానవులు జంతు ప్రపంచం నుండి శ్రమ అనే క్రమం ద్వారానే వేరుపడ్డారు. శ్రమతో పాటు మానవులు అభివృద్ధి అయ్యేక్రమంలోనే సంఘజీవులయ్యారు. ఆ క్రమంలోనే చైతన్యం అభివృద్ధి చెందింది. చైతన్యం అనేది వంటరి చైతన్యంగా ఎప్పుడూ లేదు. సామాజిక చైతన్యంగానే అభివృద్ధి చెందింది. అంటే ఒక్క మనిషిలో అభివృద్ధి చెందింది కాదు. మనుషులందరూ ప్రకృతితో వ్యవహరిస్తున్న క్రమంలోనే అంటే పరిసరాలు మనలో ప్రతిఫలిస్తున్నప్పుడు దానికి దూరం వెళ్లడమో, దగ్గరికి వెళ్లడమో, దాన్ని మార్చడమో చేసాం. ఇదంతా ఒక మనిషి చేసింది కాదు. సామూహికంగానే చేసారు.

### భాషకూ చైతన్యానికీ గల సంబంధం :

చైతన్యం మరింత అభివృద్ధి చెందడమనేది భాష ద్వారానే సాధ్యమయింది. భాష ఎలా ఉనికిలోకి వచ్చిందంటే మన ఆలోచనలు, ఉద్వేగాలు వ్యక్తీకరించాలంటే, మనం గ్రహించిన దానిని ఇతరులకు చెప్పాలంటే భాష తప్పనిసరి. మన ఆలోచననూ, ఆలోచన ప్రక్రియల ద్వారా చైతన్యాన్నీ పెంపొందించుకోవడం, భాష అనే సాధనం ద్వారానే సాధ్యమవుతుంది. మన ఆలోచన భావాలుగా, నియమాలుగా, సిద్ధాంతాలుగా రూపొందాలంటే కూడా భాష తప్పని సరి. మొదటి దశలో సంజ్ఞలూ, సంకేతాలూ కొన్ని పనులు చేస్తాయి. కానీ చైతన్యం పెరిగే కొలదీ అవి చాలవు. భాష రావాలి. ఆ భాష అరుపులే కావచ్చు, మొదట్లో అది ఎంత ప్రాథమికంగానయినా ఉండొచ్చు. క్రమంగా అభివృద్ధి చెందుతుంది. పెరుగుతున్న చైతన్యంతో పాటే భాష కూడా అభివృద్ధి చెందుతుంది. అందుకే అభివృద్ధి చెందిన దేశాల్లోని భాషకూడా అభివృద్ధి కరంగానే ఉంటుంది. ఎక్కువ పదాల్ని అది సమకూర్చుకుంటుంది. ఈ రోజు తెలుగులో ఎందుకు ఇన్ని ఇంగ్లీషు పదాల్ని వాడుతున్నామంటే ఇక్కడ ప్రకృతితోని మన సమాజం వ్యవహరించినపుడు వచ్చిన జ్ఞానానికీ చైతన్యానికీ ఒక పరిమితుంది. ఇంత కంటే ఎక్కువ అభివృద్ధి చెందిన దేశాల్లో సామాజిక చైతన్యమూ ఎక్కువ అభివృద్ధి చెందింది. ఇక్కడ సామాజిక చైతన్యానికి తగ్గ భాష ఇక్కడ ఉంటుంది. అక్కడి విషయాలు ఇక్కడ చెప్పాల్సి వచ్చినపుడు కొన్నిసార్లు ఆ భాషను కూడా ఆశ్రయించాల్సి వస్తుంది. అవతలి వాళ్ల పదాలనూ, నిర్వచనాలనూ తీసుకోవాల్సి వస్తుంది. అభివృద్ధి చెందిన భాషలో కూడా వేరువేరు ప్రాంతాల పదాలు కనబడుతూ ఉంటాయి. వాళ్లు వేరు వేరు ప్రాంతాలకు పోయినపుడు అక్కడి సామాజిక చైతన్యం అక్కడి ఉత్పత్తులు, అక్కడి ప్రకృతి జ్ఞానం... వీటి తాలూకు భాష అభివృద్ధి చెందిన భాషల్లోనూ కనబడుతూ ఉంటుంది. అంటే భాష, చైతన్యం అవినాభవ సంబంధాన్ని కల్గి వుంటాయి. మన చైతన్యాన్ని వ్యక్తీకరించడం భాష ద్వారానే సాధ్యం. తర్వాత లిపి వచ్చింది.

పదార్థం నుండి పుట్టిన చైతన్యం, ముఖ్యంగా సమాజానికి సంబంధించిన చైతన్యం, అలాగే ఉంటుందా? దాన్ని మార్చుతుందా? పదార్థం తనకు అర్థమయ్యాక తనకు అనుకూలంగా మలచుకోవడానికి చైతన్యం మరింత క్రియాశీలకంగా పని చేస్తుంది. ఉద్యమ అనుభవం అనేది పదార్థం అయితే దాని నుండి కొన్ని నిర్ధారణలకు వచ్చి కార్యక్రమాన్ని రూపొందించుకుంటాం. ఈ కార్యక్రమం

ఉద్యమాన్ని పదిరెట్లు అభివృద్ధి చేస్తుంది. అంటే పదార్థం చైతన్యానికి మూలం. చైతన్యం తిరిగి పదార్థాన్ని ప్రభావితం చేస్తుంది. పదార్థానికి చైతన్యానికి మధ్య వున్న ఐక్యత చాలా క్రియాశీలకమైనది. ఆలోచనా క్రమం సాధారణీకరణ, విశ్లేషణ, సంశ్లేషణ వంటి వేర్వేరు ప్రక్రియల్ని దాటుకొని అనిర్దిష్టతకు చేరుకుంటుంది. అనిర్దిష్టత అనేది చైతన్యం యొక్క అత్యున్నత రూపం. వివిధ ప్రక్రియలన్నీ అనిర్దిష్టతకు తోడ్పడుతాయి.

**విశ్లేషణ – సంశ్లేషణ:**

పదార్థం వివిధ అనుభూతుల ద్వారా మనలో ప్రతి ఫలిస్తుందని తెలుసుకున్నాం. మనం పదార్థాన్ని తెలుసుకోవడానికి ప్రయాణమయ్యాం. ప్రకృతి మీద మానవ సమాజం చాలా క్రియాశీలక సంబంధంలో ఉంది. దానిమీద మన కార్యాచరణ కొనసాగుతుంది. పదార్థాన్ని తెలుసుకోవడానికి జ్ఞానేంద్రియాలు ఉపయోగపడుతాయి. పదార్థంలోని వివిధ పార్శ్వాలను అర్థం చేసుకోవడానికి ప్రధానంగా విశ్లేషణ ఉపయోగపడుతుంది. విశ్లేషణలో సమాచార సేకరణ ప్రధానంగా ఉంటుంది. చిన్న చిన్న భాగాలను మాత్రమే పరిశీలించడానికి పూనుకుంటాం. ఒకవేళ మొత్తం భాగాన్ని పరిశీలించాలనుకున్నప్పటికీ విశ్లేషణలో ముందు చిన్న చిన్న భాగాలుగా విడగొట్టి ముందు ఆ చిన్న భాగాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాం. ఈ దశలో మొదట ఆ భాగం మాత్రమే అర్థమవుతుంది. అయితే భాగాలన్నీ విడిగా వుండకుండా పరస్పర సంబంధాలలోనే వుంటాయి. కనుక విడి విడి భాగాల్ని జత చేస్తూ పోతాం ఇదే సంశ్లేషణ. విశ్లేషణకు సంశ్లేషణ కలిసినపుడు మరింత సమగ్రత వస్తుంది. అంతేకాదు విశ్లేషణలో అర్థమయినదానికి కొన్ని మార్పులు కూడా చేసుకోవాల్సి వస్తుంది. ఉదా:- కోడిగుడ్డు ధర్మాలు అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం అనుకుందాం. అది ఆహారంగా ఉపయోగపడుతుందనేది మన విశ్లేషణలో అర్థమవుతుంది. తినడానికి ఉపయోగపడుతుందని మాత్రమే మొదట అర్థమయింది. తర్వాత 30 రోజులకు చూస్తే అది తినడానికి పనికిరాకుండా చెడిపోయింది. అప్పుడు మొదట వచ్చిన మన విశ్లేషణను కొంత మార్చుకుంటాం. ఆహారంగా ఉపయోగపడుతుంది గానీ 30 రోజులలోనే తినాలని అనుకుంటాం. ఆ తర్వాత వేసవిలో అది 15 రోజుల్లోనే చెడిపోతుందని గమనిస్తాం. అంటే అప్పుడు మన విశ్లేషణలో కాలానికి సంబంధించిన సమస్య కూడా చేరుతుంది. ఆ తర్వాత వర్షాకాలం కూడా చూస్తాం. ఆ తర్వాత గుడ్డు ఆహారంగా పనికొస్తదనే మన విశ్లేషణ ఏమీ మారదు గానీ ఒక్కోకాలంలో ఇన్ని రోజులుంటుంది. మొత్తంగా సగటున ఇన్ని రోజులుంటుందని చెప్తాం. ఇవన్నీ సంశ్లేషణలో వచ్చిన నియమాలు ప్రాథమికంగా మారవు కానీ సర్దుబాటు జరుగుతాయి. ఈ సంశ్లేషణ అన్నివేళలా ఒకరికే సాధ్యం కాకపోవచ్చు. ఆ సందర్భాల్లో విడివిడి భాగాలుగా చేసి ఒక్కో భాగాన్ని ఒక్కొక్కరు పరిశోధించి చేసిన నిర్ధారణలు ఒక చోట పెట్టి సంశ్లేషణ చేస్తాం. అప్పుడు విడివిడిగా చేసిన నిర్ధారణలు మారుతాయి.

విశ్లేషణ, సంశ్లేషణ అనేది సామాజిక విషయాల్లో ఎలా ఉంటుందో చూద్దాం. మన ఏరియా ఒకటి తీసుకుందాం. భారత సమాజం అర్ధవలస అర్ధ భూస్వామ్య దేశమని మన వ్యూహం - ఎత్తుగడలూ, మన కార్యక్రమమూ చెప్తాయి. మనం వ్యవసాయ విప్లవ కార్యక్రమాన్ని కూడా చదివాం. కాబట్టి భూమి పంపిణీ చేయాలనే కార్యక్రమంతో మొదలవుతాం మనం. 60 గ్రామాల్లో విశ్లేషణకు పూనుకున్నాం. భూస్వామంటే ఎవరు? ధనిక రైతంటే ఎవరు? అని మనకు ఇదివరకే ఉన్న అవగాహన మేరకు విశ్లేషణను ప్రారంభించాం. 30 గ్రామాలల్లో ధనిక రైతులు, మధ్యతరగతి, పేదరైతులు ఉన్నారు. ఇంకో 30 గ్రామాల్లో భూస్వాములతో సహా అన్ని వర్గాలూ ఉన్నాయి. ఇది మన విశ్లేషణ. మనది అర్ధవలస అర్ధభూస్వామ్య దేశమనీ, గ్రామాల్లో భూస్వామ్యవ్యవస్థ బలంగా ఉందనీ చెప్పుకుంటాం. ఇది మన



సంశ్లేషణ ఈ సంశ్లేషణతో మొదట బయలుదేరినం. కానీ మన విశ్లేషణలో 30 గ్రామాల్లో భూస్వాములే లేరు. అంటే ఈ 30 గ్రామాల్లో మన పోరాటం భూస్వామ్య వ్యతిరేక పోరాటంగా ఉండదు. మిగతా 30 గ్రామాల్లో కూడా 10 గ్రామాల్లో ధనిక రైతులుండరు. ఆ 20 గ్రామాల్లోనూ చిన్న భూస్వాములుంటారు. మొత్తంగా 3 రకాల గ్రామాలున్నట్లు. ఈ సంశ్లేషణ ఆధారంగానే నిర్దిష్ట పోరాట రూపాల్ని తీసుకోగలం. ఒక్కోచోట ఒక్కొక్కరకమైన ఎత్తుగడలు తీసుకుంటాం. మనం ఏ జ్ఞానం లేకుండా గ్రామాల్లో విశ్లేషణకు దిగడంలేదు. ఒక సంశ్లేషణతోనే దిగుతున్నాం. మళ్లీ విశ్లేషణ వల్ల మొదటి సంశ్లేషణ మరింత మెరుగవుతుంది. ఇలా సంశ్లేషణ - విశ్లేషణ - సంశ్లేషణ ఇదొక నిరంతర ప్రక్రియ. ఒక దానికొకటి సహకరిస్తాయి. ఇవన్నీ కలిపి పార్టీకి సమగ్రమయిన సిద్ధాంతంగా వ్యూహం ఎత్తుగడలుగా రూపొందుతాయి.

**మార్క్సిస్టు గతితర్కం :**

ఇప్పటిదాకా భౌతికవాదం గురించి చూసాం. ఇక గతితర్కం విషయానికొద్దాం. భౌతికవాదం మనకొక ప్రాపంచిక దృక్పథాన్ని కలుగజేస్తుంది. గతి తర్కమేమో ఆ ప్రాపంచిక దృక్పథపు పద్ధతిగా ఉంటుంది. ఆ దృక్పథాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుంది. నిర్దిష్టంగా ఆయా దేశాల్లో ఈ ప్రాపంచికదృక్పథంతో మనం బయల్దేరుతాం. దీనికి నిరంతరం గతి తర్కాన్ని అన్వయిస్తాం. ప్రాపంచిక దృక్పథానికి కట్టుబడేలా గతి తర్కం మన కార్యాచరణకు తోడ్పడుతుంది. ప్రకృతీ, సమాజాలను పరిశీలించడానికీ అర్థం చేసుకోవడానికీ, మార్చడానికీ గతితర్కం తోడ్పడుతుంది. గతితర్క నియమాలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవడానికి ముందు, దానికి సంబంధించిన రెండు అంశాలను అర్థం చేసుకోవాలి. 1. గతి తర్కమనేది ప్రపంచంలోని సకల వస్తువుల మధ్య వుండే పరస్పర సంబంధాల శాస్త్రం. 2. ప్రకృతీ, మానవ సమాజం, ఆలోచనల చలనమూ అభివృద్ధికి సంబంధించిన సాధారణ నియమాలశాస్త్రం.

**గతితర్కం పరస్పర సంబంధాల శాస్త్రం :**

సూక్ష్మకణాలు పరమాణువులుగానూ, పరమాణువులు అణువులుగానూ, అణువులు వస్తువుగానూ ఏర్పడ్డాయి. వస్తువుల్లో నిర్జీవ వస్తువులూ సజీవ వస్తువులూ ఉన్నాయి. సజీవ వస్తువులనుండి మానవులదాకా అభివృద్ధి జరిగింది. ఇట్లా ప్రకృతిలోని, సమాజంలోని ఏ అంశాన్ని తీసుకున్నా వీటన్నింటి మధ్య పరస్పర సంబంధం వుంటుంది. ఏ వొక్క వస్తువూ ఒంటరిగా లేదు. ఏ వొక్క క్రమమూ విడిగా లేదు. ఇవి మిగతావాటితో సంబంధంలో ఉంటాయి.

ఏ వొక్క క్రమాన్ని తీసుకున్నా సామాజిక పరిణామ క్రమాన్ని తీసుకున్నా, ప్రకృతి పరిణామ క్రమాన్ని తీసుకున్నా, విడి వస్తువు ఉనికి పరిశీలించినా అవన్నీ ఇతర వస్తువులతో సంబంధంలోనే ఉంటాయి. రెండవ అంశమేమో ప్రకృతీ, మానవ సమాజం, మానవుల ఆలోచన.... ఈ మూడింటి చలనమూ అభివృద్ధికి సంబంధించిన సాధారణ నియమాల్ని చెప్తుంది. ఈ గతి తార్కిక నియమాలు ప్రకృతికీ వర్తిస్తాయి, సమాజానికీ వర్తిస్తాయి, మానవ ఆలోచనకూ వర్తిస్తాయి.

గతి తర్కం యొక్క చారిత్రక నేపథ్యం చూస్తే.... 17, 18 శతాబ్దాల్లో యాంత్రిక / జడాత్మక వాదమే ప్రాబల్యంలో వుంది. ఇది అనివార్యమే అని ఏంగెల్స్ అన్నాడు. ప్రకృతి శాస్త్రాలు అందించిన అసమగ్ర జ్ఞాన ఫలితమే అది. కానీ 19, 20 శతాబ్దాల నాటికి ఆ పద్ధతి సరిపోదు. దాన్ని ఆశ్రయించాల్సిన అవసరం లేదిప్పుడు. ప్రకృతినీ, సమాజాన్నీ అర్థం చేసుకునే పరిమితుల్ని అధిగమించాం. మరిప్పుడు జడాత్మక పద్ధతి లేదా ? అవసరం లేనప్పటికీ ప్రపంచంలో ఈ పద్ధతి

కూడా ఉందన్నమాట. ఇవన్నీ భూమిలోకి వేర్లను పంపి ఆహారాన్ని తీసుకుంటాయి. సూర్యరశ్మిని ఆకుల ద్వారా స్వీకరించి ఆహారంగా మార్చుకుంటాయి. ఇటువంటి మరి కొన్ని లక్షణాలు చెట్లన్నింటిలో సాధారణంగా కన్పించే అంశాలు. ఈ సాధారణత్వం అన్ని చెట్లలోనూ మొదటి నుండీ చివరి వరకూ ఉంటుంది. సమాజాల్ని ఉదాహరణగా తీసుకుంటే బానిస సమాజం, భూస్వామ్య సమాజం, పెట్టుబడిదారీ సమాజం, సోషలిస్ట్ సమాజం, ఇవి వేటికవి ప్రత్యేకతను కల్గిన సమాజాలు. ఈ సమాజాల్లోని వర్గాలూ, వర్గ వైరుధ్యాలూ భిన్నంగా ఉన్నాయి.

బానిస సమాజంలో బానిసలూ, బానిస యజమానులూ భిన్న వర్గాలుగా ఉన్నారు. వీరి మధ్య వైరుధ్యముంది. ఇక్కడ ఉత్పత్తి విధానం ఒక తరహాలో ఉంది. భూస్వామ్య సమాజంలో భూస్వాములూ రైతాంగమూ భిన్న వర్గాలుగా ఉన్నారు. వీరి మధ్య ఘర్షణ ఉంది ఇక్కడ ఉత్పత్తి విధానం మరో తరహాలో ఉంది. పెట్టుబడిదారీ సమాజంలో పెట్టుబడిదారులూ, కార్మికులూ వున్నారు. వీరి మధ్య వైరుధ్యం ఉంది. సోషలిస్ట్ సమాజంలో కార్మికులకూ ఇంకా మిగిలివున్న పెట్టుబడిదారులకూ వైరుధ్యముంటుంది. మరి వీటన్నింటిలో నున్న సాధారణత్వమేంటి? ఈ నాలుగు సమాజాల్లోనూ వర్గపోరాటముంది. ఆ వర్గపోరాటం మొదటినుండి చివరి వరకూ ఉంది. ఇది వీటి మధ్యనున్న సాధారణత్వం. ఆ తర్వాత సమాజం (కమ్యూనిస్టు సమాజం)లో ప్రకృతితోని మానవులకు సంఘర్షణ ఉంటుంది. ఇది కమ్యూనిస్టు సమాజంలో ఉంటుంది. ఆదిమ సమాజంలో ఉంది. ఈ రెండు సమాజాల్లో ఉన్న సాధారణత్వంగా దీన్ని చెప్పుకోవచ్చు.

కాబట్టి సాధారణత్వం అన్నింటిలోనూ ఉండాలనీ, అది మొదటినుండీ చివరి వరకూ కొనసాగాలనీ మనం సాధారణత్వం గురించి నిర్వచించుకుంటున్నాం.

రసాయన శాస్త్రాన్ని తీసుకుంటే వివిధ మూలకాలుంటాయి. వాటికి వేర్వేరు లక్షణాలుంటాయి. ఆ మూలకాలు కలవడం వల్ల ఏర్పడే వాటికి మరో రకపు లక్షణాలుంటాయి. మన అవసరాల కోసం ప్రయోగాలు చేస్తుంటాం. ఈ శాస్త్రంలో ఉండే సాధారణత్వం సంయోగం, వియోగం. ఏ మూలకంలో చూసినా మొదటి నుండి చివరి వరకూ ఈ సాధారణత్వం వుంటుంది.

వివిధ వస్తువుల్లోని ప్రత్యేకతల్ని పరిశీలించడం ద్వారానే మనం సాధారణత్వాన్ని పట్టుకోగలం. వస్తు సముదాయంలో ఒకటో రెండో సాధారణ లక్షణాలు ఉంటాయి. ప్రత్యేకమైనది విశ్వజనీనతకు దారితీసేదిగా ఉంటుంది. ఆ సంబంధంలోనే అది అస్తిత్వంలో ఉంటుంది. భౌతిక ప్రపంచంలో ఐక్యత ఉంటుందనుకుంటే ప్రత్యేకతలు కూడా పరస్పర సంబంధాల్లోనే ఉంటాయి. మనుషులు, జంతువులు, లోహాలు, రేడియో ధార్మిక శక్తి ఇవన్నీ ప్రత్యేకతలు. ఇవన్నీ విశ్వవ్యాప్తతకు కూడా దారి తీస్తాయి. అలాగే విశ్వజనీనమనేది కూడా ప్రత్యేకతలోనే అస్తిత్వంలో ఉంటుంది. ప్రత్యేకతలేని విశ్వజనీనతలేదు. దానికి స్వంత వ్యక్తిత్వం లేదు. రేడియం, థోరియం, యురేనియం వంటి ప్రత్యేక లక్షణాలు కల పదార్థాలను కలిపి రేడియోధార్మిక పదార్థాలు అంటాం. వర్గ పోరాటం అన్ని సమాజాల ప్రత్యేక లక్షణంగా ఉండి విశ్వజనీనతను సంతరించుకుంది.

ఆయా వస్తువుల్లోని ప్రత్యేకతను తెలుసుకోవడం చాలా అవసరం. నిర్దిష్టత్వం అంటే అదే. ఒక సమాజపు మార్పును గానీ, అభివృద్ధినిగానీ మారుతున్న స్థల, కాల పరిస్థితుల్లో దాన్ని నిర్ణయించాలంటే తప్పనిసరిగా ప్రత్యేకతను అధ్యయనం చేయాలి. ఒకసారి చేస్తే చాలదు. సమాజం, ప్రకృతి నిరంతరం మారుతూ వుంటుంది. కాబట్టి ప్రత్యేకతను నిరంతరం అధ్యయనం చేయాలి. మావో కూడా దీన్ని నొక్కి చెప్పాడు. ఒకదేశంలో అన్వయించిన సూత్రాలను, ఎత్తుగడలను మరో దేశానికి యధాతథంగా



వుండడం వల్లనే అది అభివృద్ధి చెందుతుంది. బయటి నుండి వచ్చే ప్రేరణ ఈ అభివృద్ధికి ప్రధాన కారణం కాదు. వస్తువులోని అంతర్గత కారణాలే మార్పుకి కారణం. అంటే వస్తువులో ఉన్న విరుద్ధాంశాల మధ్య నిరంతరమూ జరిగే ఐక్యత, ఘర్షణ ఫలితంగానే అభివృద్ధి జరుగుతుంది. బహిర్గత కారణాలు, అంతర్గత కారణాలకు తోడ్పడుతూ ఉంటాయి.

ఈ అభివృద్ధి పరిమాణాత్మక మార్పునుండి గుణాత్మక మార్పుకి దారితీస్తుంది. అంటే పదార్థం మార్పు చెందుతూ తన గుణాన్నే మార్చుకుంటుంది. అంటే మరో పదార్థంగా మారుతుంది. అయితే ఈ అభివృద్ధి సూటిగా ఉండదు. 1, 2, 3, 4లా వరుస క్రమంలోనూ ఉండదు. మొత్తం క్రమం ప్రయాణించే సాధారణ దిశ అభివృద్ధి వైపు వుంటుంది. అంటే తిరోగమనాలు ఉండవని కాదు. తిరోగమనాలు ఉన్నప్పటికీ అంతిమంగా పురోగమనం వైపే ఉంటుంది. అభివృద్ధి శంఖావర్త క్రమంలో ఉంటుంది. అంటే కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయికి పోతుంది. పోతున్న కొద్దీ దాని విస్తృతి పెరుగుతుంది.

మొత్తంగా గతితర్కం దేన్ని గురించి చెప్తుంది అనుకున్నప్పుడు ..... సకల వస్తువుల మధ్య నున్న పరస్పర సంబంధాన్నీ అంటే ప్రకృతీ, సమాజం, అభివృద్ధీ వీటికి సంబంధించిన సాధారణ నియమాల్ని ఇది తెలియజేస్తుంది.

## గతితార్కిక ప్రాథమిక నియమాలు

గతితార్కిక ప్రాథమిక నియమాలు మూడు. వీటిని చెప్పింది హెగెల్. అయితే హెగెల్ వీటిని భావవాదం వెలుగులో చెప్పాడు. వాటిని మనం భౌతికవాదం వెలుగులో అర్థం చేసుకోవాలి. అవి

1. విరుద్ధాంశాల ఐక్యత - ఘర్షణ. దీనినే మనం వైరుధ్య నియమం అని అంటాం.
2. పరిమాణాత్మక మార్పు గుణాత్మక మార్పు
3. అభావం అభావం చెందడమనే నియమం.

## వైరుధ్య నియమం

ఈ మూడు నియమాలలో వైరుధ్య నియమం చాలా ముఖ్యమైనదని లెనిన్ చెప్పాడు. గతితర్కపు అంతస్సారమిది. ప్రాథమిక నియమాలే ముఖ్యమైనవి అనుకుంటే అందులో మొదటి నియమం మరీ ముఖ్యమైనది. మావో కూడా వైరుధ్య నియమం వెలుగులోనే ప్రపంచాన్ని విశ్లేషణ చేసాడు.

ప్రపంచంలో ఏ వస్తువులోనైనా ఏ ప్రక్రియలోనయినా, ఏ క్రమంలోనయినా రెండు విరుద్ధాంశాలు వుంటాయి. ఈ విరుద్ధాంశాలు ఒకే ఎంటిటీ (ఒక వస్తువు,క్రమం, ఆలోచన, మనం దేన్నయితే పరిశీలిస్తున్నామో ఆ భాగం) లో సహజీవనం చేస్తాయి. అదే సమయంలో ఒక దాన్నొకటి నిరాకరించుకుంటాయి. దీని ఫలితంగా పదార్థం చలనంలో వుండటం, అభివృద్ధికి దారి తీయడం జరుగుతుంది. ప్రపంచంలో అనేక వైరుధ్యాలున్నాయి. వైరుధ్యాలనూ, ప్రకృతిలోని, సమాజంలోని, ఆలోచనలోని అభివృద్ధినీ, ఒక క్రమపద్ధతిలో, మరింత సులభంగా అర్థం చేసుకోవడానికి మావో ఒక శాస్త్రీయ పద్ధతిని సూచించాడు. ఆ పద్ధతి ప్రకారం ఈ నియమాన్ని 5, 6 భాగాలుగా విడగొట్టి అర్థం చేయించాడు. అవి

1. విరుద్ధాంశాల మధ్య ఐక్యత ఘర్షణ
2. అంతర్గత బహిర్గత వైరుధ్యాలు
3. వైరుధ్యం యొక్క విశ్వజనీనత - ప్రత్యేకత

4. ప్రధాన వైరుధ్యం

5. వైరుధ్యంలోని ప్రధానాంశం

6. వైరుధ్యంలో వైషమ్యానికి గల స్థానం

**1. విరుద్ధాంశాల మధ్య ఐక్యత ఘర్షణ :**

మావో చెప్పిన దాని ప్రకారం రెండు విరుద్ధాంశాలు ఒకే ఎంటిటీలో సహజీవనం చేస్తుంటాయి. కనుక అది వాటి మధ్యనున్న ఐక్యత. పరస్పరం నిరాకరించుకోవడం, ఘర్షించుకోవడం అనే అంశం కూడా వుంటుంది కనుక అవి విరుద్ధాంశాలు. ఇవి వాటి స్థానాలను మార్చుకుంటూ ఉంటాయి. అంటే ఒకదాని స్థానాన్ని మరొకటి ఆక్రమించుకుంటాయి. ఒకటి మరొకటిగా రూపాంతరం చెందుతాయి. ఒక నిర్దిష్ట పరిస్థితుల్లో అవి సహజీవనం చేస్తుంటాయి. మరో నిర్దిష్ట పరిస్థితుల్లో అవి తమ స్థానాలను కూడా మార్చుకుంటాయి. సమాజాన్ని ఉదాహరణగా తీసుకుంటే భూస్వామ్య సమాజంలో భూస్వాములు, రైతాంగం అనే రెండు వర్గాలు ఉన్నాయి. భూస్వామ్య సమాజం అనే ఎంటిటీలో ఈ రెండు అంశాలున్నాయి. నూతన ప్రజాస్వామిక విప్లవం కొనసాగుతున్న క్రమంలో వారి స్థానాల్లో మెల్లగా మార్పులొస్తుంటాయి. తెలంగాణా ప్రాంతంలోని ఒక వూరిని తీసుకుంటే అక్కడి రైతాంగ పోరాటాల ఫలితంగా దొరలు ఊరు వదిలిపెట్టేసి వెళ్లి పోయారు. భూమి, సంఘం ఆధీనంలోకి వస్తుంది. ఇక అప్పుడు ఊర్లో దొర పెత్తనం పోయి సంఘ ఆధిపత్యం వస్తుంది. మొత్తంగా దేశంలో ముడిపడి ఉన్న సమస్య కాబట్టి భూస్వామ్యం పోలేదు. అది ఉనికి లోనే ఉంటుంది. కానీ అది తన ఆధిపత్యపు స్థానాన్ని మార్చుకుంది. రైతాంగం దాని స్థానాన్ని ఆక్రమించింది పూర్తిగానే సమాజం మరోరూపం తీసుకోలేదిక్కడ. విప్లవ శక్తులు పెరగడం వల్ల వాటి స్థానాల్లోనే మార్పు వచ్చింది. ఇదే విరుద్ధ శక్తుల మధ్య ఐక్యత.

**విరుద్ధ శక్తుల మధ్య ఘర్షణ :**

విరుద్ధ శక్తుల మధ్య ఘర్షణ అనే నియమం రెండు అంశాల్ని చెప్తుంది. మొదటిది ఏ వస్తువులో నయినా, ఏ క్రమంలోనైనా వైరుధ్యమంటూ ఏర్పడినపుడు అది మొదటి నుండి చివరి వరకూ కొనసాగుతుందని. రెండవది ఘర్షణ వల్ల ఆ వస్తువు మరో వస్తువుగా మారుతుందని. ఆ నూతన వస్తువు నూతన వైరుధ్యాలతో కూడినదిగా ఉంటుంది. రెండు విరుద్ధాంశాల మధ్య ఐక్యత సహజీవనం కేవలం ఘర్షణ కోసమే.

**విరుద్ధాంశాల మధ్య ఘర్షణ శాశ్వతమైనది, నిత్యమైనది ఐక్యత తాత్కాలికమైనది, సాపేక్షికమైనది.**

అంటే నిర్దిష్ట పరిస్థితుల్లోనే ఐక్యత కొనసాగుతుంది. ఘర్షణ మాత్రం నిత్యమైనది, శాశ్వతమైనది. ఇదెలా చెప్పగల్గుతున్నామంటే ఏ ప్రక్రియనూ, వస్తువునూ తీసుకున్నా మొదటి నుండి చివరి వరకూ ఘర్షణ కొనసాగుతుంది. పరస్పరం నిరాకరించుకుంటాయి. స్థానాలు మారుతాయి. అట్లా విరుద్ధాంశాలు స్థానాలు మార్చుకోవడం వల్ల గుణాత్మక మార్పుకు దారి తీస్తుంది. ఇంకా పరిస్థితులు మారిపోతే వస్తువు ప్రక్రియనే మరో ప్రక్రియగా మారుతుంది. ఘర్షణే ప్రధానమని ఇవన్నీ చెపుతున్నాయి. కేవలం ఐక్యతే వుంటే మార్పు, అభివృద్ధి సాధ్యమే కాదు. ఈ అభివృద్ధికి ఘర్షణ తోడ్పడుతుంది. దీన్ని బట్టి ఘర్షణ నిత్యమయినదని చెప్తున్నాం.

అయితే విరుద్ధాంశాల మధ్య సమతుల్యత ఏర్పడదా? అంటే రెండింటి బలాబలాలు సమాన స్థాయికి చేరుకోవా? అంటే కొన్ని సందర్భాల్లో ఈ పరిస్థితి వస్తుంది. గెరిల్లా జోన్లలో మనకూ



ప్రభుత్వానికీ మధ్య సమతా స్థితి ఏర్పడుతుంది. అలాగే రెండు వస్తువులు స్థానాలు మార్చుకోవాలంటే ఏదో ఒక దగ్గర సమతా స్థితికి రావాలి, అయితే ఈ సమతా స్థితి సాపేక్షికమైనది. తాత్కాలికమైనది. సమతా స్థితికి చేరుకున్న తర్వాత మళ్లీ వాటి మధ్య అసమానత వస్తుంది. పెట్టుబడిదారీ సమాజాన్ని ఉదాహరణగా తీసుకుందాం. పెట్టుబడిదారీ సమాజం అంటేనే పెట్టుబడిదారుల ఆధిక్యత వుందని అర్థం. కార్మికవర్గ పార్టీ సార్వత్రిక తిరుగుబాటుకు సన్నాహాలు చేస్తుంది. సన్నాహక స్థితిలో కార్మికుల బలం అసాధారణంగా పెరుగుతుంది. ఒక దశలో రెండు వర్గాల బలాలు సమాన స్థాయికి వస్తాయి. సాయుధ తిరుగుబాటు విజయవంతమవుతేనేమో స్థానాలు బదిలీ అయిపోతాయి. విఫలమయితే మళ్లీ యథాస్థితికి చేరుకుంటాయి. 1917 బూర్జువా విప్లవానికీ అక్టోబర్ విప్లవానికీ మధ్యకాలంలో బూర్జువా వర్గానికీ, కార్మిక వర్గానికీ మధ్య బలాబలాల్లో సమతాస్థితి ఏర్పడింది. సమతాస్థితికి ఇదొక మంచి ఉదాహరణ.

**2. అంతర్గత, బహిర్గత వైరుధ్యాలు :**

ఒక వస్తువు, ప్రక్రియ మార్పుకు ఈ రెండు వైరుధ్యాలు దోహదం చేస్తాయి. అయితే ఆ మార్పుకు ప్రధానమైన కారణం దాని అంతర్గత వైరుధ్యమే. బహిర్గత వైరుధ్యం మార్పుకు దోహదపడుతుంది. ద్వితీయంగా ఉంటుంది. ఉదాహరణకు మన రాష్ట్రంలో విప్లవోద్యమం అభివృద్ధి కావడమనే విషయాన్ని తీసుకుందాం. ఇక్కడ ఉద్యమం అభివృద్ధి కావడమనేది ఇక్కడున్న అంతర్గత వైరుధ్యాల మీద ఆధారపడి వుంటుంది. అంటే పాలక వర్గాలకు పార్టీకి మధ్యనున్న వైరుధ్యం మీద ఆధారపడి వుంటుంది. ఇక దేశంలో జరిగే జాతుల పోరాటాలు వగైరా ఉద్యమాభివృద్ధికి బహిర్గతంగా తోడ్పడుతాయి. ఇటువంటి బహిర్గత వైరుధ్యాలు ఎప్పుడూ ప్రాథమికం కావు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సోవియట్ రష్యా ఒక సోషలిస్టు బేస్‌గా ఉండింది. దానిమీద సామ్రాజ్యవాదం యుద్ధం ప్రకటించింది. ఆ సమయంలో అంతర్జాతీయ కార్మికవర్గం రష్యాకు మద్దతునిచ్చింది. కానీ ఆనాడు రష్యా నిలబడాలంటే విజయం సాధించాలంటే అది చేసే పోరాటమే ప్రాథమికమైనది. అదే నిర్ణయాత్మకమైనది. అంతర్జాతీయ మద్దతూ, మూడవ కమ్యూనిస్టు ఇంటర్‌నేషనల్ చేసే నిర్ణయాలూ సోషలిస్ట్ స్థావరాన్ని నిలబెట్టుకోవడానికి బహిర్గతంగా ఉపయోగపడతాయి.

చైనా విప్లవానికి రష్యా చాలా సహాయపడింది. కానీ చైనాలో విప్లవ విజయానికి కారణం అక్కడ అంతర్గత వైరుధ్యాలు పరిపక్వం చెందడమూ, అక్కడి కమ్యూనిస్టు పార్టీ ప్రజలూ చేసిన పోరాటమూ. రష్యా సహాయం బహిర్గతంగా ఉపయోగపడింది.

బహిర్గత వైరుధ్యాలు వస్తువు అభివృద్ధికి తోడ్పడవచ్చు. ఒక్కోసారి ఆటంకంగా మారవచ్చు. నెగెటివ్ ప్రభావాన్ని వేయవచ్చు.

అంతర్గత వైరుధ్యాలు వస్తువు అంతస్సారంతో పెనవేసుకొని వుంటాయి. ఆ వైరుధ్యాలు మారితే తప్ప ఆ వస్తువు గుణంలో మార్పుకు గురికాదు. అంటే ఆ విరుద్ధ శక్తుల ఘర్షణే, చలనమే వస్తువు మార్పుకి దారితీస్తుంది. బహిర్గత విషయాలు అనుకూలించవచ్చు, ప్రతికూలించవచ్చు.

**3. వైరుధ్యపు విశ్వజనీనత, ప్రత్యేకత :**

ప్రకృతిలోని, సమాజంలోని ప్రతి వస్తువు మరో వస్తువుకు భిన్నంగా ఉంటుంది. వైవిధ్య పూరితంగా ఉంటుంది. అంటే దేని ప్రత్యేకత దానికుంటుంది. అదే సమయంలో ప్రత్యేక లక్షణాలు కల్గిన వస్తు సముదాయాల్లో సాధారణత్వం కూడా ఉంటుంది. ఉదాహరణకు వేప, చింత, మామిడి వైవిధ్య పూరితమయిన చెట్లు. కానీ వీటన్నింటిని కల్పి చెట్లు అంటాం. అంటే వీటన్నింటిలో సాధారణత్వం

ఒక విశ్వజనీనత నుండి ప్రయాణం చేసి ఆయా ప్రత్యేకతలను సమగ్రంగా అధ్యయనం చేయగల్గుతాం. ప్రత్యేకతనుండి తిరిగి విశ్వజనీనత పరిపూర్ణం అవుతుంది. మొత్తం ఉద్దేశం అది, ఉదాహరణకు మన వర్గ విశ్లేషణకు సంబంధించి మన పార్టీ ఒక నమూనా ఇచ్చింది. ఇదొక విశ్వజనీనత. దీన్ని తీసికెళ్లి మన కమిటీలు గ్రామాల్లో విశ్లేషించడమనేది ప్రత్యేకత. వీటన్నింటినీ క్రోడీకరిస్తే మళ్ళీ విశ్వజనీనత రూపొందుతుంది. అంటే మళ్లొక నమూనా రూపొందుతుంది. అంటే విశ్వజనీనతను పరిపుష్టం చెయ్యడానికి ప్రత్యేకత తోడ్పడుతుంది. విశ్వజనీనత అనేది ప్రత్యేకతను అధ్యయనం చేయడం కోసం ఒక గైడ్‌లైన్ లాంటిది. రెండింటి మధ్య గతితార్కిక సంబంధం వుంది.

**4. ప్రధాన వైరుధ్యం :**

ఏదైనా ఒక సంక్లిష్ట వస్తువును తీసుకున్నప్పుడు దాంట్లో అనేక వైరుధ్యాలు పని చేస్తాయి. అవన్నీ ఒకే రీతిలో కాకుండా, ఆ వస్తువు మార్పుకి ఒక్కోటి ఒక్కోలా పని చేస్తాయి. వీటిలో ఒకటి ప్రధానంగా వుండి వైరుధ్యాలను ప్రభావితం చేస్తుంది. ఇతర వైరుధ్యాలను ప్రభావితం చేసే, ఇతర వైరుధ్యాలను నిర్ణయించే, తాను అభివృద్ధి చెందుతూ ఇతర వైరుధ్యాలను అభివృద్ధి చేసే వైరుధ్యాన్ని ప్రధాన వైరుధ్యం అని చెప్పుకుంటున్నాం. బ్రిటీష్ వాళ్లు వున్నప్పుడు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికీ భారత ప్రజలకూ మధ్య ఉన్నది ప్రధాన వైరుధ్యం. రేపు నయావలసగా మారితే ఈనాడున్న ప్రధాన వైరుధ్యం మారిపోతుంది. సామ్రాజ్యవాదానికీ భారత ప్రజలకూ మధ్య వైరుధ్యమే ప్రధాన వైరుధ్యమౌతుంది. అయితే మిగతా వైరుధ్యాల తీవ్రత తగ్గిందని అర్ధం చేసుకోకూడదు. మిగతా వైరుధ్యాలు కూడా మరింతగా తీవ్రతరం అవుతాయి. అయితే ప్రధాన వైరుధ్యంగా మరొకటి ముందుకు వస్తుంది.

**5. వైరుధ్యంలోని ప్రధానాంశం :**

ప్రధాన వైరుధ్యంలోని విరుద్ధాంశాల్ని వాటి బలాబలాల్ని కూడా మనం అధ్యయనం చేయాలి. అవి పరస్పరం నిరాకరించుకోవడం వల్ల వాటి స్థానాలు మారుతాయి. వృద్ధి చెందే అంశం అభివృద్ధి అవుతుంది. ఒకానొక సందర్భంలో సమతాస్థితి వస్తుంది. అది తాత్కాలికమే. రెండవ అంశం ఆధిపత్యంలోకి వచ్చినప్పుడు దాని గుణం మారిపోతుంది. అంటే ప్రధాన వైరుధ్యం కాబట్టి అది స్థిరంగా ఉంటుంది అనుకోకూడదు. ఉదా:- ఒక గ్రామంలో పోరాటం లేనప్పుడు భూస్వామ్యం ఆధిపత్యంలో వుంది. మన పార్టీ వచ్చాక భూస్వామ్యపు ఆధిపత్యం పోయింది. అయితే ఈ స్థితి నిలకడగా వుంటుందా? అనేకసార్లు గుణాత్మక మార్పులు జరగొచ్చు స్థానాలు మారొచ్చు అంతిమంగా దేశాన్ని విముక్తి చేసేనాటికి పూర్తిగా నిర్ణయమవుతుంది. మన పోరాట ప్రాంతం గెరిల్లాజోన్‌గా మారుతుంది, గెరిల్లాజోన్ స్థావర ప్రాంతంగా మారుతుంది. పోరాట ప్రాంతంలో శత్రువుది పై చేయిగా ఉంటుంది. గెరిల్లాజోన్‌లో సమతాస్థితి ఉంటుంది. స్థావర ప్రాంతంలో మనది పై చేయిగా ఉంటుంది. ఈ దశల్లో మారిన స్థానాలను బట్టి మన ఎత్తు గడలు ఉంటాయి.

**6. వైరుధ్యంలో వైషమ్యానికి గల స్థానం :**

విరుద్ధాంశాల మధ్య ఘర్షణ వ్యక్తమయ్యే ఒకానొక రూపం వైషమ్యం - శత్రుపూరితంగా హింసాత్మకంగా పరిష్కారమయ్యే వైరుధ్యాన్ని వైషమ్యం అంటాం. మనకూ పాలక వర్గానికీ ఉన్న వైరుధ్యం శత్రువైరుధ్యం. ప్రజల మధ్య ఉన్న వైరుధ్యం మిత్రవైరుధ్యం. శత్రువైరుధ్యం వర్గ పోరాటం ద్వారా పరిష్కారమవుతుంది. మిత్రవైరుధ్యం శాంతియుతంగా ప్రజాస్వామ్యయుతంగా పరిష్కారమవుతుంది. ఉదాహరణకు సోషలిస్ట్ వ్యవస్థలో కార్మిక వర్గ నియంతృత్వం వున్నప్పుడు ప్రజల మధ్య వైరుధ్యాల్ని మనం ప్రజాస్వామికంగా పరిష్కరిస్తాం. అదే సమయంలో బూర్జువా వర్గం కుట్రలు



అన్వయించవచ్చనే ధోరణి చైనా కమ్యూనిస్టు పార్టీలో బలంగా వచ్చినపుడు, మావో ప్రత్యేకతను నొక్కి చెప్పాడు. ఈ ప్రత్యేకతను అధ్యయనం చేయడం కోసమే ఆయన వైరుధ్యాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసాడు. తత్వశాస్త్రంలో వైరుధ్యం అనే అంశం చాలా ముఖ్యమైనదనుకుంటే అందులో ప్రత్యేకత అనేది మరీ ముఖ్యమైనది. దీన్ని మనం భాగాలు భాగాలుగా అర్ధం చేసుకోవచ్చు. పదార్ధం వేరువేరు చలన రూపాలు తీసుకుంటుందని చెప్పుకున్నాం. ప్రకృతిలో ఒక్కొక్క చలన రూపం ఒక్కో శాఖను అభివృద్ధి చేస్తుంది. ఉదాహరణకు ప్రాణుల్ని తీసుకుందాం, జంతువులు కావచ్చు వృక్షాలు కావచ్చు. మెటబాలిజం గురించి చెప్పుకున్నాం. ఖగోళశాస్త్రం, భౌతికశాస్త్రం వంటి విజ్ఞానశాస్త్రాలను తీసుకుంటే వాటికి ప్రత్యేక చలన రూపాలున్నాయి. గణితంలో డిఫరెన్షియల్ - ఇంటిగ్రల్ (విశ్లేషణ, క్రోడీకరణ) అనేది ఉంటుంది. భాగాలుగా విడిపోవడం, కలవడం గురించి చెప్తుంది. వందలవేల తరహాలలో కలవడం గురించి చెప్తుంది. కూడికలతో, తీసివేతలతో, గుణకారాలతో ఇలా రకరకాలుగా కలవడాన్ని ఇది చెప్తుంది. ఇట్లా ఒక్కో శాస్త్రంకు ఒక్కో చలన రూపం వుంది. ప్రత్యేకత్వం గురించి చెప్పుకునేటప్పుడు మొదటగా మేజర్ చలన రూపాల ప్రకారంగా వాటిని విభజిస్తాం. ప్రకృతిని మరింత లోతుగా అర్ధం చేసుకోనీకి అది ఉపయోగపడుతుంది. అంటే ఒక వస్తువును మరో వస్తువుతో వేరుచేసి చూడాలన్నా, ఒక శాస్త్రాన్ని మరో శాస్త్రంతో వేరు చేసి చూడాలన్నా మనం ఈ ప్రత్యేకత్వాన్ని అర్ధం చేసుకోవాలి. తర్వాత వైరుధ్య స్వభావం, వాటిని పరిష్కరించే తీరూ ఈ రెండింటికీ సంబంధం వుంది. సమాజంలో ఏ వైరుధ్యం ముఖ్యమయినది? ఏ వైరుధ్యాన్ని ఎలా పరిష్కరించాలనేది అర్ధమవుతుంది. వేర్వేరు వైరుధ్యాలు వేర్వేరు స్వభావాన్ని కల్గి వుంటాయి. కొన్ని వర్గ పోరాటం ద్వారానే పరిష్కారమవుతాయి. కొన్ని సామరస్య పూర్వకంగా పరిష్కారమవుతాయి. శత్రువైరుధ్యాలన్నీ వర్గపోరాటం ద్వారా పరిష్కారమవుతాయి. మిత్రవైరుధ్యం శాంతియుత పోరాటం ద్వారా పరిష్కారమవుతుంది. పెట్టుబడిదారీ సమాజంలో పెట్టుబడిదార్లకూ కార్మికులకూ మధ్య ఉండే వైరుధ్యం వర్గపోరాటం ద్వారానే పరిష్కారమవుతుంది. అదే సమాజంలో కార్మికులకీ రైతాంగానికీ మధ్య ఉండే వైరుధ్యం సామరస్యంగా పరిష్కారమవుతుంది. సమాజాన్ని బట్టి కూడా పరిష్కారాలుంటాయి. పెట్టుబడిదారీ సమాజంలో పట్నాలకీ, గ్రామాలకీ మధ్యనుండే వైరుధ్యం శత్రుపూరిత స్వభావాన్నే కల్గివుంటుంది. కాబట్టి వాటి పరిష్కారాన్ని ఒక్కోసారి అవి రాడికల్ గానే కోరుకుంటాయి. సోషలిస్టు సమాజంలో పట్నాలకు గ్రామాలకు మధ్య నుండే వైరుధ్యం శాంతియుత పరిష్కారాన్ని కోరుకుంటాయి. అలాగే స్త్రీ పురుషుల మధ్య ఉండే వైరుధ్యం, మానసిక, శారీరక శ్రమలకు మధ్య నుండే వైరుధ్యం, దోపిడీ సమాజంలో ఒక రకంగా, సోషలిస్టు సమాజంలో మరొక రకంగా వ్యక్తమవుతాయి. దీన్ని బట్టి భిన్నమైన వైరుధ్యాలు వాటి స్వభావాన్ని బట్టి భిన్నమైన పరిష్కారాన్ని కోరుకుంటాయని అర్ధమవుతుంది. అంటే వీటిని ప్రత్యేకతలోకి పోతే తప్ప పరిష్కరించలేం.

" ఒక వస్తువు అభివృద్ధిలో విరుద్ధాంశాల చలనం తాలూకు ప్రక్రియ మొత్తం ఆ అంశాల పరస్పర సంబంధాలలోనూ, ప్రతీ ఒక్క అంశంలోనూ, ప్రత్యేక లక్షణాలను కలిగి వుంటుంది. వాటిని గురించి మనం తప్పక శ్రద్ధ పెట్టాలి. అయితే, ప్రక్రియలోని ప్రతి దశకు, దాని విశిష్ట లక్షణాలు వుంటాయి. వాటిని గురించి కూడా మనం శ్రద్ధ వహించాలి." - (తత్వశాస్త్ర వ్యాసాలు - పే.నం.40)

మన దేశంలోకి బ్రిటీష్ వాళ్లు రాకముందు భూస్వాములకి రైతాంగానికి మధ్య వైరుధ్యముంది. ఈ వైరుధ్యం వుందనే విషయాన్ని ఆనాటి ఉత్పత్తి సంబంధాలను బట్టి నిర్ణయిస్తాం.

రెండు పక్షాలను పరిశీలించి, వీటి సంబంధంలో ఇతర అంశాలను పరిశీలించి దీన్ని భూస్వామ్య వ్యవస్థ అని చెప్తాం. బ్రిటీష్ వాళ్లు వచ్చాక ఈ ప్రక్రియలో మార్పు చూస్తాం. భూస్వామ్య వ్యవస్థ పోలేదు.

ఆ వైరుధ్యం కొనసాగుతూనే ఉంటుంది. అయితే వైరుధ్యంలో కొంత తేడా వచ్చింది. భూస్వామ్య సంబంధాలలో కొన్ని మార్పులు వచ్చాయి. ఇప్పుడు రైతాంగం పరిస్థితిలో కొంత తేడా వచ్చింది. భూస్వాముల పరిస్థితుల్లో కొంత తేడా వచ్చింది. పంపిణీ సంబంధాల్లో కొంత తేడా వచ్చింది. మార్కెట్ విధానం వచ్చింది. ఈ మార్పుల్ని పరిశీలించిన తర్వాత ఈ మార్పులో వచ్చిన నూతన అంశాలను పరిశీలించిన తర్వాత దీన్ని అర్ధ భూస్వామ్య వ్యవస్థ అని చెప్పుకున్నాం. వైరుధ్యమయితే పరిష్కారం కాలేదు కానీ మార్పులకు లోనైంది. 60 దశకాల తర్వాత మరి కొన్ని మార్పులు వచ్చాయి. పంజాబ్, హర్యానా, కేరళ, కోస్తాల్లో హరిత విప్లవం పేరిట కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. పెట్టుబడిదారీ భూస్వాములు వచ్చారు. మనం 94 వ్యూహం ఎత్తుగడల్లో పెట్టుబడిదారీ భూస్వాములు అనేది రాసుకున్నాం. ఆ వర్గాల్లోని మార్పుల్ని పరిశీలించడం ద్వారానే ఈ విషయం మనకు అర్థమయింది. రైతాంగంలో వస్తోన్న మార్పుల్ని మరింతగా పరిశీలించాలి. ధనిక రైతులు పెరుగుతున్నారా అనేది పరిశీలిస్తాం. ఈ పరిశీలన తర్వాత అర్ధ భూస్వామ్యమని చెప్పినప్పటికీ కొన్ని ప్రాంతాలలో మార్కెట్ సంబంధాలు ప్రధానం అన్పిస్తే అక్కడి ఎత్తుగడల్లో మార్పులు చోటు చేసుకుంటాయి. దీని ద్వారా మనకర్థమవుతుందేంటంటే ప్రక్రియ సుదీర్ఘ కాలం కొనసాగినపుడు మొదటి నుండీ చివరివరకూ రెండు పక్షాలు ఒకేలా వుండవు. వాటి మధ్య సంబంధం కూడా ఒకేలా వుండదు. కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. వీటినే మనం దశలంటాం. దశలను నిర్ణయించేటప్పుడు కూడా రెండు పక్షాల్లో వస్తున్న మార్పుల్ని దృష్టిలో వుంచుకుంటేనే వాటిని నిర్ధారించగలుగుతాము.

మన దేశ విప్లవాన్ని తీసుకుంటే 1947 కు ముందు 4 మౌళిక వైరుధ్యాలు ఉన్నాయి. అప్పుడు ప్రధాన వైరుధ్యం సామ్రాజ్యవాదానికీ భారత ప్రజలకూ మధ్య వుంటుంది. 1947 తర్వాత అవే నాలుగు వైరుధ్యాలున్నాయి. కానీ భూస్వామ్యానికీ అశేష పీడిత ప్రజానీకానికీ ఉన్న వైరుధ్యం ప్రధాన వైరుధ్యమయింది. అంటే అంతవరకూ రెండవ స్థానంలో ఉన్న వైరుధ్యం మొదటి స్థానంలోకి వచ్చింది. వీటిని రెండు దశలుగా చెప్తున్నాం. బ్రిటిష్ వాళ్లు వున్నప్పుడు జాతీయ విప్లవంగా, వెళ్లిపోయాక ప్రజాస్వామిక విప్లవంగా ఉంటుంది. ఒకవేళ రేపు దేశం నయావలసగా మారితే అప్పుడూ ఈ నాలుగు వైరుధ్యాలూ వుంటాయి. అయితే సామ్రాజ్యవాదానికి భారత ప్రజలకూ మధ్య వైరుధ్యం ప్రధానంగా ముందుకు వస్తుంది. ఈ ప్రత్యేకతల్ని అధ్యయనం చేస్తేనే విప్లవ స్వభావాన్ని నిర్ణయించుకో గల్గుతాం.

''ఒక వస్తువు అభివృద్ధి ప్రక్రియలోని ప్రతి దశ వద్ద వుండే వైరుధ్యాల ప్రత్యేకతలను అధ్యయనం చేసేటపుడు, మనం వాటిని, వాటి మధ్య వుండే పరస్పర సంబంధాలలోనో లేదా ఏక మొత్తంగానో గమనించడము మాత్రమేగాక, ప్రతి వైరుధ్యం తాలూకు రెండు అంశాలను కూడా తప్పని సరిగా పరిశీలించాలి.''

- (తత్వశాస్త్ర వ్యాసాలు - పే.నం.42)

అన్ని దశల్లోనూ నాలుగు వైరుధ్యాలుంటాయని మాట్లాడ్తాం. కానీ హెచ్చరిక ఏంటంటే కాలం గడుస్తున్న కొద్దీ ఆ వైరుధ్యాల్లోని రెండు పక్షాల్లో మార్పును పరిశీలించుకునేందుకు ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. రెండింటినీ పరిశీలించి రెంటి మధ్య సంబంధాన్ని చూడటమే కాకుండా గతానికీ రేపు భవిష్యత్‌కూ ఈ రెంటి మధ్య సంబంధం ఏ దిశలో వుంటుందో చూడాలి. ఉదాహరణకు ఒక పక్షం దళారీ బూర్జువా వర్గం దీనికొక చారిత్రక క్రమం వుంది. బ్రిటిష్ ఆక్రమణలో ఉన్నప్పుడు ఈ వర్గం వుంది, వాళ్లు వెళ్లిపోయాకా వుంది. మరో పక్షాన కమ్యూనిస్టు పార్టీ వుంది. జాతీయ విప్లవ దశ అంతటా బూర్జువా వర్గం రెండు రకాల స్వభావాన్ని చూసింది. కొంత ఉద్యమాలు చేసింది. మరికొంత దళారీగా కూడా వ్యవహరించింది. సారాంశంలో అది దళారీ బూర్జువా స్వభావాన్నే ప్రదర్శించింది. 1947 తర్వాత చూస్తే గుణంలో అది ఇంకా స్థిరపడింది. అంటే జాతీయ స్వభావాన్ని అది పూర్తిగా కోల్పోయింది. ఇక ఆ అంశం లేనేలేదు దాంట్లో. సామ్రాజ్యవాదుల్లో ఎవరికి సేవ చేయాలనే విషయంలో మాత్రమే దాంట్లో గ్రూపులున్నాయి.



దీనికి జాతీయ స్వభావం అనేది ఏ మాత్రం లేదు కాబట్టి దీనికి బాహ్యంగా జాతులపోరాటం అనే కొత్త అంశం చోటుచేసుకుంది. రేపు నయావలసగా మారితే మరికొంత మార్పు రావచ్చు. రెండు పక్షాలను మాత్రమే చూడడం కాకుండా దీని వెనకా ముందటి చరిత్రనూ చూడాలి. కమ్యూనిస్టు పార్టీని తీసుకుందాం. పుట్టిన చాలాకాలం వరకూ రాజీధోరణిని ప్రదర్శించింది. అంటే మితవాదంతో కూడుకొని వుంది. తెలంగాణా పోరాటంలో కొంతకాలం విప్లవకరంగా ఉండి తర్వాత విద్రోహంగా ప్రవర్తించింది. కాబట్టి దీని ప్రధానసారం రివిజనిజం. ఒక రకంగా చెప్పాలంటే బ్రిటిష్‌కాలంలో జాతీయ వామపక్షంగా వ్యవహరించింది. అంటే జాతీయ బూర్జువాల్లో వామపక్షం ఏ వైఖరిని తీసుకుంటుందో కమ్యూనిస్టు పార్టీ ఆ వైఖరిని తీసుకుంది. 47-67 వరకూ రివిజనిజం అనేది సంఘటితం అయింది. తెలంగాణా విద్రోహం తర్వాత పార్టీనే రివిజనిస్టు పార్టీగా మారింది. నక్సల్బరీతో కమ్యూనిస్టు పార్టీ విప్లవకర పార్టీగా మారింది. ఇది కమ్యూనిస్టు పార్టీ చారిత్ర కత. దీన్ని కూడా మనం పరిశీలించాలి. దాన్ని బట్టి కూడా అవతలి పక్షంతోని మనం ఏ సంబంధంలో ఉంటాం? మన పోరాటమేంటి? ఎత్తుగడలేంటి అనేది దీన్ని బట్టే నిర్ణయించుకుంటాం. దీన్ని బట్టి రెండు పక్షాలనూ, దాని చరిత్రనూ పరిశీలించాలనేది అర్థమవుతుంది.

''ప్రత్యేకత విశ్వజనీనతలో సమైక్యమై వుంది గనుక, ప్రతిదానిలోనూ వైరుధ్యం తాలూకు విశ్వజనీనత, ప్రత్యేకతలు నిబిడీకృతమై వుంటాయి కనుకనూ, ప్రత్యేకతలోనే విశ్వజనీనత వున్నది కనుకనూ, మనం ఒక వస్తువును అధ్యయనం చేసేటప్పుడు విశ్వజనీనత ప్రత్యేకత ఈ రెండింటినీ వాటి పరస్పర సంబంధాన్నీ కనుగొనసెత్నించాలి. విశ్వజనీనతనూ, ఆ వస్తువులోపలే వాటి మధ్య వున్న పరస్పర సంబంధాన్నీ, యీ వస్తువుకు వెలుపలి యితర వస్తువులతో వున్న పరస్పర సంబంధాలనూ మనం కనుగొనసెత్నించాలి''.

(తత్వశాస్త్రం పే. నెం. 46)

ఇప్పుడున్న ప్రపంచాన్ని సామ్రాజ్యవాద ప్రపంచం అంటున్నాం. అంటే అన్ని దేశాల్లో పెట్టుబడికీ శ్రమకూ మధ్య వైరుధ్యం ఉంది. ఇది సాధారణత్వం. అంటే ఆయా ప్రత్యేక దేశాల్లో పెట్టుబడికీ శ్రమకూ మధ్యనున్న వైరుధ్యం అనేది సాధారణ వైరుధ్యం. ఆయా ప్రత్యేకతల్లోని సాధారణత్వాన్ని పరిశీలించడం ద్వారా మనకీ విషయం అర్థమయింది. అయితే ఈ పెట్టుబడికీ శ్రమకూ మధ్యనున్న వైరుధ్యం వివిధ దేశాల మధ్య ఉన్న సంబంధాలలో ఎట్లా వ్యక్తమవుతుంది అనేది చూద్దాం. అంటే అమెరికాకూ జపాన్‌కూ మధ్య సంబంధం ఎలా వుంది? రెండూ సామ్రాజ్యవాద దేశాలే కాబట్టి వాటి మధ్య సంబంధం సమాన స్థాయిలో ఉంది. అమెరికాకూ చైనాకూ మధ్య ఎలా వుంది? చైనా ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంది కనుక మరీ ఇండియాలాగా దిగజారుడు తనం లేదు. ఇండియాకూ అమెరికాకూ మధ్య ఎలా ఉంది? ఇండియా ఆర్థిక వ్యవస్థ చితికి వుంది కనుక ఇక్కడి బూర్జువా వర్గం దళారీగా ఉంది. ఇక మెక్సికోనయితే అమెరికా సామ్రాజ్యవాదం దాని ఇంటి వెనుక పెరడుగా భావిస్తోంది. ఇక్కడ అన్ని దేశాల్లోనూ సాధారణత్వం ఉన్నప్పటికీ ఆయా దేశాల్ని ఒక సంబంధంలోకి తెచ్చినపుడు ప్రత్యేకత్వం కనిపిస్తుంది. ఒకచోట సామ్రాజ్యవాదానికీ, సామ్రాజ్యవాదానికీ మధ్య పోటీలాగా కనబడుతుంది. మరోచోట సామ్రాజ్యవాదానికి దళారీ బూర్జువా లొంగుబాటులాగా కనబడుతుంది. దీన్ని అధ్యయనం చెయ్యాలి.

అయితే ప్రత్యేకతల్ని అధ్యయనం చేస్తూ జడాత్మకతకు పోవద్దు. ప్రత్యేకతను అధ్యయనం చేయడం సాధారణత్వాన్ని పట్టుకోవడానికి భారతదేశంలోని వైరుధ్యాల్ని ప్రత్యేకతల్ని నిర్దిష్టంగా స్టడీ చేయడమెందుకంటే దేశంలో ఉన్న సాధారణత్వమేంటి? మొత్తం ప్రపంచ సంబంధంలో దీంట్లో వున్న సాధారణత్వం ఏంటి అనేది తెలుసుకోవడానికే మన దేశం ఒక్కదాన్నే కాకుండా దాని చుట్టూ వున్న దేశాలతో కూడా పోల్చి చూడాలి.

ఉన్న విరుద్ధ శక్తులు వాటి మధ్యనున్న సంబంధం ఆ వస్తువుకు ఆకృతినిస్తాయి. సారం యొక్క నిర్మాణ విధానం రూపం. వస్తువులోని అన్ని ధర్మాలు సారం.

ఒక రచనలో రూపం సారం రెండూ ఉంటాయి. సారాన్ని జీవితం అంటాం. భాషా, శైలీ, చిత్రణా ఇవన్నీ రూపం. సారం తనకు కావాల్సిన రూపాన్ని ఎన్నుకుంటుంది. పాట గానో, కవితగానో, గల్పికగానో సారం వ్యక్తీకరించబడుతుంది. మనుషుల్లో ఉండే సారాన్ని బట్టి వేర్వేరు రూపాలుగా కనబడతారు. స్త్రీలు చిన్నగా, పురుషులు పెద్దగా ఉండడానికి కారణాన్ని కూడా సారంలోనే వెతుక్కోవాలి. జీన్స్ తేడాల వల్ల అలా ఉంటారు.

ఉదాహరణకు : ఉత్పత్తి విధానంలోని-ఏ సమాజంలోని ఉత్పత్తి విధానమైనా-సారం ఆనాటి ఉత్పత్తి శక్తులు, రూపం ఉత్పత్తి సంబంధాలు. ఆ ఉత్పత్తి శక్తులే ఉత్పత్తి సంబంధాలను నిర్ణయిస్తాయి. అది బానిస ఉత్పత్తి సంబంధాలా పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలా అనేవి ఉత్పత్తి శక్తులు నిర్ణయిస్తాయి.

బానిస సమాజంలోనే కమ్యూనిస్టు సమాజంలో సంబంధాల్ని (రూపాన్ని) తీసుకురాగలమా? తీసుకురాలేం. ఉత్పత్తి శక్తులు అసాధారణంగా పెరుగుతే తప్ప ఆ రూపాన్ని తీసుకురాలేం. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి బట్టే దాని రూపాన్ని ఎంచుకుంటుంది. కాబట్టి ఏ సారమైనా ఏదో ఒక రూపం ద్వారానే వ్యక్తీకరించబడుతుంది. రూపం లేని సారం లేదు. సారం లేని రూపం లేదు. రూపం లేకపోవడమంటే వస్తువే లేనట్టు. సారం అంటూ ఉంటే ఏదో రూపంలో కనబడుతుంది.

కొన్నిసార్లు రూపం సారంగానూ, సారం రూపంగానూ మారుతుంది. ఒకసారి రూపంగా ఉన్నది మరోసారి సారంగా మారుతుంది. ఒకసారి సారంగా ఉన్నది మరోసారి రూపంగా మారుతుంది.

ఉదా: కేవలం ఉత్పత్తి విధానాన్నే తీసుకున్నప్పుడు ఉత్పత్తి శక్తులు సారం, ఉత్పత్తి సంబంధాలు రూపం అనేది స్పష్టంగానే అర్థమవుతుంది. ఇది ఏ సమాజంలోనయినా ఇలాగే ఉంటుంది. ఇప్పుడు సామాజిక ఆర్థిక వ్యవస్థను తీసుకుందాం-అది కేవలం ఉత్పత్తి విధానమే కాదు. దీంట్లో ఉపరితలముంటుంది. అంటే రాజ్యంతో సహా అనేక అంశాలు ఉంటాయి. ఉత్పత్తి విధానమూ ఉంటుంది. అంటే పునాదీ ఉపరితలం రెండూ ఉంటాయి. కాబట్టి ఆర్థిక వ్యవస్థనూ ఉత్పత్తి విధానాన్ని సమానం చేయొద్దు-అప్పుడు మనకు సామాజిక ఆర్థిక వ్యవస్థనే రూపం అవుతుంది. అంటే పెట్టుబడిదారి సమాజపు రూపం ఉత్పత్తి శక్తులూ, ఉత్పత్తి సంబంధాలూ కలిసి దీని సారం.

ఒక్క ఉత్పత్తి విధానాన్నే మనం పరిశీలించినపుడు ఉత్పత్తి సంబంధాలు రూపంగా ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థను తీసుకున్నప్పుడు ఉత్పత్తి సంబంధాలు సారంలోకి పోయాయి.

మరో ఉదాహరణ చూసుకుంటే మనమొక ప్రదర్శనను చూస్తాం. ఆ ప్రదర్శించిన తీరే మనల్ని బాగా ఆకట్టుకుంటుంది. ఆ ప్రదర్శన ద్వారా చెప్పదల్చుకున్న విషయం మన మనసులోకి పెద్దగా పోదు. ఆ సారాన్ని చెప్పడానికి ఆ రూపాన్ని ఎంచుకున్నట్టు, కానీ మనల్ని సారం పెద్దగా ఆకట్టుకోదు. రూపమే ఆకట్టుకుంటుంది. అంటే సారం స్థానాన్ని రూపం ఆక్రమించినట్టుగా చెప్పుకోవచ్చు.

ఏ వస్తువులోని సారమైనా అది దాని రూపాన్ని వెంట తీసుకొని వస్తుంది. ఆ తర్వాత ఆ సారం అంతర్గత వైరుధ్యాల వల్ల మార్పుకు లోను కావాల్సి వచ్చినప్పుడు దాని రూపమే దానికి ఆటంకంగా మారుతుంది. సారం చురుగ్గా, క్రియాశీలకంగా ఉంటుంది. దాని వేగాన్ని రూపం అందుకోలేదు. కొద్ది దూరం పోయాక సారం దాని రూపాన్ని తీసేసి వేరే రూపాన్ని తెచ్చుకుంటుంది. అపుడు వస్తువు కూడా మారిపోతుంది. దీనికి మంచి ఉదాహరణ ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలే! ఉత్పత్తి శక్తులకు తోడ్పడడం కోసమే ఉత్పత్తి సంబంధాలు ఉణికిలోకి వచ్చాయి. కొన్నాళ్లవి ఉత్పత్తి శక్తులకు



పన్నినపుడు నియంతృత్వాన్ని అమలు చేస్తాం. రెండు భిన్న పద్ధతులు అవలంభిస్తాం. రెండూ వైరుధ్యాలే కానీ పరిష్కరించే తీరులో తేడాలున్నాయి.

ప్రజల మధ్య వైరుధ్యాల్ని కూడా సకాలంలో పరిష్కరించకపోతే అవి శత్రుపూరితం అవుతాయి. మిత్రవైరుధ్యాల్ని కూడా శత్రుపూరిత వైరుధ్యాల్ని పరిష్కరించే తీరులో పరిష్కరిస్తే మిత్రవర్గం శత్రువర్గంగా మారుతుంది. క్యాడర్ మధ్య సమస్యలు సరిగా పరిష్కరించకపోతే పార్టీకి వ్యతిరేకంగా మారే ప్రమాదం వుంది.

## పరిమాణాత్మక మార్పు - గుణాత్మక మార్పు

వేర్వేరు వస్తువులకు వేర్వేరు గుణాలు ఉంటాయి. లోహానికి సాగే గుణం వుంటుంది. ఇంకా వేడి చేస్తే కరుగుతుంది. విద్యుత్తు ప్రసరిస్తుంది. ద్రవం ప్రవహిస్తుంది. ఇట్లా ఒక్కోదానికి ఒక్కో ప్రత్యేక గుణం ఉంటుంది. ఒక వస్తువు స్వభావాన్నీ, ప్రత్యేకతనూ వ్యక్తం చేసే ధర్మాల మొత్తాన్నీ గుణం అంటాం. ధర్మాలూ, సైజులూ పరిమాణంలో వ్యక్తమవుతాయి. గుణం మారడం వల్ల వస్తు ధర్మాలు మారుతాయి. కనుక మొత్తంగా వస్తువే మారిపోతుంది. ఆ గుణం ఏదో ఒక పరిమాణంలోనే ఉంటుంది. కనుక గుణం పరిమాణం కల్సే వుంటాయి. ఒక్కోగుణం యొక్క పరిమాణాన్ని ఒక్కోరకంగా చెప్తాం. ద్రవాన్ని లీటర్లలో చెప్తాం. సమాజాన్ని ఉత్పత్తి శక్తుల అభివృద్ధి సంబంధంలో చెప్తాం. లోహాన్ని - సాంద్రతనూ, గట్టితనాన్నీ - పరిమాణంలోనే చెప్తాం. నీరు $100^{o}$ దగ్గర మరుగుతుందని చెప్తాం అంటే దాని ధర్మాన్ని పరిమాణంలోనే చెప్తున్నాం. గుణం, పరిమాణం ఒకే వస్తువు యొక్క రెండు పార్శ్వాలు అంటే గుణం లేకుండా పరిమాణం లేదు. పరిమాణం లేని గుణం లేదు. అయితే వస్తువు అస్తిత్వం గుణంతోనే ముడిపడివుంటుంది. గుణం మారనంత వరకూ పదార్థపు అస్తిత్వానికి సమస్యరాదు. అంటే గుణం మారనంత వరకూ నీరు నీరుగానే ఉంటుంది. గుణం మారితే నీరు మంచు గడ్డగానో, నీటి ఆవిరిగానో మారుతుంది. అంటే నీటి అణువులను బంధించే వత్తిడిలో మార్పు వస్తే దాని ధర్మాలు మారి గుణం మారుతుంది. పరిమాణం మారినంత మాత్రాన వస్తువు అస్తిత్వానికి ఏ సమస్యా రాదు.

వస్తువు అభివృద్ధి రెండు రకాలుగా జరుగుతుంది. మొదటి దశ పరిమాణాత్మక మార్పు. రెండవ దశ గుణాత్మక మార్పు. మొదటి దశలో వస్తువు పరిమాణంలో మార్పు వస్తుంటుంది. నీరును తీసుకుంటే దాన్ని వేడి చేస్తూవుంటే దాని ఉష్ణోగ్రతలో మార్పు వస్తూంటుంది. ఒక దశకు చేరిన తర్వాత నీటి ఆవిరిగా మారుతుంది. అంటే పరిమాణాత్మక మార్పు గుణాత్మక మార్పుగా రూపం తీసుకుంటుంది. సమాజాన్ని తీసుకుంటే ఉత్పత్తి శక్తులు పెంపొందే క్రమంలో ఒక దశలో అవి బానిస సమాజానికి సరిపడేలా వుంటాయి. ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందితే భూస్వామ్య సమాజానికి దారితీస్తుంది. మరింత అభివృద్ధి చెందితే పెట్టుబడిదారీ సమాజానికి దారి తీస్తుంది. ఇంకా అభివృద్ధి చెందితే సోషలిస్టు సమాజం వస్తుంది. అంటే ఇక్కడ అభివృద్ధి అనేది మొదట పరిమాణాత్మకంగా జరిగింది. ఒక దశకు చేరాక అది గుణాత్మకంగా మారింది. ప్రకృతిలో ఏ అభివృద్ధి అయినా ఇలాగే జరుగుతుంది. పరిమాణాత్మక మార్పు గుణాత్మక మార్పుకి దారితీస్తుంది. అయితే అన్ని గుణాత్మక మార్పులూ అభివృద్ధికరమైనవి కాదు. ఆ మార్పుదిశ పురోగమనం వైపుంటే అది అభివృద్ధికరమైనది అది తిరోగమనం వైపుంటే అది అభివృద్ధి నిరోధకమైనది. ఆ వస్తువులోని అభివృద్ధి గుణాత్మక మార్పు ద్వారా స్పష్టంగా అర్థమవుతుంది.

మన గెరిల్లాజోన్స్‌లో మన బలం రోజురోజుకూ పెరుగుతుంది. నిర్మాణాలు పెరుగుతాయి. ప్లటూన్లు, కంపెనీలూ పెరుగుతాయి. ఈ పెరగడం ఇలాగే ఉండిపోదు. పెరిగి పెరిగి గెరిల్లా జోన్ గానో

స్థావర ప్రాంతంగానో మారుతుంది. అంటే గుణమే మారిపోయింది.

47 తర్వాత దేశంలో వైరుధ్యాలు పెరిగి పెరిగి 67 లో నక్సల్బరీ బద్దలైంది. నక్సల్బరీ పోరాటం ఒక్కసారే రాలేదు. పరిమాణాత్మక మార్పులు వస్తూ వస్తూ నక్సల్బరీ రూపం తీసుకున్నాయి. ప్రజలు అప్పటి దాకా సమస్యల్ని పరిష్కరించుకునే తీరు నక్సల్బరీతో మారింది. ప్రజలకు ఒక కొత్త దారి దొరికింది. ఇదొక గుణాత్మకమైన అభివృద్ధి.

పరిమాణాత్మక మార్పు గుణాత్మక మార్పుగా రూపం తీసుకునే పాయింట్‌ను నోడల్ పాయింట్ అంటాం. సాధారణంగా ఈ నోడల్ పాయింట్ అనేది ప్రకృతి విజ్ఞాన శాస్త్రాల్లో వస్తుంది. అది మన గతితార్కిక నియమాలకు కూడా వర్తిస్తుంది. అంటే ఒక వస్తువులో పరిమాణాత్మక మార్పు అనేది నిరంతరమూ వుండదు. నోడల్ పాయింట్ దగ్గర గుణాత్మక దశను చేరుకుంటుందనేది అనేక శాస్త్ర పరిశోధనల్లో తేలింది. ఇది మన నియమాలకూ వర్తిస్తుంది.

పరిమాణాత్మక మార్పు సాపేక్షికంగా నెమ్మదిగా, దీర్ఘకాలం పాటు, స్పష్టంగా కనపడేదిగా వుంటే గుణాత్మక మార్పు వేగంగా గెంతు రూపంలో స్పష్టంగా అర్థమయ్యేలా ఉంటుంది.

పరిమాణాత్మక మార్పుకూ గుణాత్మక మార్పుకూ మధ్య గతితార్కిక సంబంధం వుంటుంది. అంటే పరిమాణం పెరిగి గుణానికి దారితీస్తే గుణం మళ్లీ పరిమాణాత్మక మార్పుకు దారి తీస్తుంది. మన ఉద్యమాన్ని తీసుకుంటే 85-89 కాలంలో ప్రభుత్వం మనపై అణచివేతను ప్రయోగించింది. ఆ కాలంలో మనం నష్టపోతూనే తిరిగి బలం పుంజుకుంటూనే 89 కల్లా మనం ఆ దాడిని నిర్వీర్యం చేసే దశకు చేరుకున్నాం. అంటే పరిమాణాత్మకంగా వాటి దాడిని నిర్వీర్య పరచగలిగాం. 90కి మనకు వెసులుబాటు అనే గుణాత్మక అవకాశం వచ్చింది. అంటే 89 వరకూ పెరుగుతూ వచ్చిన మన బలం ఒక గెంతును తీసుకున్నది. ఈ దశలో అది ఒక్క సం॥రమే కావచ్చు ఉద్యమం బాగా అభివృద్ధి చెందింది. దీనివల్ల 90 తర్వాత మన మీదకు బి. ఎస్. ఎఫ్ వచ్చినపుడు మనం తీవ్రంగా ప్రతి ఘటించగల్గినం. ఈ ప్రతిఘటన 85-89ల కాలంలోని ప్రతిఘటనతో పోలిస్తే చాలా మెరుగ్గా వుంది. ఈ నూతన దశ పరిమాణాత్మకంగా మరింత పెరుగుతూ ఎక్కడో మళ్లీ గుణాత్మక మార్పుకి దారి తీస్తుంది.

## అభావం అభావం చెందుట

ఈ నియమం రెండు అభివృద్ధి దశల మధ్య సంబంధాన్నీ, పాతకూ కొత్తకూ మధ్య సంబంధాన్నీ, అభివృద్ధి సాధారణ దశనూ, ధోరణినీ వ్యక్తం చేస్తుంది. ఒక రకంగా వస్తువులో వున్న అంతర్గత వైరుధ్యపు పరిష్కారమే అభావం. పాతది అభావం చెందుతుంది అంటే తెలియకుండా పోతుంది. ప్రకృతిలోని అన్ని పరిణామాలు కూడా అభావం చెందడం అనే క్రమం ద్వారానే ముందుకు పోతాయి. పాతది అభావం చెంది కొత్తది ముందుకు పోతుంది. పాతది అభావం చెందడమంటే పాతది మొత్తం నశిస్తుందని కాదు. పాత దాంట్లో అభివృద్ధి నిరోధకరమైనవి నశిస్తాయి. అభివృద్ధి కరమైనది కొత్త దాంట్లోకి వెళ్లిపోతుంది. ఉదా:- బానిస సమాజంలోనే నగరాలలో సరుకు ఉత్పత్తి, మారకం అనేది ఉనికిలోకి వచ్చింది. ఇవి ఆ తర్వాత భూస్వామ్య సమాజంలోకి పోయాయి. ఆ తర్వాత పెట్టుబడి సమాజంలోకీ పోయినాయి. అయితే పోవడం అనేది అదే వేగం, అదే స్థాయిలో పోవు. బానిస సమాజంలోని సరుకు ఉత్పత్తి, మారకం, భూస్వామ్య సమాజంలో బాగా పెరిగింది. పెట్టుబడిదారి సమాజంలో అసాధారణ స్థాయిలో పెరిగింది. అంటే అభావం చెందుతున్న దాంట్లోంచి ముందుకు వెళ్తోన్న అంశం మరింత ఉన్నత స్థాయిలో వెళ్తుంది. అయితే పాతదాంట్లోంచి కొత్తదాంట్లోకి పోయేవన్నీ అభివృద్ధి కరమైనవి కావు. బానిస సమాజంలో ఉన్న రెండు వర్గాలు భూస్వామ్య సమాజంలో అర్ధ



బానిసలు భూస్వాములుగా మారారు. ఇక్కడ బానిస యజమానులు వెనక్కిపోయారు. అంటే అభివృద్ధి చెందే శక్తులే ముందుకు పోతాయి. అయితే ముందుకు పోయే అంశాలన్నీ కొత్త సమాజ అభివృద్ధికి తోడ్పడేవిగానే ఉండవు. పురోగతిని అడ్డుకునేవిగానూ ఉంటాయి. కొన్ని నెగెటివ్ అంశాలు కూడా ముందుకు పోతాయి. పెట్టుబడిదారీ సమాజం నుండి సోషలిస్ట్ సమాజంగా మార్పు తీసుకున్నప్పుడు పెట్టుబడుదారుల ఫ్యాక్టరీలూ, వాళ్ల ఆస్తులు కొత్త సమాజంలోకి వెళ్తాయి. అవి నూతన సమాజానికి ఉపయోగకరమైనవి. వాటితో పాటు వాళ్ళ సంస్కృతి సాంప్రదాయాలు, భావజాలం కూడా ముందుకు పోతాయి. పెట్టుబడీదారీ వర్గం భౌతికంగా ఓడిపోయినప్పటికీ వాళ్ల భావజాలం ముందుకు పోతుంది. ఇవి నూతన సమాజానికి చెడును చేసే నెగెటివ్ అంశాలు. కొన్ని పునరావృతం అవుతాయి. ఒక దశ నుండి మరోదశకు పోయినపుడు అభావం చెందిన అంశం మళ్లీ పునరావృతం అవుతుంది. ఆదిమ సమాజంలోని సమిష్టి యాజమాన్యం బానిస సమాజంలో అభావం చెందింది. మళ్లీ సోషలిస్ట్ సమాజంలో పునరావృతం అయింది. అయితే అది అదే రూపంలో కాకుండా వున్నత రూపంలో వస్తుంది. అందుకే అభివృద్ధి శంఖావర్త రూపంలో ఉంటుందనుకుంటున్నాం.

పాతది నశించి కొత్తది ముందుకు పోతుందనీ, పాతది మొత్తం నశించకుండా అందులో అభివృద్ధికరమైనది ముందుకు పోతుందనీ, కొన్ని అభివృద్ధికి ఆటంక పరిచే అంశాలు కూడా ముందుకు పోతాయనే పునరావృతం అయ్యేవి మరింత అభివృద్ధికరంగా పునరావృతం అవుతాయనీ, పురోగమన దిశలోనే అది ముందుకు పోతుందనీ అభావం చెందడమనే నియమం చెప్తుంది. పాతదాన్ని అభావం చెందించినది తిరిగి అభావం చెందుతుంది బానిస యజమానులని భూస్వాములు అభావం చెందించారు. భూస్వాముల్ని పెట్టుబడిదారులు అభావం చెందించారు. పెట్టుబడిదారుల్ని కార్మికులు అభావం చెందించారు. కార్మికులు కూడా అభావం చెందుతారు. అంటే అభావం చెందించినది స్థిరమైనదేమీ కాదు. అది కూడా తిరిగి అభావం చెందుతుంది. అభావాలన్నీ అభివృద్ధికరమైనవి కావని దృష్టిలో పెట్టుకోవాలి.

## భౌతికవాద గతి తర్కపు మౌలిక తాత్విక భావనలు (మౌలికేతర నియమాలు)

ఇప్పటి వరకూ చెప్పుకున్న భౌతిక వాద గతితర్క మౌళిక నియమాలతో పాటు, తాత్విక భావనలు కూడా విషయాన్ని మరింతగా అర్థం చేసుకోవడానికి తోడ్పడుతాయి. ఏ శాస్త్రంలోనైనా ప్రధాన నియమంతోపాటు వాటికి అనుబంధంగా మరికొన్ని నియమాలు ఉంటాయి. తత్వశాస్త్రంలో కూడా గతితార్కిక నియమానికి సంబంధించిన మూడు ప్రాథమిక నియమాల్ని మాట్లాడుకున్నాం. కొన్ని ముఖ్యమైన ప్రాథమికేతర నియమాల్ని వాటిమధ్య ఉండే అంతస్సంబంధాన్నీ చెప్పుకుందాం. ఇవి ఆరు

1. **విశ్వజనీనత ప్రత్యేకత –** (వైరుధ్యాల్లో భాగంగా చర్చించాం).

2. **సారం – రూపం :**

ఒక వస్తువులో పనిచేస్తున్న మొత్తం ప్రధాన వైరుధ్యాలన్నీ ఆ వస్తువు సారం అవుతాయి. సారంలోని నిర్మాణ విషయాలు, సారంలోని వివిధ అంశాలు ఒక దానితో, ఒకటి అనుసంధానించబడి ఉంటుందనేది రూపం. మనిషిలో అనేక రకాల చలనాలుంటాయి. జీవ చలనం, రసాయనిక చలనం, యాంత్రిక చలనం ఉన్నాయి. చలనాలన్నీ కలిసి మనిషి సారం. రూపం ఆ వస్తువులో సారపు నిర్మాణాన్ని తెలియజేస్తుంది. స్పటికాలను పరిశీలిస్తే చిన్నవి తీసుకున్నా పెద్దవి తీసుకున్నా ఒకే రూపంలో కనిపిస్తాయి. ఎందుకంటే వాటి నిర్మాణ విధానం వాటి సారం నుంచే నిర్ణయమవుతుంది. వస్తువులో

పెట్టుబడిదారులు జాగ్రత్త పడి ఉత్పత్తిని తగ్గిస్తారు. దీనిలో ఆవశ్యకత యాదృచ్ఛికత రెండూ ఉన్నాయి.

సరుకులు అమ్ముడు పోకపోవడమనేది పెట్టుబడిదారుల కోణం నుండి చూసినపుడు యాదృచ్ఛికత. మొత్తం వ్యవస్థ నుండి చూసినపుడు అది అనివార్యత. అంటే పెట్టుబడిదారీ విధానంలో ఉత్పత్తి అరాచకంగా ఉంటుంది కనుక అది అనివార్యం. దాని ఫలితం వ్యక్తిగత కోణం నుంచి చూస్తే ఏ పెట్టుబడిదారుడు నష్టపోతాడు అనేది యాదృచ్ఛికత. కానీ ఎవడో ఒకడు నష్టపోవడమన్నది ఆవశ్యకత అంటే మొత్తం వ్యవస్థ సంబంధంలో చూస్తే అది ఆవశ్యకత. విలువ నియమం కొంత మందిని నష్టపరిచి కొంత మందికి లాభం చేకూర్చే యాదృచ్ఛిక ఘటనలుగా వ్యక్తమయి ఆవశ్యకతగా మారుతుంది.

మరొక ఉదాహరణ : విప్లవ పరిస్థితిని తీసుకుందాం సమాజంలో సంక్షోభం వుంది. ఒక పెట్టుబడిదారుని ఫ్యాక్టరీలో కార్మికులు పోరాటం చేస్తారు. ఆ పెట్టుబడిదారుడికి ఆ పోరాటమనేది ఒక యాదృచ్ఛిక ఘటన. కానీ మొత్తం సామాజిక పరిస్థితిలో భాగంగా చూస్తే ఆ పోరాటం ఆవశ్యకత అవుతుంది. కాబట్టి సమాజం యొక్క ఆవశ్యకత అనేక యాదృచ్ఛిక ఘటనల ద్వారా క్రమంగా అమల్లోకి వస్తుంది. యాదృచ్ఛిక ఘటనల ద్వారా మాత్రమే అమల్లోకి వస్తుంది. కాబట్టి ఆవశ్యకతకు యాదృచ్ఛికత అనుబంధంగా ఉంటుందనేది అర్థమవుతుంది.

**అవకాశం – వాస్తవస్థితి :**

వస్తువు అభివృద్ధి క్రమంలో విరుద్ధాంశాలుంటాయని చెప్పుకున్నాం. ఆ విరుద్ధాంశాలలో ఒకటి అభివృద్ధి చెందుతుంది. ఒకటి క్షీణిస్తుంది. ఒకటి పాతది, ఒకటి కొత్తది. కొత్తది అభివృద్ధి చెందే క్రమంలో అవకాశాన్ని బట్టి ఆ వస్తువు ఎటువైపు పోతుందో, ఆ వస్తువు ఏ మార్పు తీసుకుంటుందో చెప్తాం. పెట్టుబడిదారీ విధానంలో కార్మికవర్గం పురోగమన శక్తి. పెట్టుబడిదారీ వర్గం క్షీణించే శక్తి. ఈ అవకాశాన్ని బట్టి ఈ సమాజం సోషలిస్ట్ సమాజం వైపు పోతుందని చెప్తాం. సామాజిక ఉత్పత్తి జరుగుతుంది గానీ అది వ్యక్తుల చేతుల్లో ఉంది. సామాజిక ఉత్పత్తికి సమిష్టిస్వామ్యమే సరైనది కాబట్టీ, ఆ అవకాశం వుంది కాబట్టీ సోషలిజం వైపు ప్రయాణముంటుందని చెప్తాం. కానీ అవకాశాలన్నీ వాస్తవాలయితాయా? ప్రపంచ పరిస్థితి గురించి చెప్పేటప్పుడు, సామ్రాజ్యవాదం సంక్షోభంలో ఉందనీ వెనుకబడిన దేశాలన్నింటిలో విప్లవం వచ్చే అవకాశముందనీ చెప్తాం. కానీ అన్నిచోట్ల అది వాస్తవ రూపం తీసుకోకపోవచ్చు.

ఉదా: ఏ జీవకణమైనా పూర్ణ జీవిగా మారే అవకాశం ఉంది. అయితే ప్రతి జీవకణమూ ఖచ్చితంగా పూర్ణజీవి అవుతుందని చెప్పలేం.

20 కోడిగుడ్లూ పిల్లలుగా మారే అవకాశం ఉంది. కానీ అన్ని గుడ్లూపిల్లలుగా మారకపోవచ్చు. భౌతిక పరిస్థితుల్ని బట్టి వాస్తవ రూపం తీసుకుంటాయి.

అవకాశాల్లో వాస్తవ అవకాశాలూ, భావనాత్మక అవకాశాలూ ఉన్నాయి. రేపో మాపో అమలయ్యేదాన్ని వాస్తవావకాశం అంటాం. చారిత్రక క్రమాన్ని పరిశీలించి ఇలా కూడా జరిగే అవకాశముందని చెప్పడాన్ని భావనాత్మక అవకాశం అంటాం. వెంటనే కాకపోయినా సుదూర కాలంలోనయినా జరిగే అవకాశం ఉన్నదే భావనాత్మక అవకాశం. అంటే అభివృద్ధి క్రమాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటూ తక్షణమే జరగబోయే మార్పులేంటో చెప్పగలగడమే కాక వాటి తర్వాత మరింత ముందుకు పోతే ఏం జరిగే అవకాశముందో కూడా చెప్పగలగడాన్ని భావనాత్మక అవకాశమనవచ్చు. ఇది శాస్త్రీయ పునాదుల మీద నిలబడుతుంది.

ఉదా: రష్యా చంద్రమండలంపైకి పోవడాన్ని చాలా ముందుగానే వూహించారు. దీన్ని భావనాత్మక



ప్రోత్సాహకరంగానే ఉంటాయి. ఆ తర్వాత అవి ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి ఆటంకంగా మారుతాయి. అప్పుడు ఉత్పత్తి శక్తులు వాటిని తోసేసి కొత్త ఉత్పత్తి సంబంధాలను తెచ్చుకుంటాయి. ఇక్కడ ఉత్పత్తి శక్తుల స్థాయి కూడా మారిపోతుంది. అంటే మొత్తంగానే వస్తుగుణం మారిపోతుంది.

## 3. అంతస్సారం – దృగ్గోచరం :

అంతస్సారం ఒక వస్తువులో అత్యంత నిలకడైనట్టి మూల పదార్థాలను సంబంధాలను వ్యక్తం చేస్తుంది. దాని అస్తిత్వ విధానపు స్థిరత్వాన్నీ, అభివృద్ధినీ నిర్ణయించేటటువంటి మౌళికమైన సంబంధమిది.

సుళువుగా చెప్పుకోవాలంటే ఒక వస్తువులో వున్న మౌళికమైన వైరుధ్యాల మొత్తం. వస్తువులో ఉన్న మౌళికేతర వైరుధ్యాలు కాకుండా, దాని అస్తిత్వానికీ, దాని మార్పుకూ ప్రధానంగా తోడ్పడేటి ముఖ్యమైన వైరుధ్యాల మొత్తమే అంతస్సారం. సారం ఇంకా విశాలమైనది. అందులో మరికొన్ని అంశాలను కలుపుకుంటుంది. అంతస్సారమే వస్తువు అభివృద్ధికి ప్రధానంగా తోడ్పడుతుంది. అంతస్సారం వస్తువు యొక్క బాహిర సంబంధాలలో వ్యక్తమవుతుంది. బహిర లక్షణాలు, ధర్మాలలో కన్పిస్తుంది.

అంతస్సారం వ్యక్తమయ్యే రూపమే దృగ్గోచరం. అయితే అంతస్సారం పూర్తిగా దృగ్గోచరంలో వ్యక్తం కాదు. ఒకవేళ అలా వ్యక్తమయితే మన పరిశీలనకూ జ్ఞానానికీ ద్వారాలు మూసేసుకున్నట్టే కాబట్టి ఏ వస్తువూ, ప్రక్రియల అభివృద్ధి క్రమంలోనయినా కొంత మాత్రమే అంతస్సారానికి సంబంధించిన విషయాన్ని అది చూపెడుతుంది. ఒక్కోసారి పూర్తిగా తప్పుడుగా కూడా చూపెడుతుంది. అందుచేత కేవలం దృగ్గోచరాన్ని మాత్రమే చూసి అంతస్సారంలోని ముఖ్యమైన విషయాలనూ, వైరుధ్యాలనూ కనిపెట్టలేం. ఉదా: సూర్యుడు భూమి చుట్టూ తిరుగుతున్నట్టు కనిపిస్తుంది. ఇది దృగ్గోచరం. కానీ వాస్తవమేంటీ? భూమి సూర్యుడి చుట్టూ తిరుగుతుంది. ఇది అంతస్సారం.

బూర్జువా ప్రజాస్వామ్యాలున్నాయి. ప్రజలు ఎన్నుకున్న ప్రజాస్వామ్య ప్రభుత్వాలని చెబుతుంటారు. చాలామంది నమ్ముతారు. ఇది దృగ్గోచరాంశం. అంతస్సారమేంటి? ప్రజాస్వామ్య మనిపించుకోవడం కోసమే ఈ ఎన్నికలూ, పార్లమెంటూ, అసెంబ్లీల నాటకం. వాస్తవ శక్తి వాళ్ల సైన్యంలో ఉంది, వాళ్ళ మతంలో ఉంది, వాళ్ళ తప్పుడు చదువుల్లో ఉంది. మొత్తంగా చూసుకుంటే ప్రజల మీద నియంతృత్వమే ఉంటుంది. బూర్జువా వర్గానికి మాత్రమే ప్రజాస్వామ్యం ఉంటుంది. ఇది మనకు అర్థం కావాలంటే దృగ్గోచరం మీద ఆధారపడలేం. అంతస్సారాన్ని పరిశీలించడం ద్వారానే ఇది అర్థమవుతుంది.

అందుకే ఈ తాత్విక భావన చాలా ముఖ్యమైనది. మన పరిశీలనా పద్ధతికి సంబంధించిన ముఖ్యమైన విభాగమిది. కనిపించే దానితో మొదలై ముందుకు ప్రయాణిస్తూ అస్తిత్వానికి సంబంధించిన వాస్తవమైన అంశాలను కనుక్కోగలం.

భూ భ్రమణాన్ని చూసుకున్నా భూమి తన చుట్టూ తాను తిరుగుతున్నట్టు కనపడదు. కానీ దాని అంతస్సారమది.

పెట్టుబడిదారీ సమాజంలో పెట్టుబడికీ శ్రమశక్తికీ మధ్య సంబంధం సమాన విలువల మారకంగా కనబడుతుంది. అంటే శ్రమకు తగిన వేతనంగా కనబడుతుంది. ఇది దృగ్గోచరం. కానీ పెట్టుబడికీ, శ్రమకూ మధ్య సమాన మారకమే జరుగుంటే పెట్టుబడిదారీ వ్యవస్థ ఉణికే ఉండదు. దీని అంతస్సారం అదనపు విలువ. ఈ ముఖ్యమైన వైరుధ్యాలను పరిశీలిస్తే తప్ప ఈ అంతస్సారం అర్థం కాదు. రూపానికీ, దృగ్గోచరానికీ తేడావుంది. రూపం నిర్మాణ విధానం, బయటికి కన్పించే ఆకృతే కాదు.

దృగ్గోచరం అనేది బయటికి కన్పించే సంబంధాలు.

ఈ భావన ఏ విషయాన్నైనా పరిశీలించడానికి దానిలోతుల్లోకి వెళ్ళడానికి వస్తువు అస్తిత్వపు మార్పుకు సంబంధించిన దాన్ని పట్టుకోవడానికి తోడ్పడుతుంది. అంతస్సారం నుంచే సారాన్ని పట్టుకోగలం ఎందుకంటే సారం ఇంకా విశాలమైంది. మనం ఒక గ్రామాన్ని పరిశీలించాలన్నప్పుడు మొదట దృగ్గోచర విషయాల్ని పరిశీలిస్తాం. అంటే జనాభా ఎంత? ఏం కులాలున్నాయి? ఇండ్లు ఎలా ఉన్నాయి? భూములెలా ఉన్నాయి? మొదలైన విషయాలు పరిశీలిస్తాం. ముందు మౌళిక వైరుధ్యాలను పట్టుకొని ఆ తర్వాత మౌళికేతర వైరుధ్యాల్ని పట్టుకుంటాం. మౌళిక వైరుధ్యాల్ని పట్టు కోవడమంటే అంతస్సారం పట్టుకున్నట్టే. మౌళిక వైరుధ్యాల్ని కూడా అధ్యయనం చేయడం ద్వారానే సారం దొరుకుతుంది. ఒక వస్తువు గురించి మొత్తం తెలుసుకోవడమంటే సారాన్ని తెలుసుకోవడం. కానీ వస్తువును మార్చడానికి దాని అంతస్సారాన్ని పట్టుకోవడం ముఖ్యం. అనేక వైరుధ్యాలలో ప్రధాన వైరుధ్యాన్ని పట్టుకోవడం ఎలా అవసరమో అంతస్సారాన్ని పట్టుకోవడం అంతే ముఖ్యం. అంతస్సారాన్ని పట్టుకోవడానికి దృగ్గోచరం ద్వారానే ప్రయాణిస్తాం. అయితే దృగ్గోచర అంశాలతోనే అంతస్సారాన్ని పట్టుకోలేము. దానితో మొదలవుతామంతే కనిపించే విషయాల నుంచి అనుభూతి జ్ఞానాన్ని పొంది దాన్ని తర్కబద్ధ జ్ఞానంగా మార్చుకొని అంటే అనిర్దిష్ట భావాలుగా మల్చుకొని అటువైపుపోగలం. అంటే ఒక గెంతు ద్వారానే పోగలం. దృగ్గోచరం నుండి అంతస్సారానికి సరళరేఖలో పోలేం. అనేకసార్లు బయట దృగ్గోచర విషయాలు కన్పించినపుడు వాటి బాహిర సంబంధాలు మనకు మళ్ళీ, మళ్లీ తటస్థ పడుతున్నప్పుడు వీటిలో నుండి ఆ వస్తువుకు సంబంధించిన ఒక గుణాత్మకమైన, ఒక బాహిర జ్ఞానాన్ని అనుభూతి జ్ఞానాన్ని పొందుతాం. దాన్ని తర్కబద్ధ జ్ఞానంగా, సిద్ధాంతంగా అభివృద్ధి చేస్తే తప్ప అంతస్సారాన్ని పట్టుకోలేము. అంతస్సారం అంత సుళువుగా దొరకదు. పెట్టుబడిదారీ సమాజంలో కార్మికుల పేదరికం కనబడుతుంది. పెట్టుబడిదారులు ఆస్తులు పోగేసుకోవడం కనబడుతుంది. ఈ దృగ్గోచరాంశాన్ని పట్టుకొని ప్రయాణిస్తే అదనపు విలువ అర్థమవుతుంది.

**దృగ్గోచరానికీ రూపానికీ తేడా :**

దృగ్గోచరంలో బయటికి అన్నీ కనబడుతాయి. పెట్టుబడిదారి సమాజాన్ని తీసుకుంటే పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు కనబడుతాయి. పెద్ద పెద్ద భవంతులు కనబడుతుంటాయి, పెట్టుబడిదారుల ఆస్తులు కనబడుతూ ఉంటాయి. మహా నగరాల్లో మురికి వాడలుంటాయి. మురికి కాలువలుంటాయి. ఈ దృశ్యాలన్నీ కనబడుతుంటాయి. ఇవన్నీ దృగ్గోచరం. కార్మికులు ఫ్యాక్టరీల్లో పని చేస్తుంటే ఎంతో కొంత వేతనం వస్తుంది. ఫ్యాక్టరీలు పని కల్పించాయనుకుంటారు. ఫ్యాక్టరీల ముందు రోజు వారి వేతనం కోసం పనిచేసే కార్మికుల క్యూలు ఉంటాయి. తొక్కిసలాట ఉంటుంది. ఇవన్నీ పైకి కనిపించే దృగ్గోచరాలు. రూపంలో కంటికి కనిపించడమూ అనుభూతులకు అందడమూ అనేది ముఖ్యం కాదు. వస్తువులోని సారం రూపాన్ని తెచ్చుకుంటుంది. ఉదాహరణకు : ఉత్పత్తి సంబంధాల రూపం అని చెప్పుకుంటాం. ఇందులో ఉన్నవన్నీ పైకి కనిపించవు అంటే కనబడడమూ కనబడకపోవడమూ అనేది ప్రధానమైన విషయం కాదు. ప్రతి సారానికి ప్రత్యేకమైన నిర్మాణ రూపం వుంటుంది.

**కారణం – కార్యం**

ఏ కార్యమైనా ఏదో ఒక కారణంతోనే వ్యక్తమవుతుంది. మనకు కనిపించే వస్తువుగానీ, దృగ్గోచరం గానీ ఏదో ఒక పరిస్థితి నుంచో ఏదో ఒక కారణం నుంచో ఉత్పన్నమవుతుంది. అణచివేత తిరుగుబాటుల్లో ముందు అణచివేత జరుగుతుంది. తర్వాత తిరుగుబాటు జరుగుతుంది. అంటే



తిరుగుబాటు అనే కార్యం అణచివేత అనే కారణం నుండి ఉత్పన్నమవుతుంది. మేఘాలు ఏర్పడ్డమూ, పీడనం తగ్గడమూ వంటి కారణాలు వర్షానికి దారితీస్తాయి. పంట రావడానికి దానికి కావల్సిన గింజ విత్తడం కారణమవుతుంది. ఈ కార్యాకారణ సంబంధం సార్వత్రికమైంది. వస్తుగతమైనది. కార్యాకారణాలు తమ స్థానాల్ని మార్చుకుంటాయి. కారణం కార్యానికి దారి తీస్తుంది. తిరిగి ఆ కార్యం కారణంగా మారుతుంది. ఉదాహరణకు అనావృష్టి కారణంగా పంట నష్టం జరుగుతుంది. పంట నష్టం కారణంగా కరువు ఏర్పడుతుంది. అంటే ఈ పంట నష్టం అనేది అనావృష్టికి కార్యమవుతుంది, కరువుకు కారణమవుతుంది. కరువు మూలంగా కరువు పోరాటాలు జరుగుతాయి. పంట నష్టానికి కార్యమయిన కరువు, కరువు పోరాటాలకు కారణమౌతుంది. ఈ కార్యాకారణాలు వస్తువు స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి తోడ్పడవు. ఇవి వాస్తవ సంబంధాలన్నింటినీ వ్యక్తం చేయలేవు. అంటే అసలే చేయలేవని కాదు. పూర్తిగా చేయలేవని.

ఉదా: అధికోత్పత్తి సంక్షోభం వస్తుంది. దీనివల్ల ఫ్యాక్టరీలు మూతపడతాయి కార్మికులు నిరుద్యోగులవుతారు. ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తుంది. అధికోత్పత్తి సంక్షోభం కార్మికున్ని నిరుద్యోగుల్ని చేస్తుంది. ఇది కార్యాకారణ సంబంధం. పెట్టుబడి దారీ సమాజపు ఒకానొక దుష్ఫలితాన్ని ఇక్కడ కార్యాకారణ సంబంధం వ్యక్తం చేసింది కానీ మొత్తం పెట్టుబడిదారీ సమాజాన్ని వ్యక్తం చేయలేదు. వికాస దశలో మళ్లీ కార్మికులకు ఉద్యోగాలొస్తాయి. పెట్టుబడిదారీ విధానం కోలుకోవడం కారణంగా ఇది జరుగుతుంది. పెట్టుబడిదారి విధానంలో ఇది కూడా ఒక భాగం. దీన్నుంచే మనం పెట్టుబడిదారీ విధానమే ఉద్యోగావకాశాల్ని కల్పిస్తుంది అనే అంచనాకు వచ్చే అవకాశం వుంది. కార్యాకారణ సంబంధం తన కారణాన్ని మాత్రమే చూస్తుంది. మొత్తం అన్ని కారణాల సంబంధాన్ని చూడదు.

**ఆవశ్యకత–యాదృచ్ఛికత :**

ఏదో ఒకటి సంభవించడానికి కావల్సిన పరిస్థితులు ఉన్నాయనేదాన్ని ఆవశ్యకత తెలియజేస్తుంది. కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో కొన్ని నిర్దిష్ట సంబంధాలు లేదా ధర్మాలు అనివార్యంగా ఆవిర్భవించడాన్ని సూచిస్తుంది.

ఉదా: సామ్రాజ్యవాదం ఫలితంగా వెనుకబడిన దేశాలు ఏర్పడ్డాయి. ఈ వెనుకబడిన దేశాలకు సామ్రాజ్యవాదానికి మధ్యన ఒక ఆర్థిక సంబంధం ఏర్పడింది. దీనివల్ల సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వెనుకబడిన దేశాల్లో జాతీయ విప్లవాలు రావడానికి కావలిసిన ఆవశ్యకత ఏర్పడింది. అంటే జాతీయ విప్లవానికి కావల్సిన అంతస్సారం ఉంటుందక్కడ. ఇది ఆవశ్యకతను తెలియజేస్తుంది.

వాతావరణంలో కొన్ని పరిస్థితులు ఏర్పడి వర్షపు ఆవశ్యకతను వ్యక్త పరుస్తాయి. ఎదుగుతున్న ఉద్యమం దానికవసమయ్యే రాజకీయ, సైద్ధాంతిక అధ్యయనాల్ని పెంచుకోమని డిమాండ్ చేస్తుంది. సైద్ధాంతిక అధ్యయనం అనేది ఆవశ్యకత. ఆవశ్యకత దాని అంతర్గత కారణాలతో ముడిపడి వుంటుంది.

యాదృచ్ఛికతకు అది అవసరం లేదు. వడగళ్ళ వానపడినపుడు పంటనష్టం జరుగుతుంది. ఆ పంటకు వడగళ్లవాన అనేది యాదృచ్ఛికం. ఎందుకంటే ఆ పంట మాత్రమే నాశనం కావాల్సిన అవసరం లేదు. కానీ ఆ ప్రాంతంలో చోటు చేసుకున్న వాతావరణ పరిస్థితులకు ఆ వడగళ్ళ వాన ఆవశ్యకమైనది. దీన్ని బట్టి ఆవశ్యకత కొన్నిసార్లు యాదృచ్ఛికతగా వ్యక్తమవుతుందని అర్థమవుతుంది. ఒక దానికి ఆవశ్యకతగా ఉన్నది మరొకదానికి యాదృచ్ఛికతగా మారవచ్చు. ఆవశ్యకత అంతరంగిక కారణాల నుంచి వ్యక్తమయ్యేది. యాదృచ్ఛికత దాని బహిర్గత కారణాల నుంచి వ్యక్తమవుతుంది.

ఉదా: విలువ నియమం ధర ద్వారా వ్యక్తీకరించబడుతుంది. ధర తగ్గిపోయే హెచ్చరికతో

తోసిపుచ్చుతారు. అనుభూతి జ్ఞానాన్ని తోసిపుచ్చడం ద్వారా తాము జ్ఞానాన్ని ఆచరణతో సంబంధం లేకుండానే, పూర్వీకుల జ్ఞానం నుండి తీసుకోకుండానే, తమ తెలివి తేటల ద్వారా మాత్రమే కనుక్కున్నామని చెప్పుకుంటారు. వీళ్ళు కూడా స్వీయాత్మకతకు గురవుతారు. ఈ రెండూ కూడా భావవాదానికి దారి తీస్తాయి. గతి తర్కం మాత్రమే రెండింటినీ సమన్వయం చేస్తుంది. ఆచరణ పునాదిపై వాటి ఐక్యతను నిలబెడుతుంది.

**సత్యాన్ని గురించి మార్క్సిస్టు అవగాహన :**

సత్యం అనేది సాపేక్షిక సత్యంగానూ, పరమ సత్యంగానూ ఉంటుంది. వస్తువు వాస్తవికతను మన ఆలోచన లేదా మెదడు వున్నదున్నట్టుగా ప్రతిబింబిస్తే మన జ్ఞానం సత్యానికి చేరుకున్నట్టు అంటే సక్రమంగా ప్రతిబింబించిన ఒక వస్తువుకు సంబంధించిన జ్ఞానాన్ని సత్యం అంటాం. అది ఏ మేరకు ప్రతిబింబిస్తే ఆ మేరకు మనం సత్యాన్ని చేరుకోగలం సత్యమనేది మెదడు ద్వారానే వ్యక్తమవుతున్నప్పటికీ అది భౌతిక వాస్తవికత యొక్క ప్రతిబింబమే కాబట్టి దాన్ని తోసిపుచ్చాల్సిన అవసరం లేదు.

సత్యానికి చేరుకోవడానికి మనకున్న మార్గాలేంటి? మనకున్న పరిమితులేంటి? అనే విషయం అర్థం చేసుకోవాలి. భౌతిక వాస్తవికతను మనం తెలుసుకోగలమనే విషయాన్ని మన తత్వశాస్త్రం చెప్తుంది. కాంట్‌ను మనం ఇక్కడే వ్యతిరేకించింది.

**పరమ సత్యం – సాపేక్షిక సత్యం :**

మన జ్ఞానం 100% వాస్తవికతకు దగ్గరగా చేరితే మనం పరమ సత్యానికి చేరినట్టు లెక్క. వాస్తవికతకూ మన జ్ఞానానికీ మధ్య వ్యత్యాసం వుంటే మన జ్ఞానం సాపేక్షికంగా ఉంటుంది. సూత్రరీత్యానయితే మనం పరమ సత్యానికి చేరుకోగలమనే చెప్తాం. అయితే ఆచరణలో ఇబ్బందులు ఉండవచ్చు.

ఈ భౌతిక ప్రపంచం - ప్రకృతీ, సమాజం - అనంతమైనదీ, హద్దులులేనిదీ. నిరంతరం మార్పుకి లోనయ్యేది. ఈ రెండు విషయాలను దృష్టిలో పెట్టుకుంటే ఏదో ఒక తరానికి చెందిన మానవ సమాజం పరమ సత్యానికి చేరుకోవడం అసాధ్యం. మొత్తంగా చూస్తే మానవ సమాజం ఏదో ఒక రోజు పరమ సత్యాన్ని తెలుసుకుంటుందని చెప్తాం. అంతకంటే జ్ఞాన సముపార్జనా క్రమం కూడా అనంతమని చెప్తున్నాం ఎందుకంటే ఒకవైపు ఆ లక్ష్యం సుదీర్ఘమైనది. మరో వైపు ప్రపంచం నిరంతరం మారుతుంటుంది. కాబట్టి అంతవరకూ మనకు చేకూరిన జ్ఞానం సరిపోదు మారుతున్న దాన్ని తెలుసుకోవాల్సిన నూతన కర్తవ్యం మన ముందుకు వస్తుంది.

మనకు చేకూరిన సాపేక్షిక సత్యంలోనే పరమ సత్యంవైపు ప్రయాణిస్తాం. అంటే భౌతిక ప్రపంచాన్ని కొంచెం కొంచెం తెలుసుకోవడంతో మొదలుపెట్టి పూర్తిగా తెలుసుకుంటాం. అయితే తెలుసుకోవడం అనే లక్ష్యం అనంతమైనది. అంటే ఎంత తెలుసుకున్నప్పటికీ కొన్ని విషయాల్లో పరమ సత్యానికి చేరుకున్నప్పటికీ తెలుసుకోవాల్సిన విషయాలు కొత్తగా పుడుతుంటాయి. ప్రపంచాన్ని పూర్తిగా తెలుసుకున్నాం అని ఎప్పటికీ అనుకోలేం - అలా అనుకున్నామంటే ఇక అక్కడికి జ్ఞానం ఆగిపోయినట్టే. జ్ఞాన సిద్ధాంతంలో ఇది ముఖ్యమైన అంశం. మొత్తంగా చూసుకుంటే మూడు రకాల ఆచరణ (శాస్త్రీయ పరిశోధన, వర్గపోరాటం, ఉత్పత్తి కార్యకలాపాలు) జ్ఞానానికి వనరు అనీ, అనుభూతి, తర్కబద్ధ అనే రెండు దశలగుండా, జ్ఞాన సంపాదన జరుగుతుందనీ అర్థం చేసుకోవాలి. కమ్యూనిస్టుల కర్తవ్యం ఇక్కడితో పూర్తికాదు. పదార్థాన్ని మార్చే కర్తవ్యం మన మీద ఉంది. కాబట్టి సమకూరిన జ్ఞానాన్ని భౌతిక



అవకాశం అనవచ్చు. చాలా ప్రయోగాల తర్వాత చాలా కాలం తర్వాత అది వాస్తవ అవకాశంగా మారింది. మార్క్స 150 సం.రాల క్రితమే ఇంకా పారిస్ కమ్యూన్ కూడా చరిత్రలోకి రాకముందే గతితార్కిక నియమాలను చరిత్రకు అన్వయిస్తూ సామాజిక భవిష్యత్‌ను మనకళ్ళముందుంచాడు. సమాజం కమ్యూనిజం వైపుకు పోతుందని చెప్పాడు. సోషలిజం వరకూ పోతుందనేది అప్పటికి వాస్తవ అవకాశం. కమ్యూనిజంలోకి పోతుందనడం భావనాత్మక అవకాశం. రష్యా, చైనాల్లో సోషలిస్ట్ విప్లవాలు వచ్చాయి కాబట్టి ఆయన చెప్పిన క్రమం రుజువయింది. దీన్ని బట్టి అభివృద్ధి క్రమంలో కమ్యూనిజం అనే భావనాత్మక అవకాశం వాస్తవ అవకాశంగా మారుతుందని అనుకోవచ్చు. మనం చేసే ఊహలు వాస్తవానికి అనుకూలంగా లేకపోతే భౌతికరూపం తీసుకోవు.

అవకాశం వాస్తవ స్థితిగా మారడమనేది ప్రకృతిలోనూ, సమాజంలోనూ వేరు వేరుగా ఉంటుంది. ప్రకృతి విషయంలో చూస్తే ప్రకృతిలో పనిచేసే అనేక నియమాలపైన ఇది ఆధారపడి వుంటుంది. అంటే అవి పరస్పరం నిరాకరించుకోవడంపైనా సహకరించుకోవడం పైనా ఆధారపడి వుంటుంది. ఒక చోట భూకంపం రావచ్చు. మరోచోట ఎడారి వుండవచ్చు. మరోచోట తుఫాన్ రావచ్చు. ఇవన్నీ ప్రకృతిలో పనిచేసే నియమాలపైన ఆధారపడి ఉంటాయి.

సమాజం విషయంలో చూస్తే అవకాశం వాస్తవ స్థితిగా మారడానికి మధ్య మానవుల పాత్ర కూడా ఉంది. అంటే అవకాశాల్ని వాస్తవాలుగా మల్చుకొనడానికి మానవుల విశిష్టమైన కృషి ఉంటుంది. నియమాల కనుగుణంగానే ప్రజలు ఈ పాత్రను పోషిస్తారు.

అవకాశాలేమున్నాయనేది మనం వెతుక్కొని ఆ అవకాశాలను వాస్తవాలుగా మలచడం మన విధి. ఇది మన కార్యాచరణకు ఉపయోగపడుతుంది.

## మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం

మానవులు ప్రపంచాన్నీ, ప్రకృతినీ వాటి అభివృద్ధి నియమాలనూ తెలుసుకోగలరని మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం చెప్తుంది. భౌతిక వాస్తవికతను ప్రతిబింబించగలరని చెప్తుంది.

మానవ ఆలోచనలు ప్రతిబింబించిన భౌతిక ప్రపంచపు ధర్మాలనూ, నియమాలనూ, జ్ఞానమని చెప్పవచ్చు. భౌతిక ప్రపంచం ఏ మేరకు ప్రతిబింబిస్తే ఆ మేరకు జ్ఞానమవుతుంది.

మార్క్సకు పూర్వపు తత్వవేత్తలెవరూ కూడా ముఖ్యంగా భావవాదులు జ్ఞాన సిద్ధాంతం గురించి చెప్పేటప్పుడు మానవుల సామాజిక కార్యాచరణనూ, పాత్రనూ చెప్పలేదు. మనం జ్ఞాన సిద్ధాంతం గురించి చెప్పడాన్ని సామాజిక కార్యాచరణతోనే ప్రారంభిస్తాం. మానవులు ప్రకృతి గురించి తెలుసుకోవాలన్నా, ప్రపంచం గురించి తెలుసుకోవాలన్నా కార్యాచరణలోకి వెళ్ళాల్సిందే. అసలు మానవ చైతన్యమే శ్రమ నుండి పరిణామం చెందిందని చెప్తాం మనం. శ్రమకూ చైతన్యానికీ సంబంధం ఉందని చెప్తున్నాం. శ్రమ ఏం చేస్తుంది? ఉత్పత్తి చేస్తుంది. మానవులు ఉత్పత్తి కార్య కలాపాల్లో పాల్గొనడం ద్వారానే సామాజిక చైతన్యాన్ని పొందుతారు. కాబట్టి జ్ఞాన సిద్ధాంతం సామాజిక కార్యాచరణతో విడదీయరానిది. సామాజిక కార్యాచరణతో పాటు శాస్త్రీయ పరిశోధనా, వర్గ పోరాటమూ కూడా జ్ఞానానికి ముఖ్యమైన ఆధారాలు. అంటే ఈ మూడింటి ద్వారా మనం జ్ఞానాన్ని పొందుతాం.

జ్ఞాన సంపాదనా క్రమం రెండు దశలుగా ఉంటుందని మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం చెప్తుంది.

**1. అనుభూతి జ్ఞాన దశ 2. తర్కబద్ధ జ్ఞాన దశ.**

అనుభూతి జ్ఞాన దశలో మానవులు తమ పంచేంద్రియాల ద్వారా కొన్ని అనుభూతులనూ

అభిప్రాయాలనూ ఏర్పర్చుకుంటారు. అలాగే సామాజిక కార్యాచరణలోకి వెళ్ళడం ద్వారా కూడా అనుభూతులను పొందుతారు. జ్ఞానాన్ని పొందడంలో ఇది మొదటి దశ.

ఈ దశలో మనకు లోతైన భావనలు ఏమీ ఏర్పడవు. అవే సంబంధాలు, అవే దృగ్గోచరాంశాలు పదే పదే తారసపడ్డం వల్ల మొదట ఏర్పడిన అనుభూతులూ అభిప్రాయాలూ పరిమాణాత్మక మార్పుకూ, గుణాత్మక మార్పుకూ, లోనవుతాయి. ఒక గెంతును తీసుకుంటాయి. దీనివల్ల ఏ విషయాన్నయితే, ఏ ప్రకృతినయితే మనం పరిశీలిస్తున్నామో దాని అంతస్సంబంధాలను గ్రహించగల్గుతాం. ఇలా గ్రహించడం వల్ల భావనలు రూపొందుతాయి. అనిర్దిష్టీకరణ చెందుతాయి.

దీన్ని తర్కబద్ధ జ్ఞానదశ అంటాం. ఇక్కడ ఈ భావనలు మెరుగయి భావాలూ, సిద్ధాంతాలూ, ప్రణాళికలూ, కార్యక్రమాలుగా రూపుదిద్దుకుంటాయి.

అనుభూతి జ్ఞాన దశకన్నా తర్కబద్ధ జ్ఞానదశ ప్రధానమైనది. అయితే ఈ రెండు దశలు కూడా తెలుసుకోవడమనే ఏకీకృత క్రమంలో భాగమే. రెండూ వేరు వేరు కాదు. అయితే మొదటిదాని కన్నా రెండవది గుణాత్మకంగా భిన్నమైనది. ఈ రెండూ కూడా ఆచరణ పునాదిపైన సమైక్యమవుతున్నాయి. గెంతు తీసుకోవడం కూడా ఆచరణ వల్లె జరిగింది. తర్కబద్ధ (హేతుబద్ధ) జ్ఞానదశలో వచ్చే భావనలూ, సిద్ధాంతాలూ, ప్రణాళికలతో జ్ఞాన క్రమం పూర్తయినట్టే? ఈ దశలో ఏర్పడిన అనిర్దిష్ట భావనలు వాస్తవ ప్రపంచాన్ని సరిగ్గా ప్రతిబింబిస్తున్నాయా? లేదా? అనేది తెల్సుకోవాలి. అప్పుడు మాత్రమే మనం సత్యాన్ని చేరుకున్నట్లు. అప్పుడు మన ఆలోచన భౌతిక వాస్తవికతను మరింతగా ప్రతిబింబించినట్లు లెక్క. ఇది చాలా ప్రాముఖ్యతను కల్గిన విషయం. 'తత్వవేత్తలందరూ ప్రపంచాన్ని వ్యాఖ్యానించారు. ఇప్పుడది ముఖ్యం కాదు, మనం మాట్లాడుతున్న దాన్ని ఆచరణలో రుజువు పరచడం, వాస్తవంగా మార్చడం, ముఖ్యమని, తత్వశాస్త్రం గురించి చెప్తూ మార్క్స్ అన్నాడు. దీని ప్రకారం తర్కబద్ధ జ్ఞాన దశలో వచ్చిన భావనల్ని నిర్ధారణలను కార్యాచరణలో పరీక్షించుకోవాల్సిన అవసరముంటుంది. కమ్యూనిస్టులకిది ముఖ్యమైన కర్తవ్యం. అంటే అనుభూతి జ్ఞానదశనుండి తర్కబద్ధ జ్ఞానదశకు చేరుకోవడంతో జ్ఞాన సముపార్జనదశ పూర్తయినట్టుకాదు. ఉదా: ఉత్తర తెలంగాణాలో గ్రామ రాజ్య కమిటీలు, గ్రామ రక్షక దళాలు నిర్మించాలనుకున్నాం, ఎల్.జి.ఎస్.లు నిర్మించాలనుకున్నాం. ప్లాటూన్స్ నిర్మించాలనుకున్నాం. భూపోరాటాలు ప్రధానంగా ఉండాలనుకున్నాం. ఇవన్నీ తర్కబద్ధ జ్ఞానం నుండి చేసిన నిర్ణయాలు. ఈ నిర్ణయాలు ఎలా చేయగలిగాం? అంటే మన ఉద్యమ ముందు చరిత్రను చూడాలి. 85 నుంచీ 89వరకూ ఉద్యమం అణచివేతను ఎదుర్కొన్నది. ఆ అణచివేతను ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించి ఎదుర్కొన్నారు. ఆ తర్వాత 92లో బి.ఎస్.ఎఫ్.వచ్చింది. అయినా ప్రజలు ప్రతిఘటించారు. ఏ జిల్లాలోనూ జిల్లా అంతటా ఒకే విధంగా నిర్బంధం అమలు పర్చలేకపోయింది ప్రభుత్వం. ఒక వూరిపై తీవ్ర నిర్బంధం ఉన్న కాలంలో మరో వూరిలో మన రాజ్యం కొనసాగుతున్న పరిస్థితి ఉంది. ఈ పరిస్థితులను, అర్థం చేసుకున్న మనం గ్రామ కమిటీలు పెట్టాలనుకున్నాం. పెరిగిన ప్రజల చైతన్యాన్ని సంఘటితం చేసుకోవాలనుకున్నాం. అనుభూతి జ్ఞానం ద్వారా గ్రహించిన విషయాల నుండి ఈ నిర్ధారణలకు వచ్చాం. కమిటీలు పెట్టాక ఆచరణలో అనేక విషయాలు అర్థమయ్యాయి. అనేక సమస్యలు వచ్చాయి. ఫంక్షన్ కావడంలోనూ, ఫంక్షన్ చేయించడంలోనూ ఉన్న వైఫల్యాలు అర్థమయ్యాయి. ఆ సమస్యలు పరిష్కరించుకోవడానికి మనం కొన్ని సర్దుబాట్లు చేసుకున్నాం. తర్కబద్ధ జ్ఞానం నుండి మనం గ్రహించిన భౌతిక వాస్తవికతను రుజువు పర్చే క్రమంలో మరికొన్ని విషయాలు అర్థమయ్యాయి. అవి మన జ్ఞానానికి మరింత పుష్టినిస్తాయి.



అనుభూతి జ్ఞాన దశనూ, తర్కబద్ధ జ్ఞానదశనూ దాటుకొని వచ్చిన జ్ఞానం అసగ్రమంగానే వుంటుంది కొన్ని లోపాలతోనే ఉంటుంది. అభివృద్ధి క్రమం నిత్యం మారుతూ ఉండడమూ, గ్రహించడంలో మనకు పరిమితులుండడమూ ఈ అసమగ్రతకూ లోపాలకూ కారణం. దీన్ని పూడ్చుకోవడానికి మళ్ళీ మళ్ళీ కార్యాచరణలోనికి వెళ్ళాలి. ఆచరణ, జ్ఞానాన్ని పెంచుతుంది. పెరిగిన జ్ఞానంతో మళ్ళీ ఆచరణకు వెళ్తాం. అది మరింత జ్ఞానాన్ని పెంచుతుంది. అంటే తర్కబద్ధ జ్ఞానదశలో రూపొందిన భావాలను తిరిగి ఆచరణ మీద ప్రయోగించి పరీక్షించుకుంటాం. ఇది మనకు మరీ మరీ అవసరం. ఒక అవసరం నుండే తర్కబద్ధతకు చేరాం. అవసరం నుండే పరీక్షించుకుంటాం మన జ్ఞాన సముపార్జన పదార్థం నుంచి ప్రారంభమయ్యింది. తర్కబద్ధ జ్ఞాన దశకు చేరేప్పటికి అది చైతన్యంగా మారింది. తిరిగి దాన్ని పదార్థం మీద ప్రయోగిస్తున్నాం. ఇట్లా ఆచరణా, జ్ఞానం నిరంతరం ఒకదాని మీద ఒకటి పనిచేయడం వల్ల ఉన్నత దశకు చేరుకుంటుంది. జ్ఞాన సముపార్జన క్రమంలో వాస్తవికతను ప్రతిబింబించడంలో ఎదురైన లోపాలను ఈ క్రమంలో పరిష్కరించుకుంటాం. ప్రజాపంథాలో అనుసరించాల్సిన పద్ధతి కూడా ఇదే. జ్ఞాన సముపార్జన అనేది ప్రజాపంథా ద్వారా కూడా సాధ్యమవుతుంది. మనం ప్రజల దగ్గరకు వెళ్ళి వారి భావాలను ముడి సరుకుగా తీసుకుంటాం. వాటిని పాలసీలుగా మార్చుకుంటాం. తిరిగి వాటిని ప్రజలవద్దకు తీసుకెళ్ళి పరీక్షించి లోపాలను సరిదిద్దుకుని ఆ భావాలను భౌతిక శక్తిగా మార్చుకుంటాం. ఇది కూడా నిరంతరం మళ్ళీ మళ్ళీ జరిగే ప్రక్రియ.

ఒకటి మరోదాని మీద ప్రభావం చూపుతుందనే విషయం గతితర్కం మాత్రమే అర్థం చేసుకుంటుంది. అంటే ఆచరణ నుండి వచ్చిన జ్ఞానాన్ని తిరిగి ఆచరణలోకి తీసుకెళ్ళడం వల్లనే అది మరింతగా ఉన్నతంగా అభివృద్ధి చెందుతుందనేది గతి తర్కం మాత్రమే బోధిస్తుంది. ఈ రెండు దశల మధ్య ఉన్న ఐక్యతను జడాత్మకత నిరాకరిస్తుంది. ఇట్లా నిరాకరించడంవల్ల ప్రత్యక్ష జ్ఞానం గొప్పదా? పరోక్ష జ్ఞానం గొప్పదా? అనుభూతి జ్ఞానం గొప్పదా? తర్కబద్ధ జ్ఞానం గొప్పదా? అనే ప్రశ్నలు వస్తాయి. వీటిని ఒకదానికొకటి పోటీగా నిలబెట్టడం అనే సమస్య వస్తుంది. ఈ రెండింటిని ఒక దానికొకటి పోటీగా చూడ్డం, ఒకదాన్నుండి మరొకదాన్ని విడదీసి స్వతంత్రంగా చూడ్డమనేది జడాత్మక పద్ధతి. ఈ రెండూ కూడా ఆచరణ అనే ప్రాతిపదిక మీద గతితార్కిక ఐక్యతలో ఉన్న విషయాలు. ప్రత్యక్ష జ్ఞానమంటే - పార్టీ గానీ, మనుషులుగానీ స్వీయానుభవం స్వీయ కార్యాచరణ నుండి పొందిన జ్ఞానం. పరోక్ష జ్ఞానం అంటే మనకంటే ముందు తరాలు సరిగ్గా ఇలాంటి పద్ధతుల ద్వారానే, పొందిన జ్ఞానాన్ని మనం స్వీకరించడం. పాత తరం అందించిన జ్ఞానం నుండే మనం మొదలవుతాం. ఆ జ్ఞానం మనకు విద్యాబోధన ద్వారా, పరిసరాల ద్వారా ఇంకా అనేక రకాలుగా అందుతుంది. పరోక్ష జ్ఞానాన్ని తోసిపుచ్చడమంటే మానవ సమాజం పొందిన జ్ఞానాన్నంతా తిరస్కరించడమే. అలా తోసిపుచ్చడం జడాత్మక పద్ధతి.

ఇట్లా ప్రత్యక్ష, పరోక్ష జ్ఞానాల్నీ అనుభూతి, తర్కబద్ధ జ్ఞానాల్నీ విడదీయడం ద్వారా రెండు పెడధోరణులు కనబడుతాయి. అనుభూతి జ్ఞానమే ప్రధానమైనదని చెప్పేవారు అనుభవవాద ధోరణికి గురవుతున్నారు. అంటే వాళ్ళు అనుభూతి దశనుండి తర్కబద్ధ దశకు తీసుకెళ్ళడంలోగల ప్రాధాన్యతను గుర్తించడం లేదు. ఆచరణను మాత్రమే ప్రేమిస్తూ, ఆచరణ నుండి వచ్చిన జ్ఞానంతో సిద్ధాంతాన్ని పరిపుష్టం చేసుకో నిరాకరిస్తారు. ఒక రకంగా ఇది మొరటు ఆచరణ వాదం. ఆచరణ నుండి సిద్ధాంతాన్ని రూపొందించుకోవాలనే విషయాన్ని వీళ్ళు గుర్తించడం లేదు. దీనివల్ల స్వీయాత్మక భావవాదానికి గురవుతారు. ఈ ధోరణికి ముఖ్యంగా భౌతికవాదులు గురవుతారు. ఇంకొక ధోరణి దీనికి భిన్నంగా వుంది. ముఖ్యంగా దీనికి భావవాదులు గురవుతారు. వీళ్లు అనుభూతి జ్ఞానాన్ని

వహించడం వంటివి చేసేవాడు. ఆ తర్వాత ఉత్పత్తి విధానంలో మార్పులొచ్చాయి. స్వంత ఆస్తి ఏర్పడింది. దాంతో పాటే వర్గాలు ఏర్పడ్డాయి. బానిస సమాజం వచ్చింది. బానిస సమాజంలో రాజ్యం అణచివేత సాధనంగా ఉంది. ఆ తర్వాత వరుసగా ఉత్పత్తి విధానంలో వస్తున్న మార్పుల కనుగుణంగా సమాజాలూ, వాటితో పాటు రాజ్యాలూ మారుతున్నాయి. ఆయా సమాజాల పునాదులను కాపాడే విధంగా రాజ్యాలు ఉంటున్నాయి. రేపు సోషలిస్ట్ సమాజంలో ఉండే రాజ్యం కార్మికవర్గ నియంతృత్వంతో కూడినదిగా ఉంటుంది. ఆ పునాదిని కాపాడడానికి అవసరమది అంటే పునాదిలో వచ్చే మార్పులు రాజ్య స్వభావాన్ని నిర్ణయిస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే పునాది అనేది తనకనుకూలమైన వుపరితలాన్ని ఏర్పాటు చేసుకుంటుందని అర్థమవుతుంది. సాహిత్యం, కళలు ఇవన్నింటినీ పునాది తన కనుకూలంగా మార్చుకుంటుంది. వుపరితలంలో వచ్చే మౌళికమైన మార్పులు పునాదిలో వచ్చే మార్పులను ప్రతిబింబిస్తాయి. వర్గాలు వస్తున్న కాలంలో కౌటిల్యుని అర్థశాస్త్రం వచ్చింది. భూస్వామ్య సమాజంలో మనుధర్మశాస్త్రం వచ్చింది. ఇది ఇద్దరు రచయితల బుర్రలో వచ్చిన తేడా కాదు. ఆ సమాజ అస్తిత్వమే వాళ్ల ఆలోచనలను నిర్ణయిస్తుంది. కౌటిల్యుడు మనువు, బుద్ధుడు - వీళ్లందరూ చెప్పింది ఆనాటి సమాజాలకు ఉపయోగపడింది. మరి కొంత కాలం ఆ వ్యవస్థను నిలబెట్టింది. బుద్ధుడు పుట్టాడు కాబట్టి బౌద్ధమతం వచ్చిందనీ, అతను చనిపోయాడు కాబట్టి బౌద్ధమతం పోయిందని అర్థం చేసుకోకూడదు. ఆనాటి సమాజ అవసరంగానే భౌద్ధం వచ్చింది. ఆ అవసరం తీరిపోయాక అది తెరమరుగయ్యింది.

వుపరితలంలోని మార్పులు పునాదిని ప్రతిబింబిస్తాయి. అలాగే వుపరితలం పునాదిని ప్రభావితం చేస్తుంది కూడా. బౌద్ధమతం వచ్చాక దీనికి సంబంధించిన సాహిత్యం చాలా వచ్చింది. ఆ సాహిత్యం కొన్నాళ్లు పునాదిని నిలిపి వుంచింది. హిందూమత పుక్కిటి పురాణాల అవసరం నేటికీ ఈ దోపిడీ సమాజానికి వుంది. సమాజాన్ని మార్చే ప్రయత్నం చేయడమంటే ఉత్పత్తి విధానంలో మార్పు తేవడానికి ప్రయత్నం చేయడం. ఇది రాజకీయ పోరాటం ద్వారానే సాధ్యమవుతుంది. ఈ రాజకీయ పోరాటం ఉపరితలంలోనే జరుగుతుంది. ఈ పోరాటంలో విజయం సాధిస్తే ఉత్పత్తి విధానం మారుతుంది. రాజకీయాలు ఏ ఉత్పత్తి విధానం నుండి పుట్టాయో ఆ ఉత్పత్తి విధానాన్ని మార్చగల శక్తిని గల్గి ఉంటాయి. ఈ గతితార్కిక సంబంధాన్ని అర్థం చేసుకోకుంటే పునాది నుండి వుపరితలం వస్తుందనే ఆర్థిక నిర్ణాయకవాదులుగా మారుతాం.

మన పార్టీ రాజకీయ పార్టీ. రాజ్యాధికారం కోసం పోరాడుతుంది. రాజ్యాధికారం ఎందుకవసరమంటే, మనం ఉత్పత్తి సంబంధాలను మార్చాలంటే అవి మారకుండా అడ్డుకునే రాజ్యం ఉణికిలో వుంది. కాబట్టి రాజకీయ రంగంలో పోరాటం చేసి రాజ్యాధికారం చేజిక్కించుకుంటే ఉత్పత్తి సంబంధాలను మార్చగల్గుతాము. కాబట్టి మన ప్రధాన కృషి రాజకీయ రంగం మీద ఉండాలి. విజయం సాధిస్తే ఉత్పత్తి విధానం మారుతుంది. మరి మన రాజకీయాలు ఎక్కడినుండి వచ్చినయి? మనం నూతన ప్రజాస్వామిక విప్లవ రాజకీయాలను ఎందుకు ఆచరిస్తున్నాం? మనది అర్థవలస అర్థభూస్వామ్య దేశం కనుక ఈ తరహా రాజకీయాలను చేపట్టాం. అంటే మన రాజకీయాలు పునాది నుంచే వచ్చాయి. పునాది నుంచి వచ్చిన రాజకీయాలు తిరిగి పునాదిని మార్చుతాయి. ఇప్పటికే ఈ విషయం మనకు అర్థమవుతోంది. మన పోరాటం తీవ్రంగా జరుగుతున్న ఉత్తర తెలంగాణాలో భూస్వామ్య సంబంధాలలో మార్పు కనిపిస్తోంది. అంటే రాజకీయరంగంలోని మన కృషి అక్కడి ఉత్పత్తి విధానం మీద ప్రభావాన్ని చూపిస్తోంది.

ఉత్పత్తి శక్తులకూ ఉత్పత్తి సంబంధాలకూ మధ్య నున్న వైరుధ్యం వల్ల మానవ సమాజం అభివృద్ధి



శక్తిగా మలుచుకుంటాం. ఈ క్రమంలో జ్ఞానాన్ని మెట్లుమెట్లుగా పెంచుకుంటాం. ఇదే ఇందులో ఉన్న గతితర్కం.

కమ్యూనిస్టు పార్టీలు ప్రధానంగా అనుభవవాదాన్ని ఎదుర్కొంటుంటాయి. అయితే అనుభవవాదాన్ని తోసిపుచ్చే కమ్యూనిస్టుపార్టీలు కూడా ఉన్నాయి. మనల్ని కూడా 'ముగ్ధుల్ని' చేసేలాగా సిద్ధాంతాలు రాసే పార్టీలున్నాయి. కేరళ వేణూ గ్రూపు వాళ్లు మనల్ని డాగ్మాటిస్టులంటారు. వేణు తత్వశాస్త్రం మీద పుస్తకమే రాసాడు. వాళ్లు 84-85ల్లో కాన్ఫరెన్సో, ప్లీనమో నిర్వహించుకున్నారు. బోల్డు పుస్తకాలు ముందేసుకుని దేశంలో అర్ధ భూస్వామ్య సంబంధాలు లేవని కాన్ఫరెన్స్‌లో పెద్ద ఎత్తున చర్చ చేసారు. 90లో పార్టీనే విరమించుకొన్నారు. ఇప్పుడు బూర్జువా వర్గం మాట్లాడుతున్నట్లే కమ్యూనిజానికి కాలం చెల్లిపోయిందని మాట్లాడుతున్నారు. సిద్ధాంత జ్ఞానాన్ని ఆచరణతో జోడించని ఫలితమిది. ఆచరణ జ్ఞానాన్ని నిరాకరించి హేతుబద్ధ జ్ఞానం మీదనే ఆధారపడ్డం వల్ల వచ్చిన సమస్యిది. దృక్పథానికి సంబంధించిన సమస్యకూడా ఉంటుందిక్కడ.

మన సమస్య దీనికి వ్యతిరేకంగా ఉంటుంది. మనం అనుభవవాదులుగా ఉంటాం. మన మార్క్సిస్టు మహోపాధ్యాయులు అందించిన జ్ఞానం మనకు పరోక్షజ్ఞానం. దాన్నర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఉన్న సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవడం కూడా ముఖ్యమైనదే. ముఖ్యంగా మనం ఆచరణలో ఉన్నాం. మన ఉద్యమం పెంపొందుతుంది. మనకనేకానేక కొత్త సమస్యలు వస్తున్నాయి. విప్లవం విజయవంతమైన దేశాల్లో వాళ్లకు కూడా ఇలాంటి సమస్యలే వచ్చుంటాయి. వాటిని మనం చదవకుండా, వాళ్లెట్లా పరిష్కరించుకున్నారో తెలుసుకోకుండా, అన్ని ప్రయోగాలు ఇక్కడే కావాలనే పద్ధతిలో చేతులు కాల్చుకుంటున్నాం. ఇట్లా చేసినా మనం ముందుకు పోతాం. కానీ పోవాల్సినంత వేగంగా పోం. కొన్ని సార్లు ఎదురుదెబ్బలు తింటాం. మన ఆచరణలో సమస్యలేదు. కానీ ఆచరణ నుండి వస్తున్న జ్ఞానాన్ని తర్కబద్ధ జ్ఞానంగా మలుచుకోవడంతో సమస్యుంది. ఇట్లా మలుచుకోవడానికి కొంత ముడి జ్ఞానం అవసరం. దాన్ని మార్క్సిస్టు మహోపాధ్యాయులు అందించారు. దాన్ని అధ్యయనం చేయటం నేటి మన అవసరం. అయితే పూర్తిగా మనం సిద్ధాంత జ్ఞానాన్ని తోసేయడం లేదు. మన ఆచరణకు సిద్ధాంతాన్ని జోడించాలనే విషయంలో మనకు స్పష్టత ఉంది. ప్రస్తుతం ఆ పనిని సమర్థవంతంగా చేయలేకపోతున్నాం.

## చారిత్రక భౌతిక వాదం

గతితార్కిక భౌతికవాదం ప్రకృతీ, సమాజం, మానవుల ఆలోచనకు సంబంధించిన అత్యంత సాధారణ నియమాలను చర్చిస్తుందని చెప్పుకున్నాం. మరి విడిగా చారిత్రక భౌతికవాదం ఎందుకు? అంటే మానవ సమాజం ప్రకృతిలో భాగమే అయినప్పటికీ, ప్రకృతిలోనూ మానవ సమాజంలోనూ అంతర్గత నియమాలే ప్రధానమైనప్పటికీ, ప్రకృతి నియమాలు పని చేసే తీరుకీ సామాజిక నియమాలు పని చేసేతీరుకీ తేడా వుంది. అంతేకాకుండా తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేయడమంటే ఇతరశాస్త్రాలు అనవసరమని కాదు. సకల శాస్త్రాలకు సంబంధించిన అత్యంత సాధారణ నియమాలను మాత్రమే తత్వశాస్త్రం చెపుతుంది. మన కార్యాచరణ ఎక్కడ ఉంది? మానవ సమాజంలో వుంది. ఈ సమాజంలో వర్గాలున్నాయి. వాటిమధ్య ఘర్షణ వుంది. మనం వర్గరహిత సమాజాన్ని స్థాపించే కృషిలో ఉన్నాము. ఈ కర్తవ్యంలో ఉన్న వారెవరైనా ఈ సమాజంలో వైరుధ్యాలేంటి? చోదక శక్తులేంటీ? సమాజపు నియమాలేంటీ? ఆ నియమాల ప్రత్యేక స్వభావమేంటీ? అనేది తెలుసుకోవాలి. తెలుసుకోకుండా వాటిని లోతుగా అధ్యయనం చేయకుండా సమాజాన్ని మార్చడం సాధ్యం కాదు. మన తత్వశాస్త్రం

ప్రపంచాన్ని మార్చడమెలా అనే విషయంలోనే ప్రారంభమవుతుంది. ప్రపంచాన్ని మార్చేక్రమంలో మనం మొట్టమొదట మార్చాలనుకుంటున్నది మానవ సమాజాన్ని కాబట్టి దాని అభివృద్ధి నియమాలను అధ్యయనం చేయడం అవసరం. నియమాలను అధ్యయనం చేయడమంటే దాని చోదక శక్తులనూ, అవి అభివృద్ధి చెందే తీరునూ తెలుసుకోవడం. ఈ అధ్యయనాన్ని గతితార్కిక భౌతికవాద దృక్పథంతోనే చేయాలి. అది మన ప్రాపంచిక దృక్పథం అంటే ప్రపంచంలోని ఏ విషయాన్నయినా, అంశాన్నయినా ఈ దృక్పథం వెలుగులోనే అధ్యయనం చేయాలి. మానవ సమాజ చరిత్రను కూడా ఈ దృక్పథం ప్రకారమే అధ్యయనం చేయాలి. దీన్ని మార్క్స్ ఏంగెల్స్ చరిత్రను భౌతికవాద దృక్పథంలో అర్థం చేసుకోవడమని అన్నారు. భౌతికవాదమంటే వాళ్ల దృష్టిలో గతితార్కిక భౌతికవాదమే. గతితార్కిక భౌతిక వాదం వచ్చి పాత భౌతికవాదాల్ని అభావం చేసేసింది. కాబట్టి ఇవ్వాళ భౌతికవాదమంటే గతితార్కిక చారిత్రక భౌతికవాదమే. మిగతావన్నీ భావవాదం కిందే లెక్క. దీనినే స్టాలిన్ చారిత్రక భౌతికవాదమన్నాడు.

చారిత్రక భౌతికవాదమని పేరుపెట్టినంత మాత్రాన గతితార్కిక భౌతికవాదం నుండి వేరు చేయడమూ కాదు, దానితో సంబంధంలేదని చెప్పడమూ కాదు. గతితార్కిక భౌతికవాద సూత్రాలను చరిత్రకు అన్వయించడాన్నీ, మానవ సమాజ చరిత్రలోవున్న చోదక శక్తుల గురించి అర్థం చేసుకోవడాన్నీ చారిత్రక భౌతికవాదం అంటున్నాం. గతితార్కిక భౌతికవాద సూత్రాలతో మానవ సమాజాన్ని అధ్యయనం చేయడాన్ని చారిత్రక భౌతికవాదమంటున్నాం. ప్రత్యేక రూపం, సంబంధాలలో వున్న వాటిని ప్రత్యేకంగా అధ్యయనం చేయడం అవసరం. గతితార్కిక భౌతికవాదం, గతితార్కిక చారిత్రక భౌతికవాదం, జ్ఞానసిద్ధాంతం ఈ మూడు ఒకే ఇనుపముక్కలోని భాగాలవంటివి. ఏ భాగాల్ని విడదీసినా వస్తుగతత్వం నుండి దూరంగా తొలగిపోతాం.

ప్రకృతి నియమాలన్నీ మానవసమాజానికి వర్తిస్తాయి. అయితే ప్రకృతిలో ఇవి గుడ్డిగా పని చేస్తాయి. యాదృచ్ఛికత ద్వారా అమల్లోకి వస్తాయి. సమాజంలో కర్త (సబ్జెక్ట్) వుంటుంది. గ్రహాలు సూర్యుడి చుట్టూ అనుభూతి చెంది తిరగడంలేదు. ఆకర్షణ శక్తివల్ల గుడ్డిగా తిరుగుతున్నాయి. మానవులు పెట్టుబడిదారుల ఫ్యాక్టరీల చుట్టూ తిరుగుతుంటారు. పనులు చేస్తూ వుంటారు. కానీ ఈ తిరగడంలో కోపం, బాధ, ఇంకా అనేక ఉద్వేగాలుంటాయి. పెట్టుబడిదారీ విధానమంటే కోపం వుంటుంది. అయిష్టం వుంటుంది. మనకు ఇష్టం లేదు కాబట్టి ఈ సమాజాన్ని మార్చగలమా? మన ఇష్టాయిష్టాలు ఆ అంశాలను ప్రభావితం చేయలేవు. ఇష్టాయిష్టాలతో ఉత్పత్తి సంబంధాలను మార్చలేము. ఆ మార్పు కొన్ని సూత్రాలకూ, నియమాలకూ లోబడి వుంటుంది. ఉత్పత్తి శక్తులకూ, ఉత్పత్తి సంబంధాలకూ మధ్య వైరుధ్యం తీవ్ర స్థాయికి చేరి వర్గ పోరాటం అభివృద్ధి చెందినపుడు సమాజం మారుతుంది. సమాజంలోని అంతర్గత నియమాలే పనిచేస్తాయి. ఈ విషయంలో ప్రకృతికీ మానవ సమాజానికీ నియమాలు ఒకే తీరుగా వర్తిస్తాయి. సాధారణంగా వ్యక్తుల అభీష్టాలకు వ్యతిరేకంగా కూడా జరుగుతుంది. కేవలం వాంఛలే సమాజాన్ని మార్చలేవు. వ్యవసాయ విస్తృతిని పెంచడం కోసం అడవుల్ని నరికేస్తే పర్యావరణం దెబ్బతిని వర్షాలు పడక ఎడారులు తయారవుతాయి. కాబట్టి మానవుల ఉద్దేశాల్ని కాక అంతిమ ఫలితాల్ని చూడాలి.

చరిత్ర పట్ల మార్క్సిస్టుల దృక్పథానికీ, భావవాద దృక్పథానికీ తేడా వుంటుంది. సమాజాన్ని వస్తుగతంగా మార్క్సిజం గుర్తిస్తుంది. వ్యక్తుల ప్రాధాన్యతనూ, అంటే మహాత్ములే సమాజాన్ని మార్చుతారనీ భావవాదం చెప్తుంది.

జడాత్మకవాదులు ప్రకృతిపట్ల భౌతికవాద దృక్పథాన్ని అవలంభిస్తూ సమాజం పట్ల భావవాద



దృక్పథాన్ని కల్గి ఉంటున్నారు. మంచి ఆలోచనలు సమాజాన్ని మారుస్తాయి అని చెప్తారు. నాస్తికవాదం, హేతువాదం ఇలాంటిదే. ప్రజల బుర్రల్లోంచి దేవుడు వగైరాల్ని తీసేస్తే ప్రజలంతా వర్గపోరాటాల్లోకి వస్తారని చెప్తారు. ఆలోచనలు ఈ సమాజం నుండే వస్తాయని గుర్తించరు. సమాజంలో ఉనికిలో వున్న అంశాల మధ్య సంబంధాన్ని కూడా నిరాకరిస్తారు. భూస్వామ్య సమాజానికీ, మతానికీ మధ్య వున్న సంబంధాన్ని గుర్తించకుండా మతంతో యుద్ధం చేస్తారు. మతమనేది భూస్వామ్య సమాజపు నీడ మాత్రమే. భూస్వామ్యాన్ని వదిలి మతంతో యుద్ధం చేయడాన్ని రంగనాయకమ్మ నీడతో యుద్ధం చేయడమని సరిగానే చెప్పింది.

దీనికి భిన్నంగా మనం సామాజిక అస్తిత్వమే మానవుల ఆలోచనా, చైతన్యాన్ని నిర్ణయిస్తుందని చెపుతాము. మరి ఫ్రెంచి విప్లవానికి పూర్వమే రూసో, వాల్టేర్ ఎలా రంగంలోకి వచ్చారు? వాళ్లకా చైతన్యం ఎలా వచ్చింది? అనుకుంటే, ఫ్రెంచి విప్లవానికి పూర్వమే ఉత్పత్తి శక్తుల మధ్య ఉత్పత్తి సంబంధాల మధ్య ఘర్షణ మొదలైంది. ఆ ఘర్షణలో ఉత్పత్తి శక్తుల ప్రతినిధులుగానే రూసో తదితరులు రంగం మీదకొచ్చారు. ఇది మార్క్స్ ఏంగెల్స్‌లకు కూడా వర్తిస్తుంది. 1830 ప్రాంతంలో జరిగిన యూరప్ విప్లవాలు లేకుంటే మార్క్స్ ఏంగెల్స్‌లు లెఫ్ట్ హెగెలియన్లుగానే ఉండేవారు కానీ మార్క్సిస్టులయ్యేవారు కాదు. దీనికి మంచి ఉదాహరణ ఏంటంటే మార్క్స్ కాలంనాడే ఒక ఫ్రాన్స్ కార్మికుడు కూడా గతితార్కిక భౌతికవాదాన్ని రూపొందించాడు. మార్క్స్ రాసినదాన్ని చూడకముందే ఇతనీపని చేసాడు. తర్వాత మార్క్సిస్టుగా మారాడితను. అప్పటి సామాజిక అస్తిత్వం, పెట్టుబడిదారీ విధానం, ఉత్పత్తి శక్తుల అభివృద్ధి ఇవన్నీ లేకుండా మార్క్స్ మార్క్సిస్టు అయ్యేవాడు కాదు. అయితే ప్రతి ఒక్కరూ మార్క్స్‌గా ఎందుకుకాలేదు? అంటే ఇక్కడ వ్యక్తుల పాత్ర వుంది. ఒక విధంగా చెప్పాలంటే చరిత్ర ముందుకు పోయే క్రమంలో తనను ముందుకు తీసుకుపోయే స్వీయాత్మక శక్తులను కూడా అది సృష్టించుకుంటుంది. సమాజమే విప్లవానికి కావల్సిన సిద్ధాంతాన్ని తయారు చేసే వ్యక్తుల్నీ, నాయకత్వం వహించే క్యాడర్‌నీ తయారుచేస్తుంది. అంటే విప్లవంలో పాల్గొనే ప్రజలే తమ నాయకుల్ని సృష్టించుకుంటారు. అయితే ఇక్కడ నాయకత్వం పాత్ర లేదా? అంటే, ఉంటుంది! నాయకత్వం పాత్రయినా సిద్ధాంతం పాత్రయినా సామాజిక పరిస్థితులకు లోబడే వుంటుంది. సామాజిక పరిస్థితులంటే ఏంటి? వర్గ పోరాటం! వర్గ పోరాటాన్ని చేస్తున్నదెవరు? ప్రజలు! దీన్నుంచే మనం ప్రజలే చరిత్ర నిర్మాతలని చెప్పుకుంటున్నాం. వర్గ పోరాటాల ద్వారా సిద్ధాంతకర్తలనూ, నాయకత్వాన్నీ ప్రజలు తయారు చేసుకుంటారు. వ్యక్తుల పాత్రను తిరస్కరించంగానీ వ్యక్తులే చరిత్ర నిర్మాతలు అనము. మార్క్స్ లేకుంటే పది మంది కల్సి ఆ పనిని చేపట్టి ఉండేవారు.

**పునాది – పుపరితలం :**

ఉత్పత్తి విధానమనేది మానవ సమాజానికి పునాది. దీనిపై ఆధారపడి ఉపరితలాంశాలు నిర్మితమవుతాయి, పునాదీ పుపరితలాల మధ్య గతితార్కిక సంబంధం వుంటుంది. అంటే ఒకటి మరొకదాన్ని ప్రభావితం చేయగల్గుతుంది. పునాది ప్రాథమికమైనదీ, నిర్ణయాత్మకమైనదీ, దాన్నుండి పుపరితలం వస్తుంది. అయితే ఉపరితలాంశాలు కూడా పునాదిని ప్రభావితం చేస్తాయి. నిరంతరం అంతర్గత చర్య వుంటుంది. ఉత్పత్తి విధానం మారినప్పుడు దానికనుగుణంగా పుపరితలం మారుతుంది.

ఉదా:- గణసమాజంలో వర్గాలు లేవు. గణాల లోపల ఘర్షణలు లేవు. గణాల మధ్య ఉన్న ఘర్షణ కూడా ప్రకృతితో ఉన్న ఘర్షణ వంటిదే. గణ నాయకుడు ఉండేవాడు. యుద్ధానికి నాయకత్వం

సాధనాలమీదా ఏ మాత్రం హక్కు ఉండదు. కార్మికుల అదనపు విలువను పెట్టుబడిదారులు లాభాలుగా మార్చుకొని తమ పెట్టుబడులను మరింతగా పెంచుకుంటున్నారు.

పెట్టుబడిదారీ విధానంలో చిన్న చిన్న కమతాలు అంతరించిపోయి విశాలమైన వ్యవసాయ క్షేత్రాలుగా మారుతాయి. రైతులు ఈ క్షేత్రాల్లో పని చేసే కూలీలుగా మారుతారు. చేతివృత్తులనూ, చిన్న చిన్న కార్ఖానాలనూ నాశనం చేసి పెద్ద పరిశ్రమలను స్థాపిస్తుంది. దాని మూలంగా చేతి వృత్తులకు సంబంధించిన వారూ, చిన్న కార్ఖానాలకు సంబంధించిన వారూ రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తుంది.

అరాచకంగా సరుకును ఉత్పత్తి చేసి అది అమ్ముడు పోక ఆర్థిక సంక్షోభాలలో చిక్కుకుంటుంది. నిలువలు పేరుకుపోయినపుడు సరుకు నాశనం చేస్తారు. ఉత్పత్తిని అపేస్తారు. ఫలితంగా కార్మికులు రోడ్డున పడతారు. వాళ్ల కొనుగోలు శక్తి పడిపోతుంది. ఈ సంక్షోభాలు పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలను మరింత తీవ్రం చేస్తాయి. పెట్టుబడిదారీ విధానం ఉత్పత్తి శక్తులను అద్భుతంగా అభివృద్ధి చేసి, అది వైరుధ్యంలో చిక్కుకుంటుంది. ఆ వైరుధ్యాన్ని అది పరిష్కరించుకోలేదు. ఉత్పత్తిలోని సామాజిక స్వభావం ఉత్పత్తి సాధనాలపై కూడా సామాజిక యాజమాన్యాన్ని కోరుకుంటుంది. ఈ వైరుధ్యాలే పెట్టుబడిదారీ సమాజపు పునాదుల్ని కూల్చివేస్తాయి.

ఇరవయ్యో శతాబ్దపు ప్రారంభానికి పెట్టుబడిదారీ విధానం స్వేచ్ఛాయుత పోటీదశ నుండి గుత్త పెట్టుబడిదారీ దశకు అభివృద్ధి చెందింది. అంటే సామ్రాజ్యవాద దశకు చేరింది. సామ్రాజ్యవాదమంటే పెట్టుబడిదారీ విధానపు అత్యున్నతదశ అంటే దాని చివరి దశ. ఈ దశలో వైరుధ్యాలు మరింత నిశితమవుతాయి. ఉత్పత్తి సాధనాలపై సమిష్టి యాజమాన్యముంటే తప్ప ఉత్పత్తి శక్తులు అభివృద్ధి కాలేని పరిస్థితి ఏర్పడుతుంది. అంటే సోషలిజం వస్తే తప్ప వైరుధ్యాలు పరిష్కారంకాని పరిస్థితి ఏర్పడింది. పెట్టుబడిదారి వర్గం చేతిలోనే తయారైన కార్మిక వర్గం మిగతా పీడిత ప్రజానీకాన్ని కూడ గట్టి, వారికి నాయకత్వం వహించి సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేస్తుంది. పెట్టుబడిదారీ వర్గాన్ని అంతం చేస్తుంది.

1917 అక్టోబర్‌లో రష్యాలో కార్మికవర్గం నాయకత్వాన సోషలిస్ట్ విప్లవం విజయవంతమయింది. స్టాలిన్ మరణాంతరం అధికారంలోకి వచ్చిన రివిజనిస్టులు రష్యాలో పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించారు.

1949 లో చైనాలో కార్మికవర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం అయింది. ఆ తర్వాత వాళ్లు సోషలిస్ట్ సమాజాన్ని నిర్మించుకున్నారు. మావో మరణాంతరం అక్కడ కూడా వెనక్కిపోయింది.

**సోషలిజం – కమ్యూనిజం :**

వర్గ పోరాటం ద్వారా పెట్టుబడిదారీ విధానం పతనమయి సోషలిస్ట్ సమాజం వస్తుంది. పెట్టుబడిదారీ విధానం తర్వాత వచ్చే చారిత్రక దశయిది. ఉత్పత్తి సాధనాలపై సమిష్టి యాజమాన్యం వుంటుంది. ఈ దశలో వర్గాలు అంతరించిపోవు. ఓడిపోయిన పెట్టుబడిదారీ వర్గం ఉనికిలో వుంటుంది. అయితే అది కార్మికవర్గం నియంతృత్వం కింద అణిగిమణిగి ఉంటుంది.

ఈ దశను సోషలిస్ట్ దశ అంటామే కానీ, కమ్యూనిస్టు దశ అనము. కమ్యూనిస్టు దశకు చేరాలంటే సుదీర్ఘ కాలమే పడుతుంది. వేల సం॥రాల నుంచే వస్తున్న వర్గ అవలక్షణాల్ని పోగొట్టుకుంటేనే అది సాధ్యం. సోషలిస్ట్ వ్యవస్థ అనేది కమ్యునిస్టు సమాజం మొదటిదశ అంటే పెట్టుబడిదారీ సమాజం కమ్యూనిస్టు సమాజంగా మారే పరివర్తన దశ ఈ సమాజంలో పెట్టుబడిదారీ విధానపు సకల



చెందుతుంది. అంటే దిగువ దశ నుండి ఎగువ దశకు వెళ్తుంది. ఇది ముందుకే వెళ్తుంది గానీ వెనక్కి నడవడం సాధ్యం కాదు. ప్రస్తుతం ఉన్న సమాజం తరువాత దశలోకే వెళ్తుంది. ప్రస్తుతం మనం నూతన ప్రజాస్వామిక విప్లవ దశలో ఉన్నాం. విప్లవం విజయవంతమయితే నూతన ప్రజాస్వామిక సమాజంలోకి వెళ్తాం. ఆ తర్వాత సోషలిస్ట్, కమ్యూనిస్టు సమాజాల్లోకి వెళ్తాం. ప్రస్తుత సమాజం నుంచి మనం కమ్యూనిజం గురించి కలలు కనగలమేగానీ వెంటనే ఆ సమాజంలోకి వెళ్లలేం. వెళ్లాలంటే ఈ మిగతా దశలు దాటాల్సిందే. ఈ సమాజాల అభివృద్ధి అనేది అభావం అభావం చెందడం ద్వారా జరుగుతుంది. అంటే పాత సమాజంలోని అంశాలు అభావం చెంది అభివృద్ధికరమైన అంశాలు తర్వాత సమాజంలోకిపోతాయి. ఈ సమాజాన్ని నాశనం చేసి మరో సమాజంలోకి వెళ్తామంటే ఈ సమాజంలోని అన్ని అంశాలనూ నాశనం చేస్తామని కాదు. అలా జరిగుంటే ఆదిమ సమాజం నుండే అభివృద్ధి చెందుతూ వస్తోన్న జ్ఞానాన్ని మనం నేడు ఉపయోగించుకొనేవాళ్ళం కాదు. అభివృద్ధికర అంశాల్ని తొలగించడం సాధ్యం కాదు. ఈ అభివృద్ధి క్రమం తీవ్ర ఘర్షణతో కూడి ఉంటుంది.

**ఆదిమ సమాజం :**

ఆదిమ సమాజంలో సమిష్టి ఉత్పత్తి సంబంధాలు వుండేవి. సమిష్టి ఉత్పత్తి సంబంధాల యాజమాన్యం వుండేది. ఎందుకలా ఉండేది అనుకుంటే, అలా తప్ప మరోలా ఉండే అవకాశం లేదు. వ్యక్తి స్వతంత్రంగా బతికే అవకాశం లేదు. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి స్థాయి చాలా తక్కువ కాబట్టి మిగులు లేదు. కాబట్టి ఒకర్నొకరు దోచుకోవడం లేదు. ఈ పురాతన సమాజాన్ని మోర్గాన్ ఆటవిక, అనాగరిక, నాగరిక సమాజాలుగా విడగొట్టాడు. ఏంగెల్స్ దీన్నే అనుసరించాడు. ఉత్పత్తి పరికరాల ఆధారంగా వీళ్లీ విభజన చేసారు. మనం ఉత్పత్తి సంబంధాలూ, ఉత్పత్తి సాధనాల యాజమాన్య పద్ధతి మీద ఆధారపడి ఆయా సమాజాలను నిర్ణయిస్తాము.

ఆదిమ సమాజాన్ని చరిత్ర పూర్వయుగం అన్నారు. ఆటవిక, అనాగరిక అని రెండు దశలుగా విభజించారు దీన్ని. ఆటవిక దశలోని మొదటి దశ ఆహార సేకరణ దశ. కొంచెం ముందుకు పోతే వేట మొదలైంది. ఆహారం తయారు చేసుకోవడం తెలియదీ దశలో. వేట క్రమంలో పరికరాలు వచ్చాయి. మొదట రాతి ఆయుధాలు, తర్వాత విల్లంబులు, రాయిని ఉపయోగించడం నుండి రాతిని గదగా మలుచుకోవచ్చుననే ఆలోచన వచ్చి వుంటుంది. అట్లా మొదటి శ్రమ సాధనాలు ఆహార సేకరణ కోసమే తయారయ్యాయి. రాతి గదకూ, నాగలికీ తేడా వుంది. రాతి గద ఆహార సేకరణ కోసమయితే, నాగలి ఆహార ఉత్పత్తి కోసం. ఆటవిక సమాజంలో ఆహార సేకరణ ప్రధానంగా ఉండేది. అనాగరిక దశలో క్రమంగా తక్కువస్థాయి పశుపోషణ, తేలికపాటి వ్యవసాయం మొదలయినాయి. వీటితోపాటు ఆహారం నిలువ చేసుకోవడానికి తట్టలూ బుట్టలూ వంటి పరికరాలు వచ్చాయి. అంటే అనాగరిక సమాజం మొదటి దశలో ఆహారం నిలువ చేసుకోవడం ప్రధానాంశంగా ఉంది. చివరి దశ కొచ్చేప్పటికి ఆహార ఉత్పత్తి ప్రధానాంశంగా ముందుకొచ్చింది. ఆహార సేకరణతో మొదలైన ఆదిమ సమాజం ఆహార ఉత్పత్తి సమాజంగా మారడంతో పతనమయింది. ఆహార సేకరణ అంటే ఉత్పత్తి శక్తుల అభివృద్ధి చాలా తక్కువస్థాయిలో ఉన్నట్టు. కాబట్టి మిగులు ఏర్పడలేదు. అందువల్ల దోపిడి కూడా లేదు. సమిష్టి ఉత్పత్తి సంబంధాలు సమిష్టి ఉత్పత్తి సాధనాల యాజమాన్యం ఉండేది. ఈ పునాదికి అనుకూలంగా ఉండే గణనిర్మాణం ఉపరితలంగా ఉండేది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి క్రమంలో శ్రమ విభజన జరిగింది. మొదటి శ్రమ విభజన స్త్రీ పురుషుల మధ్య జరిగింది. అది సహజ శ్రమ విభజన. ఆదిమ సమాజంలో ఆధిపత్యం, అణచివేతలేని మాతృస్వామ్య వ్యవస్థగా ఉండేది. తల్లి ద్వారా మాత్రమే పిల్లల్ని గుర్తించగల్గడమూ, సంతానోత్పత్తికి ఉన్న ప్రాధాన్యతా దీనికి కారణం. గణానికి తల్లి నాయకత్వం

వహించేది. ఉత్పత్తి శక్తులు ప్రాథమికంగా ఉన్న ఆ దశలో మాతృస్వామ్యం తప్ప మరేది అనుకూలంగా ఉండేదికాదు. క్రమంగా ఉత్పత్తి శక్తులు అభివృద్ధి అవుతూ వస్తున్నాయి. సంతానం పెరిగితే గుంపు పెరుగుతుంది. శ్రమశక్తితో మరింత ఉత్పత్తి చేయవచ్చు. పిల్లల్ని కనడం, పెంచడం ఆహారోత్పత్తి మొదలైన నాలుగు రకాల పనులు ఉన్నప్పుడు శ్రమ విభజన అనేది సహజంగా జరుగుతుంది. అది స్త్రీ పురుషుల మధ్య జరగడమే సహజం. అలాగే జరిగింది. ఆనాటి సమాజం మరింత ముందుకు పోవాలంటే ఈ శ్రమవిభజన అవసరం. అయితే ఈ శ్రమవిభజన ఆ తరువాత, స్త్రీలు సామాజికోత్పత్తికి దూరం కావడానికి భౌతిక ప్రాతిపదికను ఏర్పరిచింది.

ప్రారంభంలో స్త్రీ పురుషుల మధ్య వివాహ సంబంధాలు దాదాపు జంతు సంబంధాల్లా ఉండేవి. ప్రకృతిలోని సహజ ఎన్నిక నియమం వలన ఆ సంబంధాల్లో క్రమంగా మార్పులు చోటు చేసుకున్నాయి. క్రమంగా స్త్రీ పురుషుల మధ్య లైంగిక సంబంధాల్లో నిషేధాలు పెరిగి జంట పెళ్లికి దారి తీసింది. వ్యవసాయానికీ పశు పోషణకూ మధ్య మొదటి సామాజిక శ్రమ విభజన జరగడంతో ఉత్పత్తి శక్తులు బాగా అభివృద్ధి చెందాయి. మిగులు ఏర్పడింది. అప్పటికే ఉత్పత్తి శక్తులకు నాయకత్వం వహిస్తున్న పురుషులకే ఆ మిగులు సొంతమయింది. అంటే వ్యక్తిగత ఆస్తి ఉనికిలోకి వచ్చింది. జంటపెళ్లిలోనే పురుషులకు తన పిల్లలెవరో అర్థమవుతండడం మూలంగా తమ పిల్లలకే ఆస్తినివ్వాలనే ఆలోచన మొదలైంది. ఈ ఆలోచన దంపతీ వివాహ వ్యవస్థకు దారి తీసింది. తల్లి హక్కు పోయి తండ్రి హక్కు వచ్చింది. ఇంతవరకూ జరిగిన మార్పులన్నీ ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి అవసరమైనవే కానీ, ఈ మార్పు (తల్లి హక్కు పోయి తండ్రి హక్కు రావడం) అవసరమైనదికాదు.

స్వంత ఆస్తి ఉనికిలోకి రావడమంటేనే వర్గాలేర్పడినట్టు లెక్క. గణ సమాజంలోనే రెండు వర్గాలేర్పడినాయి. బానిసలు ఉనికిలోకి వచ్చారు. మొదట్లో బానిసలు గణం మొత్తానికీ ఉమ్మడిగా ఉండేవారు. బానిసలకు దాదాపుగా సమాన ప్రతిపత్తి ఉండేది. క్రమంగా శ్రమశక్తి అవసరం పెరగడంతో అసమాన బానిసలయ్యారు. ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి గణ సమాజం ఆటంకంగా మారింది. కాబట్టి బానిస సమాజంలోకి వెళ్లింది.

**బానిస సమాజం :**

వర్గ దోపిడీ మీద ఏర్పడిన మొదటి సమాజమిది. ఈ సమాజంలోని వర్గ వైరుధ్యానికీ, స్త్రీ పురుషుల మధ్య వైరుధ్యానికీ కారణం స్వంత ఆస్తే, స్త్రీలు కూడా సొంత ఆస్తిగా బానిసలుగా మారారు. పెద్ద ఎత్తున ఉత్పత్తి శక్తుల సమీకరణ జరిగింది. వ్యవసాయం, లోహ పరిశ్రమ అభివృద్ధి చెందింది. బానిసలకు ఉత్పత్తి మీద ఏ హక్కూ లేనందువల్ల ఉత్పత్తి చేయడం పట్ల వారికి ఆసక్తి ఉండేది కాదు. వాళ్ల చేత బలవంతంగా పని చేయించడానికీ వాళ్లని అణచి పెట్టడానికీ బలమైన రాజ్యాంగ యంత్రం ఉనికిలోకి వచ్చింది. ఈ రాజ్యాంగ యంత్రం నిర్బంధాన్ని ప్రయోగించి బానిసలతో శ్రమ చేయించేది.

ఈ సమాజంలోనే చేతి వృత్తులు అభివృద్ధి చెందాయి. వ్యవసాయానికీ చేతి వృత్తులకూ నడుమ రెండవ శ్రమ విభజన జరిగింది. ఉత్పత్తి పెరిగింది. మారకమూ, డబ్బూ వృద్ధి చెందాయి.

మానసిక, శారీరక శ్రమలు వేరుపడ్డాయి. అంటే కొందరు శ్రమ చేసేవాళ్లుగా కొందరు ఆలోచించే వారుగా విభజన జరిగింది. మనం ఆలోచన అనేది శ్రమ నుంచే పుట్టిందని చెప్పుకున్నాం. అంటే శ్రమ చేసేవాళ్లు ఆలోచించే వాళ్లు ఒక్కరుగా ఉన్నారు. కానీ ఇక్కడ వైరుధ్యం వచ్చింది విజ్ఞాన శాస్త్రాలు శ్రామికుల దగ్గరనుండి విశ్రాంతి వర్గం వద్దకు చేరిపోయాయి. సాంస్కృతిక పునరుజ్జీవనానికి మూలం బానిసల దోపిడీనే. ఈనాటికీ శ్రామికుల అదనపు విలువనే బుద్ధిజీవులను పోషిస్తోంది.



ఉత్పత్తిలో ఎలాంటి ఆసక్తిలేని కార్మికులపైన ఆధారపడి సమాజం మరింత ముందుకు పోవడం కష్టమైంది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధిని ఉత్పత్తి సంబంధాలు అడ్డుకున్నాయి. వాటి మధ్య ఘర్షణ మొదలైంది. ఈ ఘర్షణ అనేక బానిస తిరుగుబాట్ల రూపంలో జరిగింది. బానిసలు తరచూ శ్రమ పరికరాలను నాశనం చేసేవాళ్లు. దీన్ని నివారించడంకోసం బరువైన, దృఢమైన పరికరాలను ప్రవేశపెట్టారు. దీని వల్ల ఉత్పత్తి తగ్గిపోసాగింది. ఇక ఉత్పత్తి సంబంధాలు మారవల్సిన అవసరం వచ్చింది.

బానిసలను నిర్బంధంతో అదుపు చేయడం కష్టమవడంతో వాళ్లకు కొంత స్వేచ్ఛను ఇవ్వవలసి వచ్చింది. బానిస సమాజపు పునాదులు కూలిపోయాయి.

**భూస్వామ్య సమాజం :**

భూస్వామ్య సమాజంలో బానిసలు అర్ధ బానిసలయ్యారు. కొంత భూమికీ, కొన్ని పనిముట్లకీ రైతులు హక్కుదారులయ్యారు. అయితే భూస్వామి ఆధిపత్యం కిందే పనిచేయాల్సి వచ్చేది. భూస్వామి పొలంలో వెట్టి చాకిరీ చేయాల్సి వచ్చేది. బానిసలను అమ్మడమూ కొనడమూ చేసినట్లు భూస్వాములు రైతుల్ని అమ్మడమూ, కొనడమూ చేయలేరు.

రైతులకున్న ఈ పరిమిత స్వేచ్ఛ మూలంగా, ముఖ్యంగా తనకంటూ సొంత భూమి ఉండడం వల్ల ఉత్పత్తిలో ఆసక్తిని కలిగి ఉండేవారు. ఫలితంగా ఉత్పత్తి శక్తులు తిరిగి పుంజుకున్నాయి. వ్యవసాయమూ, చేతి వృత్తులూ అభివృద్ధి చెందాయి. వృత్తుల వారీ శ్రమ విభజన ఏర్పడింది. వాణిజ్యం విస్తరించింది. డబ్బు చెలామణి పెరిగింది. తర్వాత క్రమంగా రాజ్యం నిరంకుశ రాచరిక రూపం తీసుకుంది. బౌద్ధిక రంగాన్ని శాసించింది. విజ్ఞాన శాస్త్రాలకూ, ప్రగతిశీల భావాలకూ వ్యతిరేకంగా మారింది. ప్రభువుల, చక్రవర్తుల విలాస జీవితాల మూలంగా ఖజానా ఖాళీ అయ్యింది. దాన్ని పూడ్చుకోవడానికి రైతుల మీద విపరీతంగా పన్నులు పెంచారు. మళ్లీ ఉత్పత్తి శక్తుల అభివృద్ధి స్థంబించి పోయింది. వాటి అభివృద్ధికి భూస్వామ్య వ్యవస్థ ఆటంకంగా మారింది.

ఇక చేతివృత్తుల నుండి మెల్లమెల్లగా పెట్టుబడిదారీ వర్గం అభివృద్ధి కాసాగింది. అది మరింతగా అభివృద్ధి చెందాలంటే స్వేచ్ఛాయుతులైన శ్రామికులు అవసరం. కానీ శ్రామికులు భూస్వాముల గుప్పెట్లో ఉన్నారు.

పెట్టుబడిదారీ అభివృద్ధికీ విజ్ఞాన శాస్త్రాల అవసరం కూడా ప్రధానమైనది. భూస్వామ్య సమాజంలోని మతం విజ్ఞాన శాస్త్రాల ప్రగతికి ఆటంకంగా మారింది. పెట్టుబడిదారులకు విశాలమైన మార్కెట్ కూడా అవసరమైంది. కానీ ఆనాటి సమాజం చిన్న చిన్న రాజ్యాలుగా వుంది. వీటన్నింటి మూలంగా ప్రజాస్వామ్య విప్లవాలు బద్దలయ్యాయి. ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తోన్న రైతాంగానికి పెట్టుబడిదారీ వర్గం నాయకత్వం వహించింది. ఫలితంగా భూస్వామ్య పునాదులు కూలిపోయాయి.

**పెట్టుబడిదారీ సమాజం :**

పెట్టుబడిదారీ సమాజంలో ఉత్పత్తి సమిష్టిగా ఉంటుంది. కానీ ఉత్పత్తి మీదగానీ ఉత్పత్తి సాధనాలమీదగానీ హక్కు సమిష్టిగా ఉండదు. ఇదే ఈ సమాజంలో వైరుధ్యానికి కారణం.

భూస్వామ్య సమాజంతో పోల్చుకుంటే ఇక్కడ కార్మికులకి స్వేచ్ఛ ఉంటుంది. కానీ ఆ స్వేచ్ఛ కేవలం తన శ్రమను అమ్ముకోవడానికే పని కొస్తుంది. ఉత్పత్తికి మూలమైన కార్మికులకి ఉత్పత్తిమీదా ఉత్పత్తి

అవలక్షణాలుంటాయి. వీటన్నింటినీ మార్చే ప్రక్రియ మొదలవుతుంది.

ఇక్కడ మొట్ట మొదటిసారిగా శ్రమచేసే వర్గం అధికారంలోకి వస్తుంది. స్వంత ఆస్తిని తొలగించే ప్రయత్నం జరుగుతుంది. పెట్టుబడిదారుల ఆస్తుల్ని సమాజపరం చేస్తాం. చిన్న చిన్న ఉత్పత్తిదారులు ఇంకా ఉంటారు. వాళ్ల ఆస్తిని వెంటనే సమిష్టి ఆస్తిగా మార్చడం కష్టం. కాబట్టి సోషలిస్టు సహకార రూపంలోకి దాన్ని మార్చాలి. ఇది నచ్చ చెప్పడం ద్వారానే చేయాలి. శ్రమను బట్టి ఫలితం వుంటుంది. ఎక్కువ శ్రమ చేస్తే ఎక్కువ ఫలితం పొందవచ్చు. వేతన రూపం వుందంటేనే వేతన వ్యత్యాసం ఉంటుంది. అయితే అదనపు విలువ, దోపిడీ వుండదు. కమ్యూనిస్టు సమాజంలో వేతనాలు పోయి అవసరాన్ని బట్టి ప్రతిఫలం వస్తుంది.

చిన్న ఉత్పత్తి దారులు ఉంటారు కనుక ఉత్పత్తి శక్తులకూ ఉత్పత్తి సంబంధాలకూ మధ్య వైరుధ్యం కొంతమేరకు ఉంటుంది.

శారీరక మానసిక శ్రమలకు మధ్య వైరుధ్యం ముందు సమాజం వారసత్వంగా సోషలిస్టు సమాజాల్లోకి వస్తుంది. దాన్ని పోగొట్టడానికి కృషి చేయాలి. అందరికీ నైపుణ్యాన్ని నేర్పడమూ, అందరికీ సమానావకాశాల్ని కల్పించడమూ చేయాలి. శారీరక మానసిక శ్రమలు చేసేలా విద్యా విధానాన్ని తయారు చేయాలి.

గ్రామాలకు-పట్టణాలకూ, వ్యవసాయానికీ-పరిశ్రమలకూ మధ్య వైరుధ్యం మొదట్లో కొనసాగుతుంది. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా అభివృద్ధి చేయాలి. పరిశ్రమల్ని వికేంద్రీకరించాలి.

ఇక్కడ శక్తిని బట్టి పని, పనిని బట్టి వేతనం అంటున్నామంటే విలువ, ధర, డబ్బు కొనసాగుతాయని అర్థం. అయితే విలువ ఉత్పత్తిని శాసించే ఆర్థిక నియమంగా ఉండదు. ఒక కొలమానంగా మాత్రమే ఉంటుంది. ధరను, విలువగానీ సప్లయి డిమాండ్‌గానీ శాసించదు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కార్మిక వర్గ ప్రభుత్వమే ఉత్పత్తినీ, ధరనూ నిర్ణయిస్తుంది. ద్రవ్యోల్బణమూ, సంక్షోభాలకూ తావుండదు. డబ్బు మారకపు సాధనంగా మాత్రమే వుంటుంది. కమ్యూనిజం వస్తే డబ్బు అంతరించి పోతుంది. ఉత్పత్తి పెరిగి మిగులు ఏర్పడితే ప్రజల సంక్షేమానికి ఉపయోగిస్తాం.

అందరికీ, అవసరానికీ తగ్గ సౌకర్యాలు అనేది సోషలిజంలోనే మొదలవుతుంది.

స్వంత ఆస్తి పునాదులపై పుట్టిన స్త్రీ పురుషుల మధ్య వైరుధ్యం సోషలిస్టు సమాజంలోనూ ఉంటుంది. స్త్రీలను సామాజిక ఉత్పత్తిలో భాగం చేస్తాం. సోషలిస్ట్ ఉత్పత్తిలో వంటశాలలూ, శిశు సంరక్షణా, బట్టలుతకడం మొదలైనవి సామాజికపరం చేస్తాం. అన్ని విషయాల్లోనూ స్త్రీ పురుషులకూ, సమాన అవకాశాలూ, సమాన హక్కులూ ఉంటాయి. స్త్రీలు స్వతంత్రంగా అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకమైన కృషి జరుగుతుంది.

కులం, మతం వంటి ఉపరితలాంశాలతో పోరాడటానికి ప్రత్యేక కార్యక్రమం ఉండాలి.

ఈ వైరుధ్యాలన్నీ పరిష్కారమయితే మనం కమ్యూనిజం లోకి వెళ్తాం. ఈ వైరుధ్యాలన్నీ ఘర్షణ లేకుండానే పరిష్కారం కావు. వర్గపోరాటం ద్వారానే ఇది సాధ్యమవుతుంది. ఈ పోరాటం ఒక్కోచోట ఒక్కోలాగ జరుగుతుంది. ఈ వర్గపోరాటం తదనంతరం మిగిలిన వైరుధ్యాలను సక్రమంగా పరిష్కరించలేకపోతే వైషమ్యపూరితంగా మారుతాయి. ఒక్కొక్క దేశం దానికదే కమ్యూనిజంలోకి వెళ్ళదు. ప్రపంచమంతటా సోషలిస్టు విప్లవాలు విజయవంతమైనపుడే కమ్యూనిజంలోకి వెళ్లడం సాధ్యమవుతుంది. పెట్టుబడిదారీ విధానం కూలిపోయేదాకా సోషలిస్టు దేశాల కర్తవ్యం ఇతర దేశాల

విప్లవాలకు సహకరించేదిగా ఉంటుంది.

కమ్యూనిస్టు సమాజంలో వర్గాలుండవు కానీ ప్రకృతికీ, మానవులకీ మధ్య వైరుధ్యం ఉంటుంది. ఈ వైరుధ్యమే ఆ సమాజ ప్రగతికి ఉపయోగపడుతుంది. మరికొన్ని ఇతర వైరుధ్యాలు ఉంటూ ఉంటాయి. ఉదా : మన నిర్వహణా పద్ధతులు ఉత్పత్తి శక్తుల అభివృద్ధికే ఆటంకంగా మారుతాయి కొన్నిసార్లు. సరిచేసుకోవడం ద్వారా చైతన్య పూర్వకంగా వైరుధ్యాన్ని పరిష్కరిస్తాం.

కమ్యూనిస్టు సమాజంలో ఉత్పత్తి ఇంతవరకూ జరుగుతున్నట్టు గుడ్డిగా కాకుండా చైతన్య పూర్వకంగా ఉత్పత్తి జరుగుతుంది. ఈ సమాజంలో పార్టీ ఉండదు. రాజ్యం ఉండదు. కార్మికవర్గ నియంతృత్వం ఉండదు. ఉత్పత్తిని సమన్వయించే నిర్మాణాలు మాత్రమే ఉంటాయి. ఉత్పత్తి శక్తులతో పాటు కమ్యూనిస్టు ఉత్పత్తి సంబంధాలు చైతన్యయుతంగా వుంటాయి. కమ్యూనిస్టు సమాజం ఆదిమ కమ్యూనిస్టు సమాజం కంటే భిన్నమైనది. ఎన్నోరెట్లు అభివృద్ధికరమైనది. సొంత ఆస్తి లేకపోవడం, వర్గాలు, వర్గ దోపిడీ, లేకపోవడం, సమిష్టి సహకార ఉత్పత్తి సంబంధాలు ఉండడం అనేవే ఈ రెండు సమాజాల మధ్య సాధారణాంశాలని గుర్తు పెట్టుకోవాలి. మానవ సమాజం ఆవశ్యకతా ప్రపంచం నుండి స్వేచ్ఛా ప్రపంచంలోకి పురోగమించడమే కమ్యూనిజంలో సాధించే సంపూర్ణ విజయం.